- 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ 2024 డిసెంబరు 26న తీవ్ర అస్వస్థతకు గురై ఢిల్లీలోని ఎయిమ్స్ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు

## 2014 ఫిబ్రవరి - బిల్లుల్ని ఆలస్యం చేయడంలో గవర్నర్ సొంత విధానం

- తమిళనాడు వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బిల్లులు ఆలస్యం అవుతుండడంపై తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టులో వాదనలు నడిచాయి. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల్ని ఆయన తన సొంత విధానంతో ఆలస్యం చేసినట్లు అనిపిస్తోందని న్యాయమూర్తులు జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ తో కూడిన ధర్మాసనం అభి ప్రాయపడింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని అడగక పోవడం ఆర్టికల్ 200 నిబంధనకు విరుద్ధమని తెలిపింది. ఈ సందర్భంగా పలు కీలక ప్రశ్నల్ని ధర్మాసనం గవర్నర్కు సంధించింది. బిల్లును గవర్నర్ ఆమోదించనప్పుడు, అసెంబ్లీ ఆమోదించి మళ్లీ పంపినప్పుడు మళ్లీ దాన్ని ఆపే అధికారం గవర్నర్‌కు ఉందా అని ప్రశ్నించింది. గవర్నర్ విచక్షణ అనేది రాష్ట్రపతికి సమర్పించే నిర్దిష్ట విషయాల మేరకే ఉంటుందా, లేక వాటికి మించి ఉంటుందా అని అడిగింది. ఎక్కువకాలం తనవద్ద ఉంచుకున్న బిల్లు లను ప్రభుత్వానికి తిరిగి ఎందుకు పంపలేదని గవర్నర్ తరపున వాదిస్తున్న అటార్నీ జనరల్ ఆర్. వెంకటమణిని బెంచ్ ప్రశ్నించింది. గవర్నర్ అధికారాల్ని తగ్గించి చెప్పట్లేదని, ప్రభుత్వం పంపిన 12 బిల్లుల్ని మూడేళ్లు ఆపడం, అందులో రెండు బిల్లులనే రాష్ట్రపతికి పంపడం వెనక ఆయన నిర్ణయాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించింది. బిల్లుల విషయంలో పాకెట్ వీటో ఏంటని, అసలు ఈ విధానం రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించింది.

Raghuram Sir

# 75వ 'రాజ్యాంగ దినోత్సవం'

- భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 2024 నవంబర్ 26న ఢిల్లీలోని పార్లమెంటు భవనంలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్లో 'రాజ్యాంగ దినోత్సవం' ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటు ఉభయ సభల(లోక్‌సభ, రాజ్యసభ) సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. రాజ్యాంగ స్ఫూర్తిని అనుసరిస్తూ సామాన్య ప్రజల జీవితాలను మెరుగ్గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేయాల్సిన బాధ్యత కార్యనిర్వాహక వర్గం, శాసననిర్వాహక వర్గం, న్యాయ వ్యవస్థపై ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సూచించారు. ఈ సందర్భంగా మహిళా రిజర్వేషన్లపై చట్టం గురించి రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాజ్యాంగ రచనలో 15 మంది మహిళలు భాగస్వాములైనట్లు రాష్ట్రపతి గుర్తు చేశారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సభ్యులందరితో కలిసి రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం చేశారు. అంతకుముందు రాజ్యాంగానికి సంబంధించిన 'మేకింగ్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా: ఎ గ్లింప్స్' మరియు 'మేకింగ్ ఆఫ్ కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా & ఇట్స్ గ్లోరియస్ జర్నీ' పేరుతో రెండు పుస్తకాలను విడుదల చేసారు. రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలకు గుర్తుగా స్మారక నాణేన్ని, పోస్టల్ స్టాంప్‌ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విడుదల చేశారు. మైథిలీ, సంస్కృత భాషల్లో రాజ్యాంగాన్ని విడుదల చేశారు.

- **రాజ్యాంగంపై వెబ్‌సైట్ :** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం **https://constitution75.com** పేరిట వెబ్‌సైట్‌ను ఏర్పాటుచేసింది.

- **ఏడాది పొడవునా వేడుకలు :** భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర సాంస్కృతిక శాఖ 2024 నవంబర్ 26 నుంచి ఏడాది పొడవునా వేడుకలు నిర్వహించనుంది. అందులో భాగంగా నగరాలు, గ్రామాలు, పాఠశాలల్లో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠన కార్యక్రమాలు ఏర్పాటు చేయనుంది.

- **రాజ్యాంగ 75వ వసంతం సందర్భంగా రూ.75 వెండినాణెం :** భారత రాజ్యాంగం 75వ వసంతోత్సవం జరుపుకొంటున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రూ.75 వెండి నాణెం విడుదల చేసింది. 35 గ్రాముల బరువుండే ఈ నాణేన్ని 50% వెండి, 40% రాగి, 5% నికెల్, 5% జింక్‌తో రూపొందించారు. నాణెంపైన, కింద 75వ రాజ్యాంగ వసంతోత్సవం అని దేవనాగరి లిపి, ఇంగ్లిష్ ముద్రించారు. అలాగే కుడివైపున రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సంవత్సరం 1949, కుడివైపున 75వ వసంతోత్సవం జరుపుకుంటున్న 2024 సంవత్సరం ముద్రించి ఉన్నాయి.

Raghuram Sir

# ప్రార్థనా స్థలాల సర్వేలపై సుప్రీంకోర్టు -2024 డిసెంబర్ 12

- మతపరమైన ప్రదేశాలపై, ముఖ్యంగా మసీదులు, దర్గాల విషయంలో దేశంలో ఏ న్యాయస్థానం కొత్తగా ఎలాంటి పిటిషన్లను స్వీకరించరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పటికే పెండింగులో ఉన్నవాటిపై ఎలాంటి మధ్యంతర, లేదా తుది ఉత్తర్వులను ఇవ్వరాదని స్పష్టం చేసింది. తాము తిరిగి ఆదేశించే వరకు దీనిని పాటించాలని తెలిపింది. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలోని జ్ఞానవాపి, మథురలోని షాహీ ఈద్గా, సంభల్లోని షాహీ జామా మసీదు సహా 10 మసీదులపై వివిధ హిందూ సంస్థలు దాఖలు చేసిన సుమారు 18 పిటిషన్లు పెండింగులో ఉన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (**CJI**) జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం 2024 డిసెంబర్ 12న ఈ మేరకు ఆదేశాలు వెలువరించింది. ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనల) చట్టం-1991ను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ సహా ఆరుగురు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ప్రత్యేక ధర్మాసనం విచారణ జరిపింది. 1991 చట్టం చట్టబద్ధత, పరిధి, విధివిధానాలన్నింటినీ తాము పరిశీలించదలచుకున్నామని, అందువల్ల తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు వేరే న్యాయస్థానాలేవీ దీనిలో జోక్యం చేసుకోకుండా చూసేందుకే తాజా ఆదేశాలు వెలువరిస్తున్నామని సీజేఐ ధర్మాసనం తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రార్థన స్థలాల్లో సర్వేలనూ నిలిపి వేయాలని ఆదేశించింది.
- **ప్రార్థనా స్థలాల చట్టం-1991**
- 1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. దీనికి పార్లమెంట్ కూడా ఆమోదం తెలిపింది. అయోధ్యలో రామమందిర ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో ఈ చట్టం వచ్చింది. ఈ వివాదం దేశమంతటిపై ప్రభావం చూపింది. దేవాలయాలు, మసీదులకు సంబంధించిన వివాదాలు తెరపైకి రావడం మొదలయ్యింది. మతపరమైన ఉద్రిక్తతలు కూడా తలెత్తాయి. ఇలాంటి వివాదాలను నియంత్రించేందుకు అప్పటి ప్రభుత్వం ప్రార్థనా స్థలాల చట్టాన్ని తీసుకు వచ్చి, 1947 ఆగష్టు 15కి ముందు మత స్థలాల యథాతథ స్థితిని పునరుద్ధరించాలని ఆదేశించింది.
- సెక్షన్- 2 : 1947 ఆగష్టు 15 నాటికి ఏదైనా మతపరమైన స్థలంలో మార్పులకు సంబంధించి కోర్టులో ఏదైనా పిటిషన్ పెండింగ్‌లో ఉంటే, దానిని కొట్టివేస్తారని ప్రార్థనా స్థలాల చట్టంలోని సెక్షన్- 2 చెబుతోంది.
- సెక్షన్- 3 : మతపరమైన స్థలాన్ని పూర్తిగా లేదా పాక్షికంగా మరొక మతంలోకి మార్చడానికి అనుమతి లేదు. 1947 ఆగష్టు 15న ఏ విధంగా ఉన్న మత స్థలాలు యధాతథంగా ఉంటాయి. నాడు ఉన్న మతస్థలం అంతకుముందు ఎప్పుడైనా కూల్చివేసి, మరో మతస్థలం నిర్మించినట్లు రుజువైనా, దాని ప్రస్తుత రూపాన్ని మార్చేందుకు అవకాశం లేదు.
- సెక్షన్- 4(1): 1947 ఆగష్టు 15 నాటికి అన్ని మతాల ప్రార్థనా స్థలాల యథాతథ స్థితిని కొనసాగించాలి.
- సెక్షన్- 4(2) : ప్రార్థనా స్థలాల చట్టం సెక్షన్- 4 (2) ప్రకారం, ప్రార్థనా స్థలాల చట్టం అమల్లోకి వచ్చిన తేదీన పెండింగ్‌లో ఉన్న దావాలు, చట్టపరమైన చర్యలను నిలిపివేయడం గురించి ఇది తెలియజేస్తుంది. అంటే 1947 ఆగష్టు 15కు ముందు ఉన్న వివాదంపై తిరిగి విచారణ ఉండదు.
- సెక్షన్- 5 : ఈ సెక్షన్ కింద రామ జన్మభూమి-బాబ్రీ మసీదు వివాదాన్ని పక్కన పెట్టారు. అంటే అయోధ్యలోని రామ జన్మభూమి-బాబ్రీ మసీదు వివాదానికి ఈ ప్రార్థనా స్థలాల చట్టంలోని ఎలాంటి నిబంధనలు వర్తించవు.

# BHARATIYA NYAYA SANHITA (BNS), 2023

*BNS 2023 replaced Indian Penal Code 1860, incorporating 358 sections (511 in IPC), maintaining most of the IPC provisions, introducing new offences, eliminating court- struck-down offences, and enhancing penalties for various offences.*

## New Offences

- **Promise to Marry:** Criminalising "deceitful" promises to marry
- **Mob Lynching:** Codify offences linked to mob lynching and hate-crime murders
- Ordinary criminal law now covers **Organized Crime** and **Terrorism**, including a broader scope for terror financing in BNS compared to UAPA
- **Attempt to Suicide:** Criminalises attempts to commit suicide with intent to compel or restrain any public servant from discharging official duty
- **Community Service:** Added as possible form of punishment

## Deletions

- **Unnatural Sexual Offences:** Section 377 of the IPC, which criminalised homosexuality among other "unnatural" sexual activities repealed completely
- **Adultery:** Offence of adultery omitted in consonance of apex court judgement
- **Thugs:** Section 310 of IPC fully omitted
- **Gender Neutrality:** Some laws dealing with children modified to bring gender neutrality

## Other Modifications

- **Fake News:** Criminalisation of publishing false and misleading information
- **Sedition:** Introduced under a new name 'deshdroh' with wider definition
- **Mandatory Minimum Sentence:** In several provisions, mandatory minimum sentences prescribed which may limit scope for judicial discretion
- **Damage to Public Property:** Carry a graded fine (i.e. fine corresponding to the amount of damage caused)
- **Death by Negligence:** Elevates punishment for causing death by negligence from two to five years (for doctors - 2 yrs imprisonment)

## Key Issues

- **Criminal Responsibility Age Discrepancy:** Criminal responsibility starts at seven, extendable to 12 based on maturity, potentially conflicting with global recommendations
- **Inconsistencies in Child Offense Definitions:** It sets child age below 18, but age criteria for offenses like rape differ, causing inconsistency
- **Retention of IPC Provisions on Rape and Sexual Harassment:** Maintains IPC provisions on rape and sexual harassment, omitting **Justice Verma Committee's 2013** suggestions for gender-neutral rape and recognizing marital rape as an offense.

- **Bharatiya Sakshya Act, 2023:**

# BHARATIYA SAKSHYA ACT, 2023

*The Bharatiya Sakshya Act, 2023 has 170 sections, altering 24, adding two, and repealing six of 167 sections of the Indian Evidence Act 1872.*

## Retained Provisions

- Parties involved in a legal proceeding can only present admissible evidence
- Court accepts proven facts if evidence supports reasonable action in the given circumstances
- Police confessions generally inadmissible unless recorded by a Magistrate

## Key Changes

- Electronic records hold equivalent legal status to traditional paper documents
  - Electronic records encompassing data stored in memory and communication devices
- Allows oral evidence to be given electronically
  - Electronic records are categorised as secondary evidence
- A joint trial means trying more than one person for the same crime
  - A trial of multiple persons, where an accused has not responded to an arrest warrant, will be treated as a joint trial

## Key Issues

- **Electronic Records:**
  - Concerns regarding tampering of electronic records during the search, seizure and investigation process
  - Usually, Electronic records must be authenticated by a certificate to be admissible as documents
    - The Act classifies electronic evidence as documents (which may not need certification), creating a contradiction
- **Exclusion of Suggestion of SC and Law Commission**
  - Concerns about duress and torture as Act kept a rule allowing information from someone in police custody to be used if it's directly related to a discovered fact
  - Exclusion of the presumption of police responsibility for injuries to someone in custody

# BHARATIYA NAGARIK SURAKSHA SANHITA (BNSS), 2023

BNSS replaces CrPC 1973 and consists of 531 sections with 177 sections revised, 9 new sections added, and 14 Sections repeated.

- **Key Provisions**
- **Hierarchy of Courts**: Eliminated distinction and role of Metropoliton Magistrotes
- **Mandated Use of Electronic Mode**: At stages of investigation. inquiry, ond trial
- **Detention of Undertrials**: Restriction on release on personal bond for accused persons
  (a) charged with life imprisonment or
  (b) facing multiple proceedings
- **Alternative to Arrest:** An accused doesn't have to be arrested; instead, the police can take a security bond for their appearance before a Judicial Magistrate
- **Community Service Defined:** Work Which the Court may order a convict to perform as a form of punishment that benefits the community, for which he shall not be entitled to any remuneration
- **Substitution of Terminology:** Mental illness replaced by "unsoundness of mind" in maiority of provisions
- **Documentation Protocols:** Searches with/without warrants require mandatory audio-video documentation with recorded material promptly submitted to Magistrate
- **Timelines for Procedures:** Prescribes timelines for various procedures

  • E.g. Issuing verdict within 30 days post-argument
- **Medical Examination:** Can be requested by any police officer in certain cases
- **Sample Collection:** Magistrate can compel individuals to submit signature specimens, handwriting samples etc, even if they haven't been arrested
- **Forensic Investigation:** Mandated for offences punishable with 7 years of more or less imprisonntent
- **New Procedures w.r.t. FIR Registration**:

  After filing a Zero FIR, relevant police station must transfer it to the jurisdictionally appropriate station for further investigation
- **FIRS can be electronically registered**, and the information will be officially recorded upon the person's signature within 3 days
- **Rights of Victim/lnformant:**

  Police after filing charge sheet obligated to supply police report and other documents to victim Witness protection scheme to be laid down by State Governments

Raghuram Sir

# నూతన న్యాయ చట్టాలు
# సత్వర న్యాయం.. బీఎన్ఎస్ లక్ష్యం

- బ్రిటిష్ కాలంనాటి చట్టాలకు కాలం చెల్లింది. దేశంలో పాత చట్టాలు భారతీయ శిక్షాస్మృతి (1860), క్రిమినల్ ప్రొసిజర్ కోడ్(1973), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (1872), స్థానంలో కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అనే కొత్త చట్టాలు 2024 జూలై 1 నుంచి అమల్లోకి వచ్చాయి.
- బ్రిటిష్ కాలంనాటి చట్టాలకు కాలం చెల్లింది. దేశంలో పాత చట్టాలు భారతీయ శిక్షాస్మృతి (1860), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (1872), క్రిమినల్ ప్రొసిజర్ కోడ్(1973) స్థానంలో కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అనే కొత్త చట్టాలు 2024 జూలై 1 నుంచి అమల్లోకి వచ్చాయి. కొత్త చట్టాలను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పలు మార్పులు, చేర్పులు చేశారు. అవసరం లేని పదాలను తొలగించారు. పాత చట్టాలను ప్రక్షాళన చేశారు. కొత్త చట్టాల అమలుతో నిబంధనలు, సెక్షన్లు మారాయి. ఈ నేపథ్యంలో కొత్తగా మార్పులు చేసిన అంశాలు సంక్షిప్తంగా....1834లో అప్పటి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం మొదటి లా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చైర్మన్‌గా లార్డ్ థామస్ బాబింగ్టన్ మెకాలే వ్యవహరించారు. ఈ లా కమిషన్ ముఖ్య లక్ష్యం భారత్‌లో న్యాయపరిధి, అధికారం, అప్పట్లో పనిచేస్తున్న కోర్టుల నిబంధనలు, పోలీసు వ్యవస్థ, భారత్‌లో అమల్లో ఉన్న చట్టాలను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం. ఈ కమిషన్ అప్పటి ప్రభుత్వానికి వివిధ చట్టాలపై సలహాలు, సూచనలు అందించింది. వీటిల్లో ముఖ్యమైంది 'ఇండియన్ పీనల్ కోడ్' (భారతీయ నేరన్యాయ చట్టం). దీన్ని బ్రిటిష్ ప్రభుత్వం 1860లో అమల్లోకి తెచ్చింది. అప్పటినుంచి ఎప్పటికప్పుడు అవసరమైన మార్పులు చేర్పులతో ఇప్పటివరకు ఇది మనదేశంలో అమలవుతుంది.
- ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ క్రిమినల్ చట్టాలను సమీక్షించి, వీటిల్లో అవసరమైన మార్పులు చేర్పులను చేయడం ద్వారా శాంతి భద్రతలను మరింత పటిష్టం చేయాలని, తద్వారా న్యాయ సంబంధ విధానాలను మరింత సరళీకృతం చేయాలని ఆ విధంగా చేసిన మార్పులు సామాన్యునికి సుఖమయ జీవితానికి హామీగా ఉండగలవని ప్రభుత్వం భావించింది. అంతేకాదు, అమల్లో ఉన్న చట్టాలు వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా, సామాన్యుడికి సత్వర న్యాయం అందించేవిగా ఉండాలని కూడా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో వర్తమాన అవసరాలు, ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని విభిన్న భాగస్వాములను సంప్రదించి, పౌరులే కేంద్రంగా వారికి భద్రమైన జీవితం స్వేచ్ఛకు విఘాతం కలగని రీతిలో చట్ట నిర్మాణం కొనసాగించడానికి ఉ పక్రమించింది.
- ఈ నేపథ్యంలో భారతీయ నేరన్యాయ చట్టం (ఇండియన్ పీనల్ కోడ్) స్థానంలో సరికొత్త చట్టాన్ని అమల్లోకి తేవాలని ప్రతిపాదించిన ప్రభుత్వం ఇందుకోసం నేరాలు, శిక్షలకు సంబంధించి నిబంధనలను క్రమబద్ధం

చేయాలని నిర్ణయించింది. స్వల్ప నేరాలకు (పెట్టీ కేసులు) సామాజిక సేవను శిక్షగా విధించే నిబంధనను ఇందులో చేర్చాలని తొలిసారి ప్రతిపాదించడం ఈ క్రమబద్ధీకరణలో భాగమే. మహిళలు, పిల్లలు, హత్య, రాజ్య వ్యతిరేక నేరాలకు ఇందులో అధిక ప్రాధాన్యతనిచ్చింది. కొన్ని నేరాలను స్త్రీపురుషులనే తేడాలేకుండా సమానంగా పరిగణించింది. వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాద కార్యకలాపాలు, తీవ్రవాదానికి సంబంధించిన కొత్తతరహా నేరాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు నివారక శిక్షలను (deterrent punishments) అమల్లోకి తెచ్చింది. సాయుధ తిరుగుబాటు, విధ్వంసక, వేర్పాటువాద లేదా దేశ సార్వభౌమత్వం, ఐక్యతకు భంగం కలిగించే కార్యకలాపాలను కూడా ఈ చట్టంలో చేర్చారు. వివిధ రకాల నేరాలకు తగిన విధంగా జరిమానాలు, శిక్షలను పొడిగించారు. వీటన్నింటితో కూడిన బిల్లును 'భారతీయ న్యాయ సంహిత2023' పేరుతో లోక్‌సభలో 2023, ఆగస్టు 11న ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే దాన్ని ఉపసంహరించుకొని స్టాండింగ్ కమిటీ పరిశీలించి చేసిన కొన్ని సిఫారసులను ఇందులో చేర్చి భారతీయ న్యాయ(రెండవ)సంహిత2023 పేరుతో డిసెంబర్ 12న ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 2023, డిసెంబర్ 25న ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. సెక్షన్106(2) మినహాయించి (నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ వ్యక్తి మరణానికి కారణం కావడం) భారతీయ న్యాయ సంహిత 2023లోని నిబంధనలు 2024, జులై 1నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది.

- **బిల్లులోని ముఖ్యాంశాలు**
- ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ)లోని చాలా అంశాలను భారతీయ న్యాయ (రెండవ) సంహిత 2023లో కొనసాగించారు. ఇందులో సామాజిక సేవ అనే కొత్త శిక్షను చేర్చారు. రాజద్రోహం స్థానంలో దేశ సార్వ భౌమాధికారం, ఐక్యత, సమగ్రతలకు ప్రమాదం వాటిల్లజేసే నేరాలకు సంబంధించి చట్టాలను పొందుపరిచారు. బీఎన్ఎస్2 ఉగ్రవాదాన్ని నేరంగా పరిగణిస్తుంది. ఉగ్రవాదాన్ని దేశ సమగ్రత, భద్రత లేదా ఆర్థిక భద్రతకు, ఐక్యతకు భంగం కలిగించేదిగా నిర్వచించారు. ప్రజలపై జరిపే ఉగ్రదాడులను కూడా ఇందులో చేర్చారు. వ్యవస్థీకృత నేరాన్ని అపరాధంగా పరిగణిస్తారు. కిడ్నాప్, బలవంతపు వసూళ్లు, క్రైమ్ సిండికేట్ కోసం పాల్పడే సైబర్ నేరాలు ఈ వ్యవస్థీకృత నేరాల పరిధిలోకి వస్తాయి. వ్యవస్థీకృత స్వల్ప (పెట్టీ) నేరాలను అపరాధాలుగా బీఎన్ఎస్2లో అంతర్భాగం చేశారు. కులం, భాష లేదా వ్యక్తిగత గుర్తింపు కోసం ఐదుగురు లేక అంతకంటే ఎక్కువమంది హత్యకు పాల్పడితే అటువంటి వారికి జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధించవచ్చు.
- **విశ్లేషణ**
- నేరానికి సంబంధించి బాధ్యుడిని చేసే వయసును ఎప్పటిమాదిరిగానే ఏడేళ్లను కొనసాగించారు. అయితే నేరానికి పాల్పడిన బాలుడి మానసిక పరిపక్వతను బట్టి ఈ వయసును 12ఏళ్ల వరకు పెంచవచ్చు. ఇది అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించే అవకాశముంది. బాలుడు/బాలిక అంటే 18 సంవత్సరాల లోపు వయస్కులని బీఎన్ఎస్2 పరిగణిస్తుంది. అయితే అన్ని నేరాలకు ఈ వయస్సు వర్తించదు. అత్యాచారం లేదా సామూహిక అత్యాచారాలకు పాల్పడిన సంఘటనల్లో ఈ వయోపరిమితి భిన్నం. అనేక నేరాలు, ప్రత్యేక చట్టాల పాక్షిక ఆచ్ఛాదన కిందికి వెళ్లాయని చెప్పక తప్పదు. చాలా కేసుల్లో ఈ రెండురకాల నేరాలకు అనుసరించే

Raghuram Sir

విధివిధానాలు, విధించే శిక్షలు భిన్నంగా ఉండటం గమనార్హం. అత్యాచారం, లైంగిక వేధింపులకు సంబంధించి ఐ.పి.సి.చట్టంలో పేర్కొన్న నిబంధనలనే ఇందులో కొనసాగించారు. అయితే 2013లో జస్టిస్ వర్మ కమిటీ చేసిన సిఫారసులను పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం. అత్యాచారం విషయంలో కేవలం స్త్రీపురుషుల్లో ఒకరినే నేరస్థులుగా పరి గణించకూడదని ఈ కమిటీ సిఫారసు చేసింది. అంతేకాదు భార్య అంగీకారం లేకుండా భర్త లైంగికచర్యలో పాల్గొనడం కూడా నేరంగా పరిగణించాలని సిఫారసు చేసింది. ఈ రెండింటిని ప్రభుత్వం పట్టించుకోలేదు. బీఎన్ఎస్2, ఇండియన్ పీనల్‌కోడ్‌లోని సెక్షన్ 377ను (పురుషులపై అత్యాచారం, జంతువులతో సంభోగం అంశాలకు సంబంధించినది) విడిచిపెట్టింది.

- **బీఎన్ఎస్2లో తీసుకొచ్చిన మార్పులు**
- **శరీరంపై దాడులు:** హత్య, ఆత్మహత్యకు పురికొల్పడం, దాడిచేసి తీవ్రంగా గాయపరచడం వంటి వాటిని ఐ.పి.సి. నేరాలుగా పరిగణించింది. బీఎన్ఎస్2 వీటిని యధాతథంగా ఉంచింది. వీటికి అదనంగా వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాదం, కొన్ని కారణాలచేత మూకదాడితో హత్యకు పాల్పడటంవంటివాటిని చేర్చింది.
- **రాజద్రోహం:** బీఎన్ఎస్2 రాజద్రోహాన్ని నేరంగా పరిగణించదు. ఇందుకు బదులుగా మతాంతరీకరణకు పురికొల్పడం, సాయుధ తిరుగుబాటు, విద్రోహచర్యలు, వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడం, దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమాధికారానికి భంగం వాటిల్లజేయడం వంటివాటిని చేర్చారు. దేశభద్రతకు భంగం వాటిల్లచేయడానికి ఆర్థిక, ఎలక్ట్రానిక్ సమాచార వ్యవస్థను వినియోగించడం, ఇందుకు సంబంధించిన పదజాల ప్రయోగం చేస్తూ మాట్లాడటం వంటి అంశాలను కూడా నేరంగా పరిగణిస్తారు.
- **ఉగ్రవాదం:** దేశ సార్వభౌమత్వం, భద్రత, ఐక్యతకు, ఆర్థిక భద్రతకు భంగం వాటిల్లజేసే కార్యకలాపాలను ఉగ్రవాద చర్యలుగా బిఎన్ఎస్2 పరిగణిస్తుంది. దేశంలోని ఒక వర్గం ప్రజలపై దాడులకు పాల్పడటం కూడా ఈ చట్టం కింద నేరంగానే పరిగణిస్తారు. ఇటువంటి చర్యలకు పాల్పడినప్పుడు వ్యక్తి మరణం సంభవిస్తే అందుకు కారణమైనవారికి జీవితఖైదు లేదా మరణశిక్ష, జరిమానా విధించవచ్చు. అదేవిధంగా కేసు తీవ్రతను బట్టి ఐదేళ్ల నుంచి జీవిత ఖైదు వరకు, జరిమానా విధించవచ్చు.
- **వ్యవస్థీకృత నేరాలు:** కిడ్నాప్‌లు, బలవంతపు వసూళ్లు, కాంట్రాక్ట్ హత్యలకు పాల్పడటం, భూఆక్రమణలు, ఆర్థిక స్కామ్‌లు, క్రైమ్ సిండికేట్‌కు అనుకూలంగా సైబర్ నేరాలకు పాల్పడటం వంటివాటిని వ్యవస్థీకృత నేరాలుగా పరిగణిస్తారు. నేర తీవ్రతను బట్టి వీటికి శిక్షలు విధిస్తారు. ఈ కార్యకలాపాలు ఒక వ్యక్తి మరణానికి కారణమైతే రూ.10లక్షల వరకు జరిమానాతో పాటు మరణశిక్ష లేదా జీవితఖైదు విధించవచ్చు. నేరం అంతకంటే తక్కువస్థాయిలో ఉన్నప్పుడు ఐదేళ్ల నుంచి జీవితఖైదు వరకు శిక్షతో పాటు రూ.ఐదులక్షల జరిమానా విధించవచ్చు.
- **సామూహిక హత్యాకాండ:** ఐదు లేక అంతకంటే ఎక్కువమంది వ్యక్తులు మతం, భాష, కులం లేదా వ్యక్తిగత నమ్మకాల వంటి కొన్ని ప్రత్యేక కారణాల నేపథ్యంలో జరిపిన దాడిలో మరణాలు లేదా తీవ్రంగా గాయపడటం సంభవించడాన్ని బీఎన్ఎస్2 నేరంగా పరిగణిస్తుంది. ఇందుకు శిక్ష జీవిత ఖైదు లేదా మరణశిక్ష.

Raghuram Sir

- **సుప్రీంకోర్టు తీర్పులు:** బీఎన్ఎస్2 కొన్ని సుప్రీంకోర్టు తీర్పులను సుస్థిరం చేసింది. వ్యభిచారాన్ని నేరంగా పరిగణించకపోవడం, జీవితఖైదీ హత్య లేదా హత్యాయత్నం చేసినప్పుడు అతనికి జీవిత ఖైదుకు అదనంగా మరణశిక్ష కూడా విధించేందుకు బిఎన్ఎస్2 వీలు కల్పిస్తుంది.
- **మహిళలపై లైంగిక నేరాలు**
- అత్యాచారం, ఎదుటివారి బాధలను చూసి ఆనందించే ప్రవృత్తి, వెంటపడి వేధించడం, మహిళ సచ్ఛీలతను శంకించడం వంటి ప్రవృత్తులను ఐ.పి.సి. నేరాలుగా పరిగణించింది. బీఎన్ఎస్2లో వీటిని యధాతథంగా కొనసాగించారు. వీటికి అదనంగా సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసుల్లో 16–18 మధ్య వయస్కులైన బాలురను కూడా మేజర్‌గా పరిగణించే నిబంధనను చేర్చారు. తప్పుడు వాగ్దానాలు చేసి ఒక మహిళతో లైంగిక చర్యకు పాల్పడటాన్ని కూడా నేరంగా పరిగణిస్తారు.
- **ఇండియన్ పీనల్ కోడ్**
- భారత్‌లో ఇప్పటివరకు 1860లో నాటి బ్రిటిష్ ప్రభుత్వం రూపొందించిన ఇండియన్ పీనల్ కోడ్ ప్రధాన నేర న్యాయ చట్టంగా కొనసాగుతూ వచ్చింది. ఇందులో పేర్కొన్న అంశాలు (ఎ) మానవ శరీరంపై దాడి, హత్య చేయడం (బి) ఆస్తుల దొంగతనం, బలత్కారంగా లాక్కోవడం (సి) చట్ట విరుద్ధంగా అల్లర్లకు పాల్పడటం (డి) ప్రజారోగ్యం, భద్రత, నైతికత, మర్యాద, మతం (ఇ) పరువునష్టం (ఎఫ్) రాజ్యానికి వ్యతిరేకంగా పాల్పడే నేరాలు. అప్పటినుంచి మనదేశంలో అవసరం వచ్చినప్పుడల్లా వీటికి కొత్త నేరాలను చేర్చడం, శిక్షల్లో మార్పులు చేయడం వంటి చర్యలను ప్రభుత్వాలు చేపడుతూ వచ్చాయి. ఐ.పి.సి.లో పేర్కొన్న కొన్ని నేరాలను, కోర్టులు తర్వాతికాలంలో నేరాలుగా పరిగణించలేదు. పరస్పర అంగీకారంతో స్వలింగ సంపర్కం, వ్యభిచారం, ఆత్మహత్యాయత్నం వంటివి ఇందుకు ఉదాహరణ. లైంగిక నేరాలు, చిన్నారులను బలవంతంగా వ్యభిచారంలోకి దించడం, మందులు, ఆహార కల్తీ, మతగ్రంథాలను అపవిత్రం చేయడం వంటి నేరాలకు తగిన శిక్షలు విధించేందుకు వీలుగా వివిధ రాష్ట్రాలు ఐ.పి.సి.లో చాలా సవరణలు చేశాయి.

## దేశ సమైక్యతే పరమావధిగా.. బీఎన్ఎస్2

- నేరానికి పాల్పడిన పిల్లలను తాము చేసిన నేరానికి బాధ్యులను చేయడానికి కనీస వయసును నిర్ధారించడమే దీని ప్రధాన ఉద్దేశం. చిన్నారుల ప్రవర్తనపై మెదడు ప్రభావం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవడానికి చేసిన అత్యాధునిక అధ్యయనాల నేపథ్యంలో, చిన్నారులను ఒక నేరానికి ఎంతవరకు బాధ్యులను చేయాలనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి.
- **భారతీయ న్యాయ (రెండవ) సంహిత-2023**
- **నేర బాధ్యతకు కనీస వయస్సు**
- నేరానికి పాల్పడిన పిల్లలను తాము చేసిన నేరానికి బాధ్యులను చేయడానికి కనీస వయసును నిర్ధారించడమే దీని ప్రధాన ఉద్దేశం. చిన్నారుల ప్రవర్తనపై మెదడు ప్రభావం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవడానికి చేసిన అత్యాధునిక అధ్యయనాల నేపథ్యంలో, చిన్నారులను ఒక నేరానికి ఎంతవరకు బాధ్యులను చేయాలనే ప్రశ్నలు

ఉత్పన్నమయ్యాయి. ఐ.పి.సి. ప్రకారం ఏడేళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలు ఎటువంటి నేరాలకు పాల్పడినా వారిని నేరస్థులుగా పరిగణించబోరు. అయితే తాను చేసిన పనికి ప్రతిఫలం ఏవిధంగా ఉంటుందో తెలియని స్థితిలో నేరానికి పాల్పడితే అటువంటి పిల్లలకు 12ఏళ్ల వరకు శిక్ష నుంచి మినహాయింపు ఉంటుంది. బీఎన్ఎస్2 ఈ నిబంధనలను కొనసాగించింది. 2007 లో ఐక్యరాజ్య సమితి ఈ నేర బాధ్యతను నిర్ధారించే వయస్సును 12 సంవత్సరాల కంటే మరింతగా పెంచాలని దేశాలను కోరింది. ప్రస్తుతం చాలా దేశాల్లో ఈ వయసు మనదేశంలో కంటే ఎక్కువ ఉండటం గమనార్హం. ఉదాహరణకు జర్మనీలో 14 సంవత్సరాలు, ఇంగ్లండ్, వేల్స్‌ల్లో 10 సంవత్సరాలు, స్కాట్లాండ్‌లో 12 సంవత్సరాలుగా ఉంది.

- చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడినవారికి కఠిన శిక్షలను బీఎన్ఎస్2 నిర్ణయించింది.కొన్ని కేసుల్లో మినహాయించి చాలావాటిల్లో 18 సంవత్సరాల వరకు మైనర్లుగా పరిగణిస్తారు. అత్యాచారం, సామూహిక అత్యాచారం, మైనర్లపై అత్యాచారం కేసుల్లో శిక్షలు భిన్నంగా ఉంటాయి. అత్యాచార కేసుల్లో శిక్ష విధించడంలో 18 ఏళ్ల వయస్సు ప్రాధాన్యం వహిస్తుంది. సామూహిక అత్యాచార కేసుల్లో బాధితులు 18 ఏళ్ల వయస్సు లోపు లేదా ఎక్కువ ఉన్నప్పుడు విధించే శిక్షలు భిన్నంగా ఉంటాయి. బాధితుల వయస్సు 12ఏళ్ల లోపు ఉన్నప్పుడు విధించే శిక్షకు, 12-16 మధ్య వయస్సు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారైతే విధించే శిక్షకు తేడా వుంటుంది. లైంగిక నేరాల నుంచి చిన్నపిల్లల రక్షణ చట్టం - 2012కు దీనికి ఎటువంటి సంబంధం లేదు.ఈ చట్టం 18 ఏళ్ల లోపు వయస్కులను మైనర్లుగా పేర్కొంటున్నది.
- చిన్నపిల్లలపై జరిగే కొన్ని నేరాల విషయంలో 18 సంవత్సరాలను బీఎన్ఎస్2 పరిగణలోకి తీసుకోదు. అంటే తల్లిదండ్రులనుంచి డబ్బులు వసూలు చేయడం కోసం కిడ్నాప్‌కు గురైన బాలుడు/బాలిక పదేళ్లలోపు వయస్కులైనప్పుడు మాత్రమే వారిని పిల్లలుగా పరిగణిస్తారు. 11 సంవత్సరాల బాలుడు కిడ్నాప్ అయితే అతడిని పెద్దవాడిగానే బీఎన్ఎస్2 గుర్తిస్తుంది. అదేవిధంగా విదేశాల నుంచి మహిళను దిగుమతి చేసుకున్నప్పుడు ఆమె వయస్సు 21 సంవత్సరాలు దాటితే నేరంగా పరిగణిస్తారు. అదే బాలుర విషయంలో ఈ వయసు 18 సంవత్సరాలు!
- ఇండియన్ పీనల్ కోడ్‌ను రూపొందించినప్పుడు అప్పటికి అన్నిరకాల నేరాలను ఇందులో చేర్చారు. కాలానుగుణంగా కొన్ని ప్రత్యేక అంశాలకు సంబంధించిన నేరాలను, వాటికి విధించాల్సిన శిక్షలను ఇందులో పొందు పరుస్తూ వచ్చారు.
- అటువంటి నేరాలను బీఎన్ఎస్2లో తొలగించారు. ఉదాహరణకు మెట్రాలజీ యాక్ట్ - 2009 కింద తూనికలు, కొలతలకు సంబంధించి ఐ.పి.సి.లో పొందుపరచిన నేరాలను బీఎన్ఎస్2లో తీసివేశారు. అయితే ఆవిధంగా చేర్చిన నేరాల్లో చాలా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వీటికితోడు బీఎన్ఎస్2లో వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాదం వంటి నేరాలను కూడా ఇందులో చేర్చారు. ఇప్పటికే ఇవి ప్రత్యేక చట్టాలకింద పొందుపరచి ఉండటంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం వుంది. ముఖ్యంగా ఒకే నేరానికి చట్టంలోని వేర్వేరు చట్టాల కింద వివిధ శిక్షలు పేర్కొని ఉండటం ఇందుకు ప్రధాన కారణం. అటువంటి నేరాలను తొలగించడం ద్వారా డూప్లికేషన్ (ద్విగుణనం)ను నివారించవచ్చు.
- ఐ.పి.సి.లో వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాదం అనే అంశాలను చేర్చలేదు. ఉగ్రవాదాన్ని చట్ట వ్యతిరేక కార్యకలాపాల

Raghuram Sir

నిరోధక చట్టం-1967 (యు.ఎ.పి.ఎ)లో పొందుపరిచారు. వ్యవస్థీకృత నేరాలు, రాష్ట్ర పరిధి నేరాల్లో చేర్చారు. మహారాష్ట్ర వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం 1999 (ఎం.సి.ఒ.సి.ఎ) ఇందుకు ఉదాహరణ. సరిగ్గా ఇటువంటి చట్టాలనే గుజరాత్, ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలు కూడా రూపొందించి అమలు చేస్తున్నాయి. అయితే వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాదాన్ని బీఎన్ఎస్2లో చేర్చడం తాజా పరిణామం. బీఎన్ఎస్2లో ఉగ్రవాదానికి సంబంధించిన నిబంధన అచ్చంగా యు.ఎ.పి.ఎ.లో మాదిరిగానే ఉంది. ఇప్పుడు వ్యవస్థీకృత నేరాలను బీఎన్ఎస్2లో చేర్చడం ద్వారా, అన్ని రాష్ట్రాలకు వీటిని వర్తింపజేయడానికి వెసులుబాటు కలిగింది. ఎందుకంటే ఈ నేరాలకు సంబంధించి చాలా రాష్ట్రాలు ఏవిధమైన ప్రత్యేక చట్టాలను రూపొందించలేదు. అయితే ప్రత్యేక చట్టాల కింద ఈ నేరాలను అమలు పరుస్తున్న రాష్ట్రాల్లో వ్యవస్థీకత నేరాలు డూప్లికేషన్‌కు గురయ్యే పరిస్థితి ఏర్పడింది.

- కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ 1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో ప్రవేశ పెట్టిన భారతీయ నాగరిక్ (రెండవ) సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య (రెండవ) 2023 బిల్లుల్లో ఇటువంటి నేరాలకు (వ్యవస్థీకృత, ఉగ్రవాదం) ప్రత్యేకమైన విధి విధానాలు రూపొందించలేదు. వ్యవస్థీకృత, ఉగ్రవాదంపై రూపొందించిన ప్రత్యేక చట్టాల్లో పేర్కొన్న నిబంధనలకు, సాధారణంగా చేపట్టే నేర ప్రక్రియకు సాన్నిహిత్యం లేకపోవడం గమనార్హం. ఎందుకంటే బెయిల్ మంజూరుకు నిబంధనలను, నేరాన్ని నిందితులు అంగీకరించారంటూ పోలీసులు దాఖలు చేసే అంశాల్లోని అంగీకారయోగ్యతను ప్రశ్నించే వెసులుబాటును ప్రత్యేక చట్టాల్లో తొలగించారు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ యాక్ట్-2009 కింద యు.ఎ.పి.ఎ. కేసులను విచారిస్తున్నారు. ఈ కేసులను ప్రత్యేక కోర్టులు విచారిస్తాయి. బీఎన్ఎస్2 ఉగ్రవాద కేసులను విచారించడానికి సెషన్స్ కోర్టులకు అనుమతినిస్తుంది. దీనివల్ల ఒకే నేరానికి సంబంధించిన కేసుల్లో దర్యాప్తు, విచారణ ప్రక్రియలు భిన్నంగా ఉండటం కొన్ని సమస్యలకు తావిచ్చే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఇటువంటి వ్యవస్థీకృత నేరాలకు ఒక ప్రత్యేక క్రిమినల్ ప్రొసీజర్‌ను భారతీయ నాగరిక సురక్షా సంహిత 2023లో పొందుపరచాలని స్టాండింగ్ కమిటీ ఆన్ హోమ్ అఫైర్స్-2023 సిఫారసు చేయడం గమనార్హం.
- బీఎన్ఎస్2లో వ్యవస్థీకృత స్వల్ప నేరాల (పెట్టీ క్రైమ్)ను చేర్చారు. వాహనాల దొంగతనం, జేబులు కొట్టడం, ప్రశ్నాపత్రాలు అమ్ముకోవడం వంటి నేరాలు దీని పరిధిలోకి వస్తాయి. ఒక గ్యాంగ్ చేసిన స్వల్ప నేరాన్ని వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తారు. నేరం రుజువైతే ఏడాది నుంచి ఏడేళ్ల జైలుశిక్ష జరిమానా విధించవచ్చు. ఇదే నేరానికి ఒక వ్యక్తి పాల్పడినట్లయితే శిక్ష భిన్నంగా ఉంటుంది. ఉదాహరణకు దొంగతనానికి ఒక వ్యక్తి పాల్పడితే మూడేళ్ల వరకు జైలుశిక్ష విధించవచ్చు. ఇదే నేరాన్ని ఒక గ్యాంగ్ చేసినట్లయితే ఏడాదినుంచి ఏడేళ్ల వరకు శిక్షపడుతుంది.
- నేర న్యాయ చట్టాల్లో మార్పుల సిఫారసులకు ఏర్పాటైన కమిటీలు
- **మలిమాథ్ కమిటీ:** ఈ కమిటీని 2003లో కేంద్రం ఏర్పాటు చేసింది. తీవ్రస్థాయి నేరాల్లో బాధితులను కూడా కేసులో పాల్గొనేలా చేయాలని ఈ కమిటీ
- సిఫారసు చేసింది. బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని కూడా పేర్కొంది.

Raghuram Sir

- **జస్టిస్ వర్మ ప్యానల్:** మహిళలపై లైంగిక దాడులకు పాల్పడిన నేరస్థుల విచారణను సత్వరం ముగించడం, కఠిన శిక్షలు విధించడానికి వీలుగా సిఫారసు చేయడానికి కేంద్రం జస్టిస్ వర్మ ప్యానల్‌ను ఏర్పాటు చేసింది.
- ఈ ప్యానల్ తన నివేదికను 2013లో కేంద్రానికి సమర్పించింది.
- **రణబీర్ సింగ్ కమిటీ:** నేరన్యాయ చట్టంలోని నిబంధనలను సమీక్షించేందుకు కేంద్రం 2020లో ఈ కమిటీని ఏర్పాటు చేసింది. ముఖ్యంగా ఇండియన్ పీనల్ కోడ్–1860, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్–1973 మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ –1872. మహిళలపై నేరాలు8 మహిళలపై అత్యాచారానికి సంబంధించి ఐ.పి.సి.లో పేర్కొన్న నిబంధనలను బీఎన్ఎస్2లో మార్చలేదు. అయితే జస్టిస్ వర్మ కమిటీ–2013 సిఫారసులు, సుప్రీంకోర్టు ఇచ్చిన సంస్కరణలతో కూడిన తీర్పులను పట్టించుకోలేదు.
- ఇదిలావుండగా పోలీసులు తనిఖీలు, స్వాధీనం వంటి చర్యలు తీసుకున్నప్పుడు వీడియో తీయడం తప్పనిసరి. ఇక ఏడేళ్లు అంతకంటే ఎక్కువ శిక్షార్హమైన నేరాల్లో ఫోరెన్సిక్‌ను తప్పనిసరి చేయడం మరో పరిణామం.
- ఈ సందర్భంగా వీడియోగ్రఫీని తప్పనిసరి చేసింది. కేసును విచారించి, తీర్పు చెప్పడానికి నియమిత కాల వ్యవధిని బీఎన్ఎస్2 నిర్దేశించింది.
- వర్తమాన కాలానికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకొచ్చిన బీఎన్ఎస్2 ప్రజల సుఖశాంతులు, సామాజిక భద్రత, దేశసమైక్యత, సమగ్రతలను పరిరక్షించే లక్ష్యమే పరమావధిగా వుండటంతో, ప్రజలకు న్యాయవ్యవస్థ మరింత చేరువయ్యేందుకు వీలుకలుగుతుందని భావించవచ్చు.

Raghuram Sir

# 2024-ఫిబ్రవరి-మహిళ మొదటి వివాహము చట్టబద్ధంగా రద్దుకాకముందే రెండో భర్త భరణం ఇవ్వాల్సిందే-సుప్రీంకోర్టు తీర్పు

- మొదటి వివాహం చట్టబద్ధంగా రద్దుకాకముందే రెండో వివాహం చేసుకున్న మహిళకు భర్త విడాకులు ఇస్తే ఆమెకు భరణం ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్. ఉషారాణి వర్సెస్ మూడుదుల శ్రీనివాస్ కేసులో జస్టిస్ బీవీ నాగ రత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం తీర్పు చెప్పింది. ఉషారాణి అనే మహిళ 1999లో మొదట నోముల శ్రీనివాస్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకొని 2005లో విడిపోయారు. వివాహం రద్దు చేసుకోవాలని నిర్ణయించుకొని వారిద్దరూ 2005లో పరస్పర ఒప్పందం కుదుర్చుకొన్నారు. తర్వాత ఆమె 2006లో మూడుదుల శ్రీనివాస్ ను వివాహం చేసుకున్నారు. 2008లో వారికి బిడ్డ పుట్టింది. అనంతరం భార్యాభర్తల మధ్య స్పర్థలు తలెత్తడంతో ఆమె.. భర్త కుటుంబసభ్యులపై 498ఎ కింద కేసు పెట్టారు. 2012లో మెయింటెనెన్స్ కోసం హైదరాబాద్‌లోని కుటుంబ కోర్టుకు దరఖాస్తు చేసుకోగా కోర్టు ఉషారాణికి నెలకు రూ.3,500, బిడ్డకు రూ. 5,000 భరణం చెల్లించాలని ప్రతివాదిని ఆదేశించింది. ఆమె మొదటి వివాహం చట్టబద్ధంగా రద్దుకానందున మహిళకు భరణం చెల్లించాల్సిన అవసరంలేదని ప్రతివాది.. కుటుంబ కోర్టు తీర్పును సవాల్చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు.. బిడ్డకు మాత్రమే భరణాన్ని ఖరారు చేసి, మహిళకు ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఆమె తొలి వివాహం చట్టబద్ధంగా రద్దుకాకపోవడమే అందుకు కారణమని తెలిపింది. ఆ తీర్పును సవాల్‌చేస్తూ ఉషారాణి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సర్వోన్నత న్యాయస్థానం అన్ని విషయాలను పరిశీలించి కుటుంబకోర్టు తీర్పును సమర్థించింది. "సీఆర్పీసీ సెక్షన్ 125 కింద మెయింటెనెన్స్ కు ఉన్న సామాజిక న్యాయం ఉద్దేశాన్ని పరిగణలోకి తీసుకున్నప్పుడు మహిళకు భరణాన్ని తిరస్కరించడానికి మా మనస్సు అంగీకరించలేదు. మహిళ గురించి ముందే తెలిసి ప్రతివాది ఆమెను వివాహం చేసుకొని దాని విశేషాధికారాలు పొందాడు. బాధ్యత నిర్వర్తించాల్సి వచ్చినప్పుడు తప్పించుకొనేందుకు ప్రయత్నించాడు. ఇందులో మహిళ రద్దయిన తన రెండు వివాహాల నుంచి మెయింటెనెన్స్ కోరి ఉంటే ఇతను తప్పించుకోవడానికి వీలయ్యేది. మెయింటెనెన్స్ ఇవ్వడం అన్నది ఆమెకు కల్పించే లబ్ధి కాదు.. చట్టబద్ధ నైతిక హక్కు కుటుంబకోర్టు 2012లో ఈ మహిళకు ప్రకటించిన మెయింటెనెన్స్ ను పునరుద్ధరిస్తున్నాం" అని సుప్రీం కోర్టు ఈ తీర్పులో పేర్కొంది.

---

# 2024-ఫిబ్రవరి-రాజస్తాన్ అసెంబ్లీలో మతమార్పిడి బిల్లు

- రాజస్తాన్‌లోని బీజేపీ ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో మతమార్పిడుల నిరోధక బిల్లును ప్రవేశపెట్టింది. మార్పిడి నిరోధక బిల్లు ప్రకారం అక్రమంగా మత మార్పిడులను ప్రోత్సహించే వారికి నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేస్తారు. ఇటువంటి నేరాలపై కోర్టులు విచారణ చేపడతాయి. నేరం రుజువైతే 10 ఏళ్ల వరకు జైలు శిక్షతోపాటు రూ.50 వేల వరకు జరిమానా విధించొచ్చు. రెండో సారి తప్పు చేసిన వారికి రెట్టింపు శిక్షలకు అవకాశముంది. బాధితులకు రూ.5 లక్షల వరకు దోషులుగా తేలినవారు చెల్లించేందుకు కూడా ఇందులో ఏర్పాట్లున్నాయి. ఎవరైనా మతం మారాలని భావిస్తే 60 రోజులు ముందుగా సంబంధిత ధ్రువీకరణపత్రంతో జిల్లా మేజిస్ట్రేట్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మత స్వేచ్ఛ, లౌకికవాద సాధనే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకువచ్చినట్లు రాష్ట్ర ఆరోగ్య మంత్రి గజేంద్ర సింగ్ అసెంబ్లీలో ప్రకటించారు.

# బెయిల్‌కు సీఆర్‌పీసీ బేడీలకు బీఎన్ఎస్ఎస్ [BNSS]

- భారతీయ నాగరిక్ సురక్షా (రెండవ) సంహిత (ఇండియన్ సివిల్ ప్రొటెక్షన్ కోడ్) 2024 జూలై 1నుంచి అమల్లోకి వచ్చినది. 2023, ఆగస్టు 11న కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్‌సభలో ప్రవేశపెట్టారు.
- దీన్ని డిసెంబర్ 23న ఉపసంహరించుకొని, స్టాండింగ్ కమిటీ పరిశీలించి చేసిన కొన్ని సిఫారసులను ఇందులో చేర్చి భారతీయ నాగరిక్ సురక్ష (రెండవ) సంహిత 2023 పేరుతో డిసెంబర్ 12న లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టింది. డిసెంబర్ 20న లోక్‌సభ, 21న రాజ్యసభ ఈ బిల్లుకు ఆమోదం తెలుపగా డిసెంబర్ 25న రాష్ట్రపతి దీనికి ఆమోదముద్ర వేశారు.
- <u>**భారతీయ నాగరిక్ సురక్షా (రెండవ)సంహిత2023**</u>
- **సత్వర న్యాయానికి పెద్దపీట**
- వేగంతోపాటు సమర్థవంతంగా పనిచేసే న్యాయవ్యవస్థ ఉత్తమ పరిపాలనలో భాగం. సంక్లిష్టమైన లీగల్ ప్రక్రియల కారణంగా నేడు కోర్టుల్లో క్రిమినల్ కేసులు పెద్దసంఖ్యలో పెండింగ్‌లో ఉంటున్నాయి. కేసుల్లో దోష నిర్ధారణ చాలా తక్కువ స్థాయిలో ఉండటం, లీగల్ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని తగినంతగా వినియోగించకపోవడం, దర్యాప్తులో విపరీత జాప్యం, ఫోరెన్సిక్‌ను అవసరమైన రీతిలో ఉపయోగించకపోవడం వంటివి సత్వర న్యాయ నిర్ణయానికి పెద్ద అడ్డంకులుగా మారాయి. వీటివల్ల నిరుపేదల జీవితాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇటువంటి సమస్యల పరిష్కారానికి పౌరులే కేంద్రంగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కొనసాగించడం తక్షణావసరం. 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' మంత్రంతో ముందుకు సాగుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రతి పౌరుడికి సత్వర న్యాయం అందించడానికి కృతనిశ్చయంతో ఉన్న నేపథ్యంలో క్రిమినల్ చట్టాల ఫ్రేమ్‌వర్కును సమగ్రంగా సమీక్షించి, అందరికి అందుబాటులో వుండే, సత్వర న్యాయాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం 1973 నాటి కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష (రెండవ) సంహిత (ఇండియన్ సివిల్ ప్రొటెక్షన్ కోడ్) పేరుతో కొత్త చట్టాన్ని తీసుకు వచ్చింది.
- ఇండియన్ పీనల్ కోడ్, మరే ఇతర క్రిమినల్ నేరాలకు సంబంధించిన చట్టాల పరిధి కిందికి వచ్చే కేసుల్లో నిందితుడి అరెస్ట్, దర్యాప్తు, పరిశోధన, నేర విచారణ విధానాలను కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ 1973 నియంత్రిస్తుంది. క్రిమినల్ కేసుల్లో విచారణ జరపడానికి అవసరమైన యంత్రాంగాన్ని ఈ కోడ్ సమకూరుస్తుంది. ఫిర్యాదు నమోదు, విచారణ జరపడం, ఆదేశాలు జారీ చేయడం, ఈ ఆదేశాలకు వ్యతిరేకంగా అప్పీలును దాఖలు చేయడం వంటి ప్రక్రియలకు అవసరమైన విధానాలు ఈ కోడ్‌లో పొందుపరిచి ఉన్నాయి. ఇదిలా ఉండగా నేరంపై దర్యాప్తు, సమాచారాన్ని సేకరించి సమర్పించడం, సమన్లు జారీ చేయడం వంటి అంశాల్లో సాంకేతికత, ఫోరెన్సిక్ సైన్సును వినియోగించడానికి నూతన చట్టం వెసులుబాటు కల్పిస్తుంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ సమాచార సదుపాయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు. దర్యాప్తునకు, విచారణకు,

Raghuram Sir

తీర్పు చెప్పడానికి నియమిత కాలాన్ని నిర్దేశించడం బీఎన్ఎస్ఎస్2లోని ప్రత్యేకత. బాధితులకు ఎఫ్.ఐ.ఆర్. కాపీని అందజేయడం, దర్యాప్తులో ప్రగతిని డిజిటల్ మాధ్యమం ద్వారా ఎప్పటికప్పుడు వారికి తెలియజేయాలని ఈ చట్టం నిర్దేశిస్తున్నది. ఏడు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష పడే కేసుల్లో ప్రభుత్వం కేసును ఉపసంహరించుకునే ముందు, బాధితులకు దీని గురించి వినే అవకాశాన్ని కల్పించడాన్ని ఈ చట్టం తప్పనిసరి చేసింది. పెట్టీ తక్కువ తీవ్రత కలిగిన కేసుల్లో శీఘ్ర విచారణ జరపాలని బీఎన్ఎస్ఎస్2 స్పష్టం చేస్తున్నది. నిందితుడిని వీడియో కాన్ఫరెన్స్ వంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా విచారించవచ్చు. ఇందుకు అనుగుణంగా మెజిస్టీరియల్ లైన్‌ను కూడా క్రమబద్ధీకరించారు.

- <u>ఫోరెన్సిక్ ప్రాధాన్యం</u>
- ముఖ్యంగా ఏడేళ్లు అంతకంటే ఎక్కువ శిక్ష పడే కేసుల్లో బీఎన్ఎస్ఎస్2 ఫోరెన్సిక్ విచారణను నిర్దేశిస్తుంది. ఇటువంటి కేసుల్లో ఫోరెన్సిక్ నిపుణులు సంఘటనా స్థలానికి వచ్చి, ఫోరెన్సిక్ సాక్ష్యాలను సేకరించి వివరాలు నమోదు చేయాలి. అన్ని రకాల విచారణలు, దర్యాప్తులు, న్యాయ ప్రక్రియలు ఎలక్ట్రానిక్ పద్ధతిలోనే కొనసాగించాలి. డిజిటల్ సాక్ష్యాలను కలిగివుండే ఎలక్ట్రానిక్ సమాచార పరికరాలను దర్యాప్తు, విచారణలో అనుమతిస్తారు. ఒకవేళ నేరస్థుడు విచారణను తప్పించుకోవడానికి పారిపోయి ఇప్పట్లో అరెస్ట్ సాధ్యం కాకపోతే అతని పరోక్షంలోనే విచారణ కొనసాగించేందుకు ఈ నూతన చట్టం అనుమతిస్తుంది. దర్యాప్తు, న్యాయప్రక్రియల్లో, మాదిరి సంతకాలు (స్పెసిమెన్ సిగ్నేచర్లు), వేలి ముద్రలు, కంఠస్వర నమూనాలను సేకరించవచ్చు. ఇంకా అరెస్ట్ చేయని వ్యక్తి నుంచి కూడా పై నమూనాలను సేకరించవచ్చు.
- బీఎన్ఎస్ఎస్2, పదిహేను రోజుల పోలీసు కస్టడీకి అనుమతిస్తుంది. మొత్తం 60 నుంచి 90 రోజుల వరకు విధించే జ్యుడీషియల్ కస్టడీలో తొలి 40 నుంచి 60 రోజుల కాలంలో పోలీసు కస్టడీని పదిహేను రోజుల పాటు విడతలుగా విధించవచ్చు. ఈ మొత్తం కాలంలో ఒకవేళ పోలీసులు తమ కస్టడీ కాలాన్ని ముగించకపోతే నిందితుడికి బెయిల్ లభించే అవకాశం ఉండదు. నేర కార్యకలాపాల ద్వారా సంపాదించిన ఆస్తిని జప్తు చేసే అధికారాలకు, మనీలాండరింగ్ నిరోధక చట్టంలో పేర్కొన్న రక్షణలు ఏవీ ఉండవు. ఒక కేసులో అరెస్టయిన నిందితుడు, ఆ నేరానికి విధించే శిక్షలో సగానికంటే ఎక్కువకాలం నిర్బంధంలో గడిపితే, అతనికి బెయిల్ ఇవ్వడానికి సి.ఆర్.పి.సి. అనుమతిస్తుంది. అయితే ఎక్కువ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడికి బీఎన్ఎస్ఎస్2 బెయిల్ అనుమతించదు. వివిధ కేసులు, వేర్వేరు సెక్షన్ల కింద నమోదై ఉండటం వల్ల బెయిల్ ఇచ్చే పరిధి కుచించుకు పోతుంది. వ్యవస్థీకృత నేరాలు, సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన కేసుల్లో నిందితులకు బేడీలు వేయడానికి ఈ చట్టం అనుమతిస్తుంది. ప్రజల భద్రతకు సంబంధించి సి.ఆర్.పి.సి.లో పేర్కొన్న నిబంధనలను బీఎన్ఎస్ఎస్2లో యథాతథంగా ఉంచారు. విచారణ ప్రక్రియ, ప్రజల భద్రత అనేవి ప్రత్యేకమైన క్రియలు కనుక, వీటిని ఒకే చట్టం కింద లేక వేర్వేరు చట్టాల కింద నియంత్రించాలా, అనే విషయం ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. సి.ఆర్.పి.సి.లో మార్పుల విషయంలో గతంలో నియమించిన ఉన్నత స్థాయి కమిటీలు, శిక్షలు, నిందితుల హక్కుల విషయంలో చేసిన సిఫారసులను బీఎన్ఎస్ఎస్2లో చేర్చలేదు.
- <u>**సి.ఆర్.పి.సి.లో మార్పులు**</u>
- నిజానికి ఇండియన్ పీనల్ కోడ్ (1860) నిర్వహణ కోసం కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సి.ఆర్.పి.సి) పేరుతో విధానసంబంధ చట్టాన్ని 1973లో కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. నేరాలకు సంబంధించిన



Raghuram Sir

దర్యాప్తు, విచారణ, బెయిల్ మంజూరు వంటి అంశాలను ఇది వివరిస్తుంది. సి.ఆర్.పి.సి. మొట్టమొదటిసారి మనదేశంలో 1861లో అమల్లోకి తెచ్చారు. ముఖ్యంగా బహుళ చట్టవ్యవస్థలు అమల్లో ఉన్న నేపథ్యంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం సి.ఆర్.పి.సి. రూపకల్పన జరిగింది. తర్వాతి కాలంలో అనేకసార్లు దీనిలో సమయానుకూలంగా మార్పులు చేసుకుంటూ వచ్చారు. చివరకు 1973లో సి.ఆర్.పి.సి.ని రద్దుచేసి, యాంటిసిపేటరీ బెయిల్ వంటి కొత్త అంశాలతో నూతన సి.ఆర్.పి.సి.ని కేంద్రం అమల్లోకి తెచ్చింది. 2005లో మళ్లీ దీన్ని కేంద్ర ప్రభుత్వం సవరించి, 'ప్లీ ఆఫ్ బార్గెయినింగ్', అరెస్టయిన వ్యక్తుల హక్కులు వంటి అంశాలను చేర్చింది. సంవత్సరాలుగా సుప్రీంకోర్టు సి.ఆర్.పి.సి.కి విభిన్న మార్గాల్లో వ్యాఖ్యానించడమే కాకుండా దీని అనువర్తనాన్ని సవరిస్తూ వచ్చింది. వీటిల్లో ముఖ్యమైనవి

1. విచారణకు అర్హమైన కేసుల్లో ఎఫ్.ఐ.ఆర్. నమోదు తప్పనిసరి
2. ఏడేళ్ల కంటే తక్కువ శిక్ష పడే కేసుల్లో అరెస్ట్ మినహాయింపు
3. బెయిల్ ఇవ్వదగిన నేరాల్లో బెయిల్ తప్పనిసరిగా మంజూరు చేయాలి.

- ఇవే కాకుండా కస్టడీల్లో చేసే విచారణకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా సుప్రీంకోర్టు పేర్కొంది. ఇదే సమయంలో విచారణ మరింత వేగంగా జరగాలన్న అంశాన్ని నొక్కి చెప్పింది. అయినప్పటికీ బ్యాక్‌లాగ్‌లు, విచారణలో ఆలస్యం వంటి సమస్యలు నేరన్యాయ వ్యవస్థలో కొనసాగుతూనే ఉన్నాయి.
- **బీఎన్ఎస్ఎస్2లో చేసిన మార్పులు చేర్పులు**
- **విచారణ ఖైదీలు:** ఒక కేసులో విధించే శిక్షాకాలంలో సగం కంటే ఎక్కువ సమయం నిర్బంధంలో ఉన్న నిందితుడిని వ్యక్తిగత పూచీకత్తుపై తప్పనిసరిగా విడుదల చేయాలి. అయితే మరణశిక్ష పడే కేసుల్లో నిందితులకు ఇది వర్తించదు. బీఎన్ఎస్ఎస్2 దీనికి అదనంగా కొన్ని అంశాలను చేర్చింది.

1. జీవితఖైదు విధించే నేరాలు
2. ఒక వ్యక్తిపై ఒకటికంటే ఎక్కువ కేసులు విచారణలో ఉన్నప్పుడు, ఈ రకమైన విడుదల సాధ్యం కాదని స్పష్టం చేసింది.

- **వైద్య పరీక్షలు:** అత్యాచారంతో సహా వివిధ కేసులకు వైద్య పరీక్షలను సి.ఆర్.పి.సి. అనుమతిస్తోంది. కనీసం ఎస్.ఐ. స్థాయి పోలీసు అధికారి అభ్యర్థన మేరకు నిందితులకు వైద్య పరీక్షలను రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ నిర్వహించవచ్చు. అయితే ఏ పోలీసు అధికారి అయినా వైద్య పరీక్షలకు
- **అభ్యర్థించే అవకాశాన్ని బీఎన్ఎస్ఎస్2 కల్పిస్తుంది.**
- **ఫోరెన్సిక్ విచారణ:** కనీసం ఏడేళ్లు శిక్షపడే కేసుల్లో ఫోరెన్సిక్ విచారణను బీఎన్ఎస్ఎస్2 తప్పనిసరి చేసింది. ఇటువంటి కేసుల్లో నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్ నిపుణులు వచ్చి, ఫోరెన్సిక్ సాక్ష్యాలను సేకరిస్తారు. తాము సేకరించిన వివరాలను మొబైల్ ఫోన్లు లేదా మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరంలోనైనా వారు రికార్డు చేయవచ్చు. ఏదైనా ఒక రాష్ట్రం అటువంటి ఫోరెన్సిక్ సదుపాయం కలిగిలేకపోతే, మరో రాష్ట్రంలో ఉన్న ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.



Raghuram Sir

- **సంతకాలు, వేలిముద్రలు:** ఏ వ్యక్తినైనా సంతకం లేదా చేతి రాతను చూపాలని మేజిస్ట్రేట్ కోరేందుకు సి.ఆర్.పి.సి. అనుమతిస్తోంది. అయితే దీన్ని మరింత విస్తరించి ఒక వ్యక్తి వేలిముద్రలు, కంఠస్వర నమూనాలను కూడా తీసుకోవడానికి బీఎన్ఎస్ఎస్2 అనుమతించింది. ఇంకా అరెస్ట్ కాని వ్యక్తినుంచి ఈ నమూనాలను సేకరించేందుకు బీఎన్ఎస్ఎస్2 అనుమతిస్తుంది.

- **విధానాల అమలుకు కాలవ్యవధులు:** వేర్వేరు విధానాలకు వివిధ కాలవ్యవధులను బీఎన్ఎస్ఎస్2 పేర్కొంది. ఉదాహరణకు అత్యాచార బాధితులను పరీక్షించిన మెడికల్ ప్రాక్టీస్నర్లు వారం రోజుల్లోగా దర్యాప్తు అధికారికి తమ నివేదికను అందజేయాలి. అదేవిధంగా, ఒక కేసులో వాదనలు పూర్తయిన తర్వాత న్యాయమూర్తి 30 రోజుల్లోగా తీర్పు చెప్పాలి (దీన్ని 45 రోజుల వరకు పెంచారు). దర్యాప్తులో పురోగతిని 90 రోజుల్లోగా బాధితులకు వెల్లడించాలి. నిందితుడిపై ఆరోపణలకు సంబంధించి తొలి వాదనలు విన్న తర్వాత 60 రోజుల్లోగా సెషన్స్ కోర్టు ఆరోపణల స్వరూపాన్ని రూపొందించాలి (ఫ్రేమింగ్ ది చార్జెస్). కోర్టుల అధికారక్రమం: భారత్లో క్రిమినల్ వ్యవహారాల్లో తీర్పు చెప్పడంలో కోర్టుల అధికారక్రమాన్ని సి.ఆర్.పి.సి వివరించింది. అవి

1. **మేజిస్ట్రేట్ కోర్టులు:** చాలా క్రిమినల్ కేసులను విచారించే బాధ్యత ఉన్న సబార్డినేట్ కోర్టులు.
2. **సెషన్స్ కోర్టులు:** సెషన్స్ జడ్జి నేతృత్వం వహిస్తారు. మేజిస్ట్రేట్ కోర్టుల నుంచి అప్పీళ్లపై వాదనలు వింటారు.
3. **హైకోర్టులు:** క్రిమినల్ కేసులు, అప్పీళ్లపై వాదనలు విని నిర్ణయించే స్వాభావిక న్యాయపరిధి కలిగి ఉంటాయి.
4. **సుప్రీంకోర్టు:** హైకోర్టు నుంచి వచ్చిన అప్పీళ్లపై వాదనలు వింటుంది. కొన్ని అంశాలపై ఈ కోర్టుకు ప్రాథమిక న్యాయపరిధి ఉంటుంది.

- పది లక్షలకు మించిన జనాభా కలిగిన నగరాలను మెట్రోపాలిటన్ ప్రాంతాలుగా ప్రకటించే అధికారాన్ని సి.ఆర్.పి.సి. ఆయా రాష్ట్రాలకు కల్పిస్తుంది. అటువంటి ప్రాంతాల్లో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్లు పనిచేస్తారు. అయితే మెట్రోపాలిటన్ ప్రాంతాలు, మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్లు అనే వర్గీకరణను బీఎన్ఎస్ఎస్2 తొలగించింది.

- **<u>సి.ఆర్.పి.సిలోని ముఖ్యాంశాలు</u>**

- **నేరాల విభజన:** సి.ఆర్.పి.సి నేరాలను రెండు రకాలుగా విభజించింది. మొదటిది గుర్తించదగినవి కాగా రెండవది గమనార్హం కానివి. గుర్తించదగిన కేసుల్లో పోలీసులు నిందితుడిని ఏ విధమైన వారెంట్ లేకుండా అరెస్ట్ చేసి విచారించవచ్చు. అదే గమనార్హం కాని కేసుల్లో వారెంట్ తప్పనిసరి. కొన్ని కేసుల్లో బాధితుడు లేదా థర్డ్ పార్టీ ఫిర్యాదు చేయవచ్చు.

- **నేరాల స్వభావం:** సి.ఆర్.పి.సి. వివిధ రకాల క్రిమినల్ నేరాలను వివరించింది. ఇవి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన నుంచి హత్య వరకు ఉన్నాయి. ఇందులో బెయిల్ ఇవ్వదగ్గ, బెయిల్ నిరాకరించే నేరాల మధ్య తేడాను స్పష్టంగా వివరించివుంది. పోలీసు కస్టడీలో ఉన్న నిందితుడు ఏయే నేరాల్లో బెయిల్ పొందే హక్కు కలిగి ఉంటాడో కూడా ఇందులో పేర్కొనిఉంది.

Raghuram Sir

# నూతన న్యాయ చట్టాలు వాస్తవిక అంశాలు..

**భారతీయ సాక్ష్య అధినియం -2023 (అమలు 2024-జులై 1నుంచి)**

- సాక్ష్యాలకు సంబంధించి చట్టాన్ని ఏకీకృతం చేసే సంకల్పంతో 1872లో అప్పటి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 పేరుతో ఒక చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం 1872, సెప్టెంబర్ 1నుంచి అమల్లోకి వచ్చింది.
- నాటి ప్రముఖ బ్రిటిష్ లాయర్, జడ్జి, రచయిత, తత్వవేత్త సర్ జేమ్స్ ఫిడ్జ్‌జేమ్ స్టీఫెన్ చేసిన కృషి ఆధారంగా ఈ ఎవిడెన్స్ యాక్ట్ రూపుదిద్దుకుంది. సాక్ష్యాల ఆధారంగా చట్టాన్ని సుసంఘటితం చేయడం వల్ల ఒక కేసుకు సంబంధించిన వాస్తవాలపై కోర్టులు ఒక నిర్దిష్ట అవగాహనకు వచ్చి తీర్పు చెప్పడానికి వీలు కలుగుతుందనేది దీన్ని అమల్లోకి తేవడం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.
- భారత ప్రజాస్వామ్యంలో ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌తో సహా నేరన్యాయ చట్టాలను (క్రిమినల్ లా) సమగ్రంగా సమీక్షించి వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా రూపుదిద్దాలన్న డిమాండ్ స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి కొనసాగుతూనే ఉంది. నిజానికి లా ఆఫ్ ఎవిడెన్స్ (సాక్ష్యాలకు సంబంధించిన చట్టం) దృఢమైన విధానపరమైన చట్టం కాదు. ఇది 'విశేషణ చట్టం' (adjective law) విభాగం కిందికి వస్తుంది. ఇది అర్జీ లేదా మనవి (కోర్టులో) చేసుకునే ప్రక్రియను నిర్వచిస్తుంది. దీని ద్వారానే విధానపరమైన చట్టాలు క్రియాత్మకమవుతాయి. అయితే ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలు గత ఐదు దశాబ్దాలుగా దేశం సాధించిన సాంకేతిక ప్రగతికి అనుగుణంగా లేకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఇతర విషయాలకు సంబంధించి ఈ నూతన చట్టం కింది అంశాలను విశదీకరించింది.

1. ఇది ఎలక్ట్రానిక్ రూపంలో సాక్ష్యాన్ని అందించే వెసులుబాటు కల్పిస్తుంది. దీనికి అనువుగా సాక్షులు, నిందితులు, నిపుణులు, బాధితులు తమవద్ద ఉన్న ఎలక్ట్రానిక్ రూపంలోని సాక్ష్యాలతో కోర్టులో ప్రవేశించవచ్చు.
2. కోర్టుకు సమర్పించే డాక్యుమెంట్ల మాదిరిగానే, ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ రికార్డులను అనుమతించడానికి వీలు కల్పించింది.
3. ఇది అనుబంధ సాక్ష్యాల పరిమితిని మరింతగా విస్తరింపజేసింది.
4. అనుమతించదగిన వాస్తవాలకు వాటికి సంబంధించిసర్టిఫికేషన్‌కు కొన్ని పరిమితులుండాలని ఇది కోరుతున్నది. ప్రవేశపెట్టిన ప్రతిపాదిత బిల్లు మరింత కచ్చితంగా ఉండాలని, ఒక కేసుకు సంబంధించిన వాస్తవాలు, పరిస్థితులను సాక్ష్యాల రూపంలో అంచనా వేయడానికి ఏకీకృత నిబంధనలు అవసరమని ఈ చట్టం పేర్కొంటున్నది.

- భారతీయ సాక్ష్య బిల్లు2023 పేరుతో కేంద్ర ప్రభుత్వం 2023 ఆగస్టు 11న ప్రవేశపెట్టింది. అయితే దాన్ని ఉపసంహరించుకొని స్టాండింగ్ కమిటీ పరిశీలించి చేసిన కొన్ని సిఫారసులను ఇందులో చేర్చి భారతీయ సాక్ష్య (రెండవ) బిల్లు2023 పేరుతో డిసెంబర్ 12న ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 2023, డిసెంబర్ 25న ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. భారతీయ సాక్ష్య బిల్లు 2023 నిబంధనలు 2024, జూలై 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. భారతీయ సాక్ష్య (రెండవ) బిల్లు-2023లో మొత్తం 170 సెక్షన్లున్నాయి.

## ముఖ్యాంశాలు

- ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్1872 (ఐ.ఇ.ఎ) స్థానంలో జూలై 1వ తేదీ నుంచి భారతీయ సాక్ష్య (రెండవ) బిల్లు 2023 (బీఎస్‌బీ2) అమల్లోకి రానుంది. ఐ.ఇ.ఎలో పేర్కొన్న చాలా నిబంధనలను యథాతథంగా ఇందులో కూడా కొనసాగించారు. ముఖ్యంగా అంగీకారం, వాస్తవాల పొందిక, నిరూపించుకునే బాధ్యత వంటి అంశాల్లో ఏవిధమైన మార్పులు చేయలేదు. ఐ.ఇ.ఎ రెండు రకాల సాక్ష్యాలను సమకూరుస్తుంది. మొదటిది డాక్యుమెంట్ల రూపంలో రెండవది మౌఖిక పరమైనది. మొదటి దాన్ని ప్రాథమిక సాక్ష్యమని రెండవదాన్ని ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యమని పేర్కొంటారు. డాక్యుమెంట్ల రూపంలో సమర్పించే ప్రాథమిక సాక్ష్యంలో ప్రధానంగా ఒరిజినల్ డాక్యుమెంట్లనే సమర్పిస్తారు. ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యంలో ఒరిజినల్ డాక్యుమెంట్లలో ఉన్న సమాచారాన్ని మరో రూపంలో ప్రవేశపెట్టడం చేస్తారు. బీఎస్‌బీ2 ఈ రెండింటిని ఎటువంటి మార్పులేకుండా కొనసాగించినా అదనంగా ఎలక్ట్రానిక్ రికార్డులను, డాక్యుమెంట్లుగా పరిగణించింది. ఐ.ఇ.ఎ. ఎలక్ట్రానిక్ రికార్డులను ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యాలుగా పరిగణిస్తే, బీఎస్‌బీ2 ఎలక్ట్రానిక్ రికార్డులను ప్రాథమిక సాక్ష్యాలుగా గుర్తించింది. సెమీకండక్టర్ మెమరీ లేదా కమ్యూనికేషన్ పరికరాల్లో (స్మార్ట్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు) నిక్షిప్తమైన సమాచారాన్ని బీఎస్‌బీ2 రికార్డులుగా పేర్కొంది. మౌఖిక లేదా లిఖితపూర్వకంగా అంగీకరించడం, డాక్యుమెంట్‌ను పరిశీలించడంలో నిపుణుడైన వ్యక్తి, డాక్యుమెంట్‌ను పరిశీలించిన అనంతరం ఇచ్చే వాంగ్మూలాన్ని ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యంగా బీఎస్‌బీ2 గుర్తించింది.

Raghuram Sir

**ఎలక్ట్రానిక్ సాక్ష్యం**

- ఎలక్ట్రానిక్ రికార్డులు ట్యాంపరింగ్‌కు గురయ్యే అవకాశముందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దర్యాప్తు సందర్భంగా అటువంటి రికార్డులు ట్యాంపరింగ్‌కు లేదా వాటిల్లోని విషయంలో మార్పులు చేర్పులు చేయడం వంటి ప్రమాదం ఉన్న నేపథ్యంలో, అటువంటి రికార్డులను ఆమోదించేందుకు అవసరమైన నిబంధనలను బీఎస్‌బీ2 పేర్కొంది. దీని ప్రకారం అటువంటి రికార్డులను ప్రవేశపెట్టేముందు వాటి సప్రమాణికతను నిర్ధారిస్తూ ఒక సర్టిఫికెట్‌ను సమర్పించాలి. కొన్ని ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లకు ఇటువంటి సర్టిఫికెట్ జత చేయాల్సిన అవసరం ఉండకపోవచ్చు. అటువంటి డాక్యుమెంట్లను బీఎస్‌బీ2 వర్గీకరించింది. ఇది వివాదానికి కారణభూతమయ్యే అవకాశముంది. పోలీసు కస్టడీలో నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా కనుగొన్న వాస్తవాన్ని నిరూపించాలనేది ఐ.ఇ.ఎ. నిబంధన. బీఎస్‌బీ2 ఈ నిబంధనను యథాతథంగా ఉంచింది. అయితే పోలీసు కస్టడీలో నిందితులతో బలవంతంగా చెప్పించే అవకాశాలే ఎక్కువని కోర్టులు, వివిధ కమిటీలు స్పష్టం చేశాయి. ఒక నిందితుడు పోలీసు కస్టడీలో ఉన్నప్పుడు చెప్పిన విషయాలను విశ్వసించవచ్చునని ఐ.ఇ.ఎ, బీఎస్‌బీ2లు పేర్కొన్నాయి. బయట చెప్పే విషయాలను అంగీకరించాల్సిన అవసరం లేదన్నది వాటి అభిప్రాయం. లా కమిషన్ ఈ వివక్షను తొలగించాలని సిఫారసు చేసింది. లా కమిషన్ చేసిన సిఫారసుల్లో చాలావాటిని బీఎస్‌బీ2లో చేర్చలేదు. పోలీసు కస్టడీలో నిందితుడు గాయపడినప్పుడు, పోలీసు అధికారే వీటికి కారణమని అనుమానించవచ్చునని చేసిన లా కమిషన్ సిఫారసును పట్టించుకోలేదు.

**కోర్టుల్లో చెప్పే సాక్ష్యమే ఆమోదయోగ్యం**

- భారతీయ కోర్టుల్లో సాక్ష్యాల ఆమోదయోగ్యతను ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐ.ఇ.ఎ.)1872 వివరిస్తుంది. ఇది సివిల్, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌కు వర్తిస్తుంది. తర్వాతి కాలంలో నేరసంబంధ సంస్కరణలు, సాంకేతిక అభివృద్ధి నేపథ్యంలో ఐ.ఇ.ఎ.లో తదనుగుణంగా ప్రభుత్వాలు మార్పులు చేర్పులు చేస్తూ వచ్చాయి. 2000 సంవత్సరంలో ఎలక్ట్రానిక్ రికార్డులను ద్వితీయ స్థాయి సాక్ష్యాలుగా స్వీకరించడానికి వీలు కల్పించేవిధంగా ఐ.ఇ.ఎ.లో నాటి యు.పి.ఎ. ప్రభుత్వం సవరణలు చేసింది. 2013లో అప్పటి యు.పి.ఎ. ప్రభుత్వం అత్యాచార కేసుల్లో అంగీకారానికి సంబంధించిన నిబంధనలను ఐ.ఇ.ఎ.లో చేర్చింది. దీని ప్రకారం మహిళ అంగీకరించిందన్న అంశాన్ని నిరూపించుకోవాల్సిన బాధ్యతను నిందితుడికి బదలాయించింది. ఈ అంగీకార నిర్ధారణకు బాధితురాలి ప్రవర్తన, లైంగిక చరిత్రకు సంబంధం లేదని స్పష్టం చేసింది. ఐ.ఇ.ఎ.ను పలు సందర్భాల్లో పరిశీలించిన లా కమిషన్ కొన్ని కీలక సవరణలను సిఫారసు చేసింది. ముఖ్యంగా కస్టడీలో పోలీసుల హింస, నిందితులు అంగీకరించినట్టుగా పోలీసులు చెప్పే అంశాల స్వీకారయోగ్యత, క్రాస్ ఎగ్జామినేషన్‌ల విషయంలో చేపట్టాల్సిన మార్పులకు సంబంధించినవే ఈ సిఫారసులు.
- భారతీయ సాక్ష్య (రెండవ) బిల్లు2023లో ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లో పేర్కొన్న చాలా నిబంధనలను యథాతథంగా ఉంచారు. అవి:
- ఆమోదయోగ్య సాక్ష్యం: న్యాయ వ్యవహారాల్లో భాగస్వాములుగా ఉన్న పార్టీలు మాత్రమే ఆమోదయోగ్య సాక్ష్యాన్ని ఇవ్వగలవు. ఆమోదయోగ్య సాక్ష్యాన్ని రెండు రకాలుగా వర్గీకరించారు. మొదటిది 'వాస్తవిక అంశాలు', రెండవది 'సంగత సత్యాలు'. న్యాయ వ్యవహారంలో ఉనికి, స్వభావం, ఏదైనా హక్కు పరిధి, పాత్ర, దావా అనర్హత లేదా నిరాకృతత్వాలను నిర్ణయించేది వాస్తవిక అంశాలు మాత్రమే. సంగత సత్యాలంటే కేసుకు సంబంధించినవై ఉంటాయి. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ రెండు రకాల సాక్ష్యాలను పేర్కొంది. ఒకటి డాక్యుమెంట్ల రూపంలో సమర్పించేది కాగా రెండవది మౌఖికంగా చెప్పేది.
- **నిరూపిత వాస్తవం:** సమర్పించిన సాక్ష్యాన్ని బట్టి 'నిజం' ఉన్నదని లేదా కేసు ఉన్న పరిస్థితుల్లో ఒక వివేకవంతుడైన వ్యక్తి 'నిజం' ఉన్నదని భావించినప్పుడు ఏవిధంగా వ్యవహరిస్తాడనేది విశ్వాసంలోకి తీసుకున్నప్పుడు కోర్టు నిరూపిత వాస్తవంగా పరిగణించవచ్చు.
- **పోలీసులు సమర్పించే నేరాంగీకార వాంగ్మూలాలు:** ఒక పోలీసు అధికారి ఎదుట నేరాన్ని ఒప్పుకోవడం, పోలీసు కస్టడీలో నేరాంగీకారాన్ని స్వీకారయోగ్యమైనవిగా పరిగణించరు. అయితే వీటిని ఒక మేజిస్ట్రేట్ రికార్డు చేసినట్లయితే అర్హమైనవిగా పరిగణిస్తారు. నిందితుడు పోలీసు కస్టడీలో వెల్లడించిన సమాచారం ఆధారంగా ఒక నిజాన్ని వెలికితీయగలిగినప్పుడు, సదరు సమాచారాన్ని అంగీకారయోగ్యమైనదిగా పరిగణించవచ్చు. అయితే ఆ సమాచారం కనుగొన్న నిజానికి మాత్రమే సంబంధించినదై ఉండాలి.

**బీఎస్‌బీ2లో ప్రతిపాదించిన మార్పులు**

- **డాక్యుమెంట్ల రూపంలో సాక్ష్యాలు:** ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ రాత ప్రతులు, మ్యాప్‌లు, క్యారికేచర్లను డాక్యుమెంటరీ సాక్ష్యాలుగా పరిగణించింది. అయితే బీఎస్‌బీ2 ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను కూడా డాక్యుమెంటరీ సాక్ష్యంగా చేర్చింది. నిజప్రతి (ఒరిజినల్ డాక్యుమెంట్) అందులో భాగాలుగా ఉన్న ఎలక్ట్రానిక్ రికార్డులు, వీడియో రికార్డులను ప్రాథమిక సాక్ష్యాలుగా పరిగణిస్తారు. ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యాలుగా డాక్యుమెంట్లు, మౌఖిక సాక్ష్యాలను పరిగణిస్తారు. అయితే ఇవి నిజప్రతిలో ఉన్న అంశాలేనని నిరూపించాలి. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లో పేర్కొన్న ఈ వర్గీకరణను బీఎస్‌బీ2 కొనసాగించింది.

Raghuram Sir

- **మౌఖిక సాక్ష్యం:** ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం, కేసు విచారణ సందర్భంగా కోర్టులో మౌఖికంగా వెల్లడించే అంశాలను మౌఖిక సాక్ష్యంగా పరిగణిస్తారు. బిఎస్‌బి2 ఈ మౌఖిక సాక్ష్యాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఇవ్వడానికి అనుమతిస్తుంది. దీని ప్రకారం సాక్షులు, నిందితులు, బాధితులు ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా తమ సాక్ష్యాలను చెప్పవచ్చు.
- **ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ సాక్ష్యాల స్వీకారయోగ్యత:** కంప్యూటర్లలో ఆప్టికల్ లేదా మ్యాగ్నటిక్ మీడియా రూపంలో నిక్షిప్తమైన లేదా ప్రచురించిన సమాచారాన్ని డాక్యుమెంటరీ సాక్ష్యంగా పరిగణిస్తారు. అటువంటి సమాచారాన్ని కొన్ని కంప్యూటర్లలో నిక్షిప్తం చేయవచ్చు. ఎలక్ట్రానిక్, డిజిటల్ రికార్డులకు, పేపర్ రికార్డులతో సమాన ప్రాధాన్యతను బీఎస్‌బీ2 కల్పిస్తోంది. సెమీకండక్టర్ మెమరీ లేదా స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల వంటి కమ్యూనికేషన్ ఉపకరణాల్లో నిక్షిప్తమైన సమాచారాన్ని కూడా ఎలక్ట్రానిక్ రికార్డులుగా బీఎస్‌బీ2 పరిగణిస్తుంది. ఈమెయిల్స్, సర్వర్ లాగ్స్, స్మార్ట్ ఫోన్స్, లొకేషనల్ ఎవిడెన్స్ మరియు వాయిస్ మెయిల్స్ కూడా ఎలక్ట్రానిక్ రికార్డుల పరిధిలోకే వస్తాయి.
- **ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యం:** లిఖితపూర్వక, మౌఖిక అంగీకారాలను, డాక్యుమెంట్లను పరిశీలించే నైపుణ్యమున్న వ్యక్తి డాక్యుమెంట్‌ను పరిశీలించిన తర్వాత ఇచ్చే సాక్ష్యాన్నిబీఎస్‌బీ2 ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యంగా పరిగణిస్తుంది.
- **ఉమ్మడి విచారణ:** ఒకే నేరానికి సంబంధించి ఒకరికంటే ఎక్కువ మంది వ్యక్తులను విచారిస్తే దాన్ని ఉమ్మడి విచారణ అంటారు. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం ఒక కేసుకు సంబంధించి ఉమ్మడి విచారణ సందర్భంగా ఒక నిందితుడు నేరాన్ని అంగీకరించినప్పుడు, మరో నిందితుడిపై దీని ప్రభావం రుజువైతే, ఇద్దరూ నేరాన్ని అంగీకరించినట్టుగా పరిగణిస్తారు. బీఎస్‌బీ2 ఈ నిబంధనను మరింత విస్తృతంగా వివరించింది. ఒక కేసుకు సంబంధించి కొంతమంది నిందితులను విచారించినప్పుడు, వారిలో ఒక నిందితుడు పరారీలో ఉన్నా, అరెస్ట్ వారెంట్‌కు స్పందించకపోయినా అతడు కూడా ఈ ఉమ్మడి విచారణలో భాగంగానే పరిగణించాలని బీఎస్‌బీ2 స్పష్టం చేసింది.

Raghuram Sir

## వివిధకేసులలో రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించబడిన సవరణలు

## Important Cases Declaring Amendments as Unconstitutional

| | **Case** | **Amendment Challenged in the Supreme Court**<br>సుప్రీంకోర్టులో సవాలుచేయబడిన సవరణలు | **Provision Declared as Unconstitutional by the Supreme Court**<br>సుప్రీంకోర్టు చేత రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించిన భాగం, సెక్షన్ లేదా క్లాజ్ |
|---|---|---|---|
| 1. | Golak Nath vs. State of Punjab (1967) | 17th Amendment Act, 1964 | 17th Amendment (in part) |
| 2. | Kesavananda Bharati vs. State of Kerala (1973) (famous as the Fundamental Rights case) | 25th Amendment Act, 1971 | Article 31C (in part) |
| 3. | Indira Nehru Ghandhi vs. Raj Narain (1975) (famous as the Election case) | 39th Amendment Act, 1975 | Article 329A (clause 4) |
| 4. | Minerva Mills vs. Union of India (1980) | 42nd Amendment Act, 1976 (in part) | Article 368 (clauses 4 & 5) and Article 31C |
| 5. | P. Sambamurthy vs. State of Andhra Pradesh (1986) | 32nd Amendment Act, 1973 | Article 371D (clause 5 and its proviso) |
| 6. | Kihoto Hollohan vs. Zachillhu (1992) (famous as the Defectioncase) | 52nd Amendment Act, 1985 | Tenth Schedule (Paragraph 7) |
| 7. | L. Chandra Kumar vs. Union of India (1997) | 42nd Amendment Act, 1976 | Article 323A (sub(d) of clause 2) and Article 323B (sub-clause (d) of clause 3) |
| 8. | Supreme Court Advocates-on-Record Association vs. Union of India (2015) (famous as the Fourth Judges case) Collegium Reopen Case | 99th Amendment Act, 2014 | 99th Amendment (total) |
| 9. | Union of India vs. Rajendra N Shah (2021) | 97th Amendment Act, 2011 | 97th Amendment (in part) |

Raghuram Sir

# 2024 జులై - విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలు భరణానికి అర్హులు - సుప్రీంకోర్టు కీలక తీర్పు

- విడాకులు తీసుకున్న ముస్లిం మహిళ నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ)లోని సెక్షన్ 125 ప్రకారం భర్త నుంచి వారు భరణం కోరవచ్చని సుప్రీంకోర్టు జులై కీలక తీర్పు వేలువరించింది. అందుకు విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలు భరణానికి అర్హులే.
- సీఆర్పీసీలోని సెక్షన్ 125ను విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు వర్తింపజేయకపోతే అది రాజ్యాంగంలోని అధికరణం 15(1) ఉల్లంఘన కిందికే వస్తుంది.
- సీఆర్పీసీలోని సెక్షన్ 125 వీరికి వర్తిస్తుంది
- ఇది లౌకిక నిబంధన.. దీనికి మతంతో సంబంధం లేదు
- 1986 నాటి ముస్లిం మహిళల చట్టం ఇందుకు అడ్డురాదు
- భరణాన్ని దానంగా చూడకూడదు.. అది స్త్రీల హక్కు
- సీఆర్పీసీలోని సెక్షన్ 125న్ను విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు వర్తింపజేయకపోతే అది రాజ్యాంగంలోని అధికరణం 15(1) ఉల్లంఘన కిందికే వస్తుంది. కులం, మతం, లింగం, ప్రాంతం, పుట్టిన ప్రాంతం ఆధారంగా ఏ పౌరుడిపైనా వివక్ష చూపకూడదని ఆ అధికరణం చెబుతోంది. ముస్లిం మహిళలు తక్షణ ట్రిపుల్ తలాక్ లాంటి అక్రమ పద్ధతుల్లో విడాకులు తీసుకున్నా సెక్షన్ 125 కింద భరణం కోరే హక్కు ఉంటుంది.

## తీర్పులో సుప్రీం ధర్మాసనం

- విడాకులు తీసుకున్న ముస్లిం మహిళ నేర శిక్షాస్మృతి(సీఆర్పీసీ)లోని సెక్షన్ 125 ప్రకారం భర్త నుంచి భరణం కోరొచ్చని సుప్రీంకోర్టు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. ఇందుకు 1986 నాటి ముస్లిం మహిళల (విడాకులపై హక్కుల రక్షణ) చట్టం అడ్డురాదని స్పష్టంచేసింది. వివాహమైన మహిళలందరికీ సీఆర్ పీసీలోని సెక్షన్ 125 వర్తిస్తుందని, ఇది లౌకిక నిబంధన అని తేల్చిచెప్పింది. ముస్లిం మహిళలు ఇందుకు మినహాయింపు కాదని పేర్కొంది. అంతేకాదు.. భరణాన్ని దానంగా చూడకూడదని.. అది మహిళల హక్కు అని తెలిపింది. తన భార్యకు భరణం చెల్లించాలంటూ కుటుంబ కోర్టు జారీచేసిన ఆదేశాల్లో జోక్యం చేసుకోవడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ.. మహమ్మద్ అబ్దుల్ సమద్ వేసిన పిటిషన్నను కొట్టివేస్తూ న్యాయమూర్తులు జస్టిస్ బి. వి. నాగరత్న, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం బుధవారం 99 పేజీల తీర్పును వెలువరించింది. "ముస్లిం చట్టం కింద వివాహం చేసుకున్న లేదా విడాకులు తీసుకున్న మహిళకు సీఆర్పీసీలోని సెక్షన్ 125, ముస్లిం మహిళల చట్టం-1986 వర్తిస్తాయి. విడాకులు తీసుకున్న ముస్లిం మహిళ ఈ రెండు చట్టాల ద్వారా, లేదా ఏదో ఒక చట్టం ద్వారానైనా ఉపశమనం పొందొచ్చు. ఎందుకంటే 1986 చట్టం.. సెక్షన్ 125ని అడ్డుకొనేది కాదు'' అని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా కొన్ని కీలక చేసింది. భరణాన్ని దానంగా చూడకూడదని, అది లింగ సమానత్వానికి దోహదం చేసే అంశమని పేర్కొంది. ఈ కేసుపై జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ వేర్వేరుగా తీర్పులు రాశారు. అయితే ఒకే అభిప్రాయాన్ని వెల్లడించారు.

### మహిళలకు ఆర్థిక సాధికారతనివ్వాలి

- భారతీయ మహిళలకు ఆర్థిక సాధికారతనివ్వాల్సిన అవసరం గురించి తీర్పులో జస్టిస్ బి.వి. నాగరత్న చెప్పారు. "స్వతంత్ర ఆర్థిక వనరులు లేని భార్య మానసికంగానే కాకుండా ఆర్థికంగానూ తమపై ఆధారపడుతుందన్న వాస్తవాన్ని కొందరు భర్తలు గ్రహించరు. ఓ గృహిణిగా



Raghuram Sir

మహిళ.. ప్రేమ, ఆప్యాయత తప్ప మరే ప్రతిఫలాన్ని ఆశించకుండా కుటుంబం కోసం పనిచేస్తుంది. భర్త, అతని కుటుంబం నుంచి కాస్త గౌరవాన్ని, భరోసాను మాత్రమే కోరుకుంటుంది. ఆ మాత్రం కూడా చాలా కుటుంబాల్లో మహిళలకు లభించడం లేదు. భార్యకు ఆర్థిక సాధికారత కల్పించాలి. ఇంటి ఖర్చులకే కాదు.. వ్యక్తిగత ఖర్చులకూ ఆర్థిక వనరులు అందించాలి. కనీసం ఉమ్మడి బ్యాంక్ ఖాతా లేదా ఏటీఎం కార్డును ఆమెకూ అందుబాటులో ఉంచాలి" అని పేర్కొన్నారు.

## రాజ్యాంగానికి ముప్పు తొలగిపోయింది: భాజపా

♦ సుప్రీంకోర్టు తీర్పును భాజపా స్వాగతించింది. విడాకులు తీసుకున్న ముస్లిం మహిళకు భర్త నుంచి భరణం కోరే హక్కు ఉందని న్యాయస్థానం పేర్కొనడం ద్వారా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యాంగానికి తెచ్చిన ముప్పును తొలగించిందని పేర్కొంది. "షా బానో కేసులో ముస్లిం మహిళకు భర్త భరణం చెల్లించాలని సుప్రీంకోర్టు (1985) తీర్పు ఇచ్చింది. అయితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆతీర్పును అధిగమించడానికి పార్లమెంటులో చట్టం తెచ్చింది. ఇప్పుడు సుప్రీంకోర్టు.. ముస్లిం మహిళలకు భారీ ఉరటనిచ్చింది" అని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుధాంశు త్రివేది పేర్కొన్నారు.

## షాబానో కేసును గుర్తుకు తెచ్చిన తీర్పు

♦ సీఆర్పీసీలోని సెక్షన్ 125 కింద ముస్లిం మహిళ తన భర్త నుంచి భరణం కోరొచ్చంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.. మళ్లీ 1985 నాటి షా బానో బేగం కేసును గుర్తుకు తెచ్చింది. ముస్లిం మహిళకు భరణం చెల్లించాల్సిందేనని 1985లో రాజ్యాంగ ధర్మాసనం.. మహమ్మద్ ఖాన్ వర్సెస్ షా బానో బేగం కేసులో ఏకగ్రీవంగా తీర్పిచ్చింది. ఇద్దత్ గడువు (విడాకులు తీసుకున్న తర్వాత మూడు నెలల) దాటిన తర్వాత కూడా ముస్లిం భర్త.. భరణం చెల్లించాలన్న ఈ తీర్పు భారీ వివాదమే రేపింది. రాజకీయంగానూ దుమారం రేగింది. ఈ అంశంపై తమ విధానం స్పష్టం చేయడానికి రాజీవ్ గాంధీ నేతృత్వంలోని నాటి కేంద్ర ప్రభుత్వం ముస్లిం మహిళల (విడాకుల హక్కు రక్షణ) చట్టం–1986ను తెచ్చింది. విడాకులు తీసుకొనే సమయంలో ముస్లిం మహిళలు వేటికి అర్హులో ఇందులో పొందుపరిచారు. రాజ్యాంగపరంగానూ 1986 చట్టం చెల్లుబాటును డానియల్ లతీఫీ కేసులో సుప్రీంకోర్టు సమర్థించింది. ఉమ్మడి పౌరస్మృతి, లింగ సమానత్వం అంశాలనూ షా బానో కేసులో రాజ్యాంగ ధర్మాసనం చర్చించింది. ముస్లిం మహిళలకు వివాహం, విడాకుల అంశాల్లో సమానహక్కులు ఉండాలన్న అంశాన్ని ఈ తీర్పే తెరపైకి తీసుకొచ్చింది. విడాకులిచ్చిన తన భర్త నుంచి భరణం కోసం కోర్టును షా బానో ఆశ్రయించారు. జిల్లా కోర్టునుంచి ప్రారంభమైన ఈ కేసు.. రాజ్యాంగ ధర్మాసనం వరకు వెళ్లింది. బుధవారం వెలువరించిన తీర్పులోనూ జస్టిస్ బి. వి. నాగరత్న, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం.. షాబానో తీర్పును ఉటంకించింది. విడాకులు తీసుకున్న మహిళ, తీసుకుంటున్న మహిళ విషయంలో ముస్లిం భర్త బాధ్యతను షాబానో కేసు వివరంగా పేర్కొందని.. సీఆర్పీసీలోని సెక్షన్ 125 ప్రకారం.. భరణం కోరే హక్కు అందుబాటులో ఉంటుందన్న విషయాన్ని ఆనాటి రాజ్యాంగ ధర్మాసనం ప్రస్తావించిన అంశాన్ని న్యాయమూర్తులు గుర్తు చేశారు.

## కేసు నేపథ్యమిదీ..

♦ తనకు విడాకులు ఇచ్చిన మాజీ భర్త అబ్దుల్ సమద్ నుంచి సీఆర్ పీసీ సెక్షన్ 125 కింద భరణం ఇప్పించాలని కోరుతూ తెలంగాణకు చెందిన ముస్లిం మహిళ ఒకరు కోర్టును ఆశ్రయించారు. ఆమెకు నెలకు రూ.20వేలు చెల్లించాలని కుటుంబ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 1986 చట్టం ప్రకారం 2017లో విడాకులు తీసుకున్న తనకు సీఆర్పీసీ సెక్షన్ 125 కింద భరణం చెల్లించాలని ఆదేశించడం చట్టవిరుద్ధమంటూ సమద్ ఆ ఉత్తర్వులను తెలంగాణ హైకోర్టులో సవాల్చేశారు. ఇందులో జోక్యం చేసుకోవడానికి హైకోర్టు నిరాకరించింది. అయితే భరణం మొత్తాన్ని రూ.10వేలకు తగ్గించింది. కేసు విచారణను ఆరునెలల్లోపు పూర్తిచేయాలని కుటుంబ కోర్టును ఆదేశిస్తూ 2023 డిసెంబర్ 13న ఉత్తర్వులను వెలువరించింది. వీటిని సవాల్చేస్తూ సమద్ దాఖలుచేసిన అప్పీల్ను ఇప్పుడు సుప్రీంకోర్టు కొట్టివేసింది.

---

**Note: మైనార్టీ భాషల కమిషనర్ 350–బి ప్రధాన కార్యాలయం 1957లో ఢిల్లీలో ఏర్పాటు చేయబడినది. తరువాత అలహాబాద్ కి మార్చబడి తిరిగి ప్రస్తుతం ఢిల్లీకి మార్చారు.**

Raghuram Sir

# 18వ లోక్ సభ UPDATES

- లోక్‌సభ ఎన్నికలు ఏడు విడతల్లో 2024 ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు జరిగాయి. ఈ సారి ఎన్నికల ప్రక్రియ 82 రోజులు జరిగాయి.
- నాలుగో విడతలో 2024 మే 13న తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్లో లోక్‌సభతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయి.
- 1952లో తొలి ఎన్నికల ప్రక్రియ 119 రోజులు జరిగింది.
- 2024 ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెల్లడించారు.
- దేశంలో మొత్తం ఓటర్లు 97.8 కోట్లు
- పురుష ఓటర్లు 49.72 కోట్లు
- మహిళా ఓటర్లు 47.1 కోట్లు
- నమోదైన ఓటింగ్ శాతం 66.61 శాతం (పోస్టల్ బ్యాలట్‌తో కలిపి)
- తొలి సార్వత్రిక ఎన్నికల్లో 44.87 శాతం ఓటింగ్ నమోదైంది
- లోక్‌సభకు తొలిసారి 1971లో మధ్యంతర ఎన్నికలు జరిగాయి.
- 18వ లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. వీటితో పాటు 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి.

**ఎన్నికల వ్యయపరిమితి**

- 2024లో పెద్ద లోక్‌సభ నియోజకవర్గాల్లో రూ. 95,00,000, చిన్న లోక్‌సభ నియోజక వర్గాల్లో రూ.75,00,000లకు మించి పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు చేయరాదు
- **తొలిసారి 1952లో ఎన్నికల వ్యయపరిమితి**
  - పెద్ద లోక్‌సభ నియోజకవర్గాల్లో రూ.25,000, చిన్న లోక్‌సభ నియోజకవర్గాల్లో రూ.10,000 మించి ఖర్చు చేయకూడదు.

**సమావేశాలు**

- 18వ లోక్‌సభ సమావేశాలు 2024 జూన్ 24న ప్రారంభమయ్యాయి.
- 2024 జూన్ 24న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసగించారు.

**వివిధ పార్టీల బలాలు**

- ఎన్డీఏ కూటమి 293

- బీజేపీ 240
- ఇండియా కూటమి (ఇండియన్ డెవలప్ మెంట్ ఇన్ క్లూజివ్ అలయన్స్) 234
- జాతీయ కాంగ్రెస్ 99

<u>**విశేషాలు**</u>

- 18వ లోక్‌సభలో 41 పార్టీలకు ప్రాతినిధ్యం కలదు. ఎంపీల సగటు వయస్సు 56 .
- లోక్‌సభలో మొత్తం సభ్యుల్లో 280 మంది (52%) తొలిసారి అడుగు పెడుతున్నారు. ' సంఖ్యాపరంగా లోక్‌సభలో బీజేపీ (240), కాంగ్రెస్ (99), సమాజ్వాదీ పార్టీ (37) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.
- <u>గత లోక్‌సభలో 303 మంది సభ్యులకు ప్రాతినిధ్యం ఉన్న బీజేపీ 240కు పడిపోయింది.</u>
- అదేవిధంగా 52 మంది సభ్యుల ప్రాతి నిధ్యం ఉన్న కాంగ్రెస్ పార్టీ 99కి పెరిగింది.
- జాతీయ పార్టీల తరఫున 346 (64%) మంది, ప్రాంతీయ పార్టీల తరఫున 179 (33%) మంది, గుర్తింపులేని పార్టీల తరఫున 11 మంది, స్వతంత్రులు 7గురు ఉన్నారు. గత లోక్‌సభలో పని చేసిన వారిలో 262 మంది తిరిగి ఎన్నికయ్యారు. గత మంత్రిమండలిలో పని చేసిన 53 మంది మంత్రుల్లో 35 మంది తిరిగి ఎన్నికయ్యారు.
- బీజేపీ నుంచి తొలిసారి కేరళ నుంచి ఒక సీటు గెలిచింది.
- కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న 19 లోక్‌సభ సీట్లలో బీజేపీ 12 సీట్లు గెలుచుకుంది. 2019 డిసెంబర్ లోక్‌సభ నుంచి బహిష్కరణకు గురైన మహువా మొయిత్రా కృష్ణా నగర్ లోక్‌సభ నుంచి ఎన్నికయ్యారు. ఈమె ఎస్ఐసీ పోర్టల్ లాగిన్, పాస్వర్డ్ లను పంచుకున్నందుకు లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సిఫారసును అనుసరించి 2023, డిసెంబర్ 8న అనర్హులుగా ప్రకటించి లోక్‌సభ నుంచి బహిష్కరించారు.
- 20 ఏండ్ల తర్వాత అలహాబాద్ నుంచి తొలి సారిగా లోక్‌సభకు కాంగ్రెస్ ఎన్నికయ్యింది.
- అయోధ్య క్షేత్రమున్న ఫైజాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో దళిత నేత సమాజ్వాదీ పార్టీకి చెందిన అవదేశ్ ప్రసాద్ చేతిలో 54,567 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి లల్లూసింగ్ ఓడిపోయారు.
- తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై లక్షకు ఓట్లకు పైగా తేడాతో ఓడిపోయారు. 2009 తర్వాత కాంగ్రెస్ పార్టీ గుజరాత్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యింది. 2014, 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవలేదు.
- అత్యధిక మెజారిటీతో గెలిచింది బీజేపీ అభ్యర్థి శంకర్ లాల్వానీ. ఇతడు మధ్యప్రదేశ్ ఇండోర్ లోక్‌సభ స్థానంలో బీఎస్పీ అభ్యర్థి సంజయ్ సోలంకీపై 11.75 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచారు.
- శివసేన (ఎస్ఎస్) పార్టీ అభ్యర్థి రవీంద్ర దత్తారాం వైకర్ నార్త్ వెస్ట్ ముంబై లోక్‌సభ నియోజకవర్గం నుంచి శివసేన (యూబీటీ) పార్టీ అభ్యర్థిపై 48 ఓట్ల తేడాతో గెలిచారు. నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్లోని వారణాసి లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిపై 1,52,513 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2014లో ఆప్ అభ్యర్థి అరవింద్ కేజ్రి వాల్ పై 3,71,784 ఓట్ల తేడాతో గెలవగా, 2019లో 4,79,505 ఓట్లు పెంచుకున్నారు. దళిత నాయకుడు, కేంద్రమంత్రి వీరేంద్ర కుమార్ మధ్యప్రదేశ్లోని టీకంగఢ్ నియోజక వర్గం నుంచి వరుసగా ఎనిమిదోసారి లోక్స భకు ఎన్నియ్యారు. ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి, ఓబీసీ నేత పంకజ్ చౌదరి ఉత్తరప్రదేశ్లోని మహరాజ్గంజ్ నుంచి ఏడోసారి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీకి మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, మిజోరం, జమ్మూకశ్మీర్ ల నుంచి ప్రాతినిధ్యం లేదు.
- బీజేపీ అన్ని రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం ఉన్నా తమిళనాడు నుంచి ఒక్క సీటు గెలవలేదు.
- ఢిల్లీ నుంచి బీజేపీ వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 7 సీట్లు గెలుచుకుంది. 2009లో కాంగ్రెస్ పార్టీ 7 సీట్లు గెలుచుకుంది.

- లోక్‌సభకు గెలిచిన అత్యంత పిన్న వయస్కుడు సమాజ్‌వాదీ పార్టీకి చెందిన పుష్పేంద్ర సరోజ్ (25), మహిళల్లో బీహార్ లోని సమస్తిపూర్ నుంచి లోక్ జనశక్తి పార్టీ తరపున శాంభవి చౌదరి అత్యంత పిన్న వయస్కురాలిగా గుర్తింపు పొందారు. అతిపెద్ద వయస్కుడిగా డీఎంకే పార్టీకి చెందిన టీఆర్ బాలు (82 ఏండ్లు) శ్రీపెరం బుదూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలిచారు.
- ఉగ్రవాద ఆరోపణలపై ఉన్న ఇద్దరు వ్యక్తులు విజయం సాధించారు. జైలులో ఉన్న పంజా బ్లోని ఖదూర్సాహిబ్ నుంచి అమృత్ పాల్ సింగ్, జమ్మూకశ్మీర్లోని బారాము ల్లాలో షేక్ అబ్దుల్ రషీద్ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇతడు ఇంజినీర్ రషీద్ పేరు పొందాడు.

<u>**తెలంగాణ**</u>

- తెలంగాణలో మొత్తం లోక్ సభ స్థానాలు 17.
- కాంగ్రెస్ పార్టీకి 8, బీజేపీకి 8, ఎంఐఎంకి 1. ఐదు రిజర్వుడు స్థానాలుంటే నాలుగింటిని కాంగ్రెస్ గెలుచుకుంది.
- ఎస్టీ స్థానాలైన ఆదిలాబాద్ నుంచి గోడం నగేష్ (బీజేపీ), మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్, ఎస్సీ స్థానాలైన పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ నుంచి మల్లు రవి, వరంగల్ నుంచి కడియం కావ్య కాంగ్రెస్ నుంచి గెలిచారు.
- బీఎస్పీ, బీఆర్ఎస్ ఒక్క లోక్‌సభ సీటు కూడా గెలవలేదు.

<u>**ఆర్థిక నేపథ్యం**</u>

- గుంటూరు టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్ రూ.5,700 కోట్లతో అత్యంత ధనవంత అభ్యర్థిగా, జ్యోతిర్మయి సింగ్ మహతో రూ.5 లక్షలతో అత్యంత పేదవాడిగా నిలిచారు.

<u>**సినిమా రంగం నుంచి కంగనా రనౌత్,**</u> అరుణ్ గోవిల్, హేమమాలిని, శతృఘ్న సిన్హా, మనోజ్ తివారీ, రవి కిషన్, సురేష్ గోపి, దీపక్ దేవ్ అధికార్, శతాబ్దిరాయ్, రచనా బెనర్జీ గెలిచారు.

- ఈ లోక్‌సభలో 74 మంది (14%) మహిళా సభ్యులున్నారు. గత లోక్‌సభలో 78 మంది ఉన్నారు. బీజేపీ నుంచి 30, కాంగ్రెస్ 14, తృణమూల్ కాంగ్రెస్ 11, సమాజ్‌వాదీ 4, డీఎంకే 3, జేడీయూ 2, ఎల్జీపీ 2, వైఎస్సా ర్సీపీ, ఎన్సీపీ, అకాళీదళ్, అప్నాదళ్, ఆర్ జేడీ, జేఎంఎం, టీడీపీ, ఇతరుల నుంచి ఒక్కొక్కరు ఎన్నికయ్యారు.
- దక్షిణాఫ్రికాలో (46%), యూకే (35%) అమెరికా (29%) లతో పోలిస్తే భారత్లో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువ.
- 1952లో ఏర్పడిన మొదటి లోక్ సభ ప్రొటెం స్పీకర్ జీవీ మౌలాంకర్. అత్యధిక సార్లు ప్రొటెం స్పీకర్గా వ్యవహరించింది. బీడీ దాస్ (4), ఇంద్రజిత్ గుప్తా (4) ‘ 18వ లోక్‌సభ ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ (ఒడిశా, కటక్)

<u>**స్పీకర్**</u>

- తొలి లోక్‌సభ స్పీకర్ గణేష్ వాసుదేవ మౌలాంకర్.

- 18వ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
- వరుసగా రెండోసార్లు లోక్‌సభ స్పీకర్ పదవి చేపట్టిన వ్యక్తులు మాడభూషి అనంతశయనం అయ్యంగార్, గురుదయాళ్ సింగ్ థిల్లాన్, బలరాం జక్కర్, జీఎంసీ బాల యోగి
- ఇప్పటివరకు లోక్ సభకు ఇద్దరు మహిళలు స్పీకర్‌గా  వ్యవహరించారు.
  1. మీరాకుమార్ (కాంగ్రెస్), 2. సుమిత్రా మహాజన్ (బీజేపీ)
- అత్యధిక కాలం లోక్‌సభ  స్పీకర్‌గా పనిచేసిన వారు బలరాం జక్కర్ (9 సంవత్సరాల 329 రోజులు)
- అతి స్వల్పకాలం (ఒక టర్మ్) పని చేసింది నీలం సంజీవ్ రెడ్డి (109 రోజులు)
- లోక్‌సభలో తొలిసారి తెలుగుదేశం పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాను 1984లో 30 సీట్లు సాధించి దక్కించుకున్నది.

<u>ముస్లిం అభ్యర్థులు</u>

- 18వ లోక్‌సభ ఎన్నికల్లో ముస్లిం అభ్యర్థులు 78 మంది పోటీ చేయగా గెలిచింది 24 మంది. కాంగ్రెస్ నుంచి 7, సమాజ్వాదీ పార్టీ 4, తృణమూల్ కాంగ్రెస్ నుంచి 5, కాంగ్రెస్ మిత్రపక్షం ఇండియన్ ముస్లిం లీగ్ నుంచి 3, నేషనల్ కాన్ఫరెన్స్ 2, ఎంఐఎం 1, స్వతంత్రులు 2 ఎన్నికయ్యారు.
- 17వ లోక్‌సభ ఎన్నికల్లో 115 మంది. ముస్లిం అభ్యర్థులు పోటీచేయగా 27 మంది గెలిచారు.
- స్వతంత్ర భారత్‌లో తొలిసారి 1957లో కేరళలో ఈఎంఎస్ నంబూద్రిపాద్ సారథ్యంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది.

**<u>18వ లోక్‌సభలో పార్టీల బలబలాలు :</u>**

**<u>మొత్తం స్థానాలు 543</u>**

| ♦ **ఎన్డీఏ 293** | | **ఇండియా కూటమి: 233** | |
|---|---|---|---|
| **1. బీజేపీ 240** | **8. ఆర్ఎల్‌డీ 2** | 1.కాంగ్రెస్-99 | 10.ఐయూఎంఎల్ 3 |
| **2.టిడిపి 16** | **9. ఎన్సీపీ 1** | 2.ఎస్పీ 37 | 11. సీపీఐ 3 |
| **3. జేడీ (యూ) 12** | **10. అప్నాదళ్ 1** | 3.టీఎంసీ 29 | 12. సీపీఐ ఎంఎల్(ఎల్) 3 |
| **4. శివసేన 7** | **11. ఏజేపీ 1** | 4. డీఎంకే 22 | 13. ఎన్‌సీ 2 |
| **5. ఎల్‌జేపీ (ఆర్‌వీ) 5** | **12. యూపీపీఎల్ 1** | 5.శివసేన (యూబీటీ) 9 | 14. వీసీకే 2 |
| **6. జనసేన 2** | **13. ఏజేఎస్యూపీ 1** | 6.ఆర్‌జేడీ 4 | 15. ఆర్ ఎస్పీ 1 |
| **7. జేడీ (ఎస్) 2** | **14. హెచ్ఎఎం(ఎస్) 1** | 7. సీపీఎం4 | 16. కేసీ 1 |
| | | 8.ఆప్ 3 | 17. ఆర్ఎల్‌టిపీ 1 |
| | | 9. జేఎంఎం 3 | 18.బిఎడివిపీ 1 |
| | | | 19.ఎండీఎంకే 1 |

**ఇతరులు:** 1.వైఎస్సార్సీపీ 4  2.ఎంఐఎం 1  3. అకాలీదళ్ 1  4. ఏఎస్‌పీకేఆర్ 1
5.వీవోటీపీసీ 1  6.జేడీపీ ఎం 1  7. ఎస్‌కే ఎం 1  8.స్వతంత్రులు 7



Raghuram Sir

**18వ లోక్‌సభ** ఎన్నికల పోలింగ్ దశలు

| దశ | తేది | % | No. of PCs | No. of States |
|---|---|---|---|---|
| 1వ దశ ఎన్నికల పోలింగ్ | ఏప్రిల్ 19, 2024 | 66.14 | 102 | 21 |
| 2వ దశ ఎన్నికల పోలింగ్ | ఏప్రిల్ 26, 2024 | 66.71 | 89 | 13 |
| 3వ దశ ఎన్నికల పోలింగ్ | మే 7, 2024 | 65.68 | 94 | 12 |
| 4వ దశ ఎన్నికల పోలింగ్ | మే 13, 2024 | 69.16 | 96 | 10 |
| 5వ దశ ఎన్నికల పోలింగ్ | మే 20, 2024 | 62.2 | 49 | 08 |
| 6వ దశ ఎన్నికల పోలింగ్ | మే 25, 2024 | 63.37 | 57 | 07 |
| 7వ దశ ఎన్నికల పోలింగ్ | జూన్ 1, 2024 | 61.63 | 57 | 08 |

Raghuram Sir

| ఓటర్లు మరియు ఓటింగు గణాంకాలు | | |
|---|---|---|
| మొత్తం నమోదిత ఓటర్లు | - | 96,88,21,926 |
| పురుష ఓటర్లు | - | 49,72,31,994 |
| మహిళా ఓటర్లు | - | 47,15,41,888 |
| థర్డ్ జెండర్ ఓటర్లు | - | 48,044 |
| PWD ఓటర్లు | - | 88,35,449 |
| 18-19 ఏళ్లలోపు ఓటర్లు | - | 1,84,81,610 |
| కొత్త ఓటర్లు | - | 2.63 కోట్లు |
| ఓటరు జనాభా నిష్పత్తి | - | 66.76 |
| లింగ నిష్పత్తి | - | 948 |
| ఓటర్లు/నిష్పత్తి | - | 66.76 |

## ELECTION COMMISSION OF INDIA
## GENERAL ELECTIONS - 2024
## NUMBER OF VOTING ON DIFFERENT POLLING DATES IN STATES & UNION TERRITORIES

| State/UT | No. of PCs | Poll Day No/ Date of Poll / Day of the week | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 1<br>19 Apr 2024<br>Friday | 2<br>26 Apr 2024<br>Friday | 3<br>07 May 2024<br>Tuesday | 4<br>13 May 2024<br>Monday | 5<br>20 May 2024<br>Monday | 6<br>25 May 2024<br>Saturday | 7<br>01 June 2024<br>Saturday |
| Andhra Pradesh | 25 | | | | 25 | | | |
| Arunachal Pradesh | 2 | 2 | | | | | | |
| Assam | 14 | 5 | 5 | 4 | | | | |
| Bihar | 40 | 4 | 5 | 5 | 5 | 5 | 8 | 8 |
| Chhattisgarh | 11 | 1 | 3 | 7 | | | | |
| Goa | 2 | | | 2 | | | | |
| Gujarat | 26 | | | 26 | | | | |
| Haryana | 10 | | | | | | 10 | |
| Himachal Pradesh | 4 | | | | | | | 4 |
| Jharkhand | 14 | | | | 4 | 3 | 4 | 3 |
| Karnataka | 28 | | 14 | 14 | | | | |
| Kerala | 20 | | 20 | | | | | |
| Madhya Pradesh | 29 | 6 | 7 | 8 | 8 | | | |
| Maharashtra | 48 | 5 | 8 | 11 | 11 | 13 | | |
| Manipur | 2 | 2 | 1 | | | | | |
| Meghalaya | 2 | 2 | | | | | | |
| Mizoram | 1 | 1 | | | | | | |
| Nagaland | 1 | 1 | | | | | | |
| Odisha | 21 | | | | 4 | 5 | 6 | 6 |
| Punjab | 13 | | | | | | | 13 |
| Rajasthan | 25 | 12 | 13 | | | | | |
| Sikkim | 1 | 1 | | | | | | |
| Tamil Nadu | 39 | 39 | | | | | | |
| Telangana | 17 | | | | 17 | | | |
| Tripura | 2 | 1 | 1 | | | | | |
| Uttar Pradesh | 80 | 8 | 8 | 10 | 13 | 14 | 14 | 13 |
| Uttarakhand | 5 | 5 | | | | | | |
| West Bengal | 42 | 3 | 3 | 4 | 8 | 7 | 8 | 9 |
| Andaman and Nicobar Islands | 1 | 1 | | | | | | |
| Chandigarh | 1 | | | | | | | 1 |
| Dadra and Nagar Haveli and Daman and Diu | 2 | | | 2 | | | | |
| Jammu and Kashmir | 5 | 1 | 1 | 1 | 1 | 1 | | |
| Ladakh | 1 | | | | | 1 | | |
| Lakshadweep | 1 | 1 | | | | | | |
| NCT of Delhi | 7 | | | | | | 7 | |
| Puducherry | 1 | 1 | | | | | | |
| *Total PCs* | *543* | *102* | *89* | *94* | *96* | *49* | *57* | *57* |
| *No. of States/UTs on each Poll Day* | | *21* | *13* | *12* | *10* | *8* | *7* | *8* |
| *Date of Counting of Votes* | | | | | *04.06.2024* | | | |

| *No. of States and UTs going to poll in* | *States/UTs* |
|---|---|
| *Single poll date* | 22 |
| *Two poll dates* | 4 |
| *Three poll dates* | 2 |
| *Four poll dates* | 3 |
| *Five poll dates* | 2 |
| *Seven poll dates* | 3 |
| *Total* | *36* |

## 1 నుండి 7 దశల పోలింగ్ పరిధిలోని రాష్ట్రాలు, నియోజకవర్గాల సంఖ్య

| The first phase of polling will be conducted on April 19 for 102 seats for 21 States | | The second phase will be held on April 26 for 89 seats across 13 states | | The third phase on May 7 for 94 seats across 12 states | | The fourth phase on May 13 for 96 seats across 10 states | |
|---|---|---|---|---|---|---|---|
| Arunachal Pradesh | 2 | Assam | 5 | Assam | 4 | Andhra Pradesh | 25 |
| Assam | 5 | Bihar | 5 | Bihar | 5 | Bihar | 5 |
| Bihar | 4 | Chhattisgarh | 3 | Chhattisgarh | 7 | Jharkhand | 4 |
| Chhattisgarh | 1 | Karnataka | 1 | Goa | 2 | Madhya Pradesh | 8 |
| Madhya Pradesh | 6 | Kerala | 20 | Gujarat | 26 | Maharashtra | 11 |
| Maharashtra | 5 | Madhya Pradesh | 7 | Karnataka | 14 | Odisha | 4 |
| Manipur | 2 | Maharashtra | 8 | Madhya Pradesh | 8 | Telengana | 17 |
| Meghalaya | 2 | Manipur | 1 | Maharashtra | 11 | Uttar Pradesh | 13 |
| Mizoram | 1 | Rajasthan | 13 | Uttar Pradesh | 10 | West Bengal | 8 |
| Nagaland | 1 | Tripura | 1 | West Bengal | 4 | Jammu and Kashmir | 1 |
| Rajasthan | 12 | Uttar Pradesh | 8 | Dadra Nagar Haveli & Daman and Diu | 1 | | |
| Sikkim | 1 | West Bengal | 3 | Jammu & Kashmir | 1 | | |
| Tamil Nadu | 39 | Jammu & Kashmir | 1 | | | | |
| Tripura | 1 | | | | | | |
| Uttar Pradesh | 8 | | | | | | |
| Uttarakhand | 5 | | | | | | |
| West Bengal | 3 | | | | | | |
| Andaman & Nicobar Islands | 1 | | | | | | |
| Jammu & Kashmir | 1 | | | | | | |
| Lakshadweep | 1 | | | | | | |
| Puducherry | 1 | | | | | | |

| The fifth phase on May 20 for 49 seats across 8 states | | The sixth phase on May 25 for 57 seats across 7 states | | The seventh and final phase will be held on June 1 for 57 seats across 8 states | |
|---|---|---|---|---|---|
| Bihar | 5 | Bihar | 8 | Bihar | 8 |
| Jharkhand | 3 | Haryana | 10 | Himachal Pradesh | 4 |
| Maharashtra | 13 | Jharkhand | 4 | Jharkhand | 3 |
| Odisha | 5 | Odisha | 6 | Odisha | 6 |
| Uttar Pradesh | 14 | Uttar Pradesh | 14 | Punjab | 13 |
| West Bengal | 7 | West Bengal | 8 | Uttar Pradesh | 13 |
| Jammu and Kashmir | 1 | NCT of Delhi | 7 | West Bengal | 9 |
| Ladakh | 1 | | | Chandigarh | 1 |

- 543 లోక్‌సభ స్థానాలకు, 26 శాసనసభ స్థానాలకు పోలింగ్ జరిగింది.
- 2019లో మొత్తం ఓటర్లు – 896 మిలియన్లు
- 2024లో మొత్తం ఓటర్లు – 968.8 మిలియన్లు (96.88 కోట్లు)

NOTE: ఇది 72.8 మిలియన్ల కంటే ఎక్కువమంది ఓటర్ల పెరుగుదలను సూచిస్తుంది.

- 18–19 ఏళ్ల మధ్యవయస్సు గలవారు – 18.4 మిలియన్ల మంది (1.8 కోట్లు)

NOTE: మొత్తం ఓటర్లలో 18–19 సంవత్సరాల వయస్సుగల ఓటర్లు 1.89 కోట్లమంది ఉన్నారు. (అంటే వీరు కొత్త ఓటర్లు)

- థర్డ్ జెండర్ [Third-Gender (TG)] గా నమోదు చేసుకున్న ఓటర్ల సంఖ్య – 48,044 మంది
- ప్రస్తుత ఓటర్ల జాబితాలో 1,18,439 మంది విదేశీ ఓటర్లు నమోదు చేసుకున్నారు.

NOTE: పార్లమెంటు ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950ని సవరించింది. ఈ సవరణ ప్రకారం విదేశాలలో నివసిస్తున్న భారతీయ పౌరులను ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

- ఓటర్ల జాబితాలో 19,08,194 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు.
- దేశవ్యాప్తంగా 88, 35, 449 మంది PWD (వైకల్యం) ఓటర్లు ఉన్నారు.
- ఇందులో 52,65,076 మంది పురుష PWD ఓటర్లు.
- మహిళా PWD ఓటర్లు 35,69, 933 మంది ఉన్నారు.
- థర్డ్ జెండర్ PWD ఓటర్లు 440 మంది ఉన్నారు.
- 85 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 81,87,999 మంది (10 మార్చి 2024 నాటికి)
- 100 ఏళ్లు పైబడిన ఓటర్లు 2, 18, 442 మంది (10 మార్చి 2024 నాటికి)
- ఏప్రిల్ '1' (2024) తేదికి 18 సంవత్సరాలు నిండేవారికి కూడా ఇప్పుడే ఓటర్లుగా నమోదు అయ్యేందుకు
- అవకాశం ఇచ్చారు. అలా 13.5 లక్షలమంది ఓటర్లుగా నమోదై సిద్ధంగా ఉన్నారు.
- 85 సంవత్సరాలు పైబడ్డవారికి మరియు 40 శాతానికిపైగా వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచి ఓటేసే వెసులుబాటును కల్పించారు.
- సర్వీస్ ఓటర్లు 19.1 లక్షలమంది ఉన్నారు.
- మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉన్న రాష్ట్రాలు 12.
- EVMల సంఖ్య 55 లక్షలు.
- పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది 1.5 కోట్ల మంది.
- దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం పోలింగ్ స్టేషన్ల సంఖ్య 10,48,202.
- ఒక పోలింగ్ స్టేషన్లో గరిష్టంగా 1500 మంది ఓటర్లు ఉండాలి.

Raghuram Sir

NOTE: ప్రతి పోలింగ్ స్టేషన్ గ్రౌండ్‌ఫ్లోర్లో ఉండే విధంగా, మరియు సీనియర్ సిటిజన్, వికలాంగ ఓటర్ల, వీల్చైర్ కోసం ర్యాంప్లు ఏర్పాటు చేశారు. అదే విధంగా, కనీస సౌకర్యాలైన మంచినీరు, టాయిలెట్స్, లైట్, వెయిటింగ్ షెడ్లు ఏర్పాటు చేయబడ్డాయి.

NOTE:

- Saksham యాప్ : ఈ యాప్లో నమోదు చేసుకోవడం ద్వారా వీల్‌ఛైర్ కోసం PWD ఓటర్లు అభ్యర్థించవచ్చు.
- దృష్టిలోపం ఉన్న వ్యక్తులు ఎన్నికల నియమావళి -1961 సెక్షన్ 49 ప్రకారం అతని/ఆమె తరపున ఒక సహాయకుని తీసుకెళ్లవచ్చు.
- బ్రెయిలిలో డమ్మీ బ్యాలెట్ షీట్లు అందుబాటులో ఉంటాయి.
- ఎన్నికల నియమావళి-1961లో చేర్చిన కొత్త రూల్ 184 ప్రకారం ఎన్నికల విధుల్లో ఉన్న ఓటర్లు తన పోస్టల్ బ్యాలెట్ను స్వీకరించి దానిపై తన ఓటును నమోదుచేసి రిటర్నింగ్ అధికారి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో దానిని తిరిగి ఇవ్వాలి.
- CVIGIL యాప్ : మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన కేసులను ఫైల్ చేయడానికి ప్రతి పౌరుడు స్మార్ట్‌ఫోన్ ను ఉపయోగించి ఫోటో లేదా వీడియోను క్లిక్ చేయడానికి అనుమతివ్వబడింది. 100 నిమిషాల్లో వినియోగదారుల స్థితిని తెలియజేస్తుంది. ఈ అప్లికేషన్ గూగుల్ యాప్ ప్లేస్టోర్ మరియు ఆపిల్ యాప్ స్టోర్ లో అందుబాటులో ఉంది.
- **సువిధ పోర్టల్ :** ఈ పోర్టల్ అభ్యర్థులు/రాజకీయ పార్టీలకు ఆన్లైన్ నామినేషన్ కోసం వివిధ సౌకర్యాలను అందిస్తుంది.

**అరకు లోక్‌సభ స్థానంలో నోటాకు 50,470 ఓట్లు**

- ఈ లోక్‌సభ ఎన్నికల్లో అరకు లోక్‌సభ స్థానానికి ఏకంగా 50,470 ఓట్లు నోటాకు పోలయ్యాయి. ఇవి పోలైన ఓట్లలో 4.33 శాతం నోటాకు అత్యధికంగా పోలైన ఓట్లలో దేశంలోనే ఇది రెండో అత్యధికం. మధ్యప్రదేశ్లోని ఇండోర్ లోక్‌సభ స్థానం 2,18,678 నోటా ఓట్లతో మొదటిస్థానంలో ఉంది.

| **బి.జె.పి. ఓట్లు – శాతం** | | |
|---|---|---|
| **సం.రం** | **కోట్లలో** | **శాతంలో** |
| 2024 | 23.59 | 36.59 |
| 2019 | 22.9 | 37.36 |

Raghuram Sir

**కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు-విశ్లేషణ**

| సం.రం | ఓటింగ్ శాతం | గెలిచినవారు |
|---|---|---|
| 2024 | 21.22 | 99 |
| 2019 | 19.49 | 52 |

పెరిగిన ఓట్ల శాతం 1.73

పెరిగిన ఓట్లు - 47

| క్ర.సం. పార్టీ | ఓటింగ్ శాతం |
|---|---|
| 1.BJP | 36.59 |
| 2. కాంగ్రెస్ | 21.22 |
| 3. సమాజ్వాది | 4.5 |
| 4. TMC | 4.3 |
| 5. YCP | 2.06 |

TDP 1.9 ఓటింగ్ శాతంతో 7వ స్థానం పొందింది.

**18వ లోక్‌సభ MP లలో 251 మందిపై క్రిమినల్ కేసులు -ADR**

18వ లోక్‌సభకు ఎన్నికైన 543 మంది MPలలో 251 మందిపై క్రిమినల్ కేసులున్నాయని ADR తన నివేదికలో పేర్కొంది. అదే విధంగా కొత్త MP లలో 170 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులున్నాయి. 27 మంది MP లు వివిధ కేసులలో దోషులుగా ఉన్నారు. నలుగురు MP లపై హత్య, 27 మందిపై హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. 15 మంది MP లు మహిళలపై దాడులకు పాల్పడ్డారు. వీరిలో ఇద్దరిపై అత్యాచారం కేసులున్నాయి. నలుగురిపై కిడ్నాపింగ్, 43 మందిపై విద్వేష ప్రసంగాలకు సంబంధించిన కేసులున్నాయి. ఈ ఎన్నికల్లో క్రిమినల్ కేసులున్న అభ్యర్థికి లభించిన అవకాశాలు 15.3 శాతం కాగా, క్లీన్ ఇమేజ్ అభ్యర్థికి 4.4 శాతమే అవకాశాలు దక్కినట్లు వెల్లడైంది. పార్టీల పరంగా చూస్తే BJP - 94, కాంగ్రెస్ - 49, %SP - 21, TMC - 13, DMK - 13, TDP - 8 బిమంది MP లపై క్రిమినల్ కేసులున్నాయి. 504 మంది కోటీశ్వరులు ఈసారి MP లుగా ఎన్నికయ్యారు. మొత్తం లోక్‌సభలో వీరు 93 శాతం. వీరిలో BJP - 227, కాంగ్రెస్ - 92, DMK - 21, తృణమూల్ - 27, SP - 34, JDU - 12, TDP - 16 మంది MP లున్నారు. సంపన్న అభ్యర్థులకు ఇటీవల ఎన్నికల్లో విజయావకాశాలు 19.6% కాగా, రూ. కోటి కన్నా తక్కువ ఆస్తులు ఉన్న అభ్యర్థులకు కేవలం 0.7 ఉ ండటం గమనార్హం. 10 కోట్లకుపైగా ఆస్తులున్న MPలు 227 మంది (42%). MPల సగటు ఆస్తుల విలువ 46.34 కోట్లుగా ఉంది. విద్యార్హతల విషయానికొస్తే... MP లలో 420 మంది డిగ్రీ, ఆపై విద్యాభ్యాసం చేసినవారున్నారు. 105 మంది MP లు 5 నుంచి 12వ తరగతి వరకు చదువుకున్నారు. ఒక MP

Raghuram Sir

మంది 41–60 ఏళ్లు. 204 మంది 61–80 ఏళ్ల మధ్య వయస్సు వాళ్లున్నారు. 82 ఏళ్ల అత్యధిక వయస్స త కేవలం చదవడం, రాయడం మాత్రమే వచ్చు. వయస్సులవారీగా చూస్తే %పీ% లలో 58 మంది 25–40 ఏళ్లు, 280 MP ఒకరున్నారు. మొత్తంగా MP ల సగటు వయస్సు 56 ఏళ్లు.

**లోక్‌సభ ఎన్నికల్లో మహిళా MPల సంఖ్య**

| రాష్ట్రం పేరు | సంఖ్య |
|---|---|
| పశ్చిమబెంగాల్ | 11 |
| మహారాష్ట్ర | 7 |
| ఉత్తరప్రదేశ్ | 7 |
| మధ్యప్రదేశ్ | 6 |
| మహారాష్ట్ర | 5 |
| తమిళనాడు | 5 |
| బీహార్ | 5 |
| ఒడిషా | 4 |
| రాజస్థాన్ | 3 |
| చత్తీస్గఢ్ | 3 |
| కర్నాటక | 3 |
| ఢిల్లీ | 2 |
| ఆంధ్రప్రదేశ్ | 2 |
| తెలంగాణ | 2 |
| జార్ఖండ్ | 2 |
| హర్యానా | 1 |
| పంజాబ్ | 1 |
| అస్సాం | 1 |
| డామన్&డయ్యూ | 1 |
| త్రిపుర | 1 |
| హిమాచల్ ప్రదేశ్ | 1 |
| ఉత్తరాఖండ్ | 1 |

Raghuram Sir

## 18 లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా అత్యధిక మెజార్టీ .....టాప్ 5 ఎంపీ అభ్యర్థులు వీరే

✓ లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక ఆధిక్యతతో గెలుపొందిన గత రికార్డును ఐదుగురు అభ్యర్థులు బద్దలు కొట్టారు. అందులో బీజేపీకి చెందిన అభ్యర్థులు నలుగురు ఉన్నారు. ఇండోర్ నుంచి ప్రస్తుత బీజేపీ ఎంపీ శంకర్ లాల్వానీ 11.72 లక్షల ఓట్ల తేడాతో విజయం సాధించి ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. కాంగ్రెస్‌కు చెందిన రకీబుల్ హుస్సేన్ 10.12 లక్షల ఓట్ల ఆధిక్యంతో అస్సాంలోని ధుబ్రి నుంచి గెలుపొందారు. ఆయన రెండో అతిపెద్ద విజయం సాధించారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విదిషా నుంచి 8.21 లక్షల ఓట్లతో గెలుపొందారు. ఇది మూడవ అతిపెద్ద ఆధిక్యం. దీని తర్వాత.. గుజరాత్‌లోని నవారి నుంచి 7.73 లక్షల ఓట్ల ఆధిక్యతతో బీజేపీ అభ్యర్థి సీఆర్ పాటిల్ విజయం సాధించారు. గాంధీనగర్ నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్ షా 7.44 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు.

## 18 లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా మహిళ ఎంపీలు

✓ దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల భాగంగా జరిగిన కౌంటింగ్ ప్రక్రియలో ఎన్డీఏ కూటమి విజయం సాధించింది. 2024 లోక్ సభఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 293 సీట్లు సాధించింది. ఇందులో దేశవ్యాప్తంగా 74 మంది మహిళ ఎంపీలు విజయాన్ని సాధించారు. లోక్ సభసీట్ల సంఖ్యలో వీరి శాతం కేవలం 13.63 శాతంగా ఉంది. మహిళలకు రిజర్వ్ చేసిన 33% కంటే ఇది చాలా తక్కువగా కనబడుతుంది. 2019లో జరిగిన లోకసభ ఎన్నికల్లో మొత్తం 78 మంది మహిళలు ఎంపీలు కాగా ఈసారి నలుగురు మహిళా ఎంపీల సంఖ్య తగ్గింది.

## 2024 లోక్‌సభ ఎన్నికలు.. 'నోటా'కు 63,72,220 ఓట్లు

NOTA: 2024 లోక్ సభఎన్నికల ఫలితాలు పూర్తిస్థాయిలో వెలువడ్డాయి. అయితే ఈ ఎన్నికల్లో నోటా(నన్ ఆఫ్ ది ఎబౌ)కు 63,72,220 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అత్యధికంగా బీహార్ రాష్ట్రంలో 8,97,323 ఓట్లు నోటాకు పడినట్లు పేర్కొన్నారు.

✓ ఈ సార్వత్రిక ఎన్నికలలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బీజేపీ సిట్టింగ్ ఎంపీ అభ్యర్థి శంకర్ లాల్వానీ అత్యధిక మెజారిటీలో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఆయన తన ప్రత్యర్థిపై 11 లక్షల 75 వేల 92 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఓట్ల మెజారిటీలోనే కాదు అత్యధిక నోటా ఓట్లు పోలైన నియోజకవర్గంగా కూడా ఇండోర్ రికార్డుల్లో నిలిచింది. ఇక్కడ నోటాకు అత్యధికంగా 2.18 లక్షల ఓట్లు పోలయ్యాయి. ఇండోర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అక్షయ్ కాంతి బామ్ చివరి నిమిషంలో నామినేషన్ విత్డ్ చేసుకుని పార్టీకి షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో నోటాకు ఓటు వేయాలని ప్రజలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది.

Raghuram Sir

# 3వ సారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ

♦ భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర దామోదర్ దాస్ మోడీ వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టారు. తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ తర్వాత ఈ ఘనత సాధించిన నాయకునిగా రికార్డులకెక్కారు. 1951, 1957, 1962 ఎన్నికల్లో అఖిల భారత కాంగ్రెస్ వరుస విజయాలు సాధించడంతో ఓటమి ఎరుగని నేతగా నెహ్రూ నిలిచారు. ఆ తర్వాత ఏ ప్రధానీ వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈ స్థాయిలో గెలిపించిన దాఖలాల్లేవు. ఇప్పుడు మోదీ నేతృత్వం లోని భాజపా సొంతంగా మేజిక్ ఫిగర్‌ను అందుకోలేకపోయినా దాని నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది. 2014లో సంపూర్ణ మెజార్టీతో అధికారం చేపట్టి 30 ఏళ్ల తర్వాత ఆ ఘనత సాధించిన తొలి ప్రధానిగా మోదీ గుర్తింపు పొందారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మోదీతో ప్రధానిగా 2024, జూన్ 9న ప్రమాణస్వీకారం చేయించారు. మోదీ సహా 72 మందితో పూర్తిస్థాయి నూతన కేంద్ర మంత్రివర్గం కూడా ఈ సందర్భంగా కొలువుదీరింది. 30 మందితో కేబినెట్ మంత్రులుగా, ఐదుగురితో స్వతంత్ర, 36మందితో సహాయ మంత్రులుగా రాష్ట్రపతి ప్రమాణస్వీకారం చేయించారు. బీజేపీకి పూర్తి మెజారిటీ రాని నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారిన ఎన్డీఏ మిత్రపక్షాలకు మంత్రివర్గంలో 11 బెర్తులతో సముచిత ప్రాధాన్యం దక్కింది. కొత్త మంత్రుల్లో ప్రతి ఆరుగురిలో ఒకరు చొప్పున 12 మంది రాజ్యసభ సభ్యులున్నారు. 58 మంది లోక్‌సభసభ్యులు కాగా రవ్‌నీత్‌సింగ్ బిట్టూ, జార్జి కురియన్ ఏ సభలోనూ సభ్యులు కారు. వారు ఆర్నెల్లలోగా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవాల్సి ఉంటుంది. కేంద్ర మంత్రివర్గంలో 24 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం దక్కింది. గోవా, అరుణాచల్ వంటి చిన్న రాష్ట్రాలను మినహాయిస్తే నలుగురు, అంతకంటే ఎక్కువ మంది లోక్‌సభసభ్యులున్న ప్రతి రాష్ట్రం నుంచీ కనీసం ఒక్కరికి మంత్రివర్గంలో స్థానం లభించింది. నూతన మంత్రి వర్గంలో మహిళలు 10 శాతం కంటే తక్కువే ఉన్నారు. మొత్తం ఏడుగురికి స్థానం దక్కింది. మోదీ 3.0 మంత్రివర్గంలో 27 మంది ఓబీసీ, 10 మంది ఎస్సీ, ఐదుగురు ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారు. కాగా ఐదుగురు మైనారిటీలున్నారు. అయితే ముస్లింలు ఒక్కరు కూడా లేకపోవడం విశేషం. కేంద్ర మంత్రివర్గ గరిష్ట పరిమాణం 81 (543 మంది లోక్‌సభసభ్యుల్లో 15 శాతం). దాంతో మరో 9 మందికి మంత్రులుగా అవకాశముంది. అయితే 2019–24 మధ్య మోదీ 2.0 మంత్రివర్గంలో 78 మంది సభ్యులే ఉన్నారు. నూతన కేంద్ర మంత్రివర్గంలో ఏపీకి చెందిన కింజరాపు రామ్మోహన్ నాయుడు (టీడీపీ), మహారాష్ట్రకు చెందిన రక్షా ఖడ్సే (బీజేపీ) అత్యంత పిన్న వయస్కులు. వారికి 37 ఏళ్లు. అత్యంత పెద్ద వయస్కునిగా 79 ఏళ్ల హెచ్ఏఎల్ అధినేత జితిన్ రాం మాంఝి నిలిచారు.

♦ **మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరైన 7 దేశాల అధినేతలు:** వరుసగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానిగా 2024, జూన్ 9న ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ ప్రమాణ స్వీకారానికి 7 దేశాల అధినేతలు



Raghuram Sir

హాజరయ్యారు. బంగ్లాదేశ్ అధ్యక్షురాలు షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, మారిషస్ ప్రధాని ప్రవింద్‌కు మార్ జగన్నాథ్, మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు, నేపాల్ ప్రధానమంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండ, భూటాన్ ప్రధానమంత్రి త్సెరింగ్ టాగ్బే, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ అఫిఫ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**18వ సార్వత్రిక ఎన్నికలు 2024 విశేషాలు**

- **సార్వత్రిక ఎన్నికల్లో 65.79 శాతం పోలింగ్:** 18వ సార్వత్రిక ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్లను కలపకుండా 65.79 శాతం పోలింగ్ నమోదయిందని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. దేశవ్యాప్తంగా లోక్‌సభఎన్నికల్లో 64.2 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఇటీవల ముగిసిన 2024 లోక్‌సభఎన్నికల నాటికి మొత్తం ఓటర్ల సంఖ్య 96.88 కోట్లకు పెరిగింది.
- **18వ లోక్‌సభకు ఎన్నికైన 74 మంది మహిళా ఎంపీలు:** పద్దెనిమిదో లోకసభకు మొత్తం 74 మంది మహిళా ఎంపీలు, ఎన్నికయ్యారు. 543 మంది సభ్యులు గల లోక్‌సభలో మహిళా ఎంపీలు 13.62 శాతం మాత్రమే. ఈ 74 మందిలో 30 మంది గత లోక్‌సభలోనూ సభ్యులు కాగా, ఒకరు రాజ్యసభ సభ్యురాలు, సమాజ్‌వాది పార్టీ నుంచి 25 ఏళ్ల ప్రియా సరోజ్ (మచిలీషహర్), 29 ఏళ్ల ఇర్కా చౌదరి (కైరానా)లు లోక్‌సభకు ఎన్నికైన అతిపిన్న పార్టీలవారీగా మహిళా ఎంపీలు.

| | |
|---|---|
| బీజేపీ | 30 |
| కాంగ్రెస్ | 14 |
| తృణమూల్ కాంగ్రెస్ | 11 |
| సమాజ్‌వాది | 4 |
| డీఎంకే | 3 |
| జేడీయూ | 2 |
| ఎల్జేపీ | 2 |
| ఆర్జేడీ | 1 |
| జేఎంఎం | 1 |
| వైఎస్సార్‌సీపీ | 1 |

| | |
|---|---|
| అకాలీదళ్ | 1 |
| ఎన్సీపీఎస్పీ | 1 |
| టిడిపీ | 1 |
| ఇతరులు | 1 |

Raghuram Sir

## లోక్‌సభ స్పీకర్‌గా రెండోసారి ఎన్నికైన ఓం బిర్లా

♦ అధికార ఎన్డీఏ పక్ష అభ్యర్థి ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. **2024**, జూన్ **26**న లోక్‌సభ సమావేశం కాగానే స్పీకర్ పదవికి బిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోదీతీర్మానం ప్రవేశపెట్టారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌తో పాటు ఏ పార్టీ కూడా ఓటింగ్ కోసం పట్టుబట్టలేదు. దాంతో మూజువాణి ఓటు ద్వారా విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి కె. సురేశ్‌పై బిర్లా విజయం సాధించినట్టు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. బలరాం జాఖడ్ అనంతరం ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకుని తిరిగి స్పీకర్‌గా ఎన్నికైన రికార్డును బిర్లా సొంతం చేసుకున్నారు.

## లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్

♦ ఏడుసార్లు ఎంపీ అయిన భర్తృహరి మహతాబ్ లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా నియమితులయ్యారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు **2024**, జూన్ **20**న తెలిపారు.

### మొదటిసారిగా ఓటువేసిన షోంపెన్ తెగలకు చెందిన ఏడుగురు ఓటర్లు

♦ అండమాన్ మరియు నికోబార్ లోక్‌సభ నియోజకవర్గంలో 19 ఏప్రిల్ 2024న జరిగిన లోక్‌సభ ఎన్నికల మొదటి దశలో షాంపెన్ గిరిజన కమ్యూనిటికి చెందిన ఏడుగురు సభ్యులు మొదటిసారి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని అండమాన్ నికోబార్ దీవుల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ జిగ్లాన్ తెలిపారు. ఈ షోంపెన్ తెగ గ్రేట్ నికోబార్ ద్వీపంలోని దట్టమైన ఉష్ణమండల వర్షారణ్యంలో నివసించే, దేశంలోని ప్రత్యేకించి హాని కలిగించే గిరిజన సమూహాలలో (PVTGలు) ఒకటి. 2011 జనాభా లెక్కల ప్రకారం షోంపెన్ జనాభా 229.

**Previous resolutions moved for removal of Speaker, Lok Sabha**

| S. No. | Speaker | Motion Date | Motion moved by | Deputy Speaker | Motion decided as |
|---|---|---|---|---|---|
| 1. | G.V. Mavalankar | December 18, 1954 | Vigneshwar Missir, Socialist Party MP from Bihar | A. Ayyangar, | Motion negatived |
| 2. | Sardar Hukam Singh | November 24, 1966 | Shri Madhu Limaye | S. V. Krishnamoorthy Rao | Motion rejected as less than 50 members rose in the Chair |
| 3. | Balram Jakhar | April 15, 1987 | Shri Somnath Chatterjee | Thambi Durai | Motion negatived |

Raghuram Sir

# 18వ లోక్ సభలో 13వ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడినది.

## కేంద్రంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు

**Formation of Coalition Governments at the Centre**

| Sl. No. | Period | Coalition సంకీర్ణం | Partners భాగస్వాములు | Prime Minister (Party) |
|---|---|---|---|---|
| 1. | 1977-1979 (6th Loksabha) | Janata Party | Congress (O), Bharatiya Jana Sangh, Bharatiya Lok Dal, Socialist Party, Congress for Democracy, Chandra Shekhar Group (former congressmen) and others. | Morarji Desai (Congress (O)) |
| 2. | 1979-1980 (6th Loksabha) | Janata Party (Secular) | Janata (S) and Congress (U), Congress (I) supported from outside. | Charan Singh (Janata(S)) |
| 3. | 1989-1990 (9th Loksabha) | National Front | Janata Dal, TDP, DMK, AGP and Congress (Socialist) BJP and Left parties supported from outside. | V.P. Singh (Janata Dal) |
| 4. | 1990-1991 (9th Loksabha) | Janata Dal (Socialist) or Samajwadi Janata Party | Janata Dal (S) and Janata Party. Congress (I) supported from outside. | Chandra Shekhar (Janata Dal (S) or Samajwadi Janata Party) |
| 5. | 1996-1997 (11th Loksabha) | United Front | Janata Dal, CPI, Congress (T), DMK, TDP, TMC, AGP, SP and others. Congress and CPM supported from outside. | H.D. Deve Gowda (Janata Dal) |
| 6. | 1997-1998 (11th Loksabha) | United Front | Janata Dal, CPI, TMC, SP, DMK, AGP, TDP and others. Congress supported from outside. | I.K. Gujral (Janata Dal) |
| 7. | 1998-1999 (12th Loksabha) | BJP-led Coalition | BJP, AIADMK, BJD, Shiv Sena, Lok Shakti, Arunachal Congress, Samata, Akali Dal, PMK, TRC and others. TDP and Trinamool Congress supported from outside. | A.B. Vajpayee (BJP) |
| 8. | 1999-2004 (13th Loksabha) | National Democratic Alliance(NDA) | BJP, JD (U), Trinamool Congress, Shiv Sena, BJD, LJP, DMK, PMK, INLD, MDMK, National Conference, Akali Dal, RLD, AGP and others. | A.B. Vajpayee (BJP) |

Raghuram Sir

| | | | |
|---|---|---|---|
| 9. 2004-2009 (14th Loksabha) | United Progressive Alliance (UPA) | Congress, NCP, DMK, RJD, LJP, PMK and others. CPI and CPM supported from outside. | Manmohan Singh (Congress) |
| 10. 2009-2014 (15th Loksabha) | United Progressive Alliance-II (UPA-II) | Congress, NCP, DMK, Trinamool Congress, National Conference and others. | Manmohan Singh (Congress) |
| 11. 2014-2019 (16th Loksabha) | National Democratic Alliance(NDA) | BJP, LJP, TDP, Shiv Sena, Akali Dal, Rashtriya Lok Samata Party, Apna Dal(S) and others. TDP left NDA in 2018. | Narendra Modi(BJP) |
| 12. 2019- 2024 (17th Loksabha) | National Democratic Alliance(NDA) | BJP, Akali Dal, LJP, Shiv Sena and others. Shiv Sena left NDA in November 2019 and Akali Dal in 2020 | Narendra Modi(BJP) |
| 13.2024-till date (18th Loksabha) | National Democratic Alliance(NDA) | BJP, TDP, JD(U), Shiv Sena, LJP(RV) Jana Sena, JD(S), RLD, NCP, Apna Dal, AJP, UPPL, AJASUP, HAM(S) | Narendra Modi(BJP) |

18వ లోక్ సభలో 13వ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడినది.

## అంతర్రాష్ట్ర మండలి పునరుద్ధరణ (Inter-State council reconstitution-2024)

- కేంద్ర–రాష్ట్రాలు, వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం, సహకారం కోసం అంతర్రాష్ట్ర మండలిని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించింది. దీనికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహిస్తారు. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, శాసనసభ లేని కేంద్ర పాలిత ప్రాంతాల అడ్మినిస్ట్రేటర్లు, తొమ్మిది మంది కేంద్ర మంత్రులు సభ్యులుగా ఉంటారు.
- అధ్యక్షునిగా పీఎం, సభ్యులుగా ముఖ్యమంత్రులు
- శాశ్వత ఆహ్వానితులుగా 13 మంది కేంద్ర మంత్రులు
- కేంద్ర–రాష్ట్రాలు, వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం, సహకారం కోసం అంతర్రాష్ట్ర మండలిని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించింది. దీనికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహిస్తారు. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, శాసనసభ లేని కేంద్ర పాలిత ప్రాంతాల అడ్మినిస్ట్రేటర్లు, తొమ్మిది మంది కేంద్ర మంత్రులు సభ్యులుగా ఉంటారు. శాశ్వత ఆహ్వానితులుగా 13 మంది కేంద్ర మంత్రులకు స్థానం కల్పించారు. ఎన్డీయే కూటమిలోని జేడీయూ, జేడీఎస్, టీడీపీ, ఎలీజేపీ పార్టీలకు దీనిలో చోటు దక్కింది. దేశంలో సహకార సమాఖ్యతత్వాన్ని పెంపొందించేందుకు బలమైన వ్యవస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటు చేయడానికి ఈ మండలిని పునరుద్ధరించినట్లు కేంద్ర హోం శాఖ తెలిపింది. ఈ మండలిలో సభ్యులుగా కేంద్ర మంత్రులు రాజ్నాథ్ సింగ్, అమిత్ షా, జగత్ ప్రకాశ్ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మల సీతారామన్, మనోహర్లాల్ ఖట్టర్, రాజీవ్ రంజన్ సింగ్ పురపు లలన్ సింగ్, వీరేంద్ర కుమార్, కింజరాపు రామ్మోహన్ నాయుడు నియమితులయ్యారు.

Raghuram Sir

# డీలిమిటేషన్ కమీషన్ (2020) (Delimitation Commission (2020))

- 2020 ఫిబ్రవరి లో, ఇండియా యొక్క ఐక్యత మరియు సమగ్రతకు అలాగే శాంతి మరియు ప్రజా శాంతికి తీవ్రమైన ముప్పు ఏర్పడే అవకాశం ఉన్నందున నాలుగు ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్ మరియు నాగాలాండ్‌లలో డీలిమిటేషన్ అమలును వాయిదా వేసిన దాని మునుపటి (2008) నోటిఫికేషన్లను భారత ప్రభుత్వం రద్దు చేసింది. ఈ రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల ఉందని ప్రభుత్వం పేర్కొంది. అంతేగాక, తిరుగుబాటు సంఘటనలు తగ్గడం మరియు ఈ రాష్ట్రాలలో శాంతిభద్రతలు మెరుగుపడటం వల్ల డీలిమిటేషన్ పనిని నిర్వహించడానికి పరిస్థితి అనుకూలంగా మారింది. అందువల్ల, ఈ రాష్ట్రాలలో అమలు చేయబడిన డీలిమిటేషన్ వాయిదా వేయడానికి దారితీసిన పరిస్థితులు ఉనికిలో లేవు మరియు డీలిమిటేషన్ చట్టం, 2002 కింద ఊహించిన విధంగా నియోజకవర్గాల విభజనను ఇప్పుడే నిర్వహించవచ్చు.
- తదనంతరం, మార్చి 2020 లో, భారత ప్రభుత్వం పైన పేర్కొన్న నాలుగు ఈశాన్య రాష్ట్రాలు మరియు జమ్మూ మరియు
- "చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ ద్వారా 28 ఫిబ్రవరి, 2020 నాటి ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.
- చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ 6 మార్చి, 2020.
- కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం (J&K) పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రయోజనం కోసం డీలిమిటేషన్ కమీషన్‌ను ఏర్పాటు చేసింది.
- **ఈ కమీషన్ లో క్రింది సభ్యులు కలరు:**
- • చైర్‌పర్సన్ సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాష్ దేశాయ్.
- • ఎక్స్-అఫిషియో సభ్యునిగా, ఎన్నికల కమిషనర్, సుశీల్ చంద్ర.
- • ఇతర ఎక్స్-అఫిషియో సభ్యునిగా, సంబంధిత రాష్ట్రం లేదా UT యొక్క రాష్ట్ర ఎన్నికల కమీషనర్.
- జస్టిస్ రంజన్ ప్రకాష్ దేశాయ్ నియామకం ఒక సంవత్సరం లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, ఏది ముందైతే అది.
- **ఈ క్రింది విధులు కమీషన్‌కు అప్పగించబడ్డాయి.**
- • డీలిమిటేషన్ చట్టం, 2002లోని నిబంధనలకు అనుగుణంగా పైన పేర్కొన్న నాలుగు ఈశాన్య రాష్ట్రాలలోని నియోజకవర్గాలను డీలిమిట్ చేయడం.
- (ii) J&K పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019 మరియు డీలిమిటేషన్ చట్టం, 2002లోని నిబంధనలకు అనుగుణంగా J&K యొక్క UT లోని నియోజకవర్గాలను డీలిమిట్ చేయడం.
- అయితే, మార్చి 2021 లో, భారత ప్రభుత్వం పైన పేర్కొన్న నాలుగు – ఈశాన్య రాష్ట్రాలను కమీషన్ పరిధి నుండి తొలగించింది. ఇంకా, J&K యొక్క UTలో దాని డీలిమిటేషన్ పనిని కొనసాగించడానికి వీలుగా కమీషన్ పదవీకాలం కూడా ఒక సంవత్సరం పొడిగించబడింది. (అంటే, మార్చి 2022 వరకు). మళ్ళీ, ఫిబ్రవరి 2022 లో, కమీషన్‌కు మరో రెండు నెలల పొడిగింపు ఇవ్వబడింది. (అంటే, మే 2022 వరకు).
- కమీషన్ తన పనిలో కూడా పాల్గొంది, J&K యొక్క UT నుండి ఎన్నికైన ఐదుగురు లోక్ సభ సభ్యులు. వీరిని లోక్ సభ స్పీకర్ నామినేట్ చేశారు. కానీ, వారికి ఓటు హక్కు లేదు.
- కమీషన్ తన పనిని మే 2022లో పూర్తి చేసింది. కమీషన్ నివేదిక "జమ్మూ & కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం యొక్క డీలిమిటెడ్ ల్యాండ్ స్కేప్" అని పేరు పెట్టబడింది.
- చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ 3 మార్చి, 2021.
- "చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ 21 ఫిబ్రవరి, 2022

## జమ్మూ మరియు కాశ్మీర్ (J&K)లో డీలిమిటేషన్ (Delimitation in J&K)

- J&K పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019 ద్వారా ఉపసంహరించబడిన ప్రాంతం యొక్క ప్రత్యేక హోదా కారణంగా J&Kలో నిర్వహించిన డీలిమిటేషన్ అమలు దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో నిర్వహించిన దాని కంటే భిన్నంగా ఉంది. అప్పటి వరకు, J&Kలో లోక్ సభ స్థానాల డీలిమిటేషన్ భారత రాజ్యాంగం ద్వారా నిర్వహించబడుతుంది. భారతరాజ్యాంగం ద్వారా. కానీ, రాష్ట్ర శాసనసభ స్థానాల డీలిమిటేషన్ ఐఒ రాజ్యాంగం మరియు J&K ప్రజాప్రాతినిధ్య చట్టం, 1957 ద్వారా నిర్వహించబడుతుంది.
- J&Kలోని అసెంబ్లీ స్థానాలు 1957, 1966, 1975 మరియు 1995లో విభజించబడ్డాయి. 1981 జనాభా లెక్కల ఆధారంగా చివరి అమలు జరిగింది. ఇది 1996లో రాష్ట్ర ఎన్నికలకు ప్రాతిపదికగా ఏర్పడింది. రాష్ట్రంలో 1991లో జనాభా గణన జరగలేదు మరియు 2001 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి డీలిమిటేషన్ కమీషన్‌కు ఏర్పాటు చేయలేదు, ఎందుకంటే రాష్ట్ర అసెంబ్లీ సీట్ల తాజా డీలిమిటేషన్‌పై స్తంభింపజేసే చట్టాన్ని ఆమోదించింది. 2026 సంవత్సరం తర్వాత తీసుకున్న మొదటి జనాభా లెక్కల సంబంధిత గణాంకాలు ప్రచురించబడ్డాయి. సమయంలో J&K

Raghuram Sir

అసెంబ్లీలో లడఖ్ లోని 4 సీట్లు కలిపి సమయంలో 111 సీట్లు ఉన్నాయి. అలాగే, వీటిలో 24 సీట్లు పాకిస్తాన్ ఆక్రమించబడిన J&K కోసం రిజర్వ్ చేయబడ్డాయి.

- J&K పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019 J&K యొక్క UT ని సృష్టించడానికి అందించింది. ఈ చట్టం J&K యొక్క UT కోసం శాసనసభను ఏర్పాటు చేసింది మరియు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా భర్తీ చేయడానికి అసెంబ్లీలోని మొత్తం సీట్ల సంఖ్య 114 నిర్ణయించబడింది. లెఫ్టినెంట్ గవర్నర్ తన అభిప్రాయం ప్రకారం మహిళలకు తగిన ప్రాతినిధ్యం లేకుంటే, ఇద్దరు మహిళా సభ్యులను అసెంబ్లీకి నామినేట్ చేసే ప్రయోజనకరమైన నిబంధన కూడా ఉంది. ఇంకా, ఈ చట్టం పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న J&K యొక్క UT ప్రాంతం కోసం, అసెంబ్లీలో 24 సీట్లు ఖాళీగా ఉంటాయి మరియు ప్రాదేశిక నియోజకవర్గాల విభజనలో పేర్కొన్న ప్రాంతం మరియు స్థానాలు మినహాయించబడతాయి. ఈ విధంగా, J&K యొక్క UT శాసనసభలో 7 సీట్లు పెరిగాయి.
- 2011 జనాభా లెక్కల ఆధారంగా మరియు J&K పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019 మరియు డీలిమిటేషన్ చట్టం, 2002లో నిబంధనలకు అనుగుణంగా J&K UT లోని పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాలను డీలిమిటేషన్ చేసే పనిని ప్రస్తుత డీలిమిటేషన్ కమీషన్కు అప్పగించారు. 2011 జనాభా లెక్కల జనాభా J&K యొక్క 1981 జనాభా లెక్కల జనాభా కంటే 100% కంటే ఎక్కువ పెరిగింది. చివరి డీలిమిటేషన్ 1981 జనాభా లెక్కల ఆధారంగా జరిగినందున, నియోజకవర్గాల స్వభావం చాలా వరకు తప్పుగా మారింది.
- భారత రాజ్యాంగంలోని సంబంధిత నిబంధనలకు (ఆర్టికల్ 330 మరియు ఆర్టికల్ 332), J&K పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019 యొక్క నిబంధనలు మరియు డీలిమిటేషన్ చట్టం, 2002లోని నిబంధనలకు సంబంధించి, ఎస్సీలకు రిజర్వ్ చేయాల్సిన సీట్ల సంఖ్య మరియు J&K యొక్క UT శాసనసభలో STలు 2011 జనాభా లెక్కల ఆధారంగా రూపొందించబడ్డాయి. పూర్వపు రాష్ట్రమైన J&K రాజ్యాంగం శాసనసభలో STలకు సీట్ల రిజర్వేషన్ను అందించలేదని ఇక్కడ పేర్కొనడం సరైనదే.

**ఇప్పటివరకు ఏర్పాటైన డీలిమిటేషన్ కమీషన్లు**

| డీలిమిటేషన్ కమీషన్ | స్థాపించిన సంవత్సరం | ఈ చట్టం చే ఏర్పాటుచేయబడింది. |
|---|---|---|
| మొదటి | 1952 | ది డీలిమిటేషన్ కమిషన్ యాక్ట్, 1952 |
| రెండవ | 1963 | ది డీలిమిటేషన్ కమిషన్ యాక్ట్, 1962 |
| మూడవ | 1973 | ది డీలిమిటేషన్ కమిషన్ యాక్ట్, 1972 |
| నాల్గవ | 2002 | ది డీలిమిటేషన్ కమిషన్ యాక్ట్ 2002 |

Raghuram Sir

# జమ్ముకశ్మీర్‌లో ఎన్.సీ, కాంగ్రెస్ కూటమి విజయం

−JAMMU KASHMIR ELECTION RESULT 2024

జమ్ముకశ్మీర్‌లో పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ కూటమి విజయం- సీఎంగా ఒమర్ అబ్దుల్లా

- ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్?లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. మ్యాజిక్ ఫిగర్ కన్నా రెండు సీట్లు ఎక్కువగా గెలుచుకుంది. ఎన్.సీ 42 చోట్ల, కాంగ్రెస్ 6 స్థానాల్లో విజయ దుందుభి మోగించాయి. బీజేపీ 29 సీట్లను సొంతం చేసుకుంది. పీడీపీ మూడు స్థానాలకు పరిమితమైంది. 10 స్థానాల్లో ఇతరులు గెలుపొందారు. అందులో ఒకరు ఆప్ అభ్యర్థి ఉన్నారు.ఆర్టికల్ 370 రద్దు, కేంద్ర పాలిత ప్రాంతంగా మార్పు వంటి నిర్ణయాల నేపథ్యంలో జరిగిన ఎన్నికల్లో జమ్ముకశ్మీర్ ప్రజలు ఎన్.సీ-కాంగ్రెస్, కూటమివైపే మొగ్గు చూపారు. పూర్తి స్థాయి రాష్ట్ర హోదా సాధనకు కృషి చేస్తామన్న వాగ్దానాన్ని నమ్మి- ఆ రెండు పార్టీలకే పట్టం కట్టారు. పీడీపీ కూడా ఇలాంటి హామీలే ఇచ్చినా- గతంలో బీజేపీతో జట్టు కట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీని నమ్మలేదు.

| PARTY | LEADS | WIN | TOTAL |
|---|---|---|---|
| JKNC | 0 | 42 | 42 |
| BJP | 0 | 29 | 29 |
| INC | 0 | 6 | 6 |
| JKPDP | 0 | 3 | 3 |
| OTHERS | 0 | 10 | 10 |

Total Seats: 90 / 90

- చరిత్రలో తొలిసారి జమ్ముకశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో గెలుపొందింది ఆప్. దోడా నియోజకవర్గం నుంచి ఆప్, టికెట్‌పై పోటీ చేసిన మెహ్రాజ్ మాలిక్- బీజేపీ అభ్యర్థిపై గజయ్ సింగ్ రాణాపై 4,538 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మొత్తానికి జమ్ముకశ్మీర్‌లో హంగ్ ఏర్పడుతుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు వేయగా, అందుకు భిన్నంగా ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి.

- 2024 −జులై−సుప్రీంకోర్టు చరిత్రలో తొలిసారి మణిపూర్ రాష్ట్రానికి చెందిన జస్టిస్ **ఎన్. కోటేశ్వర్ సింగ్** పేరును సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి. ఆర్. గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ హృషికేశ్ రాయ్‌లతో కూడిన కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుతం జమ్మూకశ్మీర్, లద్దాక్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ కోటేశ్వర్ సింగ్ పేరుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేస్తే మణిపూర్ నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన తొలివ్యక్తిగా ఈయన చరిత్ర సృష్టించనున్నారు.

## రాజ్యాంగం యొక్క బ్రెయిలీ వెర్షన్

2024 −జులై−అంధులకోసం WBNUJS (West Bengal National University of Juridicial Sciences) యూనివర్సిటీ మరియు నరేంద్రపూర్ రామకృష్ణమిషన్ బ్లైండ్ బాయ్స్ అకాడమీలు సంయుక్తంగా రాజ్యాంగం యొక్క బ్రెయిలీ వెర్షన్ విడుదల చేసాయి. మహారాష్ట్ర, ఒడిసా (బ్రెయిల్ వెర్షన్) రాష్ట్రాలు రాజ్యాంగం యొక్క బ్రెయిలీ వెర్షన్ విడుదల చేసిన మొదటి రెండు రాష్ట్రాలు కాగా ఇప్పుడు పశ్చిమ బెంగాల్ మూడవ రాష్ట్రంగా చేరింది.

# Election Commissioners Act 2023

Recently Rajya Sabha passed The Chief Election Commissioner and other Election Commissioners (Appointment, Conditions of Office and Terms of Office) Act, 2023.

**The Chief Election Commission and Other Election Commissioners [Appointment, Conditions of Service and Term of Office] Act, 2023**

1) అనూప్ భనర్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2023 కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఈ చట్ట రూపకల్పనకు దారి తీసినది. (సుప్రీంకోర్టు 142 వ ఆర్టికల్ వినియోగించి తీర్పునిచ్చింది)
2) 1991 చట్టం స్థానంలో ఈ నూతన చట్టం రూపొందించబడెను.
3) 2023 నూతన చట్టాన్ని సుప్రీంకోర్టు 2024 జనవరిలో సమర్ధించినది.
4) 2023 చట్టం ప్రకారం ప్రధాన, ఇతర కమిషనర్ల జీతభత్యాలు, సర్వీస్ కండిషన్స్ సుప్రీంకోర్టు జడ్జితో సమానంగా ఉంటాయి.
5) నూతన చట్టం ప్రకారం ఎన్నికల నిర్వహణలో అనుభవం ప్రభుత్వ కార్యదర్శులుగా పనిచేసిన అనుభవం గల వారిని ప్రధాన, ఇతర ఎన్నికల కమిషనర్లుగా నియమిస్తారు.
6) 2023 నూతన చట్టం ప్రకారం ఈ క్రింది సెలక్షన్ కమిటీ సిఫార్సులను అనుసరించి రాష్ట్రపతి ప్రధాన, ఇతర ఎన్నికల కమీషనర్లను నియమిస్తాడు.

**సెర్చ్ కమిటీ 5 పేర్లను సెలక్షన్ కమిటీకి పంపిస్తుంది.**

**సెలక్షన్ కమిటీలో ఉండేవారు :**

1) ప్రధాన మంత్రి 2) లోక్‌సభలో (అతి పెద్ద) ప్రతిపక్ష పార్టీ నాయకుడు 3) కేంద్ర కేబినెట్ మినిస్టర్

- **Appointment of the Commission-** The Commission will be appointed by the President, upon the recommendation of the Selection Committee.

**Selection Committee.**

**PRIME MINISTER/CABINET MINISTER/LEADER OF OPPOSITION IN LOKSABHA**

**Search Committee-** It is headed by the Cabinet Secretary, it will suggest five names to the Selection Committee.

♦The Selection Committee may consider any person other than those suggested by the Search Committee.

**Eligibility criteria-** The CEC and ECs must Be a persons of integrity,

- Have knowledge and experience in the management and conduct of elections, and
- Be or have been Secretary (or equivalent) to the government.
- **Tenure-** Members of the Election Commission will hold office for six years, or until they attain the age of 65 years, whichever is earlier.
- **Reappointment-** Members of the Commission cannot be re-appointed. If an EC is appointed as a CEC, the overall period of the term may not be more than six years.
- Salary, allowances and other conditions- It will be equivalent to that of the Cabinet Secretary.
- **Pension provisions-** They will have an option to draw pension and other retirement benefits from the service that they belonged to previously.
- **Removal-** It retains the manner of removal of CEC and ECs as specified in the Constitution.
- **CEC-** He/She may be removed in the same manner and on the same grounds as a Supreme Court Judge.
- **EC-** They may be removed only upon the recommendation of CEC.
- **Salary provisions-** It should be equivalent to salary of Supreme Court judge,



Raghuram Sir

# Jagdeep Dhankhad: ధన్ ఖడ్ పై అవిశ్వాసం!

- పార్లమెంటులో 2024 డిసెంబరు కీలక పరిణామం చోటుచేసుకుంది. స్వతంత్ర భారత దేశ చరిత్రలో తొలిసారిగా విపక్షాలు రాజ్యసభ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానానికి గాను నోటీసు అందించాయి.
  - తీర్మానానికి ఇండియా కూటమి నోటీసు
  - రాజ్యసభ చైర్మన్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ
- పార్లమెంటులో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. స్వతంత్ర భారత దేశ చరిత్రలో తొలిసారిగా విపక్షాలు రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి గాను నోటీసు అందించాయి. ఎగువ సభ నిర్వహణలో చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ వివక్ష చూపుతున్నారని ఇండియా కూటమి పార్టీలు ఆరోపించాయి. కూటమి తరఫున కాంగ్రెస్ నేతలు జైరాం రమేశ్, నసీర్ హుస్సేన్ ఈ నోటీసును రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పి.సి. మోడీకి అందజేశారు. కాంగ్రెస్, ఆర్జేడీ, టీఎంసీ, సీపీఐ, సీపీఐ(ఎం), జేఎంఎం, ఆప్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలకు చెందిన 60 మంది ఎంపీలు దీనిపై సంతకం చేశారు. అవిశ్వాస తీర్మాన నోటీసుపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, విపక్షాలకు చెందిన వివిధ పార్టీల రాజ్యసభాపక్ష నేతలు సంతకాలు చేయలేదని తెలిసింది.
- ఎగువ సభ నిర్వహణలో రాజ్యసభ ఛైర్మన్ ధన్ ఖడ్ అన్ని హద్దులను దాటినందునే అవిశ్వాస తీర్మానానికి తప్పనిసరి పరిస్థితుల్లో నోటీసు ఇవ్వాల్సి వచ్చిందని కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ జైరాం రమేశ్ తెలిపారు. అదానీ అంశంపై విపక్షాలను మాట్లాడేందుకు అనుమతించని ధన్ ఖడ్ ... కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి వ్యతిరేకంగా అధికార పక్షం ఆరోపణలు చేసేందుకు సహకరించారన్నారు. ఈ పక్షపాత ధోరణి తీవ్ర వేదనకు గురిచేసిందని పేర్కొన్నారు. సంఖ్యాబలం లేనందున అవిశ్వాస తీర్మానం సభామోదం పొందదని తమకు తెలుసునని, అయినప్పటికీ పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇది బలమైన సందేశం ఇస్తుందని టీఎంసీ ఎంపీ సాగరికా ఘోష్ అభిప్రాయపడ్డారు. ధన్ ఖడ్‌కు వ్యతిరేకంగా విపక్షాలు నోటీసివ్వడం అత్యంత విచారకరం, దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. ధన్ ఖడ్ సమర్థుడని కొనియాడారు.
- నోటీసు సభ ముందుకు వెళ్లాలంటే...
- రాజ్యసభ చైర్మను వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మాన నోటీసు ఇవ్వాలంటే దానిపై కనీసం 50 మంది ఎంపీలు సంతకం చేయాలి. 14 రోజుల ముందుగా నోటీసు ఇవ్వాలి. సభలో ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టటానికి ముందు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ఆమోదం అవసరం. మన దేశంలో ఇప్పటి వరకు ముగ్గురు లోక్‌సభ స్పీకర్లపై అవిశ్వాస తీర్మాన నోటీసులు వచ్చాయి. 1954లో జి.వి.మావలంకర్, 1966లో హుకం సింగ్, 1987లో బలరాం జాఖడ్‌కు వ్యతిరేకంగా ఇవి దాఖలయ్యాయి. అయితే, మావలంకర్, జాఖడ్‌పై తీర్మానాలను లోక్ సభ తిరస్కరించగా, హుకం సింగ్‌పై నోటీసుకు 50మంది ఎంపీల మద్దతు లేకపోవడంతో సభ ముందుకు వెళ్లలేదు.

# తొలితరం డాక్టర్, ఫెమినిస్ట్ కూడా!

- 1864 జనవరి ఒకటో తేదీన బొంబాయిలో ఒక వడ్రంగి కుటుంబంలో జన్మించిన రుక్మాబాయి 11 ఏళ్ల వయసులోనే 19 ఏళ్ల దాదాజీ బికాజీని వివాహం చేసుకున్నారు. మారు తండ్రి... సామాజిక కార్యకర్త, వైద్యుడు అయిన శేఖరం అర్జున్ ప్రోత్సాహంతో ఇంట్లోనే చదువు సాగించారు. సమాజసేవా కార్యక్రమాల వైపూ ఆకర్షితులయ్యారు. ఇల్లరికం వస్తానని మాటతప్పి సోమరిగా తిరుగుతున్న భర్త నుండి విడాకులు పొందడానికి పెద్ద యుద్ధమే చేసి విజయం సాధించారు. 'బికాజీ వర్సెస్ రుక్మాబాయి 1885 కేసు'గా ఈ కేసు ఇండియాలోనూ, బ్రిటన్‌లోనూ ప్రసిద్ధి పొందింది. ఒకానొక సందర్భంలో కోర్టు ఆమెకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడంతో విక్టోరియా మహారాణి దృష్టికి తన కేసును తీసుకువెళ్లారు రుక్మాబాయి. మహారాణి ఈ వివాహాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులిచ్చారు. ఈమె కేసుపై రేగిన చర్చోపచర్చల కారణంగా బ్రిటిష్ ప్రభుత్వం 1891లో 'ఏజ్ ఆఫ్ కాన్సెంట్ చట్టాన్ని చేశారు. దాంతో అధికారికంగా బాల్యవివాహాలు మనదేశంలో రద్దయ్యాయి.
- ఈ వ్యవహారం నడుస్తుండగానే రుక్మాబాయి మరింతగా చదువుకోవాలని భావిస్తే... డాక్టర్ ఎడిత్ పెచాయ్ ఆర్థిక వనరులను పోగు చేశారు. సంప్రదాయానికి వ్యతిరేకంగా పోరాడిన రుక్మాబాయి ధైర్యాన్ని మెచ్చుకుంటూ మహా రాజా శివాజీరావు హెూల్కర్ రూ. 500 విరాళంగా పంపారు. ఫలితంగా రుక్మా బాయి 1889లో ఇంగ్లండ్ వెళ్లి 1894లో 'లండన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ఫర్ ఉమెన్'లో పట్టా, 'రాయల్ ఫ్రీ హాస్పిటల్లో శిక్షణ పూర్తిచేసుకుని భారతదేశం తిరిగి వచ్చారు. 1895లో భారతదేశం తిరిగి వచ్చిన రుక్మాబాయి సూరత్ లోని మహిళల ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా చేరారు. తరువాత 1918లో రాజ్ కోట్ లోని 'ఉమెన్స్ స్టేట్ హాస్పిటల్ లో పనిచేయడానికి వెళ్లారు. 1929లో పదవీ విరమణ చేసేదాకా అక్కడే పనిచేశారు. పదవీ విరమణ తర్వాత బొంబాయిలో స్థిరపడిన రుక్మాబాయి 'నిషేధించాల్సిన పరదా' అనే ఒక కరపత్రం ద్వారా పెద్ద ఎత్తున పరదా పద్ధతికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు.
- రుక్మాబాయి 91 సంవత్సరాల వయసులో ఊపిరితిత్తుల క్యాన్సర్ కారణంగా 1955 సెప్టెంబర్ 25 న కన్నుమూశారు. అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన రుక్మాబాయి విజయగాథ ఎంతో మందికి స్ఫూర్తి కలిగిస్తూనే ఉంది. 2008లో వచ్చిన సుధీర్ చంద్ర పుస్తకం 'ఎన్స్ డాటర్స్: కలోనియలిజం, లా అండ్ ఉమెన్స్ రైట్స్', అలాగే 2016లో వచ్చిన మరాఠీ సినిమా 'డాక్టర్ రుక్మాబాయి' పెద్ద ఎత్తున విజయం సాధించి, సంచలనాలను నమోదు చేశాయి.

# ఎస్సీ వర్గీకరణకు సుప్రీం పచ్చజెండా
# దేవేందర్ సింగ్ VS. పంజాబ్ (2024)

- **సమానత్వపు హక్కు ఉల్లంఘన కాదు: జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ మనోజ్ మిశ్రా**
- చారిత్రకంగా పరిశీలిస్తే షెడ్యూల్డు కులాలు ఒకే జాతిగా లేరు. వీరిలో వివిధ స్థాయిల్లోని వారు ఉన్నారు. కాబట్టి వీరిని వర్గీకరించడం సమానత్వపు హక్కును వివరిస్తున్న 14వ రాజ్యాంగ అధికరణను ఉల్లంఘించినట్టు కాదు. రాజ్యాంగం 341(2) అధికరణను కూడా ఇది అతిక్రమించబోదు. 15, 16 రాజ్యాంగ అధికరణలు ఈ వర్గీకరణను అడ్డుకోబోవు. వీరి ప్రాతినిధ్యం తగిన విధంగా లేని సమయాల్లో అందుబాటులో ఉన్న సముచితమైన ఆధారాల ప్రకారం ఉప కులాల వర్గీకరణ చేపట్టవచ్చు. అయితే, ఇది రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండకూడదు. అటువంటి నిర్ణయం న్యాయసమీక్షకు లోబడి ఉంటుంది.
- సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును రాజ్యాంగ ధర్మాసనం ఈ సందర్భంగా కొట్టివేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృ త్వంలో జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పంకజ్ మిథల్, జస్టిస్ సతీశ్ చంద్ర మిశ్రా, జస్టిస్ బేలా ఎం త్రివేదితో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 565 పేజీల సుదీర్ఘ తీర్పును వెలువరించింది. అయితే, ధర్మాసనంలోనే భాగమైన జస్టిస్ బేలా ఎం త్రివేది మాత్రం ఈ తీర్పుతో విభేదించారు. రిజర్వేషన్లకు సంబంధించి చట్టాలు చేయడానికి, కులాలు, తెగల వర్గీకరణ, విభజన చేయడానికి రాష్ట్రాలకు చట్టబద్ధమైన అధికారం లేదని ఆమె పేర్కొన్నారు.

## వర్గీకరణ రాజ్యాంగ ఉల్లంఘన కాదు

- కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం.. షెడ్యూల్డ్ కులాల్లో వర్గీకరణ చేపట్టవచ్చా? 2004 నాటి సుప్రీం తీర్పు సరైనదా? అనే అంశాలను ముఖ్యంగా పరిశీలించి తీర్పునిచ్చింది. చారిత్రక ఆధారాల ప్రకారం అన్ని షెడ్యూల్డ్ కులాలు సజాతీయ తరగతికి చెందినవి కావని ధర్మాసనంలోని న్యాయమూర్తులు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ మిశ్రా అభిప్రాయపడ్డారు. ఎస్సీ కులాల వర్గీకరణ రాజ్యాంగంలోని 14, 341(2) అధికరణల ఉల్లంఘన కిందకు రాబోదని పేర్కొన్నారు. -ఎస్సీల్లోని ఏదైనా కులానికి ప్రత్యేక ప్రయోజ నాలు, ప్రాధాన్యం కల్పిస్తే మాత్రమే 341(2)ను ఉల్లంఘించినట్టు అవుతుందని తెలిపారు. వర్గీకరణ జరపకుండా రాష్ట్రాలను నియంత్రించేలా 15, 16వ అధికరణలు అడ్డు కోవడం లేదని చెప్పారు. రిజర్వేషన్లపై మండల్ తీర్పును ప్రస్తావిస్తూ.. వర్గీకరణ కేవలం ఓబీసీ కులాలకు మాత్రమే పరిమితం కాదని పేర్కొన్నారు.

## న్యాయసమీక్షకు లోబడే

- షెడ్యూల్డు కులాల్లోని వివిధ ఉపకులాలు వేర్వేరు స్థాయిల్లో కొనసాగుతున్నందు వల్ల మరింత అర్థమయ్యే రీతిలో వర్గీకరించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. ఉపకులాల ప్రాతినిధ్యం, వెనుకబాటుతనం ప్రాతిపదికగా రాష్ట్రాలు వర్గీకరణ చేయవచ్చని, అయితే, ఈ ప్రాతిపదికను రాష్ట్రాలు ఆధారాలతో నిరూపించాల్సి ఉంటుందని కోర్టు పేర్కొన్నది. వెనుకబాటుతనానికి ప్రభుత్వ ఉద్యోగాలు సూచికగా ఉపయోగిస్తున్నందున ప్రభుత్వ ఉద్యోగాల్లో ఆయా కులాల ప్రాతినిధ్యానికి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రాలు సేకరించాలని తెలిపింది. ఇష్టానుసారం, రాజకీయ ప్రయోజనాల ప్రకారం చేయడానికి వీలులేదని, ఇది న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకూ క్రిమీలేయర్

- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రిమీలేయర్ విధానం వర్తింపజేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కొందరు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలను పొందుతున్నారని అన్నారు. ఎస్సీల్లోని క్రిమీలేయర్‌కు చెందిన పిల్లలను, పారిశు ధ్య పనులు చేస్తూ దుర్భర దారిద్ర్యంతో కొట్టుమిట్టాడే వారి పిల్లలతో సమానంగా పరిగణించడం సముచితం కాదని పేర్కొన్నారు. 1949లో అంబేద్కర్ ప్రసంగంలోని వ్యాఖ్యలను ఆయన ఉటంకిస్తూ 'సామాజిక ప్రజాస్వామ్యం రానిదే, రాజకీయ ప్రజాస్వామ్యం రాదని' అన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీల్లో క్రిమీలేయర్ వర్గాలను రాష్ట్రాలు గుర్తించి వారిని రిజర్వేషన్ పరిధి నుంచి మినహాయించాలని ఆయన సూచించారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## రాజ్యాంగ ధర్మాసనంలో ఎవరి అభిప్రాయం ఏమిటీ?

### అణచివేత అక్షర సత్యం: జస్టిస్ బీఆర్ గవాయ్

- మరిన్ని వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం రాష్ట్రాల ప్రధాన విధి. ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో కొందరు మాత్రమే రిజర్వేషన్ ప్రయోజనాలను పొందగలుగుతున్నారు. ఎస్సీ వర్గాల్లోనే చాలామంది శతాబ్దాలుగా అణచివేతకు గురవుతున్నారన్నది అక్షర సత్యం. చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసుకు సంబంధించి 341వ రాజ్యాంగ అధికరణం రిజర్వేషన్ కోసం కులాన్ని గుర్తించే విషయాన్ని మాత్రమే వివరిస్తుంది. ఇక్కడ వర్గీకరణ అనేది ఒక పెద్ద గ్రూపులో వివక్షకు గురవుతున్న వర్గం వారికి సంబంధించినది.

### ఓబీసీలకు అమలవుతున్నట్టే: జస్టిస్ విక్రమ్‌నాథ్

- ప్రస్తుతం ఓబీసీలకు అమలవుతున్న క్రీమీలేయర్ విధానాన్నే ఎస్సీలకు కూడా వర్తింపజేయాలి. రిజర్వేషన్ నుంచి క్రీమీలేయర్ పొందిన తర్వాత వారిని మినహాయించాలి.

### అప్పుడు రెండోతరానికి కూడదు: జస్టిస్ పంకజ్ మిథల్

- రిజర్వేషన్ సదుపాయాన్ని కేవలం ఒక తరానికి మాత్రమే పరిమితం చేయాలి. తొలి తరం ఉన్నత స్థానానికి చేరుకున్నట్టయితే రిజర్వేషన్ ను రెండోతరానికి వర్తింపజేయాల్సిన అవసరం లేదు.

### రాష్ట్రాలకు అప్పగించడం సముచితమే: జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ

- ఎస్సీల్లో ఉపకులాల వర్గీకరణ రాష్ట్రాలకు అప్పగించడం సముచితమే. అయితే అందుబాటులో ఉన్న సమాచారం అనుభవపూర్వకంగా సేకరించినదై ఉండాలి.

### ఆ అధికారం ఒక్క రాష్ట్రపతికే: జస్టిస్ బేలా ఎం త్రివేది

- రాజ్యాంగంలోని 341వ అధికరణం కింద షెడ్యూల్డు కులాల జాబితాను ప్రకటించే అధికారం కేవలం రాష్ట్రపతికి మాత్రమే ఉంటుంది. దీన్ని మార్చే అధికారం రాష్ట్రాలకు లేదు. పార్లమెంట్ చట్టాల ద్వారా మాత్రమే రాష్ట్రపతి జాబితాలో కులాల పేర్లను చేర్చడం లేదా తొలగించడం సాధ్యం. రాజకీయ లబ్ధి కోసం కులాలను ఎస్సీ, ఎస్టీ వర్గాల్లోకి చేర్చకుండా నిరోధించడమే అధికరణం 341 ప్రధాన ఉద్దేశం. రాష్ట్రపతి జాబితాలో వర్గీకరణ కులాలకు ప్రాధాన్యం ఇవ్వడం మొదలు పెడితే ఇదే వర్గానికి చెందిన ఇతర కులాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. రాష్ట్రాలకు ఏవిధంగా కార్యనిర్వాహక లేదా శాసనాధికారం లేనందువల్ల వాటికి వర్గీకరణ చేసే అధికారం లేదు.

### ఏమిటీ కేసు వివాదం?

- విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 25 శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ 1975లో పంజాబ్ ప్రభుత్వం ఓ నోటిఫికేషన్ ను జారీ చేసింది. అయితే, షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దీంతో పంజాబ్‌లో దాదాపు 30 ఏండ్లపాటు జరుగుతున్న నియామకాలకు అడ్డుకట్ట పడింది. ఆ తర్వాత ఈ ఆదేశాలను పక్కనబెట్టి 2006లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50 శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ఇస్తూ పంజాబ్ సర్కారు ఓ చట్టాన్ని తీసుకొచ్చింది. దీనిపై పలువురు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన పంజాబ్, హర్యానా హైకోర్టు.. ఈ.వీ.చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని అభిప్రాయపడింది. పంజాబ్ చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చెల్లదంటూ తీర్పునిచ్చింది. దీంతో, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారించిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై ఏడుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం విచారణ జరిపి గత 2024 ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా వర్గీకరణ చేసుకొనేలా రాష్ట్రాలకు అనుమతినిస్తూ 2024 కీలక తీర్పు వెలువరించింది.

# 2024 ఆగస్టు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ - ఎస్సీ రిజర్వేషన్లలో సరికొత్త అధ్యాయం

- కులమతాల పేరు మీద రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధం. కానీ, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేక రిజర్వేషన్లను కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కాదు. ఈ ప్రాతిపదికన దేశంలో పురుడుపోసుకున్నవే రిజర్వేషన్లు. అణగారిన జాతులకు సమాన విద్యావకాశాల కోసం మొదట ఎలుగెత్తిన దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే. 1882లోనే ఇప్పటి మహారాష్ట్ర ప్రాంతంలో దళితులకు సమాన విద్యావకాశాల కోసం ఆయన ఉద్యమం చేశారు. దాని ఫలితంగానే హంటర్ కమిషన్‌ను లార్డ్ రిప్పన్ నియమించారు.
- తర్వాతి కాలంలో 1908 లో నాటి బ్రిటిష్ ప్రభుత్వం మార్లే కమిషన్‌ను నియమించింది. తదనంతర పరిణామాల నేపథ్యంలో 1927లో సైమన్ కమిషన్‌ను నియమించి దళిత, గిరి జన, బలహీన వర్గాలకు విద్యా, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల కల్పనకు బాటలు వేసింది. 1932లో వచ్చిన కమ్యూనల్ అవార్డ్, పూనా ఒడంబడికల నేపథ్యంలో దేశంలో మొట్టమొదటిసారిగా దళిత జాతికి ప్రత్యేక శాసనసభా నియోజకవర్గాలు ఏర్పడ్డాయి. దళిత బహుజనులకు సమాన విద్యావకాశాల కోసం మొదట పోరు సలిపింది పూలే అయినప్పటికీ వారికి విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత మాత్రం అగ్రవర్ణానికే చెందిన మహారాజు ఛత్రపతి సాహూ మహారాజ్‌కు దక్కడం విశేషం. 1902లోనే ఆయన కొల్హాపూర్ సంస్థానంలో దళిత, బహుజనులకు 50 శాతం ఉద్యోగాలను కేటాయించారు. సమాన విద్యావకాశాలు కూడా కల్పించారు. తద్వారా దళిత, బహుజనులకు గుర్తింపునిచ్చిన, రిజర్వేషన్లు కేటాయించిన మొదటి వ్యక్తిగా ఆయన పేరుపొందారు. ఆ తర్వాత ఇలాంటి సమానత్వం, రిజర్వేషన్లనే ట్రావెన్ కోర్ సంస్థానంలో కూడా అమలుపరిచారు.
- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గ దర్శకత్వంలోని రాజ్యంగ సభ షెడ్యూల్డ్ కులాలు, తెగలుగా అణగారిన వర్గాలను, రక్షించుకోవలసిన జాతులను ఆర్టికల్ 341 కింద ప్రత్యేకంగా పొందుపరిచింది. రాజ్యాంగంలోని షెడ్యూల్ 7 ఆయా జాతులకు రక్షణ కవచం లాంటిది. ఆర్టికల్ 341లో పొందుపరిచిన కులాలు మాత్రమే షెడ్యూల్డ్ కులాలు అని ఆర్టికల్ 366(24) ద్వారా రాజ్యాంగ నిర్మాతలు స్పష్టంగా నిర్వచించారు. ఈ జాబితాలోకి కొత్తగా కులాలను చేర్చడం రాష్ట్రపతికి మాత్రమే సాధ్యం.

**తొలగించే హక్కు మాత్రం సంపూర్ణంగా భారత పార్లమెంటుకు ఉంది.**

- షెడ్యూల్డ్ కులాలకు కేటాయించిన రిజర్వేషన్లను జాబితాలోని కులాల మధ్య సామాజిక, ఆర్థిక, విద్యా పరమైన అంతరాలను దృష్టిలో ఉంచుకుని వర్గీకరించడం రాజ్యాంగ బద్ధమేనా? అనే చర్చ 1994లో హర్యానా ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలను రెండు వర్గాలుగా వర్గీకరించడంతో మొదలైందని చెప్పవచ్చు. 1994లోనే నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లు ఆ జాబితాలోని అన్ని కులాలకు సమానంగా అందుతున్నాయా? లేదా ఆయా కులాలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు అందించాల్సిన అవసరం ఉన్నదా? అనే అంశాన్ని పరిశీలించడానికి జస్టిస్ రామచంద్రన్‌రాజు నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ సిఫారసులను ఆమోదిస్తూ 2000లో షెడ్యూల్డ్ కులాలను ఏ, బీ, సీ, డీ అనే నాలుగు వర్గాలుగా విభజిస్తూ ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల (రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్) చట్టం, 2000ను అసెంబ్లీలో ఆమోదించింది. ఆ చట్టం ప్రకారం షెడ్యూల్డ్ కులాలలో ఏ వర్గంలోకి వచ్చేవారికి 1 శాతం రిజర్వేషన్లు, బీ వర్గానికి 7 శాతం, సీ వర్గానికి 6 శాతం, డీ వర్గానికి 1 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా వర్గీకరించారు. ఈ నేపథ్యంలో ఈవి చిన్నయ్య VS స్టేట్ ఆఫ్ ఆంధ్రప్ర దేశ్ మధ్య నడిచిన కేసు అన్ని రాష్ట్రాల రిజర్వేషన్ల చట్టబద్ధతను నిర్ణయించేదిగా మారింది. ఈ క్రమంలో 2006లో పంజాబ్ ప్రభుత్వం.. పంజాబ్ ఎస్సీ, బీసీ (రిజర్వేషన్స్ ఇన్ సర్వీసెస్) చట్టం 2006ను తీసుకొచ్చింది. ఆ చట్టంలోని సెక్షన్ 4(5) ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు కేటాయించిన రిజర్వేషన్లలో 50 శాతం జాబితాలోని వాల్మీకి, మజాబీ సిక్కులకు అందుతాయి. ఈ కేటాయింపులు రాజ్యాంగ విరుద్ధం, రాష్ట్ర ప్రభుత్వానికి ఇలా విభజించే అధికారం లేదంటూ పంజాబ్, హర్యానా హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ కేసును విచారించిన పంజాబ్, హర్యానా హైకోర్టు 29 మార్చి, 2010న సెక్షన్ 4(5) రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇచ్చింది. దీంతో పంజాబ్ ప్రభుత్వం సుప్రీం తలుపు తట్టింది. పంజాబ్, హర్యానా హైకోర్టు ఈ చిన్నయ్య VS స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఆధారంగా చేసుకొని వర్గీకరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని

Raghuram Sir

ప్రకటించింది. ఈ క్రమంలో 2009 నాటి తమిళనాడు ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలలోని కొన్ని వర్గాలకు వర్గీకరణ ద్వారా ప్రత్యేక రిజర్వేషన్లను అందిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన చట్టాన్ని కూడా నాటి మద్రాస్ హైకోర్టు రాజ్యాంగ విరుద్ధమని ప్రక టించింది. చిన్నయ్య కేసు విషయంలో ప్రధానంగా చర్చకు వచ్చిన అంశం ఏమంటే.. రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా షెడ్యూల్ 7లో పొందుపరిచిన షెడ్యూల్డ్ కులాల జాబితాలోని వర్గాలకు వర్గీకరణ ప్రాతిపదికన రిజర్వేషన్లు అందించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదనేది. ఈ క్రమంలో వెనుకబడిన తరగతులకు వర్గీకరణ ద్వారా రిజర్వేషన్లను అందించడం రాజ్యాంగ విరుద్ధం కాదంటూ ఇంద్రా సహానీ కేసులో 9 మంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు కూడా చర్చకు వచ్చింది. కానీ, ఆ తీర్పు వెనుకబడిన తరగతుల వారికి మాత్రమే వర్తిస్తుందని, షెడ్యూల్డ్ కులాలకు వర్తించదని తిరస్కరించారు.

- అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన కేసులను పరిశీలించిన తర్వాత 27 ఆగస్టు 2020లో స్టేట్ ఆఫ్ పంజాబ్ VS దవేందర్ సింగ్ కేసును విచారిస్తున్న న్యాయమూర్తులు ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ బెంచు ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఆ బెంచ్ చిన్నయ్య కేసులో ఇచ్చిన తీర్పును పునః పరిశీలించాలని నిర్ణయించారు. అందుకు సుప్రీంకోర్టు ప్రధానంగా నాలుగు కారణాలను చూపింది. వాటిలో మొదటిది.. ఇంద్రా సహానీ కేసులో వెనుకబడిన తరగతులలో వర్గీకరణ సహేతుకమే అంటూ ఇచ్చిన తీర్పు షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు ఎందుకు వర్తించదో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చిన్నయ్య కేసులో సహేతుకంగా వివరించలేక పోయింది. రెండోది.. షెడ్యూల్డ్ కులాలలో చేరినవారందరూ సజాతీయ సమూహానికి చెందినవారు కారన్నది సత్యం. వారిలో అత్యంత వెనుకబడిన జాతులకు సహేతుకమైన ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడం, సమాన అవకాశాలు కల్పించాలన్న రాజ్యాంగ స్ఫూర్తికి లోబడే ఉంటుందన్న అంశాన్ని చర్చించలేకపోయింది. మూడోది.. ఆర్టికల్ 16(4)ను అనుసరించి షెడ్యూల్డ్ కులాలలో సమాన ప్రాతినిధ్యం పొందలేకపోతున్న వర్గాలకు వర్గీకరణ ద్వారా ప్రత్యేక రిజర్వేషన్లు రూపొందించే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందన్న అంశాన్ని విస్మరించింది. నాలుగోది.. షెడ్యూల్ 7లో ఉన్న కొన్ని కులాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం ఆర్టికల్ 341లో చేర్చబడిన మిగతా కులాలను విస్మరించడంగా పరిగణించరాదు. క్రీమీలేయర్ను షెడ్యూల్డ్ కులాలకు కూడా వర్తింపజేయడం రాష్ట్రపతి ఉత్తర్వులను బలహీనపరచడం ఎంతమాత్రం కాదు. వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కాదన్న అంశాన్ని కూలం కషంగా నాటి తీర్పులో చర్చించలేకపోయారు. చర్చల సందర్భంగా హేమాహేమీలైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. షెడ్యూల్ 7లోని కులాల మధ్య ప్రాధాన్య క్రమాన్ని వర్గీకరణ ద్వారా మార్చే అధికారం రాష్ట్రాలకు ఉ ందన్నారు. ఈ సందర్భంగా చర్చిస్తూ సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించే ప్రత్యేక అధికారాన్ని రాష్ట్రపతికి అందిస్తూ.. 102వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన ఆర్టికల్ 342ను పరిశీలిస్తే ఆర్టికల్ 341, 342 కూడా ఈ కోవలోకే చెందుతాయన్నది విస్పష్టం. ఇంద్రా సహానీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా జోడించి చూస్తే.. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం ఎంతమాత్రం కాదన్నది స్పష్టమవుతుందని వాదించారు. సీనియర్ న్యాయవాది కేకే వేణుగోపాల్ వాదిస్తూ ఆర్టికల్ 14 కేవలం సమాన అవకాశాలను ఆదేశించడం లేదు, అసమానతలున్న రెండు వర్గాలకు ఒకే విధమైన అవకాశాలివ్వడం కూడా అహేతుకమని నిషేధిస్తున్నదని చెప్పారు. అటార్నీ జనరల్ వెంకటరమణి మాట్లాడుతూ ఒక గ్రూపులో చేర్చబడినంత మాత్రాన అందరూ సజాతీయులు అయిపోరు, అంతరాలు తొలగిపోవని అన్నారు.
- ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరిస్తూ... ఇంద్రా సహానీ కేసులో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు కేవలం బలహీన వర్గాల వర్గీకరణకే పరిమితం కాదు, అది షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు కూడా వర్తిస్తుందని, వర్గీకరణ ఆర్టికల్ 14లోని సమానత్వ సూత్రానికి విరుద్ధం ఎంతమాత్రం కాదని విస్పష్టంగా చెప్పింది. తీర్పును పరిశీలిస్తే.. అర్థమయ్యే ప్రధాన అంశం ఏమిటంటే.. ఆర్టికల్ 341 (1)లో చేర్చబడినంత మాత్రాన అన్ని కులాలు సజాతీయ సమూహాలుగా మారిపోవు. అది కులాలను ప్రత్యేక వర్గంలోకి తేవడానికి ఉద్దేశించింది మాత్రమే. వర్గీకరణ ఆర్టికల్ 341 (2) కు ఎంతమాత్రం విరుద్ధం కాదు. చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే.. షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చబడిన కులాలు సామాజికంగా విభిన్న తరగతులకు చెందినవి. వారందరికీ సరైన అవకాశాలను అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టికల్ 15(4), 16 (4) అధికరణం కింద అధికారాలను వినియోగించుకోవడం రాజ్యాంగ బద్ధమే అంటూ, ఈవీ చిన్నయ్య VS స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో నాటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. దీంతో షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల ప్రస్థానంలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది.

# ఎస్సీల వర్గీకరణకు ఇవీ మూలం

- దళితులంతా సజాతీయులు కాదు.. అందుకు చారిత్రక ఆధారాలున్నాయంటూ సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 2024 ఆగస్టు 1న ఇచ్చిన తీర్పులో నాలుగు అధ్యయనాలను ఆధారంగా ప్రస్తావించింది.
- **బాటలు వేసిన నాలుగు అధ్యయనాలు**
- **ఏపీ, గుజరాత్ లో కనిపించిన అసమానతలను ఉదహరించిన సుప్రీంకోర్టు**
- దళితులంతా సజాతీయులు కాదు.. అందుకు చారిత్రక ఆధారాలున్నాయంటూ సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 2024 ఆగస్టు 1న ఇచ్చిన తీర్పులో నాలుగు అధ్యయనాలను ఆధారంగా ప్రస్తావించింది.
- ఇందులో దిల్లీ యూనివర్సిటీ సోషియాలజీ డిపార్టుమెంట్ మాజీ ప్రొఫెసర్ ఏఎం షా, రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ సెంటర్ ఫర్ జస్టిస్ అండ్ హ్యూమన్ రైట్స్, ఉమారామస్వామి, జస్టిస్ ఉషామెహ్రా కమిషన్ల అధ్యయనాలు ఉన్నాయి. 'షెడ్యూల్ కులాలు సజాతి తరగతులు కాదని క్షేత్రస్థాయి పరిశోధకులూ గుర్తించారు.
- గుజరాత్‌లోని కొన్ని దళిత కులాల్లో పరస్పర సంభాషణలూ అరుదు' అని ఏఎం షా చెప్పారు. దళిత పూజారులకు దళితులందరిలోకంటే ఉన్నత స్థానం ఉండగా, స్కావెంజర్లకు అట్టడుగు స్థానం ఉంది. తోలు కార్మికులు, తాళ్లు తయారుచేసేవారు మధ్యస్థానంలో ఉన్నట్లు రచయిత చెప్పారు. సాధారణ కులాల మధ్యనున్న హెచ్చుతగ్గుల విధానాన్ని యథాతథంగా దళితులు తమ మధ్య అమల్లోకి తెచ్చుకున్నారు. దళితుల హక్కులను ప్రోత్సహించే నవ్సార్జన్ అనే సంస్థతో కలిసి రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ సెంటర్ ఫర్ జస్టిస్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ గుజరాత్‌లోని 1589 గ్రామాల్లో అధ్యయనం చేసింది. ఇందులో దళితుల్లోనూ సమాంతరంగా వివక్ష ఉన్నట్లు తేలింది. కొన్ని దళిత కులాలు తమ దళితుల్లోనే కొన్ని కులాలను అంటరానివారిగా చూస్తున్నాయని అధ్యయనం గుర్తించింది. ఉదాహరణకు దళితుల్లోని కిందిస్థాయి ఉపకులాలతో కలిసి కొన్ని దళిత కులాలు సహపంక్తి భోజనాలు చేయవు. దళితుల్లోని ఉన్నత ఉపకులాల ఇంటికి వెళ్లినప్పుడు కనీసం టీ ఇవ్వరు. కేవలం 12% గ్రామాల్లోనే కిందిస్థాయి దళిత ఉపకులాలవారు ఉన్నత దళిత ఉపకులాల వారింటికి వెళ్లినప్పుడు మంచినీళ్లు ఇస్తున్నారు. 92.4% గ్రామాల్లో దళితులకు కేటాయించిన శ్మశానవాటికలు దళితులందరికీ అందుబాటులో లేవు. 79% గ్రామాల్లో దళిత ఆలయాల్లోకి కిందిస్థాయి ఉపకులాలవారి ప్రవేశం నిరాకరిస్తున్నారు. అలాగే తమిళనాడులో దళిత వర్గానికే చెందిన ఒక అరుంధియార్ పురుషుడు పరైయార్ మహిళను గాంధర్వ వివాహం చేసుకున్నందుకు ప్రతీకారంగా ఆ మహిళ కుటుంబం పురుషుడి కుటుంబానికి చెందిన మహిళపై అత్యాచారం చేసింది' అని అధ్యయనం వివరించింది.

**ఏపీలో భిన్న పరిస్థితులు**

- ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ కులాల మధ్యనున్న అసమానతలపైనా అధ్యయనం జరిగింది. మాల, మాదిగల మధ్య ఉన్న సామాజిక స్థాయిలను పోల్చుతూ ఉమారామస్వామి అధ్యయనం చేశారు. ఇక్కడ మాదిగలు సంప్రదాయంగా తోలు పని చేస్తారు. చేనేత వృత్తి చేస్తున్న మాలలతో పోలిస్తే తోలు పని వృత్తికి సామాజికంగా తక్కువ స్థాయి ఉంది. ఈ రెండు సామాజికవర్గాలు ఒకే చోట నివసించడంకానీ, ఒకే బావి నుంచి నీరు తోడుకోవడంకానీ చేయరని రచయిత పేర్కొన్నారు. 1961లో 10% మాలల్లో, 5.1% మాదిగల్లో అక్షరాస్యత ఉండేది. 1971 నాటికి మాలల నిష్పత్తి 12.9%కి పెరిగితే మాదిగల నిష్పత్తి 6.2%కి చేరింది. మాల కులంలోనూ

హెచ్చుతగ్గులున్నట్లు రచయిత చెప్పారు. మాల జంగమ, మాల దాసరులు పూజారి కులాలు. మాల ఉపకులాలకు వారు ఆధ్యాత్మిక బోధకులు. మాల ఉపకులాల్లో మాలజంగమలు పైన ఉంటారు. ఆ తర్వాతి స్థానం మాలపంబల, మస్తి, గుర్రమాలలది. ఉపకులాలూ తమ మధ్యలో అంటరానితనాన్ని పాటిస్తాయి. కొన్ని నిబంధనలు దళితుల ఆలయాల్లోనే కొందరికి ఆహారం, నీరు తీసుకోవడం, ప్రవేశించడంపై ఆంక్షలు విధిస్తున్నాయి. మాలలు, ఉన్నత దళిత కులాల్లోని మాదిగలు, ఇతర కిందిస్థాయి దళిత ఉపకులాల నుంచి ఆహారం, నీరు స్వీకరించరు. మాలజంగమ, మాలదాసరి, మితల్ అయ్యాల్వర్లు మాలలు, మాదిగలు, డక్కల్ల ఇళ్లలో తినడం, తాగడం చేయరు. అలాగే మరికొన్ని కులాలూ వీరినుంచి వండిన ఆహారం, నీళ్లు తీసుకోరు. మాలలు, మాదిగలకు ప్రత్యేక బావులు, ఆలయాలున్నాయి. మస్తు, గుర్రంమాల, మాదిగలనుంచి మాలలు ఆహారం, నీరు తీసుకోరు. అయితే వీరంతా పూజారుల వృత్తి చేసే మాలల నుంచి మాత్రం ఆహారం, నీరు తీసుకుంటారు. మాదిగల గురువులుగా చెప్పే సింగారీలు మాత్రం మాదిగలు, ఇతర ఉపకులాలు ముట్టిన, వండిన ఆహారాన్ని తీసుకోరు' అని అధ్యయనం వెల్లడించింది.

- **తాగునీరు, ఆహారం విషయంలో ఆంక్షలు**

మాదిగ ఉపకులాల్లో బైండ్లకు ఉన్నత సామాజిక హోదా ఉన్నప్పటికీ అందులోని ఉన్నత కులాలు బైండ్లవాళ్లు వండిన వంటలు, నీళ్లు తీసుకోరు. సింగారీలు శక్తి ఉపాసకులుగా, తమను తాము పవిత్రులుగా భావిస్తారు. మాదిగల్లో వినోదం పంచే కులంగా గుర్తింపు పొందిన సింధులు డక్కల్ల నుంచి ఆహారం, నీరు స్వీకరించరు. అయితే మాదిగలు మాత్రం వీరినుంచి ఈ రెండూ తీసుకుంటారు. సామాజిక హోదాపరంగా అత్యంత కిందిస్థాయిలో ఉండే డక్కల్లు ఒక విశ్వబ్రహ్మల నుంచి తప్ప ఇతర అన్నికులాల నుంచి ఆహారం, నీరు స్వీకరిస్తారు. అయితే డక్కల్లు ఇచ్చే ఆహారం, నీటిని మాత్రం ఏ కులమూ స్వీకరించదు. డక్కల్లు మాదిగల ఇళ్ల బయటే నిలబడి ఆహారం, తాగునీరు తీసుకోవాలి. దళితుల్లోని ఉన్నతవర్గాలు ఇతర సాధారణ వర్గాలతో కలిసి తినడం, తాగడం ఉండదు. ఈ అంశాలు ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్సీల్లో ఉన్న విభిన్నతను చాటుతాయని జస్టిస్ ఉషామెహ్రా కమిషన్ చెప్పినట్లు సుప్రీంకోర్టు తన తీర్పులో ప్రస్తావించింది. ఈ సాక్ష్యాలు ఎస్సీల్లో ఉన్న అసమానతలను చాటుతున్నట్లు తెలిపింది.

# బిల్కిస్ బానో కేసు దోషుల అభ్యర్థన కొట్టివేత

బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషులు పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 11 మంది అత్యాచార దోషుల జైలు శిక్ష కాలాన్ని గుజరాత్ ప్రభుత్వం తగ్గించగా... 2024 జనవరి 8న సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేసింది. దీనిని సవాల్ చేస్తూ ఇద్దరు దోషులు అప్పీల్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులోని ఒక ధర్మాసనం జారీ చేసిన ఆర్డర్‌పై మరొక ధర్మాసనం ముందు ఎలా అప్పీల్ చేస్తారంటూ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ తో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. దోషులు రాధేశ్యామ్ భగవాన్‌దాస్ షా, రాజుభాయ్ బాబూలాల్ సోనీ తమ పిటిషన్ ఉపసంహరణకు అనుమతి కోరగా ధర్మాసనం అనుమతించింది.

# నియోజక వర్గాల - పునర్విభజన...దక్షిణాదికి పెనుసవాలు!

- లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరగ నుంది. ఇందుకు అనుసరించే విధివిధానాల వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. జనాభా తక్కువగా ఉండటం వల్ల లోక్ సభ లో వాటి ప్రాతినిధ్యానికి కోత పడనుంది. కుటుంబ నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు సాధించిన విజయమే వాటి పాలిట శాపం కానుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి దీన్ని అధిగమించడం ఎలా?
- ఉత్తర భారత రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళల జనాభా తక్కువ. ఈ రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల శాతమూ తక్కువే. ఏపీ, తెలంగాణలకు కలిపి ప్రస్తుతం లోక్ సభ లో 42 సీట్లు ఉన్నాయి. అవి మొత్తం 543 లోక్ సభ సీట్లలో 7.73 శాతానికి సమానం. 2026లో లోక్ సభ సీట్లను 543 దగ్గరే యథా తథంగా కొనసాగించి పునర్విభజన జరిపితే రెండు తెలుగు రాష్ట్రాల సీట్లు 34కు తగ్గిపోతాయి. ఇది 6.26 శాతానికి సమానం. అలాకాకుండా, పాత సూత్రీకరణను అనుసరించి ప్రస్తుత జనాభాకు అనుగుణంగా లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన చేపడితే- సీట్ల సంఖ్య 848కి చేరు తుంది. అప్పుడు తెలుగు రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాలు 54కు పెరుగు తాయి. కానీ, అవి మొత్తం సీట్లలో 6.37 శాతానికి సమానం. ఎలా చూసినా ఇప్పుడున్న 7.73 శాతంకన్నా అవి బాగా తక్కువ. కాబట్టి, 2028 నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు లోక్ సభ లో రాజకీయ ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదముంది. కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల పరిస్థితీ అంతే.. అంటే, జనాభా నియంత్రణలో దక్షిణ రాష్ట్రాల సాఫల్యం వాటి రాజకీయ ప్రాతినిధ్యానికే ఎసరు పెడుతోందన్నమాట!

**సాఫల్యానికి శిక్షా?**

- దక్షిణాది రాష్ట్రాల మాదిరిగా కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో అధిక జనాభా కలిగిన ఉత్తర్ ప్రదేశ్, బిహార్లు లోక్ సభ లో తమ సీట్ల సంఖ్యను ఇప్పటికన్నా ఎక్కువగా పెంచుకోను న్నాయి. ఈ లెక్కన చూస్తే- పరిపాలన, అభివృద్ధి, జనాభా నియంత్రణ వంటి అంశాల్లో సామర్థ్యం కనబరచిన దక్షిణాది రాష్ట్రాలకు శిక్షగా లోక్ సభ లో ప్రాతినిధ్యానికీ, రాజకీయ ప్రాధా న్యానికీ కోతపడబోతోందన్న మాట. దానివల్ల కేంద్రం నుంచి తమకు రావాల్సిన నిధుల కోసం డిమాండ్ చేసే సత్తా దక్షిణాది రాష్ట్రాలకు తగ్గిపోతుంది. తమ అభివృద్ధికి అనుకూలమైన విధా నాలు రూపొందించేలా కేంద్రంపై ఒత్తిడి చేయగల స్థితిలోనూ అవి ఉండలేవు పర్యవసానంగా ఉత్తర-దక్షిణ విభేదాలు, ప్రాంతీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లే ప్రమాదముంది. తాము ఉపేక్షకు, నిర్లక్ష్యానికి గురవుతున్నామనే భావన దక్షిణ భారత రాష్ట్రాల్లో పాదుకొంటుంది. అధిక జనాభా గల ఉత్తరాది రాష్ట్రా లకు లోక్ సభ లో సంఖ్యా బలం పెరిగితే, కేంద్రం నుంచి అవి పెద్దయెత్తున నిధులు రాబట్టుకోగలుగుతాయి. ఆ మేరకు దక్షిణ రాష్ట్రాల వాటాలో కోతపడుతుంది. రాజకీయాధికారంతోపాటు ఆర్థికాధికారమూ ఉత్తరాదికి తరలిపోతుంది. అధిక జనాభా గల ఉత్తర రాష్ట్రాలది పైచేయి అయినప్పుడు... సమర్థ పాలనకు, సమగ్ర అభివృ ద్ధికి పట్టం కట్టిన దక్షిణాది వెనకబడిపోతుంది దీన్ని నివారించడానికి దక్షిణ భారత రాష్ట్రాలు బహుముఖ వ్యూహాన్ని అనుసరించాలి. తమ ఆర్థిక వాటాలను, రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడు కోవడంతోపాటు 16వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా దక్షిణాదికి ఆర్థికంగా న్యాయమైన వాటా లభించేలా కృషి చేయాలి. రాజకీయ, ఆర్థిక అధికారాల బదిలీకి జనాభాకన్నా భిన్నమైన సూత్రీకరణ (ఫార్ములా) చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి..

Raghuram Sir

**ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం**

- లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదికి సంభవించే అపాయకర పరిణామాల గురించి సమాచార సాధనాల ద్వారా ప్రజలకు వివరించాలి. దక్షిణాదికి అన్యాయం జరగకుండా నివారించడానికి కేంద్రంతో రాజకీయ నాయకులు విస్తృత చర్చలు చేపట్టేలా ప్రజలే వారిపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకోసమని వారిని సంఘటితపరచి. కార్యోన్ముఖుల్ని చేయాలి. ముఖ్యంగా మేధావులు, పౌర సంఘాలు, జాతీయస్థాయిలో దక్షిణాది రాష్ట్రాల దృక్కోణాన్ని విడమరచి చెప్పాలి. పునర్విభజన ప్రక్రియలో అసమానతలు, అన్యాయాలను అవసరమైతే న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్లాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే రాజకీయ తప్పటడుగులను అరికట్టాలి. ఏతావతా 2026లో లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన దక్షిణ భారత రాష్ట్రాలకు పెను సవాలుగా పరిణమించనుంది. దీనికి రాజకీయ, ఆర్థిక, న్యాయపరమైన పరిష్కారాలను కనుగొనాలి. జనాభా నియంత్రణలో, పరిపాలనలో, అభివృద్ధిలో ముందు ఉన్న రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యంలో ఆర్థికాధికారాల బదిలీలో న్యాయం జరిగేలా కేంద్రం చోరవ తీసుకోవాలి.

**ఉత్తరాది రాష్ట్రాల ప్రాతినిధ్యం ఇలా... (స్థానాలు, సీట్ల శాతం)**

| **రాష్ట్రం** | **543 సీట్ల లోక్ సభ లో ప్రస్తుతం** | **పునర్విభజన తరవాత** | **848 సీట్ల లోక్ సభ లో** |
|---|---|---|---|
| **ఉత్తరాది** రాష్ట్రాల మొత్తం ప్రాతినిధ్యం | 129 (23.74%) | 103 (18.97%) | 164 (19.34%) |
| ఉత్తర్ ప్రదేశ్ | 80 (14.73%) | 91 (16.76%) | 143 (16.86%) |
| మహారాష్ట్ర | 48 (8.84%) | 48 (8.84%) | 78 (8.96%) |
| పశ్చిమ్ బెంగాల్ | 42 (7.73%) | 38 (6.99%) | 60 (7.08%) |
| బిహార్ | 40 (7.36%) | 50 (9.21%) | 79 (9.31%) |
| మధ్యప్రదేశ్ | 29 (5.34%) | 33 (6.08%) | 52 (6.13%) |

**దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం ఇలా... (స్థానాలు, సీట్ల శాతం)**

| **రాష్ట్రం** | **543 సీట్ల లోక్ సభ లో ప్రస్తుతం** | **పునర్విభజన తరవాత** | **848 సీట్ల లోక్ సభ లో** |
|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | 42 (7.73%) | 34 (6.26%) | 54 (6.37%) |
| కర్ణాటక | 28 (5.15%) | 26 (4.79%) | 41 (4.83%) |
| కేరళ | 20 (3.68%) | 12 (2.21%) | 20 (2.36%) |
| తమిళనాడు | 39 (7.18%) | 31 (5.71%) | 49 (5.78%) |

## ఢిల్లీలో ఎంసీడీ కౌన్సిలర్లను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ నియమించవచ్చు(2024 ఆగస్ట్)

- ఢిల్లీ పురపాలక సంఘం(ఎంసీడీ)లో నామినేటెడ్ పోస్టులకు వ్యక్తులను నియమించే అధికారాలు లెఫ్టినెంట్ గవర్నర్కు ఉన్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
- దేశ రాజధాని ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్, స్థానిక రాష్ట్ర ప్రభుత్వం మధ్య అనేక అంశాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అధికారులపై నియంత్రణ ఎవరికి ఉండాలన్న అంశంలో ఎల్జీ, ఢిల్లీ సర్కారు మధ్య తరుచూ వివాదాలు ఉత్పన్నం అవుతున్నాయి.

# సుప్రీంకోర్టు - గవర్నర్ల రాజ్యాంగ రక్షణలపై సమీక్ష

- నేర విచారణల నుంచి గవర్నర్లకు సంపూర్ణ రక్షణ కల్పించే రాజ్యాంగ అధికరణం 361ని పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది.
- అధికరణం 361ను పరిశీలించేందుకు సమ్మతించిన సుప్రీంకోర్టు బెంగాల్ రాజ్‌భవన్‌లో మహిళపై వేధింపుల వివాదం నేపథ్యంలో కీలక నిర్ణయం
- నేర విచారణల నుంచి గవర్నర్లకు సంపూర్ణ రక్షణ కల్పించే రాజ్యాంగ అధికరణం 361ని పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్ తనను లైంగిక వేధింపులకు గురిచేశారన్న ఓ మహిళా ఉద్యోగి ఆరోపణల వివాదం నేపథ్యంలో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్, జస్టిస్ జె. బి. పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం 2024 ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగానికి సంబంధించిన అంశాల్లో తమకు సాయం చేయాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణిని కోరింది.
- రాజ్యాంగ అధికరణం 361లోని నిబంధన 2 ప్రకారం.. రాష్ట్రపతి లేదా గవర్నర్లు పదవిలో కొనసాగినంత వరకు వారిపై నేర విచారణ ఏ న్యాయస్థానంలోనూ నిర్వహించరాదు. కొనసాగించరాదు. అయితే, ఈ రక్షణలను మహిళ తరపు న్యాయవాది శ్యామ్ దివాన్ సుప్రీంకోర్టులో ప్రశ్నించారు. బాధితురాలి ఫిర్యాదుపై కనీసం దర్యాప్తు అయినా జరిపించాలని కోరారు. గవర్నర్ పదవీ కాలం ముగిసే వరకు సాక్ష్యాలు, వాంగ్మూలాల నమోదును నిరవధికంగా నిలిపివేయడం తగదని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 361వ అధికరణపై న్యాయ సమీక్ష చేయాలని అభ్యర్థించారు. నేర విచారణల నుంచి గవర్నర్లకు మినహాయింపు ఇచ్చే విషయంలో నిర్దిష్ట మార్గదర్శకాలను రూపొందించేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఇందుకు అంగీకరించిన సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తమ స్పందన తెలియజేయాలంటూ పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఇదే కేసులో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఓ కక్షిదారుగా చేర్చేందుకు మహిళ అనుమతి కోరగా ధర్మాసనం ఆమెకు ఆ స్వేచ్ఛనిచ్చింది.

## అత్యవసర పరిస్థితి విధించిన జూన్ 25న రాజ్యాంగ హత్యాదినం (2024)

దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన జూన్ 25న రాజ్యాంగ హత్యాదినంగా జరుపుకోవాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన గెజిట్‌ను శుక్రవారం విడుదల చేసింది. ఈ విషయాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ ద్వారా ప్రకటించారు. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో అత్యవసర పరిస్థితి విధించటం ద్వారా తన నియంతృత్వ ధోరణిని ప్రదర్శించటమే కాకుండా ప్రజాస్వామ్య ఆత్మను ఉరితీశారని ఆరోపించారు. ఏ తప్పూ చేయకపోయినా లక్షలాది మందిని జైళ్లలోకి తోశారని, మీడియాపై ఆంక్షలు విధించారని విమర్శించారు. అందువల్ల ప్రతి ఏడాది జూన్ 25న సంవిధాన్ హత్యా దినంగా జరపాలని మోదీ సర్కార్ నిర్ణయించినట్లు అమిత్ షా తెలిపారు. అత్యవసర పరిస్థితి సమయంలో ఎన్నో బాధలు అనుభవించిన వారిని స్మరించుకునే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు.

# జస్టిస్ సంజీవ్ ఖన్నా 51వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి 2024 November 11

"ప్రజాస్వామ్య చట్టబద్ధత ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం నుండి మాత్రమే కాకుండా సమర్థవంతమైన భాగస్వామ్య ప్రజాస్వామ్యాన్ని నిర్వహించడం ద్వారా కూడా పొందబడుతుంది. అన్ని వాటాదారుల న్యాయమైన మరియు ప్రభావవంతమైన భాగస్వామ్యం లేనప్పుడు, ప్రజాస్వామ్యంలో ప్రాతినిధ్యం అనే భావన ఖాళీ అవుతుంది.

– జస్టిస్ సంజీవ్ ఖన్నా

- ప్రారంభ జీవితం మరియు విద్య జస్టిస్ సంజీవ్ ఖన్నా 14-05-1960న ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దేవ్ రాజ్ ఖన్నాకు జన్మించారు. అతను ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మకమైన మోడరన్ స్కూల్, బరాఖంబా రోడ్‌లో తన పాఠశాల విద్యను పూర్తి చేశాడు. అతను 1980లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు మరియు తరువాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని క్యాంపస్ లా సెంటర్ నుండి న్యాయశాస్త్రాన్ని అభ్యసించాడు.
- మీకు తెలుసా?
- జస్టిస్ సంజీవ్ ఖన్నా ADM, జబల్‌పూర్ V. శివకాంత్ శుక్లా, (1976)లో ప్రముఖంగా అని పిలవబడే ఏకైక అసమ్మతి తీర్పును అందించిన భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు. హెబియస్ కార్పస్ కేసు", 1976లో.
- న్యాయవాది నుండి సుప్రీంకోర్టు న్యాయమూర్తి వరకు
- జస్టిస్ సంజీవ్ ఖన్నా 1983లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. అతను ఢిల్లీలోని తీస్ హజారీలోని జిల్లా కోర్టులలో ప్రాక్టీస్ చేయడం ప్రారంభించాడు మరియు వెంటనే తన ప్రాక్టీస్‌ను ఢిల్లీ హైకోర్టుకు మార్చాడు. పబ్లిక్ లా వ్యవహారాలు, ప్రత్యక్ష పన్ను అప్పీళ్లు, ఆదాయపు పన్ను ప్రాసిక్యూషన్‌లు, మధ్యవర్తిత్వ కేసులు, వాణిజ్య సూట్లు, పర్యావరణం మరియు కాలుష్య చట్టాల విషయాల్లో రిట్ పిటిషన్‌లు, వినియోగదారుల ఫోరమ్‌ల ముందు వైద్యపరమైన నిర్లక్ష్యం కేసులు మరియు కంపెనీ ముందు కంపెనీ లా కేసులతో పాటు అతని అభ్యాస ప్రాంతం విస్తృతమైనది మరియు విభిన్నమైనది.
- లా బోర్డు.
- వివిధ క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఢిల్లీ ప్రభుత్వం తరపున ఆయన వాదించారు. దాదాపు ఏడేళ్లపాటు ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు. 2004లో ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ ప్రభుత్వానికి స్టాండింగ్ కౌన్సెల్ (సివిల్)గా నియమితులయ్యారు. 24-06-2005న జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు మరియు 20-02-2006న ఢిల్లీ హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తి అయ్యారు.
- మీకు తెలుసా?
- జస్టిస్ సంజీవ్ ఖన్నా ఎప్పుడూ ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించలేదు మరియు సుప్రీంకోర్టుకి ఎదగడానికి ముందు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు.
- అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు కొలీజియం, డిసెంబరు 12-12-2018న జరిగిన దాని పూర్వ చర్చలను సమీక్షించిన తర్వాత, జస్టిస్ మహేశ్వరి మరియు జస్టిస్ ఖన్నాలను సుప్రీంకోర్టుకు పదోన్నతి కల్పించాలని సిఫార్సు చేసింది. కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజేంద్ర మీనన్, రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రదీప్ నంద్‌జోగ్‌లకు పదోన్నతి కల్పించాలని భావించారు.
- మీకు తెలుసా? జస్టిస్ ఖన్నా తన మాతృ హైకోర్టు – ఢిల్లీ హైకోర్టు నుండి నేరుగా ఉన్నతీకరించబడ్డారు, ఇది అరుదైన సంఘటన. 1997 నుండి కేవలం ఆరుగురు న్యాయమూర్తులు మాత్రమే వారి మాతృ హైకోర్టు నుండి నేరుగా పదోన్నతి పొందారు — న్యాయమూర్తులు ఎస్ అబ్దుల్ నజీర్, రంజనా ప్రకాష్ దేశాయ్, లోకేశ్వర్ సింగ్ పంతా, GP మాథుర్, రుమా పాల్ మరియు SS క్వాద్రీ.
- జస్టిస్ ఖన్నా 18-01-2019న భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు మరియు 13-05-2025న పదవీ విరమణ చేయనున్నారు. సీనియారిటీ నిబంధన ప్రకారం, జస్టిస్ సంజీవ్ ఖన్నా, నవంబర్ 2024లో 51 వ భారత ప్రధాన న్యాయమూర్తి (CJI)గా ఏడు నెలల కాలవ్యవధికి నియమింపబడ్డారు.

# 2024, November Supreme Court

## ప్రైవేటు ఆస్తుల నిర్బంధ స్వాధీనం కుదరదు

### -సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు



**Property Owners Association v. State of Maharashtra**

"Court ruled that not all private property qualifies as a "material resource of the community" for equitable redistribution under Article 39(b) of the Constitution."

—Chief Justice of India DY Chandrachud, Justices Hrishikesh Roy, B.V. Nagarathna, Sudhanshu Dhulia, J.B. Pardiwala, Manoj Misra, Rajesh Bindal, Satish Chandra Sharma and Augustine George Masih.

## Property Owners' Association vs State of Maharashtra

- వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది.
- పరిమితులకు లోబడే ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి సుప్రీంకోర్టు చరిత్రాత్మక నిర్ణయం
- మెజారిటీ న్యాయమూర్తుల తరపున తీర్పు రాసిన సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ కొన్ని అంశాలతోనే ఏకీభవించిన జస్టిస్ బి.వి. నాగరత్న
- విభేదించిన జస్టిస్ సుధాంశు

వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది. నిర్బంధ స్వాధీనాలు, హడావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగాలేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదు. చట్టప్రకారం నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతులు పాటించాలి.

**- సుప్రీం ధర్మాసనం**

- ప్రైవేటు ఆస్తులను ప్రభుత్వాలు స్వాధీనం చేసుకొనే విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. ప్రైవేటు వ్యక్తుల యాజమాన్యంలోని ఆస్తులన్నీ సమాజ ఉమ్మడి వనరులు కాబోవని తెలిపింది. ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు వాటిని ఏకపక్షంగా పంపిణీ చేయజాలవని స్పష్టం చేసింది. అయితే, కొన్నింటిలో మాత్రం మినహాయింపు ఉంటుందని 7:2 మెజారిటీతో వెలువడిన తీర్పులో పేర్కొంది. సీజేఐ జస్టిస్ డి. వై. చంద్రచూడ్ నేతృత్వంలోని 9 మంది జడ్జీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు భిన్నాభిప్రాయంతో కూడిన తీర్పును 2024, నవంబర్ వెలువరించింది. మెజారిటీ న్యాయమూర్తుల తరపున సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ 193 పేజీల తీర్పు రాశారు. రాజ్యాంగ అధికరణం 31(సి), 39(బి) నిబంధనల వివరణపై స్పష్టతనిచ్చారు. వనరులపై ప్రభుత్వాల నియంత్రణ, సమాజ ఉమ్మడి ప్రయోజనాలు, వ్యక్తుల హక్కులకు సంబంధించిన కీలక నిబంధనలు వీటిలో ఉన్నాయి.
- ముంబయిలోని పురాతన భవనాలు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో వాటి పునరుద్ధరణ అంశం ప్రధాన సమస్యగా తెరపైకి వచ్చింది. ప్రైవేటు ఆస్తులైన ఆ భవనాలను సహకార సంఘాలుగా ఏర్పడిన నివాసితులు

స్వాధీనం చేసుకోవడానికి అనుమతిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని స్థల యజమానుల సంఘం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిలో భాగంగానే ప్రైవేటు ఆస్తులను ప్రభుత్వాలు సమాజ ఉమ్మడి వనరులుగా భావించ వచ్చా అనే న్యాయ మీమాంస రెండు దశాబ్దాలకు పైగా పెండింగ్లో ఉంది. ఇటీవల ఈ కేసు విచారణను చేపట్టిన సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తీర్పు వెలువరించింది. మహారాష్ట్ర ప్రభుత్వ చట్టంలోని వివాదాస్పద ఛాప్టర్-8 చెల్లుబాటును తేల్చే అంశాన్ని తక్కువ మంది సభ్యులతో కూడిన ధర్మాసనానికే సర్వోన్నత న్యాయస్థానం వదిలేసింది. అయితే, దేశంలో ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

### ధర్మాసనంలో సభ్యులు...

సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ హృషికేశాయ్, జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సుధాంశు ధూలియా, జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర జస్టిస్ రాజేశ్ బిందల్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్ సభ్యులుగా ఉన్నారు. జస్టిస్ బి.వి. నాగరత్న కొన్ని అంశాలపై పాక్షికంగా ఏకీభవిస్తూ, జస్టిస్ సుధాంశు ధూలియా మెజారిటీ అభిప్రాయంతో విభేదిస్తూ విడివిడిగా తీర్పులు రాశారు.

### జస్టిస్ కృష్ణయ్యర్ తీర్పునకు భిన్నంగా నిర్ణయం-

ప్రైవేటు ఆస్తులన్నీ సమాజ ఉమ్మడి వనరులే. దేశ, ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకొని పంపిణీ చేయవచ్చు'నంటూ రంగనాథరెడ్డి కేసులో జస్టిస్ కృష్ణయ్యర్ 1978లో ఇచ్చిన తీర్పుతో 2024, నవంబర్ నాటి మెజారిటీ తీర్పు పూర్తిగా విభేదించింది. రాజ్యాంగ అధికరణం 39(బి)ని ఉటంకిస్తూ జస్టిస్ కృష్ణయ్యర్ ఈ తీర్పు వెలువరించారు. సైద్ధాంతికంగా ఆ అభిప్రాయం సరైనదే కావచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో దానిని సమర్థించలేమని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పేర్కొన్నారు. జస్టిస్ కృష్ణయ్యర్ అభిప్రాయం ఆధారంగా ఆ తర్వాత సంజీవ్ కోక్ కేసులో జస్టిస్ చిన్నప్పరెడ్డి ఇచ్చిన తీర్పుతోనూ విభేదిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ప్రైవేటు ఆస్తినీ సమాజ ఉమ్మడి వనరుగా భావించరాదని జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. ఆ ఆస్తి స్వభావం, లభ్యత, కొరత, సమాజ వనరుల పై దాని ప్రభావం తదితరాలన్నీ పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించకపోయినప్పటికీ చట్టపరంగా రక్షణ ఉంటుందన్న రాజ్యాంగ అధికరణం 31(సి)ని ప్రస్తావించారు. కేశవానంద భారతి కేసును ఈ సందర్భంగా ఉదహరించారు.

### ఇప్పటికీ అంతరాలున్నాయి: జస్టిస్ సుధాంశు

'దేశంలో పేద, ధనిక ప్రజల మధ్య ఆదాయాల్లో, సంపదల్లో ఇప్పటికీ భారీ అంతరాలున్నాయి. సమాజ ఉమ్మడి వనరులు, ప్రైవేటు వ్యక్తుల ఆస్తుల విషయంలో మెజారిటీ సభ్యుల అభిప్రాయంతో ఏకీభవించలేకపోతున్నాను. రాజ్యాంగ అధికరణాలు 38, 39 ఆధారంగా గతంలో వెలువడిన తీర్పుల్లోని సూత్రాలను వదిలేయడం వివేకవంతమైన నిర్ణయం కాదు' అని తన అసమ్మతి తీర్పులో జస్టిస్ సుధాంశు ధూలియా అభిప్రాయపడ్డారు. జస్టిస్ కృష్ణయ్యర్పై కఠిన వ్యాఖ్యలను గట్టిగా తిరస్కరిస్తున్నట్లు తెలిపారు.

**జస్టిస్ కృష్ణయ్యర్‌పై వ్యాఖ్యలు అనుచితం: జస్టిస్ నాగరత్న**

వ్యక్తుల ఆస్తుల విషయంలో మెజారిటీ జడ్జీల తీర్పుతో జస్టిస్ బి.వి. నాగరత్న పాక్షికంగా ఏకీభవించినప్పటికీ సమాజ ఉమ్మడి వనరులు, ప్రభుత్వ అధికారాలకు సంబంధించి జస్టిస్ కృష్ణయ్యర్ అభిప్రాయాలను వ్యతిరేకించడాన్ని ఆమె తప్పుపట్టారు. జస్టిస్ కృష్ణయ్యర్‌పై విమర్శలు సరికాదని తన 130 పేజీల తీర్పులో అభిప్రాయపడ్డారు. ఆర్థిక విధానాల్లో వచ్చిన మార్పులను ప్రాతిపదికగా చేసుకుని రాజ్యాంగానికి విస్తృత సేవలందించిన మాజీ న్యాయమూర్తులను తక్కువ చేయడం సరికాదని పేర్కొన్నారు.

**అప్పుడు జాతీయాకరణ... ఇప్పుడు ప్రైవేటీకరణ...**

“ఏ ప్రైవేటు ఆస్తీ సమాజ వనరు కాదు. అన్ని ప్రైవేటు ఆస్తులూ సమాజ వనరులే. ఈ రెండూ పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీకరణ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉంది” అని సీజేఐ ధర్మాసం అభిప్రాయపడింది.

“1950ల్లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగ నిబంధనలపై ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయాకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతోంది. ప్రైవేటు పెట్టుబడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొత్తగా ఉండాలి. ప్రస్తుత భారత్‌కు అనుగుణంగా ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి” అని ధర్మాసనం పేర్కొంది.

A recent Supreme Court case regarding Article 39(b) of the Indian Constitution, titled "Property Owners' Association vs State of Maharashtra," ruled that not all private property can be considered a "material resource of the community" and therefore cannot be nationalized by the government for redistribution under this article, effectively limiting the government's power to nationalize private property; this decision overturned previous interpretations that allowed for broader state intervention in private property ownership based on Article 39(b).

Key points about the case:

Article 39(b):

This clause in the Indian Constitution states that the state should ensure the "material resources of the community" are distributed to best serve the common good.

Previous Interpretation:

Some past Supreme Court judgments, particularly those by Justice Krishna Iyer, had interpreted this to mean that almost all private property could be considered a "material resource" and therefore subject to redistribution by the state.

New Ruling:

The recent nine-judge bench led by Chief Justice D.Y. Chandrachud overturned this interpretation, stating that only specific types of private property that demonstrably qualify as "material resources of the community" can be subject to state acquisition under Article 39(b).

## ఉత్తర్ ప్రదేశ్ లోని మదర్సాలకు భారీ ఊరట ఇచ్చిన తీర్పు

**ఉత్తర్ ప్రదేశ్ లోని మదర్సాలలో చదువుకునే 17 లక్షల మంది విద్యార్థులకు 2024, నవంబర్ భారీ ఊరట లభించింది.**

ఉత్తర్ ప్రదేశ్ లోని మదర్సాలలో చదువుకునే 17 లక్షల మంది విద్యార్థులకు 2024, నవంబర్ భారీ ఊరట లభించింది. ఆ రాష్ట్రంలో ఏర్పాటైన 16వేలకు పైగా మదర్సా బదులు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ పాఠశాలలు లౌకికవాద సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రతో కూడిన సర్వోన్నత న్యాయస్థాన ధర్మాసనం కొట్టివేసింది. లౌకికవాదాన్ని కారణంగా చూపుతూ శాసనాన్ని రద్దు చేయలేరని స్పష్టం చేసింది. రూపకల్పనలో లోపాలున్నాయని నిరూపించినప్పుడు, ప్రాథమిక హక్కులకు, రాజ్యాంగ నిబంధనలకు భంగం కలిగినట్లు నిర్ధారించినప్పుడు మాత్రమే ఆ చట్టాన్ని రద్దు చేయగలరని తెలిపింది. యూపీ ప్రభుత్వం 2004లో ముస్లిం మైనారిటీ విద్యాసంస్థలను నియంత్రిస్తూ మదర్సా విద్యా మండలి చట్టాన్ని తీసుకొచ్చింది. రాజ్యాంగంలోని 25వ ప్రవేశికకు అనుగుణంగానే ఈ చట్టం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భాష, మతపరమైన అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకుని, నిర్వహించుకునే హక్కును రాజ్యాంగం కల్పించిన విషయాన్ని గుర్తు చేసింది. అయితే, మదర్సా విద్యా సంస్థలు జారీ చేసే డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి పట్టాలపై ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) నిబంధనలకు విరుద్ధంగా ఇవి ఉన్నాయని స్పష్టం చేసింది. మదర్సాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన అలహాబాద్ హైకోర్టు... ఆ పాఠశాలలను తక్షణమే మూసివేసి అక్కడి విద్యార్థులను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలని ఆదేశించింది. దీంతో లక్షల మంది విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.

## 2024, మే

## సాంప్రదాయ ఆచారాలు లేని హిందూ వివాహం చెల్లదు: సుప్రీంకోర్టు సంచలన తీర్పు

సంప్రదాయ బద్ధంగా జరగని హిందూ వివాహం చెల్లదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం హిందూ వివాహాన్ని నమోదు చేయడం వల్ల వివాహానికి సాక్ష్యంగా నిలుస్తుంది. కానీ, చట్టంలోని సెక్షన్ 7 ప్రకారమే వివాహం జరగాలి. అంటే వివాహ వేడుకలో సప్తపది నిర్వహించాలని పేర్కొంది. వివాహం అనేది బరాత్లు, విందులు, వినోదాలు లేదా ఆర్థిక లావాదేవీల కోసం జరిగే కార్యక్రమం కాదని ఉద్ఘాటించింది. హిందూ వివాహం ఓ క్రతువని, భారతీయ సమాజంలో గొప్ప విలువ కలిగిన సంస్థగా దాని హోదాను పొందాల్సిన మతకర్మ అని పేర్కొంది. ఈ మేరకు శాస్త్రోక్తంగా వివాహం చేసుకోని ట్రెయినీ కమర్షియల్ పైలట్లు విడాకుల కేసులో ఇటీవల జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మస్సీల ధర్మాసనం తీర్పు చెప్పింది.

# Supreme Court: రాజీ కుదిరిందని కేసు కొట్టేస్తారా.. లైంగిక వేధింపుల కేసులో సుప్రీంకోర్టు సీరియస్ 2024, మే

- రాజస్థాన్ హైకోర్టు తీర్పును పక్కన పెట్టిన అత్యున్నత న్యాయస్థానం
- ఎఫ్ఐఆర్ కొట్టేయడం సరికాదని వ్యాఖ్య
- పోక్సో, అట్రాసిటీ చట్టాల కింద కేసు నమోదైందని గుర్తుచేసిన వైనం

లైంగిక వేధింపుల కేసులో రాజీ కుదిరిందనే కారణంతో కేసు కొట్టేయడం సబబు కాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈమేరకు లైంగిక వేధింపుల కేసులో ఓ టీచర్ పై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలంటూ రాజస్థాన్ హైకోర్టు వెలువరించిన తీర్పును పక్కన పెట్టింది. సదరు టీచర్ ను ప్రాసిక్యూట్ చేయాలని పోలీసులను ఆదేశించింది.

**కేసు ఏంటంటే..**

2022లో రాజస్థాన్ లోని గంగాపూర్ సిటీలో ఓ దళిత బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు విమల్ కుమార్ గుప్తా అనే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిపై ఆరోపణలు వచ్చాయి. దీనిపై బాలిక తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించడంతో విమల్ కుమార్ గుప్తాపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోక్సో, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల మేరకు ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. కేసు విచారణ జరుగుతుండగా విమల్ కుమార్ గుప్తా బాధిత కుటుంబంతో రాజీ కుదుర్చుకున్నాడు.

అపోహతో, మిస్ అండర్ స్టాండింగ్ వల్ల తాము కేసు పెట్టామని, టీచర్ గుప్తాపై ఎలాంటి చర్యలు తీసుకోవాలని తాము కోరుకోవడంలేదంటూ బాలిక తల్లిదండ్రులతో ఓ స్టాంప్ పేపర్ రాయించుకున్నాడు. ఈ పేపర్ ను పోలీసులకు సమర్పించగా.. వారు కోర్టులో ఫైల్ చేశారు. అయితే, కోర్టు ఈ స్టాంప్ పేపర్ ను ఆమోదించలేదు. దీంతో గుప్తా రాజస్థాన్ హైకోర్టును ఆశ్రయించాడు. కేసు విచారించిన హైకోర్టు.. స్టాంప్ పేపర్ ను పరిశీలించి, బాలిక తల్లిదండ్రుల వాంగ్మూలం తీసుకున్నాక కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. గుప్తాపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలంటూ పోలీసులను ఆదేశించింది.

**సుప్రీంకోర్టులో సోషల్ వర్కర్ పిటిషన్**

రాజస్థాన్ హైకోర్టు తీర్పుపై సోషల్ వర్కర్ రాంజీ లాల్ భైర్వా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుప్తాపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేయడాన్ని సవాల్ చేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం.. లైంగిక వేధింపుల కేసులో రాజీకి అవకాశం లేదని పేర్కొంది. పైగా ఈ కేసులో పోక్సో చట్టం, అట్రాసిటీ యాక్ట్ ఇంక్లూడ్ అయి ఉన్నాయని గుర్తు చేసింది. టీచర్ విమల్ కుమార్ గుప్తాపై ఎఫ్ఐఆర్ పునరుద్ధరించి, ఆయనను ప్రాసిక్యూట్ చేయాలని పోలీసులను ఆదేశించింది.

Raghuram Sir

# చైల్డ్ పోర్న్ చూసినా, వీడియోలున్నా... తీవ్ర నేరమే!

- **చైల్డ్ పోర్న్ చూసినా, వీడియోలున్నా... తీవ్ర నేరమే!** పోక్సో చట్టం కిందకే వస్తుంది. సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు
- మద్రాస్ హైకోర్టు తీర్పు కొట్టివేత
- చైల్డ్ పోర్నోగ్రఫీ పదం వాడొద్దు. కోర్టులన్నింటికీ ఆదేశాలు
- పోక్సో చట్ట సవరణకు సూచన: లైంగిక అవగాహనపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించండి – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచన
- చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించి సుప్రీంకోర్టు సోమవారం చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. లైంగిక వేధింపుల బారి నుంచి బాలలకు భద్రత కల్పించే పోక్సో చట్టం ప్రకారం ఆ వీడియోలను వ్యాప్తి చేయడం మాత్రమే నేరమన్న వాదన సరికాదని స్పష్టం చేసింది. "ఆ వీడియోలను కలిగి ఉండటం, డౌన్లోడ్ చేయడంతో పాటు ఆన్లైన్లో గానీ ఇతరత్రా గానీ వాటిని చూడటం కూడా పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం కచ్చితంగా నేరమే.
- ఇవి 'ఆరంభ నేరం' కిందకే వస్తాయి" అని పోక్సో చట్టం సెక్షన్ 15లోని 1, 2, 3 సబ్ సెక్షన్లను, ఐటీ చట్టంలోని సెక్షన్ 67బిని ఉటంకిస్తూ పేర్కొంది. చైల్డ్ పోర్నోగ్రఫీని చూడటం, డౌన్లోడ్ చేయడం నేరం కాదన్న మద్రాస్ హైకోర్టు తీర్పును ఘోర తప్పిదంగా సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్, జస్టిస్ జె. బి. పార్డీవాలా ధర్మాసనం
- అభివర్ణించింది.
- తన మొబైల్లో చైల్డ్ పోర్నో వీడియోలున్న ఓ 28 ఏళ్ల వ్యక్తిని నిర్దోషిగా పేర్కొంటూ జనవరి 11న హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేస్తున్నట్టు పేర్కొంది. అతనిపై నేరాభియోగాలను పునరుద్ధరించాల్సిందిగా తిరువళ్లువర్ జిల్లా ఫాస్ట్ ట్రాక్ సెషన్స్ కోర్టును ఆదేశించింది. "బాలలపై లైంగిక వేధింపులు అత్యంత ఆందోళనకరమైన అంశం. సమాజంలో లోతుల దాకా వేళ్లూనుకుపోయిన ఈ పెను జాఢ్యం ఏ ఒక్క ప్రాంతానికో, దేశానికో పరిమితం కాదు.
- ప్రపంచవ్యాప్త సమస్య" అంటూ ఆవేదన వెలిబుచ్చింది. దీని నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధర్మాసనం పలు సూచనలు చేసింది. "న్యాయపరమైన ఉత్తర్వులు, తీర్పుల్లో ఇకపై చైల్డ్ పోర్నోగ్రఫీ అనే పదాన్ని వాడొద్దు. దానికి బదులు సదరు నేరాలను మరింత నిర్దుష్టంగా పేర్కొనేలా 'చైల్డ్ సెక్సువల్ ఎక్స్ ప్లాయిటేటివ్ అండ్ అబ్యూజ్ మెటీరియల్ (సీఎస్ఈఏఎం) అని మాత్రమే వాడాలి" అని అన్ని కోర్టులనూ ఆదేశించింది. పోక్సో చట్టానికి ఈ మేరకు సవరణ చేసే అంశాన్ని పరిశీలించాలని పార్లమెంటుకు సూచించింది. ఆలోపుగా కేంద్రం ఈ మేరకు ఆర్డినెన్స్ జారీ చేయాలని పేర్కొంది. బాలలపై లైంగిక వేధింపుల సమస్యను రూపుమాపడంలో ప్రపంచ దేశాలన్నింటికీ ఈ తీర్పు మార్గదర్శకం కాగలదంటూ న్యాయ వర్గాలు హర్షం వెలిబుచ్చాయి.

## ♦ తీర్పులో ముఖ్యాంశాలు?

- చైల్డ్ పోర్నో మెటీరియల్ బాలల భద్రతకు పెను ముప్పు. బాలలను లైంగిక అవసరాలు తీర్చుకునే బొమ్మలుగా అది చిత్రిస్తుంది. ఫలితంగా జరగరానిది జరిగితే బాధితుల లేత మనసులపై అది ఎన్నటికీ చెరిగిపోని గాయం చేస్తుంది.
- విద్యార్థులకు సమగ్ర లైంగిక విద్యా బోధన కార్యక్రమాలను అమలు చేయాలి. ఆరోగ్యకరమైన సంబంధాలు, సరైన ప్రవర్తన వంటివాటిలపై అవగాహన కలిగించాలి.
- విద్యార్థులు మొదలుకుని సాధారణ ప్రజల దాకా అన్ని స్థాయిల్లోనూ లైంగిక విద్య, అవగాహన కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి.
- చట్టపరమైన పర్యవసానాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. తద్వారా వాటి వ్యాప్తికి అడ్డుకట్ట వేయవచ్చు. ఆ నేరాలకు పాల్పడేందుకు వెనకాడేలా చేయవచ్చు.
- – నేరానికి సంబంధించి బాలల నుంచి సాక్ష్యాల సేకరణ, దర్యాప్తు, విచారణ తదితర ప్రక్రియ వీలైనంత సున్నితంగా జరిగేలా చూడాలి. తద్వారా వారి మనసులు మరింత గాయపడకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి.

## ♦ లైంగిక విద్య అత్యవసరం

- బాలలపై లైంగిక నేరాలు తగ్గాలంటే లైంగిక విద్య, లైంగిక ఆరోగ్యం గురించి ప్రజల్లో విస్తృత అవగాహన అవసరమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. దురదృష్టవశాత్తూ దీనిపై భారత సమాజంలో తీవ్ర అపోహలు నెలకొని ఉన్నాయంటూ జస్టిస్ పార్డీవాలా ఆవేదన వెలిబుచ్చారు. ధర్మాసనం తరఫున 200 పేజీల తీర్పును ఆయనే రాశారు.
- "లైంగిక విద్యను పాశ్చాత్య భావనగా, మన సంప్రదాయ విలువలను దిగజార్చేదిగా భారత సమాజం భావిస్తుంది. దాంతో స్కూళ్లలో లైంగిక విద్యపై వ్యతిరేకత నెలకొని ఉంది. దానిపై పలు రాష్ట్రాల్లో నిషేధమే ఉంది!" అని పేర్కొన్నారు. "సెక్స్, సంబంధిత విషయాలను పిల్లలతో చర్చించడాన్ని ఇబ్బందికరంగా మాత్రమే గాక ఘోర అపరాధంగా, అనైతికంగా మనవాళ్లు చూస్తారు. వాటివల్ల ఎదిగే వయసులో విచ్చలవిడి లైంగిక ధోరణులు తలెత్తుతాయన్న అపోహ వ్యాప్తిలో ఉంది.
- తల్లిదండ్రులు, పెద్దల్లోనే గాక విద్యావేత్తల్లో కూడా ఈ తిరోగమన ధోరణి నెలకొని ఉండటం దారుణం. దీంతో ఎదిగే పిల్లల్లో లైంగికపరమైన అవగాహన లోపిస్తోంది. అందుకే టీనేజర్లు ఇంటర్నెట్లో సులువుగా అందుబాటులో ఉన్న సెక్సువల్ కంటెంట్కు ఇట్టే ఆకర్షితులవుతున్నారు.
- ఎలాంటి నియంత్రణా, వడపోతా లేని ఆ విచ్చలవిడి కంటెంట్ వారిని తప్పుదోవ పట్టించడమే గాక అనారోగ్యకరమైన లైంగిక ప్రవర్తనకు, లైంగిక నేరా లకు పురిగొల్పుతోంది" అంటూ ధర్మాసనం ఆందోళన వెలిబుచ్చింది.
- "కను క ఈ విషయమై ముందు పెద్దలను చైతన్యవంతులను చేయడం చాలా ముఖ్యం. సమగ్ర లైంగిక విద్య, అవగాహన బాల లకు ఎంత ముఖ్యమో వారికి అర్థమయ్యేలా చేయాలి. చైల్డ్ పోర్నోగ్రఫీ వీక్షణ, వ్యాప్తి, లైంగిక హింస వంటివాటి చట్టపరమైన పరిణామాలను కూడా అర్థం చేసుకుంటారు. కనుక వాటికి దూరంగా ఉంటారు. పరిశోధనల్లో రుజువైన వాస్తవాలివి. మన దేశంలో సమగ్ర లైంగిక విద్య అవసరం చాలా ఉందని అవి తేల్చాయి" అని పేర్కొంది.

Raghuram Sir

# Sessions Courts Must Order Victim Compensation In Cases Of Sexual Offences Against Minors And Women: Supreme Court

- The Supreme Court recently mandated that, in cases involving bodily harm, especially in sexual assault cases involving minors or women, Sessions Courts should order victim compensation under Section 357-A of the CrPC(396 of the Bharatiya Nagarik Suraksha Sanhita, 2023).
- The Court observed that the lack of a compensation order by the Sessions Court delays benefits to victims. This direction must be implemented swiftly by legal services authorities, with provision for interim compensation when appropriate, the Court held.
- “we direct that a Sessions Court, which adjudicates a case concerning the bodily injuries such as sexual assault etc. particularly on minor children and women shall order for victim compensation to be paid having regard to the facts and circumstances of the case and based on the evidence on record, while passing the judgment either convicting or acquitting the accused. Secondly, the said direction must be implemented by the District Legal Services Authority or State Legal Services Authority, as the case may be, in letter and spirit and in the quickest manner and to ensure that the victim is paid the compensation at the earliest”, the Court held.
- A bench of Justice BV Nagarathna and Justice Pankaj Mithal passed this direction while granting bail to the appellant, convicted under Sections 376-D, 354 of the IPC, and Section 4 of the Protection of Children from Sexual Offences (POCSO) Act.
- The appellant had challenged the Bombay High Court's March 14, 2024 dismissal of his application seeking suspension of sentence and bail under Section 389 of CrPC. The appellant, was sentenced to twenty years in prison and fined Rs.10,000 under IPC and a ten-year imprisonment under the POCSO Act with a fine of Rs.2,500.
- Advocate Karl Rustomkhan for the appellant argued that he had already served nine years and seven months of his sentence, exceeding 50 percent of his term. He contended that the appellant had a strong case on merits and cited that the co-accused had been granted bail by the High Court. Given the High Court's priority for older cases, he argued that the appeal would face delays and sought suspension of sentence and bail.
- Advocate Prastut Mahesh Dalvi for the state opposed the appellant's release, highlighting the gravity of the crimes and the young age of the victim, approximately 13 years. Additionally, Amicus Curiae Senior Advocate Sanjay Hegde, along with Advocate-on-Record Mukund P. Unny, submitted that the appeal lacked merit and should be dismissed.
- Hegde also raised concerns about victim compensation. He pointed out that the Sessions Court had not ordered victim compensation under Section 357-A of the CrPC or the POCSO Act. Drawing attention to the existing “Manodhairya Scheme” in Maharashtra, which provides support for victims of sexual offenses and acid attacks, he emphasized the need for effective implementation of the compensation schemes. He urged the Court to issue directions for enforcement, suggesting that such mandates should extend to all similar cases, particularly involving minors or women.
- The Court granted the appellant bail, noting that he had served more than half his sentence and that there was no likelihood of the sentence being enhanced by the High Court. The Court ordered the appellant's release on bail, subject to conditions set by the Sessions Court, and clarified that this relief should not delay the appeal proceedings.
- The Court directed that a copy of this order be circulated to all High Courts to ensure that Principal District Judges pass it on to Sessions Judges, who are expected to mandate victim compensation as necessary. Further, in the current case, the Court recommended that the High Court consider granting interim compensation to the victim under Rule 7 of the POCSO Rules, 2012, and Rule 9 of the POCSO Rules, 2020.
- The Court recorded its appreciation for the assistance provided by Hegde and Unny in addressing victim compensation matters. With these observations, the Supreme Court allowed and disposed of the appeal.

**Case no.** – Special Leave Petition (Crl.) No. 13890/2024

**Case Title** – Saibaj Noormohammad v. State of Maharashtra & Anr.

**Citation :** 2024 LiveLaw (SC) 860

# ఆధార్ కార్డు.. వయసును నిర్ధారించే ప్రామాణిక పత్రం కాదు: సుప్రీం కోర్టు

ఒక వ్యక్తి వయసు నిర్ధారణకు పాఠశాల ధ్రువీకరణ పత్రాలను ప్రామాణికంగా తీసుకోవాలని, ఆధార్ కార్డు ఆధారంగా నిర్ణయానికి రాకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆధార్ కార్డును ప్రామాణిక పత్రంగా భావిస్తూ పంజాబ్, హరియాణా హైకోర్టు వెలువరించిన తీర్పును గురువారం కొట్టి వేస్తూ జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ఈ విషయాన్ని వెల్లడించింది. రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి తరపు కుటుంబానికి నష్టపరిహారాన్ని నిర్ణయించే క్రమంలో ఆధార్ కార్డులోని తేదీని హైకోర్టు ప్రామాణికంగా తీసుకుంది. దీనివల్ల నష్టపరిహారం మొత్తం తగ్గిపోవడంతో బాధిత కుటుంబం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐఏఐ) జారీ చేసిన సర్క్యులర్, కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార శాఖ ఇచ్చిన ఆఫీస్ మెమో కూడా ఆధార్ కార్డును వయసు నిర్ధారణ పత్రంగా భావించరాదని పేర్కొన్న విషయాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. మోటారు వాహన చట్టం కూడా పాఠశాల ధ్రువీకరణ పత్రాలనే ఆయా వ్యక్తుల వయసు నిర్ధారణకు సాధికారికంగా గుర్తిస్తోందని పేర్కొంది.

---

## చిన్నారుల ఆరోగ్యానికి, ఆహ్లాదానికి నగరాల్లో హరిత ప్రదేశాలు అవసరం

- వాటిని కాపాడుకోవడం మన బాధ్యత: సుప్రీంకోర్టు
- ముంబయిలో ప్రైవేటు బిల్డర్కు స్థలం కేటాయింపు రద్దు

కాంక్రీటు నిర్మాణాలతో కిక్కిరిసిపోతున్న ముంబయి వంటి నగరాల్లో పచ్చని వృక్షాలతో కూడిన హరిత ప్రాంతాలు ఉండటం ఎంతో అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నగరాల విస్తరణతో ఇప్పటికే ఎన్నో చెట్లు నరికివేతకు గురయ్యాయని, మిగిలిన పచ్చదనాన్నైనా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి. వై. చంద్రచూడ్ నేతృత్వం లోని ధర్మాసనం స్పష్టం చేసింది. కాలనీల్లోని చిన్నారులు ఆడుకోవటానికి క్రీడా స్థలాలు, సేదతీరటానికి పార్కులు వారికి సమీపంలోనే ఉండాలని, అందుకోసం వారు వంద కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి రాకూడదని పేర్కొంది. నవీముంబయిలో క్రీడా ప్రాంగణానికి కేటాయించిన స్థలాన్ని ఓప్రైవేటు బిల్డర్కు అప్పగిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును హైకోర్టు కొట్టివేయడాన్ని సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర సభ్యులుగా ఉ న్నారు. హైకోర్టు నిర్ణయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వానికి చెందిన నగర, పారిశ్రామి కాభివృద్ధి కార్పొరేషన్ (సిడ్కో) సర్వోన్నత న్యాయ స్థానంలో సవాల్ చేయగా తాజా తీర్పు వెలువడింది. స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించే పచ్చని చెట్లున్న ప్రాంతాలను నిర్మాణ సంస్థలకు కట్టబెట్టడం ప్రభుత్వాలకు అలవాటుగా మారిందని ధర్మాసనం ఆక్షేపించింది. హరిత ప్రాంతాలను కాపాడుకోవాలని, అక్కడ తామరతంపరగా భవనాలు నిర్మించడానికి అనుమతించరాదని విస్పష్టం చేసింది. భూమి కేటాయింపు పొందిన ప్రైవేటు బిల్డరు తాను చెల్లించిన మొత్తాన్ని ప్రభుత్వం నుంచి రాబట్టుకోవచ్చని తెలిపింది.

# ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డీవై చంద్రచూడ్-కీలక తీర్పులు

√ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 8 తో ముగియడంతో నవంబర్ 10న పదవీ విరమణ

√ 51 వ భారత ప్రధాన న్యాయమూర్తిగా నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేసి 2025 మే 13 వరకు ఆయన సీజేఐ

√ చంద్రచూడ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా చివరి రోజున అలీఘర్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హోదా ఉండాలా? వద్దా? అన్న అంశాన్ని తేల్చేందుకు కొత్త బెంచ్ కి బదిలీ చేస్తున్నట్లు 4:3 మెజార్టీతో తీర్పు వెలువరించింది.

√ కాక్స్ అండ్ కింగ్స్ లిమిటెడ్ వర్సెస్ శాప్ ఇండియా (2023)

√ రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దు (2023) (ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమే)

√ మధ్యవర్తిత్వ ఒప్పందాల కేసు (2023)

√ గౌరవ్ కుమార్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2024)

√ జస్టిస్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ కేసు (2024)

√ ఎం. కె. రంజిత్ సిన్హా మరియు ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2024)

√ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎలక్టోరల్ బాండ్స్ కేసు) (2024)

√ స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ దవీందర్ సింగ్ (ఎస్సీ/ ఎస్టీఎస్ ఉప వర్గీకరణ) (2024)

√ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ వర్సెస్ లాల్తా ప్రసాద్ వైష్(2024) (పారిశ్రామిక మద్యాన్ని నియంత్రించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుంది.)

√ అంజుమ్ కదారి మరియు ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2024) ఉత్తరప్రదేశ్ మదర్సా ఎడ్యుకేషన్ బోర్డు యాక్ట్ 2004 రాజ్యాంగబద్ధమే

√ సీతా సోరెన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా(2024) లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న చట్టసభ సభ్యులకు సంబంధించిన కేసు

√ సుకన్య శాంత వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2024) జైళ్లలో ఖైదీల మధ్య కులవివక్ష చూపడం సరికాదు

√ సుభాష్ దేశాయ్ వర్సెస్ ప్రిన్సిపల్ సెక్రటరీ, మహారాష్ట్ర (2023)

√ సుప్రియో చక్రవర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2023) ('స్వలింగ' వివాహాల చట్టబద్ధతకు 'నో' అభిరామ్ సింగ్ వర్సెస్ సి.డి. కమాచెన్ (2017)

√ జస్టిస్ కేఎస్ పుట్టస్వామి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (గోప్యతా హక్కు అనేది ప్రాథమిక హక్కు కేసు:

√ 2017)

√ షఫిన్ జహాన్ వర్సెస్ అశోకన్ కేఎం (2018) హదియా కేసుగా ప్రసిద్ధి చెందింది.

√ ఎన్సీటీ ఆఫ్ ఢిల్లీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2018)

√ రోమిలా థాపర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2018)

√ నవతేజ్ జోహార్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2018)

√ జస్టిస్ కేఎస్ పుట్టస్వామి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఆధార్ కేసు, 2018)

√ జోసెఫ్ షైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2018)

√ ఇండియన్ యంగ్ లాయర్స్ అసోసియేషన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (2019)

√ ఎం సిద్దిఖీ వర్సెస్ మహంత్ సురేష్ దాస్ (2019) (అయోధ్య వివాదం)

√ ఎన్సీటీ ఆఫ్ ఢిల్లీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2023)

Raghuram Sir

**2024-నవంబర్ - డి.వై.చంద్రచూడ్ చివరి తీర్పు**

# Aligarh muslim university: అలీగఢ్ వర్సిటీకి మైనారిటీ హోదా?

## Aligarh Muslim University minority status case: SC overrules 1967 judgement

Aseven-judge bench led by Chief Justice DY Chandrachud, in a 4:3 majority verdict on 2024, overruled its 1968 judgment that denied minority status to Aligarh Muslim University (AMU) on the grounds that it was regulated by statute.

- ఆ అంశాన్ని త్రిసభ్య బెంచ్ నిర్ణయిస్తుంది: సుప్రీంకోర్టు చట్టంతో ఏర్పడినంత మాత్రాన మైనారిటీ హోదా పోదని వ్యాఖ్య

- అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం(ఏఎంయూ) మైనార్టీ హోదా అంశంపై సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం(ఏఎంయూ) మైనార్టీ హోదా అంశంపై సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. ఏఎంయూను మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమంటూ 1967లో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తోసిపుచ్చింది. అయితే, ఈ విద్యాసంస్థకు మైనార్టీ హోదా అర్హత ఉందా? లేదా? అనే అంశాన్ని ముగ్గురు సభ్యుల కొత్త ధర్మాసనం నిర్ణయిస్తుందని 4-3తో భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ వెల్లడించింది. ఈ మేరకు డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం మెజార్టీ తీర్పు వెలువరించింది. "శాసనం ద్వారా ఏదైనా విద్యాసంస్థ చట్టపరమైన రూపం సంతరించుకుంటే దాన్ని మైనార్టీ విద్యాసంస్థగా గుర్తించబోమంటూ అజీజ్ బాషా (1967 తీర్పు) కేసులో వ్యక్తమైన అభిప్రాయాన్ని తోసిపుచ్చుతున్నాం" అని జస్టిస్ సంజీవిన్నా, జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ మనోజ్మిశ్ర తరఫున 118 పేజీల తీర్పును రాసిన సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పేర్కొన్నారు. చట్టం ద్వారా ఏర్పడినంత మాత్రాన విద్యాసంస్థ మైనారిటీ హోదా కోల్పోదని అన్నారు. విశ్వవిద్యాలయాన్ని ఎవరు స్థాపించారు.. దాని వెనక ఎవరి ఆలోచనలు ఉన్నాయన్న అంశాన్ని న్యాయస్థానం పరిశీలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మైనారిటీ సమూహమే స్థాపించిందని తేలితే.. రాజ్యాంగంలోని అధికరణం 30 ప్రకారం మైనారిటీ హోదా హక్కును కోరవచ్చని.. ఆ విషయాన్ని తేల్చడానికి తాము త్రిసభ్య ధర్మాసనానికి ఈ అంశాన్ని అప్పగిస్తున్నామని తెలిపారు. ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్రలు మాత్రం మెజారిటీ తీర్పుతో విభేదించారు. మెజారిటీ తీర్పు ప్రతి ఆఖరి క్షణంలో అందడంపై జస్టిస్ దీపాంకర్ దత్తా అసంతృప్తి వ్యక్తంచేశారు.

- **ఇదీ కేసు నేపథ్యం..**

- 1967లో అజీజ్ బాషా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం మైనార్టీ విద్యాసంస్థ కాదని, కేంద్రీయ విశ్వవిద్యాలయమని పేర్కొంటూ తీర్పిచ్చింది. 1981లో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ తీర్పును ప్రశ్నించింది. ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి సిఫార్సు చేసింది. 1981లో ఏఎంయూ చట్టానికి కేంద్రం చేసిన సవరణతో విశ్వవిద్యాలయానికి తిరిగి మైనారిటీ హోదా లభించింది. 2006 జనవరిలో ఈ సవరణను అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. దీనిపై పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2019లో త్రిసభ్య ధర్మాసనం.. ఈ అంశాన్ని ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి నివేదించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ యూపీఏ ప్రభుత్వం వేసిన పిటిషన్ ను 2016లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ ఉపసంహరించుకుంది. ఈ ఏడాది జనవరి 9న సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. శుక్రవారం తీర్పును వెలువరించింది. 1875లో మహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కళాశాలగా ప్రారంభమైన ఈ విద్యా సంస్థ.. 1920లో అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయంగా మారింది. 1951,65లో ఏఎంయూ చట్టానికి కేంద్రం సవరణలు చేసింది.

Raghuram Sir

# సీజేఐగా తండ్రి తీర్పులనే తిప్పికొట్టి.. డీవై చంద్రచూడ్ వెల్లడించిన టాప్ 10 తీర్పులివే

■ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ధనుంజయ యశ్వంత్(డీవై) చంద్రచూడ్  లాస్ట్ వర్కింగ్ డే 2024(నవంబర్ 10) ఆయన సీజేఐగా పదవీ విరమణ. వృత్తిపరంగా తాను చాలా సంతృప్తి చెందానని, తన వల్ల ఎవరికైనా బాధ కలిగితే క్షమించాలని కోరారు.

■ 2016లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎన్నికైనప్పటి నుంచి ఎన్నో కేసుల పరిష్కారాల్లో డీవై చంద్రచూడ్ తనదైన ముద్ర వేశారు. అనేక మైలురాయి తీర్పులు వెల్లడించారు. అంతేగాక చంద్రచూడ్.. భారతదేశ చరిత్రలో ఎక్కువ కాలం సీజేఐగా పనిచేసిన యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ తనయుడు కూడా. తండ్రికి తగ్గ తనయుడిగానే కాదు.. చీఫ్ జస్టిస్‌గా తండ్రి ఇచ్చిన తీర్పులనే తిరగరాశారు డీవై చంద్రచూడ్.

■ వైవీ చంద్రచూడ్ 2017–18లో తీసుకున్న అడల్టరీ చట్టం, శివకాంత్ శుక్లా వర్సెస్ ఏడీఎం జబల్పూర్ కేసుల్లో తీసుకున్న నిర్ణయాలను కుమారుడు డీవై చంద్రచూడ్ తోసిపుచ్చారు.

■ 1985లో అప్పటి ప్రధాన న్యాయమూర్తి వైవీ చంద్రచూడ్ ధర్మాసనం.. సౌమిత్ర విష్ణు కేసులో ఐపీసీ సెక్షన్ 497ను సమర్థించింది. సంబంధం కలిగి ఉండటానికి ప్రలోభాలకు లోనయ్యే వ్యక్తి పురుషుడే కానీ, స్త్రీ కాదని సాధారణంగా అంగీకరించబడింది అని ధర్మాసనం తన తీర్పులో రాసింది. ఈ నిర్ణయాన్ని 2018 లో జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో  కూడిన ధర్మాసనం రద్దు చేసింది.

■ 'వ్యభిచార చట్టం అనేది పితృస్వామ్య నియమం. లైంగిక స్వయంప్రతిపత్తికి ప్రాధాన్యత ఇవ్వాలని ధర్మాసనం చెప్పింది.

■ 1976 లో శివకాంత్ శుక్లా వర్సెస్ ఏడీఎం జబల్పూర్ కేసులో, గోప్యతను ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు పరిగణించలేమని పేర్కొన్నది. ఈ బెంచ్‌లో అప్పటి సీజేఐ వైవీ చంద్రచూడ్ ఉన్నారు. కాగా, 2017 లో గోప్యతను ప్రాథమిక హక్కుగా గుర్తించింది. ఈ బెంచ్‌లో డీవై చంద్రచూడ్ ఉన్నారు.

■ 'ఏడీఎం జబల్పూర్ కేసులో మెజారిటీ నిర్ణయంలో తీవ్రమైన లోపాలు ఉన్నాయి. రాజ్యాంగాన్ని అంగీకరించడం ద్వారా భారతదేశ ప్రజలు తమ జీవితాన్ని, వ్యక్తిగత స్వేచ్ఛను ప్రభుత్వానికి అప్పగించలేదు' అని డీవై చంద్రచూడ్ తన నిర్ణయాన్ని రాశారు.

■ కాగా 2022 నవంబర్ 9న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రచూడ్.. ఆయన పదవీకాలంలో ఎన్నో చారిత్రక తీర్పులు వెల్లడించారు. ఆర్టికల్ 370, స్వలింగ సంపర్కుల వివాహం, రామ మందిరం, డ్రైవింగ్ లైసెన్స్, బుల్డోజర్ చర్య, ఉమర్ ఖలీద్, స్టాన్ స్వామి, జీఎన్ సాయిబాబా బెయిల్‌కు సంబంధించి తన తీర్పును ఇచ్చారు. నోయిడా ట్విన్ టవర్స్ కూల్చివేత కేసు, కేరళకు చెందిన హదియా కేసు, అవివాహితల అబార్షన్ హక్కు కేసుల్లో.. తండ్రికి తగ్గ తనయుడిగా ఎంతో పరిణతి చెందిన తీర్పులను వెలువరించారు. వాటిని ఓసారి పరిశీలిస్తే...

## ■ ఎలక్టోరల్ బాండ్స్ కేసు

■ రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎలక్టోరల్ బాండ్ల వివాదంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది. 2018 నుంచి అమలులో ఉన్న ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని కేంద్రం రద్దు చేసింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, ఏకపక్షమని వాదించింది. రాజకీయ పార్టీలు, దాతల మధ్య క్విడ్ ప్రోకో ఏర్పాటుకు దారితీయవచ్చని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ మేరకు జస్టిస్ బిఆర్ గవాయ్, సంజీవ్ ఖన్నా, జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం.. ఎలక్టోరల్ బాండ్ల జారీని తక్షణమే నిలిపివేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఆదేశించింది. అలాగే ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా రాజకీయ పార్టీలు పొందిన విరాళాల వివరాలను ప్రచురించాలని భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

Raghuram Sir

## ■ ప్రైవేట్ ఆస్తి వివాదం..

■ ప్రైవేటు ఆస్తులను ప్రభుత్వాలు స్వాధీనం చేసుకొనే విషయంలో సుప్రీంకోర్టు 2024 నవంబర్ లో చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. ప్రైవేటు వ్యక్తుల యాజమాన్యంలోని ఆస్తులన్నీ సమాజ ఉమ్మడి వనరులు కావని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు వాటిని ఏకపక్షంగా పంపిణీ చేయలేవని స్పష్టం చేసింది. అయితే, కొన్నింటిలో మాత్రం మినహాయింపు ఉంటుందని 7:2 మెజారిటీతో వెలువడిన తీర్పులో పేర్కొంది. సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని 9 మంది జడ్జీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు భిన్నాభిప్రాయంతో కూడిన తీర్పును వెలువరించింది.

## ■ ఆర్టికల్ 370

■ 2023 డిసెంబర్‌లో జమ్మూ కాశ్మీరుకు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. జమ్ము కాశ్మీరుకు ఆర్టికల్ 370 రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని.. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. కేంద్ర నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఆర్టికల్ 370 యుద్ధ నేపథ్యంలో కుదుర్చుకున్న తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనని, జమ్మూ కాశ్మీరుకు సార్వభౌమాధికారం లేదని, భారత రాజ్యాంగమే ఫైనల్ అని స్పష్టం చేసింది.

■ జమ్మూకశ్మీర్ నుంచి లధాఖ్ను పూర్తిగా విభజించి, దాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ప్రస్తుతం కేంద్రపాలిత ప్రాంతంగా కొనసాగుతున్న జమ్మూకశ్మీర్ కు రాష్ట్రహోదాను త్వరగా పునరుద్ధరించాలని కేంద్రాన్ని ఆదేశించింది. జమ్మూకశ్మీర్‌లో 2024 సెప్టెంబరు 30వ తేదీలోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేలా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ■ స్వలింగ వివాహం

■ 2023 అక్టోబర్‌లో స్వలింగ వివాహానికి చట్టబద్ధమైన గుర్తింపు ఇవ్వలేమని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది, స్వలింగ సంపర్కాలపై భిన్నాభిప్రాయాలున్నాయని, స్వలింగ వివాహనికి చట్టబద్ధత కల్పించలేమని తెలిపింది స్వలింగ వివాహం చేసుకున్న వారిని దంపతులుగా గుర్తించలేమని సీజేఐ పేర్కొన్నారు. వివాహం చేసుకోవడం ప్రాథమిక హక్కు కాదని, ఈ కేసుపై పార్లమెంటే నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అది న్యాయ సమీక్షకు లోబడి ఉండాలని తీర్పులో పేర్కొన్నారు. ఈ మేరకు 3:2 మెజారిటీతో రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## ■ సెక్షన్ 6A

■ 2024 అక్టోబర్‌లో అస్సాం వలసలకు సంబంధించి ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పును వెలువరించించింది. భారత పౌరసత్వ చట్టం-1955లోని సెక్షన్ 6(ఎ)కు రాజ్యాంగబద్ధత ఉందని స్పష్టం చేసింది. 1996-71 మధ్య అస్సాంలోకి ప్రవేశించిన బంగ్లాదేశ్ (అప్పటి తూర్పు పాకిస్తాన్) శరణార్థులను భారత పౌరసత్వం పొందేందుకు 1985లో తీసుకొచ్చిన రాజ్యంగ సవరణ రాజ్యాంగ బద్ధమేనని 4:1 తీర్పులో వెల్లడించింది. ఇది కేవలం అస్సాం రాష్ట్రానికి మాత్రమే వర్తించేలా చేసిన ఈ సవరణ రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగ పీఠికలోని సౌభ్రాతృత్వ భావనకు వ్యతిరేకమని పేర్కొంటూ దాఖలైన పిటిషన్ను భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ మనోజ్ మిశ్రల ధర్మాసనం తిరస్కరించింది.

## ■ జైళ్లలో కుల ఆధారిత వివక్ష

■ కుల ఆధారంగా జైల్లోని ఖైదీలపై వివక్ష చూపడడం తగదని సుప్రీంకోర్టు పేర్కొంది. జైలు మాన్యువల్స్‌లో క్యాస్ట్ కాలమ్‌ను తొలగించాలని కేంద్రం, రాష్ట్రాలను ఆదేశించింది. చిన్న కులాల ఖైదీలతో మరుగుదొడ్లు కడిగించడం వంటి స్కావెంజింగ్ పనులు, అగ్ర కులాల వారికి వంట పనుల కేటాయింపు వివక్షే అవుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది.



Raghuram Sir

- వివిధ రాష్ట్రాల్లోని కారాగారాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయని, కులం ఆధారంగా ఖైదీలపై వివక్ష చూపుతున్నారని పేర్కొంటూ మహారాష్ట్రలోని కల్యాణ్ ప్రాంతానికి చెందిన జర్నలిస్టు సుకన్య శాంత సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జేపీ పార్టీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఖైదీలను కులం ఆధారంగా విభజిస్తున్న మాన్యువల్స్‌లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని తేల్చిచెప్పింది. మూడు నెలల్లోగా నిబంధనల్లో సవరణలు చేయాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది.

## ■ యూపీ మదరసా చట్టం

- ఉత్తరప్రదేశ్ బోర్డు ఆఫ్ మదర్సా- 2004 ఎడ్యుకేషన్ చట్టాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, బోర్డు లౌకిక న్యాయ సూత్రాలను ఉల్లంఘించిందంటూ దానిని రద్దు చేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు పక్కన పెట్టింది. ఈ చట్టం లౌకిక వాద సూత్రాన్ని ఉల్లంఘించిందని హైకోర్టు తప్పుగా అభిప్రాయపడిందని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.

## ■ నీట్ వివాదం

- దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. నీట్ యూజీ పరీక్షను మరోసారి నిర్వహించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ప్రశ్నాపత్రం లీకైందని చెప్పేందుకు తగిన ఆధారాలు లేవని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. పాట్నా, హజారీబాగ్లలో మాత్రమే పేపర్ లీక్ అయిందని పేర్కొన్నది. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశిస్తే, గతంలో పరీక్ష రాసిన దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులపై ప్రభావం చూపుతుందని పేర్కొంది.

## ■ ఎంపీ, ఎమ్మెల్యేల లంచం కేసు

- ఎంపీ, ఎమ్మెల్యేల లంచం కేసుల్లో సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. చట్ట సభల్లో లంచం తీసుకుంటే రాజ్యాంగ రక్షణ కల్పించలేమని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తేల్చి చెప్పింది. ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పును వెలువరించింది. చట్టసభల్లో డబ్బులు తీసుకొని ఓటు వేసే ఎంపీ, ఎమ్మెల్యేలకు రాజ్యాంగ రక్షణ ఉండాలా? లేదా అన్న దానిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించింది. శాసనసభ్యులు, ఎంపీలు లంచం తీసుకోవడమనేది భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పనితీరును నాశనం చేస్తోందని సీజేఐ డీవై చంద్రచూడ్ తెలిపారు.

## ■ బాల్య వివాహం

- బాల్య వివాహాల నిషేధ చట్టం-2006ను సమర్థవంతంగా అమలు చేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలను జారీ చేసింది. పర్సనల్ లాతో సంబంధం లేకుండా బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని అమలుచేయాలని సూచించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని పర్సనల్ లాతో తగ్గించవద్దని వెల్లడించింది. అలాగే ఇలాంటి వివాహాలతో మైనర్లకు వారి జీవితాన్ని ఎంచుకొనే స్వేచ్ఛను ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించింది. బాల్యవివాహాల నిరోధం, మైనర్ల రక్షణపై అధికారులు దృష్టిసారించాలని, చివరి ప్రయత్నంగా నిందితులకు జరిమానా విధించాలని తెలిపింది.
- తన పదవీకాలం 2024 నవంబరు 10 చివరి రోజు సైతం. జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయానికి మైనారిటీ హోదాపై కీలక తీర్పును వెలువరించింది. దీనిని మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమంటూ 1967లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని బెంచ్ నిర్ణయించింది. అయితే, దీనికి మైనార్టీ హోదా ఉండాలా? వద్దా? అన్న అంశాన్ని తేల్చేందుకు ఈ పిటిషన్లను కొత్త బెంచ్ కు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ఈమేరకు 4:3 మెజార్టీతో తీర్పు వెలువరించింది.

Raghuram Sir

# JGU to establish India's first Constitution Museum to commemorate 75th anniversary of adoption of Constitution of India

- JGU will establish India's first Constitution Museum to commemorate the 75th anniversary of the adoption of the Constitution of India on November 26 this year. Being established on the JGU campus, the museum will be inaugurated and dedicated to the nation on the day.

- The Constitution Academy & The Rights and Freedoms Museum is an unparalleled initiative to be established in the annals of Indian constitutional history. The Indian Constitution is a landmark document, which defines the framework governing the Republic of India. Adopted on November 26, 1949, the Constitution outlines the fundamental laws of our country, reflecting the values, principles and governance framework. It guides the state's functioning, thus ensuring all citizens' rights and responsibilities. With its roots grounded in historical struggles, philosophical ideals, and societal aspirations, the Constitution embodies the nation's collective journey toward democracy, justice, and equality.

## 2024 – జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ – మొదటి రాజ్యాంగ మ్యూజియం

- జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ రాజ్యాంగాన్ని ఆమోదించిన 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశం యొక్క మొదటి రాజ్యాంగ మ్యూజియంను ఏర్పాటు చేస్తుంది
- 2024 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ భారతదేశపు మొట్టమొదటి రాజ్యాంగ మ్యూజియాన్ని ఏర్పాటు చేస్తుంది. జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేయబడిన ఈ మ్యూజియం ఆ రోజున ప్రారంభించబడి, జాతికి అంకితం చేయబడుతుంది.
- రాజ్యాంగ అకాడమీ – హక్కులు మరియు స్వేచ్ఛల మ్యూజియం భారత రాజ్యాంగ చరిత్రలో స్థాపించబడిన అసమానమైన చొరవ. భారత రాజ్యాంగం ఒక మైలురాయి పత్రం, ఇది రిపబ్లిక్ ఆఫ్ ఇండియాను పాలించే ఫ్రేమ్‌వర్క్‌ను నిర్వచిస్తుంది. నవంబర్ 26, 1949న ఆమోదించబడిన రాజ్యాంగం విలువలు, సూత్రాలు మరియు పాలనా ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిబింబించే మన దేశంలోని ప్రాథమిక చట్టాలను వివరిస్తుంది. ఇది రాష్ట్ర పనితీరుకు మార్గనిర్దేశం చేస్తుంది, తద్వారా అన్ని పౌరుల హక్కులు మరియు బాధ్యతలను నిర్ధారిస్తుంది. చారిత్రక పోరాటాలు, తాత్విక ఆదర్శాలు మరియు సామాజిక ఆకాంక్షలపై ఆధారపడిన దాని మూలాలతో, ప్రజాస్వామ్యం, న్యాయం మరియు సమానత్వం వైపు దేశం యొక్క సామూహిక ప్రయాణాన్ని రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది.

# India's First Constitution Park: **2024**

**భారతదేశంలో మొట్టమొదటి రాజ్యాంగ ఉద్యానవనం ప్రారంభం.. ఎక్కడంటే..!**

- భారత సైన్యం, పునీత్ బాలన్ గ్రూప్ కలిసి పూనేలో భారతదేశంలోనే మొట్టమొదటి రాజ్యాంగ ఉద్యానవనాన్ని ప్రారంభించడానికి చేతులు కలిపాయి.
- ఈ వేడుకకు లెఫ్టినెంట్ జనరల్ అజయ్ కుమార్ సింగ్ నేతృత్వం వహించారు. 2047 నాటికి భారత్‌ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి రాజ్యాంగంలో పేర్కొన్న విధులను పౌరులు గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా చెప్పారు.
- పునీత్ బాలన్ గ్రూప్ అధ్యక్షుడు పునీత్ బాలన్ ఈ చొరవలో భాగమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో పేర్కొన్న మౌలిక హక్కులు, విధులను తాము పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. దేశపు పునాదిని గౌరవించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతు ఇస్తామని ఆయన ధృవీకరించారు.
- ఈ ఉద్యానవనం భారత రాజ్యాంగాన్ని స్మరించుకునేలా రూపొందించబడింది. రాజ్యాంగంలోని ముఖ్య అంశాలను వివరించే విద్యా స్తంభాలు, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు, పిల్లలకు ఆట స్థలాలు ఇక్కడ ఉన్నాయి.
- దేశభక్తిని పెంపొందించడానికి, రాజ్యాంగం పట్ల అవగాహన పెంచడానికి ఈ ఉద్యానవనం ఒక ముఖ్యమైన కేంద్రంగా నిలుస్తుందని భావిస్తున్నారు.

## Supreme Court: **'రాయల్టీ' రాష్ట్రాలదే. సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు. (2024)**

**మినరల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ** vs. **స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా**

- ♦ రాయల్టీ అంటే పన్ను కాదని స్పష్టం
- ♦ రాయల్టీ విధించకుండా రాష్ట్రాలపై ఎలాంటి నియంత్రణ లేదని వెల్లడి

♦ ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకు మాత్రమే ఉందని సుప్రీంకోర్టు 2024 స్పష్టం చేసింది. ఖనిజాలపై చెల్లించే రాయల్టీ పన్ను కాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం 8:1 మెజారిటీతో కీలక తీర్పు వెలువరించింది. రాష్ట్ర జాబితాలోని ఎంట్రీ నెంబర్ 49, 50 ప్రకారం మినరల్‌పై రాయల్టీ సెస్ విధించే అధికారం రాష్ట్రప్రభుత్వానికి మాత్రమే కలదు.

Raghuram Sir

## సుప్రీంకోర్టు కొత్త జెండా, చిహ్నాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి

✓ జిల్లా న్యాయ వ్యవస్థపై 2024, సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత సుప్రీంకోర్టు యొక్క కొత్త జెండా, చిహ్నాన్ని ఆవిష్కరించారు. మహిళలపై అత్యాచారం, హత్య వంటి హేయమైన నేరాల విషయంలో తీర్పులు ఇవ్వడంలో కోర్టులు ఎంతమాత్రం జాప్యం చేయొద్దని ముర్ము స్పష్టం చేశారు.

✓ **కొత్త జెండా ప్రాముఖ్యత:** నీలం రంగు, అశోక చక్రం, సుప్రీం కోర్టు భవనం, భారత రాజ్యాంగం వంటి అంశాలు భారతీయ సంస్కృతి, న్యాయ వ్యవస్థ యొక్క లోతైన సంబంధాన్ని తెలియజేస్తాయి. జెండా న్యాయ వ్యవస్థ యొక్క స్వతంత్రత, సమగ్రతను ప్రతిబింబిస్తుంది. ఈ కొత్త జెండా ప్రజలలో న్యాయ వ్యవస్థ పట్ల నమ్మకాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది. భారతీయ న్యాయ వ్యవస్థ యొక్క భవిష్యత్తు కోసం ఒక దృష్టిని అందిస్తుంది.

## న్యాయదేవత శిల్పంలో మార్పులు

✓ బ్రిటిష్ వలసపాలన నాటి కాలంచెల్లిన చట్టాలకు చరమగీతం పాడిన ప్రస్తుత తరుణంలో న్యాయదేవతకు సర్వోన్నత న్యాయస్థానం సరికొత్త రూపునిచ్చింది. ఖడ్గధారి అయిన న్యాయదేవత ఎడమ చేతిలో ఇకపై భారత రాజ్యాంగ ప్రతికి స్థానం కల్పించారు. చట్టానికి కళ్లు లేవు అనే పాత సిద్ధాంతాన్ని పక్కనబెట్టి న్యాయదేవతకు ఉన్న గంతలనూ తీసేశారు. కళ్లారా చూస్తూ సమన్యాయం అందించే న్యాయదేవతను సుప్రీంకోర్టు న్యాయమూర్తుల గ్రంథాలయంలో కొలువుతీర్చారు. సీజేఐ డీవై చంద్రచూడ్ ఆదేశానుసారం న్యాయదేవత శిల్పంలో మార్పులు తీసుకొచ్చారు. చట్టం కళ్లులేని కబోదికాదని, బ్రిటిష్ వలస వాసనలను వదిలించుకుని భారత న్యాయవ్యవస్థ ఆధునికతను సంతరించుకోవాలని.. రాజులకాలంనాటి ఖడ్గంతో తీర్పు చెప్పడానికి బదులు భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ తీర్పు చెప్పినట్లు విగ్రహం ఉండాలని సీజేఐ చేసిన సూచనల మేరకు ఈ మార్పులు జరిగాయి.

Raghuram Sir

## జాతీయ మహిళా కమిషన్ 9వ చైర్ పర్సన్ గా “విజయా కిశోర్ రహాట్కర్”

✓ జాతీయ మహిళా కమిషన్ (ఎన్ సీడబ్ల్యూ) 9వ చైర్ పర్సన్ గా “విజయా కిశోర్ రహాట్కర్” 2024, అక్టోబర్ 19న నియమితులయ్యారు. మూడేళ్లపాటు లేదా 65 ఏళ్ల వయసు వచ్చే వరకు (ఏదీ ముందు అయితే అది) ఆమె ఈ పదవిలో ఉంటారు. విజయ 2016–21 మధ్య మహారాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ పనిచేశారు. 2007–10 మధ్యకాలంలో ఛత్రపతి శంభాజీనగర్ మేయర్ గానూ సేవలందించారు. ఈమె మహిళల న్యాయపరమైన సమస్యలపై ‘విధిలిఖిత్’ అనే పుస్తకం రాశారు. మహిళల సాధికారతకు చేసిన కృషికి గానూ జాతీయ న్యాయపురస్కారంతోపాటు, జాతీయ సాహిత్యం మండలి నుంచి సావిత్రిబాయి పులే పురస్కారాన్ని ఆమె అందుకున్నారు. మహారాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్గా పనిచేస్తున్నప్పుడు యాసిడ్ దాడి బాధితులను ఆదుకొనేందుకు ‘సక్షమా’, మహిళా స్వయం సహాయక సంఘాలను కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానించేందుకు ‘ప్రజ్వల’, మహిళలకు 24 గంటలు సహాయం అందించేందుకు వీలుగా ‘సుహిత’ అనే హెల్ప్ లైన్ పథకాలను అమలు చేశారు. కమిషన్ సభ్యురాలిగా డాక్టర్ అర్చనా మజుందార్ నియమితులయ్యారు. జాతీయ మహిళా కమిషన్ (యెన్.సి.డబ్ల్యూ) చైర్ పర్సన్ రేఖా శర్మ పదవీ కాలం 2024, ఆగస్టు 7తో ముగిసింది. దీంతో ఆమె తన పదవి నుంచి తప్పుకున్నారు. 2018, ఆగస్టు 7న యెన్.సి.డబ్ల్యూ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన ఆమె ఆ పదవిలో ఏడేళ్లు కొనసాగారు.

## రూల్ ఆఫ్ లా ఇండెక్స్ ర్యాంకింగ్–2024

✓ వరల్డ్ జస్టిస్ ప్రాజెక్ట్ ప్రచురించిన 2024 రూల్ ఆఫ్ లా ఇండెక్స్ లో 142 దేశాలలో భారతదేశం 0.50 స్కోర్ తో 79వ స్థానంలో నిలిచింది. ఈర్యాంకింగ్ భారతదేశంలోని ప్రస్తుత పాలన, ప్రాథమిక హక్కులు మరియు వ్యాపార వాతావరణాన్ని తెలియజేస్తుంది. పాలనా సూచికలపై భారతదేశ పనితీరు మిశ్రమంగా ఉంది. ఇది ప్రభుత్వ అధికారాలపై పరిమితులలో 60వ స్థానంలో మరియు బహిరంగ ప్రభుత్వంలో 44వ స్థానంలో ఉంది. ప్రాథమిక హక్కుల పరిరక్షణలో భారతదేశం సాధించిన స్కోర్ 0.46 ఆందోళనకరంగా ఉంది. ఇది 142 దేశాలలో 102వ స్థానంలో ఉంది. ఆర్డర్ మరియు సెక్యూరిటీ పరంగా 98వ స్థానంలో ఉంది. ఈ తక్కువ ర్యాంకింగ్ ప్రజా భద్రత మరియు సమర్థవంతమైన చట్టాన్ని అమలు చేయడంలో సవాళ్లను తెలియజేస్తుంది. భారతదేశ నేర న్యాయ వ్యవస్థకు 89వ స్థానం లభించింది. వెనిజులా అత్యల్ప స్థానంలో 142వ స్థానంలో ఉంది. మొదటి 5 దేశాలు: 1. Denmark (0.90), 2 Norway (0.89), 3. Finland (0.87), 4. Sweden (0.86), 5. Germany (0.83)

చివరి 5 దేశాలు: 142. Venezuela, RB (0.26), 141. Cambodia (0.31), 140. Afghanistan (0.32), 139. Hait (0.33), 138. Myanmar (0.34)

Raghuram Sir

# కులం పేరిట వేధిస్తేనే ఎస్సీ, ఎస్టీ కేసు: సుప్రీంకోర్టు

✓ ఎస్సీ, ఎస్టీ వేధింపుల (నిరోధక) చట్టం వర్తింపు విషయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్టీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం 2024, ఆగస్టు 23న ఈ మేరకు పేర్కొంది. 'ప్రత్యేకించి కులం పేరిట వేధించినప్పుడు మాత్రమే ఆ చట్టం వర్తిస్తుంది. అంతే తప్ప కేవలం బాధితులు ఆ సామాజికవర్గాలకు చెందినంత మాత్రాన వర్తించబోదు' అని స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద అభియోగాలు ఎదుర్కొంటున్న షాజన్ స్కారియా అనే యూట్యూబర్ కు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కేరళకు చెందిన ఎమ్మెల్యే పీవీ శ్రీనిజన్ ఆయనపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద క్రిమినల్ కేసు పెట్టారు. మరుణధాన్ మలయాళీ అనే యూట్యూబ్ చానల్ నడుపుతున్న షాజన్ అందులో పెట్టిన ఒక వీడియోలో తనను ఉద్దేశపూర్వకంగా అవమానించారని ఆరోపించారు. షాజన్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కేరళ హైకోర్టు తిరస్కరించింది. దాంతో అయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన ధర్మాసనం బెదిరింపులకు లేదా అవమానాలకు గురైన వ్యక్తి కేవలం ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గానికి చెందినంత మాత్రాన సదరు నేరానికి ఎస్సీ, ఎస్టీ వేధింపుల (నిరోధక) చట్టం సెక్షన్ 3(1) (ఆర్) వర్తించబోదు. కులం పేరిట అవమానించినప్పుడు, వేధించినపుడు మాత్రమే వర్తిస్తుంది. సదరు చట్టంలో పేర్కొన్న మేరకు అంటరానితనం వంటి దురాచారాన్ని పాటించినప్పుడు, అగ్ర కులస్తులు మైల, పవిత్రత అంటూ నిమ్నవర్ణాల వారిపట్ల కులం పేరిట దురహంకారపూరితంగా ప్రవర్తించినప్పుడు ఈ సెక్షన్ వర్తిస్తుంది. ఎస్సీ, ఎస్టీలను కులం పేరిట వేధించకుండా చూసేందుకే కఠినమైన సెక్షన్లు చేర్చారు. కనుక ఈ చట్టం వర్తింపులో నిందితుని ఉద్దేశం చాల ముఖ్యం' అని స్పష్టం చేసింది. 'షాజన్ కేసులో అదేమీ కనిపించడం లేదు. సదరు వీడియో ద్వారా ఎస్సీ, ఎస్టీల పట్ల ఉద్దేశపూర్వకంగా ద్వేషం, శతృత్వ భావం, దురుద్దేశాల వంటివి వెళ్లగక్కినట్టు ఎక్కడా రుజువు కాలేదు. ఎమ్మెల్యేను కేవలం వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకున్నారు అని పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసులో ప్రాథమికంగా అభియోగాలు నిర్ధారణ అయితే తప్ప ముందస్తు బెయిల్ ను తిరస్కరించలేమని స్పష్టం చేసింది.

Raghuram Sir

# 2024 వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు

కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వక్ఫ్ చట్టం సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వక్ఫ్ చట్ట సవరణ బిల్లు 2024ను లోక్ సభలో 2024, ఆగస్టు 8న ప్రవేశపెట్టారు. వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సెంట్రల్ పోర్టల్ ద్వారా క్రమబద్ధీకరించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. వక్ఫ్ భూముల యాజమాన్య హక్కులపై వివాదం తలెత్తితే ఇప్పటిదాకా వక్ఫ్ ట్రిబ్యునల్ కు నిర్ణయాధికారం ఉండేది. కొత్త బిల్లు ఈ అధికారాన్ని కలెక్టర్లకు కట్టబెడుతోంది. వక్ఫ్ చట్టం-1995ను ఇకపై యునిఫైడ్ వక్ఫ్ మేనేజమెంట్, ఎంపవర్ మెంట్, ఎఫీషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్ గా మారుస్తోంది. మొత్తం 44 సవరణలను ప్రతిపాదిస్తోంది. ఇస్లామిక్ చట్టం కింద మతపరమైన, ధార్మిక కార్యక్రమాల నిమిత్తం అంకితం చేసిన ఆస్తిని వక్ఫ్ గా పేర్కొంటారు. ఒకసారి వక్ఫ్ ఆస్తిగా ప్రకటిస్తే ఇక అది అంతిమం. దేశంలోని 30 వక్ఫ్ బోర్డులు 9 లక్షల పైచిలుకు ఎకరాలను నియంత్రిస్తున్నాయి. వీటి విలువ రూ. 1.2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. భారత్‌లో పెద్ద మొత్తంలో భూములు కలిగి ఉన్న వాటిల్లో రైల్వేలు, రక్షణ శాఖ తర్వాత వక్ఫ్ బోర్డులు మూడోస్థానంలో ఉన్నాయి.

## బిల్లులోని కీలకాంశాలు

- ఏదైనా ఒక ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా ప్రకటించే అధికారాన్ని వక్ఫ్ బోర్డులకు కట్టబెట్టింది వక్ఫ్ చట్టం-1995. అందులోని సెక్షన్-40 ఇందుకు వీలు కల్పించింది. కొత్త బిల్లులో ఈ సెక్షన్-40 రద్దుకు ప్రతిపాదించారు.
- కేంద్ర వక్ఫ్ కౌన్సిల్ ఏర్పాటు. కౌన్సిల్లో, రాష్ట్ర వక్ఫ్ బోర్డుల్లో ఇద్దరేసి ముస్లిం మహిళలకు చోటు. ముస్లిమేతరులకూ స్థానం. ఇద్దరు లోక్‌సభ, ఒక రాజ్యసభ ఎంపీకి కేంద్ర వక్ఫ్ కౌన్సిల్‌లో చోటు కల్పించాలి. ఈ ముగ్గురు ఎంపీలు ముస్లింలే అయ్యుండాలనే నిబంధనేమీ లేదు. పాత చట్టం ప్రకారం తప్పనిసరిగా ముస్లిం ఎంపీలకే కౌన్సిల్‌లో చోటు ఉండేది.
- ఒక ఆస్తి వక్ఫ్‌కు చెందినదా, ప్రభుత్వానిదా అనే వివాదం తలెత్తితే ఇక కలెక్టర్‌లదే నిర్ణయాధికారం. వక్ఫ్ చట్టం-1995 సెక్షన్-6 ప్రకారం ఇలాంటి వివాదాల్లో వక్ఫ్ ట్రిబ్యునళ్లు తీర్పు చెప్పేవి. వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటున్న దేన్నైనా కలెక్టర్ ప్రభుత్వ భూమిగా తేల్చితే ఆ మేరకు రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక సమర్పించొచ్చు.
- కాగ్ నియమించిన ఆడిటర్ ద్వారా ఏదేని వక్ఫ్ బోర్డు ఆస్తుల తనిఖీకి ఆదేశించే అధికారాన్ని కేంద్రప్రభుత్వానికి ఈ బిల్లు దాఖలు పరుస్తుంది.
- బోరాలు, అగాఖానీల కోసం ప్రత్యేకంగా ఔఖాఫ్ బోర్డును ఏర్పాటు చేస్తారు. వక్ఫ్ బోర్డుల్లో షియాలు, సున్నీలు, బోరాలు, ఆగాఖానీలు, ముస్లింలోని ఇతర వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం ఉండేలా చూస్తుంది.

**వక్ఫ్ బిల్లు సిఫార్సులకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు**

- కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వక్ఫ్ చట్టం సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. వక్ఫ్ (సవరణ) బిల్లు- 2024ను క్షుణ్ణంగా పరిశీలించి, మార్పు చేర్పులపై సిఫార్సులు చేయడానికి సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఏర్పాటుకు పార్లమెంటు 2024, ఆగస్టు 9న ఆమోదం తెలిపింది. ఈ కమిటీ చైర్‌పర్సన్ గా బీజేపీ నేత జగదాంబికా పాల్‌ను స్పీకర్ ఓం బిర్లా నియమించారు. ఈ కమిటీలో లోక్ సభనుంచి 21 మంది, దార్మిక రాజ్యసభ నుంచి 10 మంది కలిపి 31 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఇందులో 12 మంది బీజేపీ, నలుగురు కాంగ్రెస్ సభ్యులున్నారు. ఉభయసభల నుంచి 8 మంది మైనారిటీ సభ్యులు ఉన్నారు. వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి వి. విజయసాయిరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ), డి.కె.అరుణ (బీజేపీ), అసదుద్దీన్ ఒవైసీ (మజ్లిస్), లావు శ్రీకృష్ణదేవరాయలు (టీడీపీ) ఉన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కేరళ అసెంబ్లీ తీర్మానం

- కేరళ అసెంబ్లీ 2024 వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఈ బిల్లు ఉపసంహరించుకోవాలని కోరుతూ కేరళ శాసనసభ తీర్మానాన్ని ఆమోదించింది. కేబినెట్ మంత్రి వీ అబ్దురహిమాన్ ఈ బిల్లును రాష్ట్ర హక్కులు, లౌకిక సూత్రాలను దెబ్బతీసేలా ఉందని విమర్శించారు. ప్రతిపక్ష యూడీఎఫ్ కాంగ్రెస్ నేతృత్వంలో సవరణలను సూచించినప్పటికీ, తీర్మానానికి మద్దతు ఇచ్చింది.

Raghuram Sir

## బీహార్ లో 65 శాతం కోటా రద్దు చేసిన హైకోర్టు

- ✓ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు 50 నుంచి 65 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ తెచ్చిన చట్టాన్ని పాట్నా హైకోర్టు 2024, జూన్ 20న కొట్టివేసింది. ఈ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్న న్యాయస్థానం 65 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె. వినోద్ చంద్రన్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. గత ఏడాది నవంబర్ లో రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి ప్రభుత్వం చేసిన సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు ఈ ఏడాది మార్చిలో తీర్పును రిజర్వ్ చేయగా తాజాగా రిజర్వేషన్లను రద్దు చేస్తూ తుది తీర్పునిచ్చింది.

## భారత పౌరసత్వ చట్టం-1955లోని సెక్షన్ 6ఏ రాజ్యాంగబద్ధమే: సుప్రీంకోర్టు

- ✓ భారత పౌరసత్వ చట్టం – 1955లోని 'సెక్షన్ 6ఏ' రాజ్యాంగబద్ధతను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనో మిశ్రాతో కూడిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సెక్షన్ 6ఏ రాజ్యాంగ బద్ధతను సమర్థిస్తూ 4:1 మెజార్టీతో 2024 అక్టోబర్ 17న తీర్పు వెలువరించింది. జస్టిస్ పార్దివాలా మాత్రమే ఈ తీర్పుతో విభేదించారు. సెక్షన్ 6ఏ రాజ్యాంగవిరుద్ధమని ఆయన చెప్పారు. చట్టవిరుద్ధమైన వలసలకు అస్సాం అకార్డ్ (ఒప్పందం) ఒక రాజకీయ పరిష్కారంగా తోడ్పడిందని ధర్మాసనం వెల్లడించింది. అసోంలోకి వలసలకు వలసదార్లకు పౌరసత్వం ఇవ్వడానికి 1971 మార్చి 25న కటాఫ్ తేదీగా నిర్ణయించడం సరైందేనని పేర్కొంది. సెక్షన్ 6ఏ చట్టబద్ధమేనని సీజేఐ తన తీర్పులో వివరించారు. చట్టంలో ఈ సెక్షన్ను చేర్చడానికి పార్లమెంట్కు చట్టబద్ధమైన అధికారం ఉందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అసోంలోకి వలసలు అధికం కాబట్టి అక్కడికి ఎంతమంది అక్రమంగా వచ్చారన్నది కేంద్ర ప్రభుత్వం వెల్లడించలేదని తెలిపింది. అసోంలో భిన్నమైన గిరిజన తెగలు, సమూహాలు, వర్గాలు ఉన్నాయని, ఆయా వర్గాల ప్రజలకు తమ సంస్కృతిని కాపాడుకొనే హక్కును ఆర్టికల్ 29(1) కింద రాజ్యాంగం కల్పించిందని, సెక్షన్ 6ఏ ఈ హక్కును ఉల్లంఘి స్తోందంటూ పిటిషనర్లు చేసిన వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది.

- ✓ ఆర్టికల్ 29(1)ను ఉల్లంఘిస్తున్నారని చెప్పడానికి ఒక రాష్ట్రంలో లేదా ఒక ప్రాంతంలో వేర్వేరు తెగల ప్రజలు ఉన్నారని చెప్పడం ఒక్కటే సరిపోదని స్పష్టంచేసింది. సెక్షన్ 6ఏ: 1985 నాటి అస్సాం అకార్డ్ తర్వాత అప్పటి ప్రభుత్వం సెక్షన్ 6ఏను ప్రత్యేక ప్రొవిజన్ పౌరసత్వ చట్టంలో చేర్చింది. అక్రమ వలసలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన ప్రఫుల్ల కుమార్ మహంత నేతృత్వంలోని ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్తో రాజీవ్ గాంధీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందమే అస్సాం అకార్డ్. ఈ అకార్డ్ కింద ఎవరెవరికి భారత పౌరసత్వం కల్పించాలన్నది సెక్షన్ 6ఏ నిర్దేశిస్తోంది. ఈ సెక్షన్ ప్రకారం 1966, జనవరి 1 నుంచి 1971, మార్చి 25 దాకా బంగ్లాదేశ్తో పాటు నిర్దేశించిన ఇతర ప్రాంతాల నుంచి అసోంలోకి వలసవచ్చిన వారికి భారత పౌరసత్వం ఇవ్వొచ్చు. అలాంటివారు పౌరసత్వం కోసం సెక్షన్ 18 కింద రిజిస్టర్ చేసుకోవాలి. అయితే, అక్రమవలసదార్లుగా గుర్తించిన తేదీ నుంచి పది సంవత్సరాల దాకా భారత పౌరసత్వం కోసం రిజిస్టర్ చేసుకోవడానికి వీల్లేదు. పదేళ్ల పూర్తయిన తర్వాతే అవకాశం ఉంటుంది. అలాగే 1971 మార్చి 25 తర్వాత వలస వచ్చినవారిని సెక్షన్ 6ఏ ప్రకారం వెనక్కి పంపించాలి. ఈ సెక్షన్ను అసోం సన్మిలితా మహాసంఘతోపాటు మరొకొన్ని గ్రూప్లు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇది అసోంలోకి సామూహిక వలసలను ప్రోత్సహించేలా ఉందని ఆరోపించాయి.

## మణిపూర్ లో మైతీ, గిరిజన (నాగ, కుకీ) వర్గాల మధ్య ఘర్షణలు

మణిపూర్ ఇంఫాల్ లోయలోని చెందిన మైతీ తెగకు చెందిన వారికి, కొండ ప్రాంత జిల్లాలకు చెందిన నాగ, కుకి గిరిజనుల మధ్య **2023,** మేలో ఘర్షణలు జరిగాయి. తమకు షెడ్యూల్డ్ కులాల (ఎస్టీ) హోదా కల్పించాలని రాష్ట్ర జనాభాలో **53** శాతం ఉన్న మైతీ వర్గం డిమాండ్ చేయడం వివాదానికి దారితీసింది. మైతీల డిమాండ్ను మైనారిటీలైన కుకీ, నాగ గిరిజన తెగలు వ్యతిరేకిస్తున్నాయి. ఎస్టీ హోదా కల్పించాలన్న మైతీల డిమాండ్ పై కేంద్ర ప్రభుత్వానికి నాలుగు వారాల్లో సిఫార్సులు పంపించాలని మణిపూర్ హైకోర్టు **2023,** ఏప్రిల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడంతో హింస చెలరేగింది. జాతుల ఘర్షణలలో మణిపూర్‌లో వందల గ్రామాలు నామరూపాల్లేకుండా పోయాయి.

- ఈ నేపథ్యంలో **2023,** మే **4**న బి. పయనోమ్ గ్రామానికి చెందిన ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన ఓ గుంపు వారిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్రంగా స్పందించారు. మణిపూర్ ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తనంతట తానుగా విచారణకు స్వీకరించి ఓ కమిటీని ఏర్పాటు చేసింది.
- మణిపూర్ ఘర్షణలపై సుప్రీంకోర్టు కమిటీ ఏర్పాటు: ముగ్గురు హైకోర్టు మహిళా మాజీ న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి జమ్మూకాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిత్తల్ నేతృత్వం వహించారు. బాంబే హైకోర్టు మాజీ జడ్జి శాలినీ, పి. జోషి, ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ ఆశా మేనన్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

## మణిపుర్‌లో ఆర్టికల్ 355

- మణిపుర్‌లో ఆర్టికల్ **355** అమలవుతోందని ఇంఫాల్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ వెల్లడించారు. ఇది రాష్ట్రపతి పాలనకు ముందు కేంద్రం రాష్ట్రంలో అధికారాన్ని తన చేతిలోకి తీసుకునే చర్య. అంతర్గత, బాహ్య కల్లోల సమయాల్లో తలెత్తే పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్రానికి ఆర్టికల్ **355** ఉపయోగపడుతుంది. ప్రభుత్వాన్ని తొలగించకుండా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతలను కేంద్రానికి ఇది అప్పగిస్తుంది. రాష్ట్రపతి పాలనకు ముందు దశగా దీనిని చెబుతుంటారు.

# 2024 November Supreme Court 142వ Article వినియోగం Bulldozer Justice: బుల్డోజర్ కూల్చివేతలు తగదు

- దేశంలో కొన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్న నిందితులు, దోషుల ఆస్తుల కూల్చివేతలపై సుప్రీం కోర్టు బుధవారం కీలక తీర్పు వెలువరించింది.
- సంబంధీకులకు షోకాజ్ నోటీసు ఇస్తూ.. 15 రోజుల సమయం ఇవ్వాలి. కార్యనిర్వాహక అధికారి న్యాయమూర్తి కాలేరు
- వారికి ఇళ్లను కూల్చే అధికారం లేదు
- ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలకు మా ఆదేశాలు వర్తించవు సుప్రీం కోర్టు స్పష్టీకరణ
- దేశంలో కొన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్న నిందితులు, దోషుల ఆస్తుల కూల్చివేతలపై సుప్రీం కోర్టు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. ఏ ఆస్తినీ షోకాజ్ నోటీసు ద్వారా తగినంత సమయం ఇవ్వకుండా బుల్డోజర్లతో కూల్చివేయరాదని స్పష్టం చేసింది. సంబంధీకులు స్పందించేందుకు తప్పనిసరిగా వారికి 15 రోజుల సమయాన్ని ఇవ్వాలని సూచించింది. అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని, కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం హెచ్చరించింది. ఈ సందర్భంగా యావద్దేశానికి వర్తించేలా నియమావళిని ప్రకటించింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది.

## అధికారాల విభజన సూత్ర ఉల్లంఘనే

- కార్యనిర్వాహక అధికారి న్యాయమూర్తి కాలేరని, ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించి, తగిన పద్ధతిని అనుసరించకుండా వాళ్ల ఇళ్లను కూల్చివేయాలని నిర్ణయించే అధికారం వారికి లేదని సుప్రీం కోర్టు పేర్కొంది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వ అధికారులు మితిమీరిన చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. రాష్ట్రాల ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుందని గుర్తుచేసింది. బుల్డోజర్తో ఓ ఇంటిని కూల్చివేస్తే ఆ గృహానికి సంబంధించిన మహిళలు, చిన్నారులు, వృద్ధులు రాత్రిపూట నిరాశ్రయులయ్యే దురవస్థ ఎదురవుతుందని జస్టిస్ బి. ఆర్. గవాయ్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. “ఓ అధికారి న్యాయమూర్తిలా వ్యవహరించి నిందితుడైన ఓ వ్యక్తి ఆస్తిని నేలమట్టం చేయడం 'అధికారాల విభజన' సూత్రాన్ని ఉల్లంఘించడమే అవుతుంది” అని తన 95 పేజీల తీర్పులో విస్పష్టంగా పేర్కొంది..

## నోటీసు అందిన తేదీ నుంచి 15 రోజుల లెక్క

- అంతేకాకుండా కూల్చివేత ఆదేశాలు న్యాయస్థానాలు ఇచ్చినా వాటిని సవాలు చేసేందుకూ కక్షిదారుకు కొంత సమయాన్నివ్వాలని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. కోర్టు ఆదేశాలను సవాలు చేయని వారికీ వారి ఇంటిని ఖాళీ చేసేందుకు తగినంత సమయాన్ని ఇవ్వాలంది. షోకాజ్ నోటీసును ఇంటి యజమాని లేదా ఆ ఇంట్లో ఉంటున్న వ్యక్తికి రిజిస్టర్డ్ పోస్టులో పంపాలని
- ధర్మాసనం సూచించింది. ఆ నోటీసును ఆ ఇంటి ఆరుబయట గోడకు కనిపించేలా అతికించాలంది. నోటీసు అందిన రోజు నుంచి 15 రోజులు పరిగణనలోకి వస్తాయంది.

సుప్రీం పేర్కొన్న నిబంధనలు

- సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలపై అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులకు సర్క్యులర్లు జారీ చేయాలి.
- కేవలం నిందితులు లేదా దోషులుగా ఉన్నందున ప్రజల ఇళ్లను కూల్చివేస్తే అది రాజ్యాంగ విరుద్ధం.
- ఈ నెల 13 నుంచి మూడు నెలల లోపు ప్రతి పురపాలక/స్థానిక సంస్థలు ప్రత్యేక వెబ్సైట్ను రూపొందించాలి. అందులో న్యాయస్థానాల ఆదేశాలు, షోకాజ్ నోటీసుల సమగ్ర వివరాలను పొందుపరచాలి.
- కక్షిదారు వాదనలను సంబంధిత అధికారయంత్రాంగం పరిగణనలోకి తీసుకున్నాకే తుది ఆదేశాలు జారీ చేయాలి.
- అక్రమకట్టడం కూల్చివేతకు యజమానికి అవకాశం ఇవ్వాలి. కూల్చివేత ప్రక్రియను వీడియో తీయాలి.
- సుప్రీం ఆదేశాలకు భిన్నంగా కూల్చివేతలు జరిగితే బాధ్యులైన అధికారులు తమ సొంత డబ్బుతో తిరిగి ఆ కట్టడాన్ని నిర్మించాలి. నష్టపరిహారమూ చెల్లించాలి.
- రహదారులు, ఫుట్పాత్లు, రైలు మార్గాలు, నదులు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తీర్పు వర్తించదు.

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల నియామకంలో సూచనలు - సుప్రీంకోర్టు

♦ గోవాలో ఆ రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అదనపు బాధ్యతలు అప్పగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన కేసులో 12 మే 2021న సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఉండే వ్యక్తి రాష్ట్రంలో మున్సిపాలిటీలు, పంచాయతీల్లాంటి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తూ అత్యంత ముఖ్యమైన రాజ్యాంగ బాధ్యతలు నిర్వర్తిస్తారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి అతీతంగా, స్వతంత్రంగా ఉండాలని, అలాంటి పదవిని న్యాయశాఖ కార్యదర్శి విధులు నిర్వహిస్తున్న వ్యక్తి అదనపు బాధ్యతలు అప్పగించడం ఆర్టికల్ 243K పేర్కొన్న బాధ్యతలను విస్మరించడమేనని, అదే విధంగా పదవి నుంచి తొలగించడానికి అనుసరించాల్సిన విధానం గురించి ఆర్టికల్ 243K (2) కింద పొందుపరచిన నిబంధనలను బట్టి చూస్తే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్వతంత్రకు ఎంత ప్రాధాన్యం ఇచ్చారన్నది స్పష్టమవుతుంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను తొలగించేటప్పుడు హైకోర్టు న్యాయమూర్తితో సమానమైన నిబంధనలను అనుసరించాలని స్పష్టం చేసిందని పేర్కొంది. ఇకమీదట ఆర్టికల్ 243K కింద ఏ రాష్ట్రంలో ఎన్నికల కమిషనర్‌ను నియమించినా వారు పూర్తి స్వతంత్ర్య వ్యక్తులై ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నవారికి ఆ బాధ్యతలు అప్పగించకూడదు. ఒకవేళ ఏ రాష్ట్రంలోనైనా అలాంటి వ్యక్తులు ఈ పదవిలో ఉంటే తక్షణం దిగిపొమ్మని కోరాలని, ఆ వెంటనే ఆర్టికల్ 243K ప్రకారం రాజ్యాంగ పదవి అయిన ఎన్నికల కమిషనర్‌గా కేవలం స్వతంత్ర్య వ్యక్తులను మాత్రమే నియమించాలని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని పార్ట్-9, 9A ల కింద ఎన్నికలు నిర్వహించే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్వతంత్రంగా ఉండాలన్న రాజ్యాంగ ధర్మాన్ని ఆచరణలో పెట్టడానికి వీలుగా ఆర్టికల్ 142 కింద మేం ఈ ఆదేశాలను జారిచేస్తున్నామని భవిష్యత్తులో ఈ ఆదేశాలను తు.చా. తప్పకుండా పాటించాలని పేర్కొంది.

## విద్య, ఉద్యోగాల్లో మరాఠాలకు 10 శాతం రిజర్వేషన్

♦ మహారాష్ట్రలో విద్య, ఉద్యోగాల్లో మరాఠాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆ రాష్ట్ర శాసనసభ సంబంధిత బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇందుకోసం 2024, ఫిబ్రవరి 20న ప్రత్యేకంగా సమావేశమైన రాష్ట్ర అసెంబ్లీలో మహారాష్ట్ర రాష్ట్ర విద్య, సామాజిక వెనుకబాటు బిల్లు-2024ను ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిండే ప్రవేశపెట్టారు. రాష్ట్రజనాభాలో మరాఠాలు 28 శాతం మంది ఉన్నారు. రాష్ట్రంలో మరాఠాలకు అమలయ్యే 10 శాతం రిజర్వేషన్ను పదేళ్ల తర్వాత సమీక్షిస్తారు. “రాష్ట్రంలో భిన్న కులాలు, వర్గాలకు ఇప్పటికే 52 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఇందులోనే ఓబీసీలకు 19 శాతం రిజర్వేషన్ కలిసి ఉంది. అంటే దేశంలో పరిమిత 50 శాతం మార్కును దాటి రిజర్వేషన్లు అమలవుతున్నాయి” అని బిల్లులో పేర్కొన్నారు. “తమిళనాడులో 69% శాతం, హరియాణాలో 67 శాతం, రాజస్థాన్లో 64 శాతం, బిహార్ లో 69 శాతం, గుజరాత్లో 59 శాతం, పశ్చిమబెంగాల్లో 55 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఓబీసీ కోటాలో కాకుండా రాష్ట్రంలో మరాఠాలకు విడిగా రిజర్వేషన్ ఇస్తున్నాం” అని సీఎం అన్నారు. వ్యవసాయ ఆధారిత కుంబీ కులానికి చెందిన మరాఠాలకు, వారి రక్తసంబంధీకులకు మాత్రమే కుంబీ కుల ధ్రువీకరణ పత్రమిస్తామని ప్రభుత్వం ముసాయిదా నోటిఫికేషన్లో పేర్కొంది.

# ఎన్నికల బాండ్లును రద్దు చేసిన సుప్రీంకోర్టు

◆ ఎన్నికల బాండ్లు పార్టీలకు విరాళాలిచ్చేందుకు ఉద్దేశించిన ప్రామిసరీ నోట్ల వంటి పత్రాలు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2018లో ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. భారతదేశానికి చెందిన వ్యక్తులు/సంస్థలు ఎవరైనా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాలూకు ఎంపిక చేసిన శాఖల్లో వీటిని కొనుగోలు చేసి తమకు నచ్చిన పార్టీకి విరాళంగా ఇవ్వవచ్చు. ఇవి రూ.1,000, రూ.10 వేలు, రూ. లక్ష, రూ. కోటి ముఖ విలువతో ఉంటాయి. జారీ అయిన 15 రోజుల్లోపు వీటిని నగదుగా మార్చుకోవాలి. లేదంటే ఆ మొత్తం ప్రధాని జాతీయ రిలీఫ్ ఫండ్‌కు వెళుతుంది. బాండ్ల కొనుగోలుపై సంఖ్య పరిమితేమీ లేదు. ఒక్కరు ఎన్ని బాండ్లు ఐనా కొనవచ్చు. పైగా తమ వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచవచ్చు. బాండ్లపై వారి పేరు తదితర వివరాలేవీ ఉండవు. బ్యాంకు వాటిని ఎవరికీ వెల్లడించదు. పార్టీలు రూ.20 వేలకు మించిన నగదు విరాళాల వివరాలను విధిగా బయట పెట్టాల్సి ఉంటుంది. కానీ ఈ బాండ్ల విషయంలో అలాంటి నిబంధనేదీ లేదు. ఎంత పెద్ద మొత్తం విరాళంగా అందినా వివరాలను ఈసీతో పాటు ఎవరికీ వెల్లడించాల్సిన పని లేదు. ఇది పారదర్శకతకు పాతరేయడమేనన్నది ప్రజాస్వామ్యవాదుల ప్రధాన అభ్యంతరం. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నింటికీ బాండ్లు సేకరించే అవకాశమున్నా ఇది ప్రధానంగా అధికార పార్టీలకే బాగా ఉపయోగపడుతుందన్న వాదనలున్నాయి. ఎన్నికల బాండ్ల పథకం నిబంధనలు పౌరుల సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించడమే కాకుండా. రాజ్యాంగంలోని 19(1ఎ) అధికరణం కింద పేర్కొన్న భావ ప్రకటన స్వేచ్ఛకు విరుద్ధమని సుప్రీంకోర్టులో హోరాహోరీగా వాదనలు జరిగాయి. చివరికి ఈ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు 2024, ఫిబ్రవరి 15వ తేదీ తీర్పు చెప్పింది. 2018లో నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీఏ సర్కారు ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. పారదర్శకత, నల్లధనం కట్టడి కోసమే పథకం తెచ్చామన్న కేంద్ర ప్రభుత్వ వాదనను తోసిపుచ్చింది. ఈ పథకం కింద ఇప్పటిదాకా కొనుగోలు చేసిన బాండ్ల మొత్తం, కొనుగోలుదారులు, స్వీకర్తల పేర్లు తదితరాల వివరాలన్నింటినీ వెల్లడించాల్సిందేనని ఆదేశించింది. సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏక గ్రీవంగా తీర్పు వెలువరించింది. 'ఓటేసేందుకు పౌరులకు ఉన్న స్వేచ్ఛపై ఎలాంటి అవాంఛితఒత్తిళ్లూ ఉండరాదు. ఎన్నికల ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది చాలా ముఖ్యమైన విషయం. అంతేగాక ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయత ప్రభుత్వాల ప్రజాస్వామిక స్ఫూర్తికి అత్యంత కీలకం. అందుకే రాజ్యాంగం కూడా స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకు ఎంతో ప్రాధాన్యమిచ్చింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా రెండు విడి తీర్పులు రాశారు. మోదీ సర్కారుకు భారీ ఎదురుదెబ్బగా భావిస్తున్న ఈ తీర్పుపై కాంగ్రెస్ తో పాటు విపక్షాలన్నీ హర్షం వెలిబుచ్చాయి. పలువురు మాజీ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్లు కూడా తీర్పును సమర్థించడం విశేషం. ధర్మాసనంలో న్యాయమూర్తులు జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ జె. బి. పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా కూడా ఉన్నారు. తనతో పాటు జస్టిస్ గవాయ్ తరఫున సీజేఐ 152 పేజీల తీర్పు, తనతో పాటు న్యాయమూర్తులు జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ మిశ్రాల తరఫున జస్టిస్ ఖన్నా 74 పేజీల తీర్పు వెలువరించారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని సవాలు చేస్తూ కాంగ్రెస్ నేత జయా ఠాకూర్ తదితరులు దాఖలు చేసిన నాలుగు పిటిషన్లపై ధర్మాసనం కింగ్ 2023 అక్టోబర్ నుంచి వాదనలు ఆలకిస్తూ వస్తోంది. ఈ పథకం రహస్య బ్యాలెట్ విధానం వంటిదేనని, విరాళాలిచ్చేవారి గోపనీయతను కాపాడుతుందని కేంద్రం ఈ చేసిన వాదన లోపభూయిష్టమని తాజా తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. బాండ్లను కొనుగోలు చేసేలా

వ్యక్తులను, సంస్థలను ఈ పథకం ద్వారా ఒత్తిడి చేయవచ్చని పేర్కొంది. బాండ్పై దాత పేరుండదు గనుక అవి ఎవరి నుంచి వచ్చాయన్న ఆ విరాళాన్ని అందుకునే పార్టీకి కూడా తెలిసే అవకాశం లేదన్న కేంద్రం వాదనను తోసిపుచ్చింది. 'ఈ పథకం లోపరహితం కాదు. విరాళాలు ఇచ్చిందెవరో పార్టీలు తెలుసుకునేందుకు అవకాశం కల్పించే లోపాలెన్నో ఇందులో ఉన్నాయి' అని స్పష్టం చేసింది. 'పౌరులు రాజకీయ విశ్వాసాలు, అభిప్రాయాలు ఏర్పరచుకోవడం వారి రాజకీయ వ్యక్తీకరణలో తొలి దశ. అందుకే పౌరుల రాజకీయ విశ్వాసాలకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) రక్షణ కల్పిస్తోంది. కానీ ఈ పథకం నిబంధనల ప్రకారం బాండ్ల కొనుగోలుదారుల వివరాలను ఓటర్లకు తెలియకుండా గోప్యంగా ఉంచుతారు. ఇది రాజ్యాంగం కల్పిస్తున్న భావ ప్రకటన స్వేచ్ఛను ఉల్లంఘించడమే" అంటూ తప్పుబట్టింది. అంతేగాక కార్పొరేట్ సంస్థలు పార్టీలకు అపరిమితంగా విరాళాలు అందజేసేందుకు వీలు కల్పించేలా కంపెనీల చట్టంలోని నిబంధనను తొలగించడం ఆర్టికల్ 14 ద్వారా రాజ్యాంగం కల్పిస్తున్న సమానత్వపు హక్కుకు విరుద్ధమని పేర్కొంది. ఎన్నికల బాండ్ల పథకాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. 2019 ఏప్రిల్ 12 నుంచి ఇప్పటిదాకా దీనికింద కొనుగోలు చేసిన ఎన్నికల బాండ్లకు సంబంధించిన పూర్తి వివరాలను మార్చి 6కల్లా కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేయాలని బాండ్ల జారీ ఆధీకృత సంస్థ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఆదేశించింది. ప్రతి బాండ్ ముఖ విలువ, కొనుగోలు తేదీ, కొనుగోలుదారు పేరు, తద్వారా పార్టీలవారీగా అందుకున్న విరాళాలు వంటి అన్ని వివరాలనూ పొందుపరచాలని పేర్కొంది. వాటన్నింటినీ మార్చి 13 కల్లా ఈసీ అధికారిక వెబ్సైట్లో అందరికీ అందుబాటులో ఉంచాలని నిర్దేశించింది. ఇంకానగదుగా మార్చుకోని బాండ్లను సంబంధిత పార్టీలు తిరిగి ఎస్బీఐలో జమ చేయాలని, సదరు మొత్తాలను కొనుగోలుదారు ఖాతాకుబ్యాంకు జమ చేయాలని ఆదేశించింది. పార్టీలు బాండ్ల ద్వారా తమకందిన విరాళాల పూర్తి వివరాలను ఈసీకి సీల్డ్ కవర్లో సమర్పించాలని 2019 ఏప్రిల్ 12న ధర్మాసనం మధ్యంతర తీర్పు వెలువరించడం తెలిసిందే.

## అత్యధిక వాటా బీజేపీదే

- ఎన్నికల బాండ్ల పథకం ద్వారా 2018 మార్చి నుంచి 2024 జనవరి దాకా రూ.16,518.11 కోట్ల విలువైన 28,030 బాండ్లు జారీ అయ్యాయి. వీటిలో పార్టీలన్నింటికీ కలిపి రూ. 12,000 కోట్లకు పైగా విరాళాలందాయి. ఎన్నికల సంఘం, అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) గణాంకాల ప్రకారం ఇందులో ఏకంగా సగానికి పైగా, అంటే 55 శాతం బీజేపీ వాటాయే కావడం విశేషం. బాండ్ల ద్వారా ఆ పార్టీకి రూ. 6,566 కోట్లు సమకూరాయి. బీజేపీ మొత్తం ఆదాయంలో సగానికి పైగా బాండ్ల రూపేణా సమకూరినదే. బాండ్ల ద్వారా కాంగ్రెస్ పార్టీకి రూ.1,123 కోట్లు రాగా ఇతర పార్టీలన్నింటికీ కలిపి రూ.5,289 కోట్లు అందాయి.

## ఐదేళ్లలో 22,217 ఎలక్టోరల్ బాండ్లు

- **దేశంలో రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా సమకూరిన నిధుల వివరాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) సుప్రీంకోర్టుకు తెలియజేసింది. 2019 ఏప్రిల్ 1 నుంచి 2024 ఫిబ్రవరి 15 దాకా ఐదేళ్లలో 22,217 ఎలక్టోరల్ బాండ్లు జారీ చేశామని, వీటిని వ్యక్తులు/సంస్థలు కొనుగోలు చేసి, రాజకీయ పార్టీలకు విరాళం రూపంలో అందజేశారంది.**

## ప్రఖ్యాత న్యాయ కోవిదుడు ఫాలీ నారీమన్ మృతి

- ప్రఖ్యాత న్యాయ కోవిదుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు, న్యాయరంగంలో భీష్మ పితామహుడిగా గుర్తింపు పొందిన ఫాలీ శామ్ నారీమన్ (95) భారతీయ న్యాయ వ్యవస్థలోని కేశవానంద భారతి' లాంటి ఎన్నో కీలక కేసుల్లో పాలు పంచుకున్న ఆయన 2024, ఫిబ్రవరి 21న ఢిల్లీలో మృతి చెందారు. నారీమను కుమారుడు రోహింటన్ నారీమన్ (సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి), కుమార్తె అనహీత ఉన్నారు. నారీమన్ మృతిపట్ల ప్రధాని నరేంద్ర మోదీ, సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్. వి. రమణసహా పలువురు సంతాపం తెలిపారు. ఫాలీ ఎస్ నారీమన్ 1929 జనవరి 10న మయన్మార్లోని రంగూన్‌లో (ప్రస్తుతం యాంగూన్) జన్మించారు. ఆయనకు 12 ఏళ్ల వయసున్నప్పుడు మయన్మార్‌ను జపాన్ ఆక్రమించుకోవడంతో భారత్‌కు కుటుంబంతోసహా వలస వచ్చారు. సిమ్లాలోని బిషప్ కాటన్ స్కూల్లో పాఠశాల విద్యను అభ్యసించారు. ముంబయిలోని సెయింట్ జేవియర్స్ కళాశాలలో ఎకనామిక్స్ అండ్ హిస్టరీలో బీఏ పూర్తి చేశారు. 1950లో ప్రభుత్వ న్యాయ కళాశాల నుంచి లా పట్టా అందుకున్నారు. బాంబే హైకోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 1961లో అక్కడ సీనియర్ న్యాయవాదిగా గుర్తింపు పొందారు. 22 ఏళ్లపాటు ముంబయిలో ప్రాక్టీసు చేసిన తర్వాత 1972లో సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిగా నియమితులయ్యారు. అనంతరం న్యాయ వ్యవస్థలో 70 ఏళ్లను పూర్తి చేసుకున్నారు. న్యాయవాదిగా, రచయితగా, రాజ్యసభ సభ్యుడిగా దేశానికి ఆయన అందించిన సేవలకుగానూ భారత ప్రభుత్వం 1991లో పద్మ భూషణ్, 2007లో పద్మ విభూషణ్ పురస్కారాలను అందించి గౌరవించింది. 1972లో అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులైన ఆయన 1975 జూన్ 26న దేశంలో అత్యవసర పరిస్థితి విధించినందుకు నిరసనగా మరుసటి రోజే రాజీనామా చేశారు. నర్మదా ప్రాజెక్టు పునరావాసం కేసులో గుజరాత్ ప్రభుత్వం తరుపున వాదనలు వినిపించిన ఆయన అక్కడ క్రైస్తవులను వేధిస్తున్నారని తెలిసి ఆ కేసు నుంచి వైదొలిగారు. మనసుతో ఆలోచిస్తూనే హృదయంతో న్యాయం చేయాలన్నది ఆయన భావన. 1991 నుంచి 2010 వరకూ దాదాపు రెండు దశాబ్దాలపాటు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు నారీమన్ అధ్యక్షుడిగా పని చేశారు. 1999 నుంచి 2005 వరకూ రాజ్యసభ సభ్యుడిగా సేవలందించారు. 'బిఫోర్ ద మెమరీ ఫేడ్స్, ద స్టేట్ ఆఫ్ ద నేషన్, ఇండియాస్ లీగల్ సిస్టం: కెన్ ఇట్ బి సేవ్?, గాడ్ సేవ్ ద హానరబుల్ సుప్రీంకోర్టు' పుస్తకాలను నారీమన్ రచించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఎన్నో చిరస్మరణీయ తీర్పుల్లో న్యాయవాదిగా ఫాలీ ఎస్ నారీమన్ ప్రముఖ పాత్ర పోషించారు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా రాజ్యాంగ సవరణ చేసే అధికారం పార్లమెంటుకు లేదని 1967లో గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పులో భాగస్వామిగా ఉన్నారు. ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల నియామకానికి కొలీజియం వ్యవస్థకు ప్రాణం పోస్తూ 1993లో సుప్రీంకోర్టు 9 మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన 'సెకండ్ జడ్జెస్' తీర్పులోనూ ఆయన భూమిక కనిపిస్తుంది. 99వ రాజ్యాంగ సవరణ ద్వారా న్యాయమూర్తుల నియామకం కోసం నేషనల్ జ్యుడీషియల్ అపాయింట్మెంట్స్ కమిషన్ ఏర్పాటుకు వీలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని కొట్టేస్తూ సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పులోనూ ఆయన పాత్ర ఉంది. ఆర్టికల్ 30కింద మైనారిటీల హక్కులను ఖరారు చేస్తూ టీఎంఏ పాయ్ ఫౌండేషన్ కేసులో 11 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పులోనూ ఫాలీ నారిమన్ సుప్రీంకోర్టులో వాదనలు నిబిడీకృతమై ఉన్నాయి. ఆయన చివరగా సుప్రీంకోర్టులో అమరావతి రైతుల తరపున వాదనలను వినిపించారు. నారీమన్ అనేక ప్రతిష్టాత్మక కేసుల్లో తన వాదనలను వినిపించారు. భోపాల్ గ్యాస్ విపత్తు కేసులో యూనియన్ కార్బైడ్ కంపెనీకి అనుకూలంగా నారీమన్ వాదించారు. ఆ తర్వాత తన తప్పును అంగీకరించి నష్ట పరిహారం విషయంలో బాధితులకు, కంపెనీకి మధ్య ఒప్పందంను కుదర్చడంలో కీలకపాత్ర పోషించారు. ఇటీవల అధికరణం 370 రద్దుపై సుప్రీంకోర్టు ఇచ్చిన

## స్త్రీ ధనంపై భర్తకు నియంత్రణ ఉండదు: సుప్రీంకోర్టు

- భార్యకు చెందిన స్త్రీ ధనం (మహిళా ఆస్తి)పై భర్తకు ఎలాంటి నియంత్రణ ఉండదని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఒకవేళ కష్టకాలంలో వాడుకున్నప్పటికీ ఆ సొమ్మును తిరిగి భార్యకు ఇచ్చేయాల్సిన నైతిక బాధ్యత భర్తపై ఉందని తేల్చి చెప్పింది. ఈ మేరకు ఓ మహిళ నష్టపోయిన బంగారానికి బదులుగా ఆమెకు రూ.25 లక్షలు చెల్లించాలంటూ ఆమె భర్తను ఆదేశించింది. వివాహం సందర్భంగా తన పుట్టింటి వారు తనకు భారీగా బంగారు ఆభరణాలు ఇచ్చారని, పెళ్లి తరువాత తన తండ్రి తన భర్తకు రూ.2 లక్షల చెక్ ఇచ్చారని ఈ కేసులో ఓ మహిళ పేర్కొన్నారు. తొలిరాత్రి రోజున ఆ ఆభరణాలన్నింటినీ తన భర్త స్వాధీనం చేసుకున్నాడని చెప్పారు. భద్రపరుస్తానంటూ వాటిని తన తల్లికి అప్పగించాడని, ఆపై వారిద్దరూ తమకు అంతకు ముందే గల అప్పులు తీర్చడానికి వాటిని దుర్వినియోగం చేశారని ఆమె ఆరోపించారు. దీనిపై తనకు జరిగిన నష్టాన్ని పూడ్చుకునే హక్కు ఆమెకు ఉందంటూ 2011లో ఓ కుటుంబ న్యాయస్థానం తీర్పిచ్చింది. దీనిని కేరళ హైకోర్టు కొట్టేయడంతో బాధితురాలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం.. స్త్రీ ధనం భార్యాభర్తల ఉమ్మడి ఆస్తి కాదని స్పష్టం చేసింది. ఆ ఆస్తిపై భర్తకు ఎటువంటి హక్కు ఉండదని పేర్కొంది. ఆమె ఆభరణాల దుర్వినియోగానికి గాను ఆమెకు రూ.25 లక్షలు చెల్లించాలని తీర్పిచ్చింది.

## 'రెండు వేళ్ల' పరీక్షను ఆపేయాలి: సుప్రీంకోర్టు

♦ లైంగిక వేధింపులు, అత్యాచార బాధితులకు 'రెండు వేళ్ల' పరీక్ష జరిపింది. బాధితురాలికి దేవగఢ్ సదర్ ఆస్పత్రి మెడికల్ బోర్డు రెండు నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. అప్పటికే లైంగిక వేళ్ల పరీక్ష జరపడాన్ని ప్రస్తావిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి ఎట్టి దాడికి గురై విపరీతంగా కుంగిపోయిన వారిని పదేపదే బాధితులుగా మార్చి తీవ్రంగా కించపరచడమే" అని పేర్కొంది. "దీన్ని కొనసాగించడానికి పరిస్థితుల్లోనూ వీల్లేదు. ఎలాంటి శాస్త్రీయతాలేని ఈ పరీక్షను నిషేధించండి" అని కేంద్రానికి సూచించింది. రేప్, లైంగికవేధింపుల బాధితులు రెగ్యులర్‌గా సెక్స్‌లో పాల్గొనే అలవాటు ఉందా, లేదా అని తేల్చడానికి ఈ రెండు వేళ్ల పరీక్ష నిర్వహిస్తారు. అత్యాచారం, హత్య కేసులో నిందితుని హైకోర్టు విడుదల చేయడాన్ని సవాలు చేస్తూ జార్ఖండ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లిలతో కూడిన ధర్మాసనం 2022, అక్టోబర్ 31న విచారణ కేసుల్లో మహిళ సాక్ష్యం ఆమె లైంగిక చరిత్రపై ఆధారపడి ఉండదని కుండబద్దలు కొట్టింది. రేప్ జరిగిందా, లేదా తేల్చేందుకు బాధితురాలి లైంగిక చరిత్ర ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాతిపదిక కాబోదని పునరుద్ఘాటించింది. రెండు వేళ్ల పరీక్ష నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. దీన్ని నిషేధిస్తూ 2014లోనే కేంద్ర ఆరోగ్య శాఖ నిర్దేశకాలు జారీ చేసిందని గుర్తు చేసింది. నిందితున్ని విడుదల చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది. అతన్ని దోషిగా నిర్ధారిస్తూ ట్రయల్ కోర్టు విధించిన జీవిత ఖైదునే ఖరారు చేస్తూ తీర్పు వెలువరించింది.

## రాజ్యసభకు నామినేట్ అయిన "డాక్టర్ సుధామూర్తి"

♦ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు, రచయిత్రి డాక్టర్ సుధా నారాయణమూర్తి (73) రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2024, మార్చి 8న ఆమెను పార్లమెంట్ ఎగువ సభకు నామినేట్ చేశారు. ఈ నామినేషన్ ఆమె సామాజిక, విద్యా రంగాల్లో అందిస్తున్న సేవలకు గుర్తింపు 1909 కర్ణాటకలోని హావేరి జిల్లా శిగ్గావిలో సుధామూర్తి జన్మించారు. హుబ్లీలోని బీవీబీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ నుంచి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ లో బీఈ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ నుంచి కంప్యూటర్స్లో ఎంఈ చేశారు. టాటా ఇంజినీరింగ్ లోకోమోటివ్ కంపెనీ (టెల్కో)లో ఉద్యోగంలో చేరి, దేశంలోనే అతి పెద్దవాహన తయారీ కంపెనీలో మొదటి మహిళా ఇంజినీర్ గా గుర్తింపు పొందారు. 1970, ఫిబ్రవరి 10న నారాయణమూర్తితో వివాహం జరిగింది. 1981లో స్థాపించిన ఇన్ఫోసిస్ కంపెనీకి సహ వ్యవస్థాపకురాలు. ఈమె కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో పలు పుస్తకాలు రాశారు. ఈమెకు భారత ప్రభుత్వం నుంచి 2006లో పద్మశ్రీ, 2023లో పద్మభూషణ్ అవార్డులు లభించాయి. కర్ణాటక ప్రభుత్వం నుంచి చింతామణి అత్తిమబ్బే అవార్డు లభించింది.

# లథాక్‌లో సోనమ్ వాంగ్‌ఛుక్ నిరాహార దీక్ష

♦ ఇంజనీర్, విద్యాసంస్కరణవేత్త సోనమ్ వాంగచుక్ ఇటీవల చేసిన నిరవధిక నిరాహార దీక్షతో ఆయన పేరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వార్తల్లోకెక్కింది. 21 రోజుల అనంతరం 2024, మార్చి 26న ఆయన నిరాహార దీక్ష ముగిసినప్పటికీ, లథాక్‌కు రాష్ట్ర ప్రతిపత్తి నుంచి అలవిమీరిన అభివృద్ధితో అపాయంలో పడుతున్న ఆ ప్రాంత జీవావరణం దాకా అనేక అంశాలు చర్చలోకి రాగలిగాయి. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లేకున్నా, ప్రస్తుతానికైతే లద్దాఖ్ ప్రజలు తమ డిమాండ్లను పాలకుల ముందు మరోసారి ఉంచి, ఒత్తిడి తేగలిగారు. దాదాపు 3 లక్షల జనాభా గల లద్దాక్‌ల్లో మొత్తం 8 తెగల వాళ్ళుంటారు. 2019, ఆగస్ట్ 5 న మునుపటి జమ్మూ-కశ్మీర్ నుంచి విడదీసి, కేంద్రపాలిత ప్రాంతం చేశారు. భారత ఈశాన్య సరిహద్దు కొసన ఉండే ఈ ప్రాంత ప్రజలు లద్దాఖుకు పూర్తి రాష్ట్రప్రతిపత్తి ఇవ్వాలనీ రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్లో చేర్చాలనీ, స్థానికులకు ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రత్యేకంగా ఓ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ఏర్పాటుచేయాలనీ, తమ ప్రాంతానికి ఇద్దరు ఎంపీలు ఉండాలనీ డిమాండ్ చేస్తున్నారు. 2020 నుంచి వారు చేస్తున్న నిరసనలకు పరాకాష్ఠ తాజా ఉద్యమం. లద్దాక్ ప్రాంతపు ఉన్నత ప్రాతినిధ్య సంస్థ, అలాగే కార్గిల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న 'కార్గిల్ డెమోక్రాటిక్ అలయన్స్' (కేడీయే) మద్దతుతో నెలన్నర క్రితమే ఫిబ్రవరి మొదట్లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఒకప్పుడు నలుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జమ్మూ-కశ్మీర్ విధాన పరిషత్‌కు స్పీకర్, జమ్మూ-కశ్మీర్ విధాన పరిషత్‌కు స్పీకర్, ఎంపీ ఇంతమంది ప్రజా ప్రతినిధులు ఆ ప్రాంతానికి ఉండేవారు. అలాంటిది ప్రస్తుతం అక్కడంతా లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలోని ప్రభుత్వ అధికార గణపాలన లద్దాఖుకు మిగిలింది ఇప్పుడు పోర్ట్ ఫోలియో లేని ఒకే ఒక్క ఎంపీ. జిల్లాకు ఒకటి వంతున రెండు స్వతంత్ర పర్వత ప్రాంత అభివృద్ధి మండళ్ళు ఉన్నప్పటికీ, అధికారాల పంపిణీపై స్పష్టత లేదు. ఇక ఆర్టికల్ 370 రద్దు అనంతరం తీసుకున్న ప్రశ్నార్థమైన పాలనాపరమైన నిర్ణయాలు అనేకం. దానికి తోడు ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో జనం గగ్గోలు పెడుతున్నారు. భూ హక్కులలో మార్పులు, అలాగే స్థానిక ప్రయోజనాలకు విరుద్ధమైన పారిశ్రామిక విధాన రూపకల్పన లాంటివి ప్రజాగ్రహాన్ని పెంచాయి. లద్దాఖీ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌ఛుక్ దీక్షకు అంతటి స్పందన రావడానికి అదే కారణం. లద్దాఖ్ సాంఘిక, సాంస్కృతిక ప్రత్యేకతల్ని పరిరక్షించేలా ఆరో షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్ను పాలకులు గుర్తించాలి. లద్దాఖ్, కార్గిల్లు రెండూ ఒక కేంద్రపాలిత ప్రాంతంగా, ఒకే ఎంపీ ప్రాతినిధ్యానికి తగ్గిపోవడమూ చిక్కే ఈ రెండు విభిన్న ప్రాంతాలకు చెరొక పార్లమెంటరీ స్థానంపై ఆలోచించాలి. గత నాలుగేళ్ళుగా ప్రభుత్వ పాలనలోని పలు వైఫల్యాలను సహించి, భరించిన లద్దాఖ్ ప్రజలు గాంధేయ మార్గంలో శాంతియుతంగా తమ నిరసన తెలిపారు.

## ఆర్టికల్ 370 రద్దును సమర్థించిన సుప్రీంకోర్టు

♦ జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను ఉపసంహరిస్తూ 2019వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 370 ఆర్టికల్‌ను రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం దీనిపై సుదీర్ఘ విచారణ చేపట్టింది. దీనిపై వెలువరించిన తీర్పులో ఆర్టికల్ 370ని రద్దు చేయడం అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలో తీసుకున్న నిర్ణయం అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అలాగే పార్లమెంట్ నిర్ణయాన్ని కొట్టిపారేయలేం అని కూడా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల బెంచ్ తీర్పునిచ్చింది. కేంద్ర నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 యుద్ధ నేపథ్యంలో కుదుర్చుకున్న తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనని పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌కు సార్వభౌమాధికారం లేదని, భారత రాజ్యాంగమే ఫైనల్ అని స్పష్టం చేసింది. జమ్ము కశ్మీర్ రాజు నాడు దీనిపై ఒప్పందం చేసుకున్నారని సుప్రీంకోర్టు వివరించింది. ఆర్టికల్ 370 జమ్ముకశ్మీర్లో యుద్ధ వాతావరణాన్ని సృష్టించిందని, కేంద్రం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని సవాల్ చేయడం సరికాదని పేర్కొంది.

## గర్భస్థ శిశువుకూ జీవించే హక్కు: సుప్రీంకోర్టు

♦ తల్లి గర్భంలో ఉన్న శిశువుకూ జీవించే ప్రాథమిక హక్కు ఉంటుందని, ఏ చట్టమూ దానిని తోసిపుచ్చలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 27 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతించాలంటూ 20 ఏళ్ల అవివాహిత చేసిన విజ్ఞప్తిని తిరస్కరిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. గర్భం దాల్చి ఏడు నెలలు పూర్తి కావొస్తోంది. తల్లి కడుపులోని పిండానికీ జీవించే ప్రాథమిక హక్కు ఉంది. మెడికల్ బోర్డు ఇచ్చిన నివేదిక ప్రకారం గర్భస్థ శిశువుతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆ గర్భాన్ని కొనసాగించడం వల్ల మహిళకు ఎటువంటి ప్రమాదం లేదు. గర్భ విచ్ఛిత్తికి నైతికంగా, చట్టపరంగా అనుమతి లేదు. చట్టానికి విరుద్ధంగా ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేం అని జస్టిస్ బి. ఆర్. గవాయి, జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం తెలిపింది.

## గిరిజన వ్యవహారాల సవరణ బిల్లు. 2024కు రాజ్యసభ ఆమోదం

- గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమర్పించిన రాజ్యాంగం (ఎస్టీలు) ఆర్డర్ సవరణ బిల్లు–2024 మరియు రాజ్యాంగం (ఎస్సీలు మరియు ఎస్టీలు) ఆర్డర్ సవరణ బిల్లు–2024ను రాజ్యసభ ఆమోదించింది. ఇది ఒడిశాలోని STల జాబితాకు అనేక కొత్త కమ్యూనిటీలను చేర్చడానికి, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిషా రెండింటిలోని ST జాబితాలలో ఇప్పటికే ఉన్న తెగల పర్యాయ పదాలు మరియు శబ్ద వైవిధ్యాలను చేర్చడానికి మార్గం సుగమం చేసింది. చేర్పులలో ముఖ్యంగా ఏడు ప్రత్యేకించి హాని కలిగించే గిరిజన సమూహాలు (PVTGIT) (ఎస్టీల ఉపసమితి) ఉన్నాయి. అవి ఒడిశాలో 4 మరియు ఆంధ్రప్రదేశ్లో 3 ఉన్నాయి. ఈ PVTG ల యొక్క స్వతంత్ర పేర్లు ప్రత్యేకంగా పర్యాయపదాలుగా లేదా ఇప్పటికే ఈ రాష్ట్రాల ST జాబితాలో ఉన్న కమ్యూనిటీల ఉప–తెగలుగా మార్చబడ్డాయి. ఒడిషాలో PVTG కమ్యూనిటీలు జోడించబడ్డాయి. అవి “పౌరి భుయాన్ మరియు పొడిభుయాన్” భుయాన్ తెగకు పర్యాయపదాలు. భుంజియా తెగకు పర్యాయపదంగా చుక్తియా భుంజియా, బొండో పోరాజా తెగ యొక్క ఉప–తెగగా బోండో మరియు ది మన్కిడియా అనేది మన్కిరియా తెగకు పర్యాయపదంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ PVTG సంఘాలు పోర్జా తెగకు పర్యాయపదాలుగా బొండో పోర్జా మరియు ఖోండ్ పోర్జా మరియు సవరస్ తెగకు పర్యాయపదంగా కొండ సవరాలను చేర్చారు. ఈ సమూహాలు PVTGలకు చెందినవి మరియు 75 సంవత్సరాల స్వాతంత్ర్య తర్వాత షెడ్యూల్ చేయబడిన జాబితాలో చేర్చబడ్డాయి.

### ఏపీలో ఎస్టీ జాబితాలోకి మరిన్ని కులాలు

- ఆంధ్రప్రదేశ్లో కొన్ని కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి వీలు కల్పిస్తూ 2024, ఫిబ్రవరి 6,8వ తేదీల్లో రాజ్యసభ, లోక్‌సభలు పాస్ చేసిన రాజ్యాంగ (ఎస్టి) ఉత్తర్వుల (సవరణ) బిల్లు రాష్ట్రపతి ఆమోదముద్రతో చట్టరూపం సంతరించుకొంది. ఈమేరకు కేంద్ర న్యాయశాఖ 2024, ఫిబ్రవరి 16న నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ చట్టాన్ని అనుసరించి ఇప్పుడు రాజ్యాంగ (ఎస్టి) ఉత్తర్వులు 1950 ఎంట్రీ నెం. 25 కింద కొత్తగా పొర, బోండో పొ, ఖోండ్ పొర, పరంగిపొర కులాల పేర్లను చేర్చారు. అలాగే ఎంట్రీ నెం. 28లో సవరాస్, కాపు సవరాస్, మలియా సవరాస్, కొండ సవరాస్, ఖుట్టో సవరాస్ కులాలను చేర్చారు. ఈ కులాలను ఆంధ్రప్రదేశ్లో ఎస్టీ హోదా దక్కుతుంది.

Raghuram Sir

## జమ్మూ మరియు కాశ్మీర్ స్థానిక సంస్థల చట్టాల (సవరణ) బిల్లు-2024

♦ జమ్మూ కాశ్మీర్‌లోని స్థానిక సంస్థల్లో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)లకు రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. ప్రతిపాదిత చట్టం ప్రస్తుత - చట్టాలను సవరించి రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా తీసుకురావాలని కోరింది. OBCలకు రిజర్వ్ చేయాల్సిన సీట్ల సంఖ్య కమిషన్ ద్వారా నిర్ణయించబడుతుంది. ఇది చట్టం ఆమోదించబడిన తర్వాత ఏర్పాటు. చేయబడుతుంది.

♦ **నేపథ్యం**

♦ ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లోని పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు లేవు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 75 సంవత్సరాలలో మొదటిసారిగా ఈ స్థానిక సంస్థల్లో OBCలకు ప్రాతినిధ్యం కల్పించేలా ప్రతిపాదిత చట్టం దీన్ని మార్చాలని కోరింది.

♦ **శాసనం యొక్క ఉద్దేశ్యం**

♦ జమ్మూ మరియు కాశ్మీర్ స్థానిక సంస్థల చట్టాల (సవరణ) బిల్లు - 2024 రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూడాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది J&K పంచాయతీరాజ్ చట్టం - 1989, J&K మునిసిపల్ చట్టం-2000 మరియు J&K మునిసిపల్ కార్పొరేషన్ చట్టం-2000లను సవరించడానికి వీలుకల్పిస్తుంది. ఈ సవరణలు పంచాయతీలు మరియు మునిసిపాలిటీలకు సంబంధించిన రాజ్యాంగంలోని పార్ట్ IX మరియు పార్ట్ IXAకి అనుగుణంగా ఉంటాయి.

♦ **రాజ్యాంగ నిబంధనలు**

♦ రాజ్యాంగంలోని 243 మరియు 2431 అధికరణలు వెనుకబడిన తరగతులకు పంచాయితీలు మరియు మునిసిపాలిటీలలో స్థానాలను రిజర్వ్ చేయడానికి రాష్ట్ర శాసనసభలకు అధికారం కల్పిస్తాయి. అయితే జమ్మూ కాశ్మీర్‌లో ప్రస్తుత చట్టాలు అలాంటి రిజర్వేషన్లను అందించడం లేదు. ప్రతిపాదిత చట్టం ఈ వ్యత్యాసాన్ని సరిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుంది.

♦ **రాష్ట్ర ఎన్నికల సంఘం పాత్ర**

♦ రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 243K మరియు 243ZA ప్రకారం ఎన్నికల జాబితాల తయారీ మరియు పంచాయతీలు, మున్సిపాలిటీలకు ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం (SEC) పరిధిలోకి వస్తుంది. J&K పంచాయితీ రాజ్ చట్టం - 1989లో ఇదే విధమైన నిబంధన ఉంది. అయితే, J&K లోని మునిసిపల్ చట్టాలు ఈ బాధ్యతలను ప్రధాన ఎన్నికల అధికారికి అప్పగించాయి. ఇది రాజ్యాంగ నిబంధనలతో వ్యత్యాసానికి దారి తీస్తుంది.



Raghuram Sir

♦ **రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తొలగింపు**

♦ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ను హైకోర్టు న్యాయమూర్తి తరహాలో మాత్రమే పదవి నుంచి తొలగించవచ్చని రాజ్యాంగం పేర్కొంది. SEC యొక్క సేవా షరతులు వారి నియామకం తర్వాత వారి ప్రతికూలతకు భిన్నంగా ఉండకూడదు. ఏది ఏమైనప్పటికీ, జమ్మూ మరియు కాశ్మీర్ పంచాయతీ రాజ్ చట్టం-1989 ప్రకారం సిట్టింగ్ లేదా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తిచే నిర్వహించబడిన విచారణ తర్వాత, నిరూపితమైన దుష్ప్రవర్తన లేదా అసమర్థత కారణంగా లెఫ్టినెంట్ గవర్నర్ SECని తొలగించడానికి అనుమతిస్తుంది. ప్రతిపాదిత సవరణ రాజ్యాంగ మార్గదర్శకంతో ఈ నిబంధనను సమలేఖనం చేయడానికి ప్రయత్నిస్తుంది.

## పబ్లిక్ పరీక్షల కోసం కొత్త యాంటీ-చీటింగ్ చట్టం

♦ 2024, ఫిబ్రవరి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బిల్లు-2024కి ఆమోదం ముద్ర వేశారు. పబ్లిక్ పరీక్షలు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మరియు కేంద్ర ప్రభుత్వ విభాగాలు నిర్వహించే పరీక్షలను సూచిస్తాయి. అన్యాయమైన అంటే అనధికారిక యాక్సెస్ లేదా ప్రశ్నపత్రం లేదా జవాబు కీ లీకేజీ, పబ్లిక్ పరీక్ష సమయంలో అభ్యర్థికి సహాయం చేయడం, కంప్యూటర్ నెట్వర్క్లను ట్యాంపరింగ్ చేయడం, నకిలీ పరీక్షను నిర్వహించడం, నకిలీ అడ్మిట్ కార్డు మరియు ఆఫర్ లెటర్లను జారీ చేయడం.

♦ **మోసం చేసినందుకు శిక్ష:** The anti-cheating law carries punishment of prison terms from three to ten years for a range of offences. It also includes provisions for the attachment of property.““The law mandates punishment of a minimum of three to five years of imprisonment to curb cheating and 5-10 years of imprisonment and a minimum fine of Rs 1 crore for those involved in organised crimes of cheating. కొత్త చట్టం ప్రకారం నిర్ణీత పరీక్షా సంస్థలు నిర్వహించే పబ్లిక్ పరీక్షల్లో కాపీ కొట్టేందుకు ప్రయత్నించిన విద్యార్థులకు రూ.10,000 నుంచి రూ. 5 లక్షల వరకు జరిమానాతోపాటు ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించబడుతుంది.

♦ **ఎలాంటి పరీక్షలు తీసుకోకుండా నిషేధించండి:** పరీక్షల సమయంలో అన్యాయమైన పద్ధతులను ఉపయోగించిన దోషులు నైతిక దుష్ప్రవర్తన యొక్క తీవ్రతను బట్టి ఆరు నెలల నుండి జీవితకాలం వరకు ఏదైనా జాతీయ లేదా రాష్ట్ర స్థాయి పరీక్షలకు హాజరు కాకుండా నిషేధాన్ని ఎదుర్కొంటారు. ఇందులో ప్రొఫెషనల్ కోర్సు ప్రవేశ పరీక్షలు కూడా ఉన్నాయి.

♦ **పరీక్ష అధికారులు & కోచ్లకు వర్తింపు:** విద్యార్థులతో పాటు, చీఫ్ ఇన్విజిలేటర్లు, స్వతంత్ర ప్రతినిధులు, పేపర్ సెట్టర్లు మరియు సొల్యూషన్ ప్రొవైడర్లు కూడా ప్రశ్న పత్రాల లీక్లు, ఆన్సర్ కీలు లేదా ఇతర చట్టవిరుద్ధమైన కుట్రల ద్వారా మోసానికి పాల్పడినందుకు రెండేళ్ల వరకు జైలు శిక్ష మరియు జరిమానాలను ఎదుర్కొంటారు.

♦ **అధీకృత పరీక్ష నిర్వహించే సంస్థలు:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మరియు వివిధ ఇతర టెస్టింగ్ బాడీలు నిర్వహించే రాష్ట్ర మరియు జాతీయ స్థాయి అర్హత పరీక్షలు ఫిజికల్ మోడ్లో నిర్వహించే అన్ని పరీక్షలు కఠినమైన చట్టాల పరిధిలోకి వస్తాయి.

# లోక్‌పాల్ ఛైర్‌పర్సన్‌గా జస్టిస్ ఖాన్విల్కర్

♦ అవినీతి నిరోధక అంబుడ్స్మన్- లోక్‌పాల్‌కు ఛైర్‌పర్సన్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ మాణిక్‌రావ్ ఖాన్విల్కర్ 2024లో ఫిబ్రవరి 27న నియమితులయ్యారు. జుడిషియల్ సభ్యులుగా హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లింగప్ప నారాయణస్వామి, అలహాబాద్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజయాదవ్, ప్రస్తుతం లా కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న కర్ణాటక హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రితురాజ్ అవస్థి నియమితులయ్యారు. నాన్ జుడిషియల్ సభ్యులుగా కేంద్ర ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ సుశీల్ చంద్ర, పంకజ్‌కుమార్, మాజీ ఐఏఎస్ అధికారి అజయ్ టిర్కీ నియమితులయ్యారు. లోక్‌పాల్ తొలి ఛైర్‌పర్సన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ 2019 మార్చి 23 నుంచి 2022 మే 27వరకు ఉన్నారు. జస్టిస్ ఖాన్విల్కర్ 1957 జులై 30న మహారాష్ట్రలోని పుణెలో జన్మించారు. 1984లో సుప్రీంకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. కేంద్ర ఎన్నికల సంఘం స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు. తర్వాత బొంబాయి హైకోర్టు న్యాయమూర్తిగా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్ హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించి.. 2016, మే 13న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2022, జులై 29న పదవీ విరమణ చేశారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో తప్పనిసరిగా నేర చరిత్రను వెల్లడించాలని తీర్పు వెలువరించిన ధర్మాసనంలో ఆయనొకరు. గుజరాత్ అల్లర్ల కేసులో ఆనాటి సీఎం, ప్రస్తుత పీఎం నరేంద్రమోదీ ప్రమేయం గురించి విచారించకుండానే కేసు మూసివేత నివేదికను సిట్ ఇవ్వడాన్ని సవాల్చేస్తూ దాఖలైన కేసును కొట్టివేసిన ధర్మాసనంలో ఒక సభ్యుడిగా ఆయన ఉన్నారు. హెమోసెక్సువల్ సంబంధాలు ప్రైవేటుగా ఉండటం చట్టబద్ధమేనని తీర్పు ఇచ్చిన ధర్మాసనంలోనూ ఆయన ఉన్నారు.

# NSTEP: క్రిమినల్ కేసుల్లో ఇకపై ఈ-సమన్లు 2024 నవంబరు

♦ నేర న్యాయవ్యవస్థలో (క్రిమినల్ కేసుల్లో) ఈ-సమన్లు అందజేయడానికి వీలుగా ఎన్ఎప్ (నేషనల్ సర్వీసెస్ అండ్ ట్రాకింగ్ ఆఫ్ ఎలక్ట్రానిక్ (ప్రాసెస్) పోర్టల్ను జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ బి. ఆర్. గవాయ్ ప్రారంభించారు.

**NSTEP పోర్టల్ను ప్రారంభించిన సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయ్**

**పారదర్శకత, సత్వర న్యాయానికి సాంకేతికత అవసరమని వ్యాఖ్య**

ఎన్ స్టాప్ పోర్టల్ను ప్రారంభిస్తున్న జస్టిస్ బి. ఆర్. గవాయ్. వేదికపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, డీజీపీ జితేందర్

♦ నేర న్యాయవ్యవస్థలో (క్రిమినల్ కేసుల్లో) ఈ-సమన్లు అందజేయడానికి వీలుగా ఎన్ఎప్ (నేషనల్ సర్వీసెస్ అండ్ ట్రాకింగ్ ఆఫ్ ఎలక్ట్రానిక్ (ప్రాసెస్) పోర్టల్ను జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ బి. ఆర్. గవాయ్ ప్రారంభించారు. హైదరాబాద్ జ్యుడిషియల్ అకాడమీలో 2024 నవంబరు జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. న్యాయసేవలను సమర్థంగా, పారదర్శకంగా అందించడంలో ఎన్ ఎప్ కీలకమైన ముందడుగని పేర్కొన్నారు. “మనందరి లక్ష్యం సత్వర న్యాయం అందించడమే. ఇందుకు సాంకేతికత అవసరం. ముఖ్యంగా క్రిమినల్ కేసుల విచారణలో అసాధారణ జాప్యం వల్ల నిందితులు జైళ్లలోనే మగ్గుతున్నారు. దీంతో రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలుగుతోంది. 2024 నవంబరు ఆవిష్కరించిన ‘ఎన్ఎప్’ సమన్ల జారీలో జాప్యాన్ని నివారిస్తుంది. దీని ద్వారా సమన్ల జారీ ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు. అంతర్ జిల్లాల్లో సమన్లు అందజేయడంలో తలెత్తే సమస్యలూ పరిష్కారమవుతాయి. జిల్లా న్యాయవ్యవస్థను పటిష్ఠపరచడం ద్వారా దేశం నలుమూలలా న్యాయం అందుతుంది” అని వ్యాఖ్యానించారు.

♦ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే మాట్లాడుతూ.. సివిల్ కేసుల్లో ఈ సమన్లు అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. క్రిమినల్ కేసుల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్ తరువాత తెలంగాణలోనే ఈ-సమన్లు అందించనున్నట్లు తెలిపారు. సాంకేతికీకరణతో సత్వర న్యాయం అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర డీజీపీ జితేందర్, అడ్వొకేట్ జనరల్ ఎ. సుదర్శన్‌రెడ్డి, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ. నరసింహారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్, న్యాయశాఖ కార్యదర్శి, రిజిస్ట్రార్ జనరల్, రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమిషనర్లుగా జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సంధూ

♦ నూతన ఎలక్షన్ కమిషనర్లుగా 'సుఖ్‌బీర్ సంధూ, జ్ఞానేశ్ కుమార్'లను 2024, మార్చి 14న కేంద్రం నియమించింది. ఎలక్షన్ కమిషనర్లుగా ఎంపికైన 'సుఖ్‌బీర్, జ్ఞానేశ్‌లు 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు. సుఖ్ బీర్ ' ఉత్తరాఖండ్ క్యాడర్ అధికారి కాగా, జ్ఞానేశ్ కేరళ క్యాడర్ అధికారి. అఖిల భారత సర్వీస్‌లోకి రాకముందు సుఖ్‌బీర్ అమృత్‌సర్‌లో ఎంబీబీఎస్ చదివారు. జ్ఞానేశ్ గతంలో కేంద్రంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా చేశారు. అమిత్ షా మంత్రిగా ఉన్న సహకార శాఖలోనూ కార్యదర్శిగా ఉన్నారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదాను కల్పించిన ఆర్టికల్ 370ని రద్దుచేయడంలో జ్ఞానేశ్ హోం శాఖలో పనిచేస్తూ కీలకపాత్ర పోషించారు. ఐఐటీ (కాన్పూర్) పట్టభద్రుడైన జ్ఞానేశ్ 2014లో ఢిల్లీలో కేరళ రెసిడెంట్ కమిషనర్‌గా ఉన్నారు.

## ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా

♦ ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వెంటనే ఆమోద ముద్ర వేశారు. గోయెల్ రాజీనామాతో ఎన్నికల సంఘంలో ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. సీనియారిటీపరంగా రెండోస్థానంలో ఉన్న కమిషనర్ అనూప్‌చంద్ర పాండే ఫిబ్రవరి 14న పదవీ విరమణ చేసిన తర్వాత రాజీవ్ కుమార్, అరుణ్ గోయెల్ మిగిలారు. ఇప్పుడు గోయెల్ రాజీనామాతో ఒక్కరే మిగిలారు.

## కేంద్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్‌గా హీరాలాల్ సమారియా

♦ కేంద్ర సమాచార కమిషన్ (సెంట్రల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషన్) ప్రధాన కమిషనర్‌గా హీరాలాల్సమారియా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపదీ ముర్ము సమక్షంలో హీరాలాల్ ప్రమాణ స్వీకారం చేశారు. వైకే సిన్హా పదవీ కాలం 2023, అక్టోబర్ 3న ముగిసింది. రాజస్తాన్‌కు చెందిన హీరాలాల్ సమారియాను సీఐసీ చీఫ్ కమిషనర్‌గా రెండేళ్ల కాలానికి గాను కేంద్రం నియమించింది. ఈ పదవిని దళిత వర్గానికి చెందిన అధికారి చేపట్టడం ఇదే మొదటిసారి. 1985వ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి హీరాలాల్ సమారియా గతంలో కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ఉన్నారు.

## లా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా జస్టిస్ రీతురాజ్ అవస్థి

♦ కర్ణాటక హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రీతురాజ్ అవస్థిని 22వ లా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. జస్టిస్ కేటీ శంకరన్, ప్రొఫెసర్ ఆనంద్ పలివాల్, ప్రొఫెసర్ డీసీ వర్మ ప్రొఫెసర్ రాకా ఆర్య, ఎం.కరుణానిధిలు లా కమిషన్ సభ్యులుగా నియమితులైనారు.

## నరేంద్ర మోదీకి భూటాన్ 'ఆర్డర్ ఆఫ్ డ్రుక్ గ్యాలో' అవార్డు

♦ భూటాన్‌లో ప్రధాని నరేంద్ర మోదీకి అపూర్వ స్వాగతం లభించింది. రెండు రోజుల భూటాన్ పర్యటనకు 2024, మార్చి 22వ తేదీ భూటాన్ రాజధాని థింపూ చేరుకున్న మోదీకి ప్రధాని త్సెరింగ్ టొబ్గే స్వాగతం పలికారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నంగ్యేల్ వాంగ్‌చుక్, ప్రధాని త్సెరింగ్‌లతో మోదీ సమావేశమయ్యారు. రాజు, మోదీకి భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ డ్రుక్ గ్యాలో'ను ప్రదానం చేశారు. ఈ అవార్డును అందుకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు.

## సంసద్ రత్న అవార్డులు 2024

పార్లమెంటులో అత్యుత్తమ ప్రతిభచూపిన వారికిచ్చే సంసద్‌రత్న అవార్డులను 2024కిగాను ఐదుగురికి ప్రకటించారు. భాజపాకు చెందిన సుకాంత మజుందార్, సుధీర్ గుప్తా, శివసేనకు చెందిన శ్రీకాంత్ ఏక్‌నాథ్ శిందే, కాంగ్రెస్‌కు చెందిన కుల్దీప్ రాయ్ శర్మ, ఎన్సీపీకి చెందిన అమోల్ రాంసింగ్ కొల్హే ఈ అవార్డులకు ఎంపికయ్యారు. 2024, ఫిబ్రవరి 17వ తేదీన ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులను వారికి అందజేస్తారు. పార్లమెంటులో బాగా పని చేసిన పార్లమెంటేరియన్‌లకు ఏటా ఈ అవార్డులను ఇస్తారు. ఐదేళ్లకు ఒకసారి మహా సంసద్ రత్న అవార్డును ఇస్తారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సహకారంతో చెన్నైకి చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ ఈ అవార్డులను 2010లో ప్రారంభించింది.

## మోదీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

♦ భారత ప్రధాని మోదీని తమ దేశ అత్యున్నత పురస్కారంతో ఫ్రాన్స్ సత్కరించింది. ఆ దేశ అత్యున్నత పౌర, మిలిటరీ పురస్కారం గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లీజియన్ ఆఫ్ ఆనర్‌ను ప్రధాని మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రదానం చేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయుడు మోదీయే.

అత్యధిక కాలం ముఖ్యమంత్రి 22 జులై 2023 నాటికి మొదటిస్థానం రికార్డు మాత్రం సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్
చామ్లింగ్ పైననే ఉంది. ఛామ్లింగ్ 24 ఏళ్ల 5 నెలల 17 రోజులపాటు CM పదవిలో కొనసాగారు.

**పదవీ విరమణానంతరం గవర్నర్స్ గా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు**

| . పేరు | రిటైర్‌మెంట్ సంవత్సరం | అప్పాయింట్‌మెంట్ అయిన రాష్ట్రం | అప్పాయింట్‌మెంట్ సంవత్సరం |
|---|---|---|---|
| 1. S. ఫజుల్ అలి | 18 సెప్టెంబర్ 1951 | ఒరిస్సా<br>అస్సాం | 7 జూన్ 1952<br>1956-1959 |
| 2. ఫాతిమాబీవి | 29 ఏప్రిల్ 1992 | తమిళనాడు | 1997-2001 |
| 3. P. సదాశివం | 26 ఏప్రిల్ 2014 | కేరళ | 5. సెప్టెంబర్ 2014 |
| 4. S. అబ్దుల్ నజీర్ | 4 జనవరి 2023 | ఆంధ్రప్రదేశ్ | 12 ఫిబ్రవరి 2023 |

**పదవీ విరమణానంతరం రాజ్యసభ సభ్యులుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు**

| పేరు | రిటైర్‌మెంట్ సంవత్సరం | అప్పాయింట్‌మెంట్ సంవత్సరం |
|---|---|---|
| 1. బహరుల్ ఇస్లాం<br>1989 | 12 జనవరి 1983న | 15 జూన్ 1983-14 జూన్ |
| 2. రంగనాథ్ మిశ్ర (CJI) | 24 నవంబర్ 1991 | 1998-2004 |
| 3. రంజన్ గొగోయ్ (CJI) | 17 నవంబర్ 2019 | 17 మార్చి 2020 |

1970లో CJI గా పదవీ విరమణ చేసిన జస్టిస్ M. హిదయతుల్లా, 1979లో భారత ఉపరాష్ట్రపతిగా నియమితులయ్యారు. తద్వారా రాజ్యసభ ఛైర్మన్ గా పనిచేశారు.

జస్టిస్ K.S. హెగ్డే 1973లో అత్యున్నత న్యాయస్థానానికి రాజీనామా చేసి, లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1977 నుంచి 1980 వరకు లోక్‌సభ స్పీకర్‌గా కూడా పనిచేశారు.

1958లో పదవీ విరమణ చేసిన బాంబే హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి M.C. చాగ్లాను USలో భారత రాయబారిగా మరియు UKలో హైకమిషనర్‌గా నియమించారు. ఆ తర్వాత విద్యాశాఖ మంత్రిగా విదేశాంగ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

Raghuram Sir

## డిప్యూటి CMల నియామకం రాజ్యాంగ విరుద్ధం కాదు – సుప్రీంకోర్టు

డిప్యూటి CM పదవి రాజ్యాంగంలోని నిబంధనలకు విరుద్ధమంటూ పబ్లిక్ పొలిటికల్ పార్టీ వేసిన పిటిషన్‌కు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ D.Y. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరిస్తూ... ఉపముఖ్యమంత్రి పదవి రాజ్యాంగ విరుద్ధమేమి కాదని స్పష్టం చేసింది. పార్టీ లేదా సంకీర్ణ ప్రభుత్వంలోని సీనియర్ నేతలకు ప్రాధాన్యం ఇవ్వడానికి చాలా రాష్ట్రాలు ఉపముఖ్యమంత్రిని నియమించే పద్ధతిని అవలంబిస్తున్నాయి. ఇది ఒక హోదా, పేరుకు మాత్రమే ఉపముఖ్యమంత్రి కేబినెట్ మంత్రి హోదాలోనే బాధ్యతలు నిర్వహిస్తారు. వేతనాలు కూడా అదనంగా ఉండవు. ఉపముఖ్యమంత్రి రాష్ట్రానికి మొట్టమొదటి అత్యంత ముఖ్యమైన మంత్రిగా ఉంటారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదు CJI అని ధర్మాసనం 13 ఫిబ్రవరి 2024న స్పష్టం చేసింది.

## సభ్యుల సస్పెన్షన్ కాలవ్యవధి ఆ సెషన్ కాలపరిమితిని మించి ఉండరాదు – సుప్రీంకోర్టు

మహారాష్ట్ర అసెంబ్లీ ప్రిసైడింగ్ అధికారితో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ 5 జులై 2021న 12 మంది BJP MLA లను సభ నుంచి సంవత్సరంపాటు స్పీకర్ సస్పెండ్ చేశారు. దీనిపై BJP సభ్యులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై 28 జనవరి 2022న సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. శాసనసభ్యులు ఏడాదిపాటు సస్పెన్షన్ బహిష్కరణ, సభ్యత్వ రద్దు, రాజీనామా కన్నా దారుణమైన చర్యగా ధర్మాసనం పేర్కొంది. 12 మంది MLAలను ఏడాదిపాటు సస్పెండ్ చేస్తూ... మహారాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం చట్టరీత్యా చెల్లదని ప్రకటిస్తున్నాం. 2021 జులైలో వర్షాకాల సమావేశాల్లో చేసిన ఆ తీర్మానంలో పేర్కొన్న సస్పెన్షన్ కాలవ్యవధి ఆ సెషన్ కాలపరిమితిని మించి ఉండడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధం, నిర్హేతుకం అని తీర్పులో పేర్కొంది.

## కేసుల భారాన్ని తగ్గించడానికి నాలుగైదు సుప్రీం ప్రాంతీయ ధర్మాసనాలుండాలి – పార్లమెంటు స్థాయిసంఘం

సుశీల్ కుమార్ మోది నేతృత్వంలోని సిబ్బంది, ప్రజాఫిర్యాదులు, న్యాయ వ్యవహారాల స్థాయీసంఘం 7 ఆగస్టు 2023న పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో ఈ సిఫార్సు చేసింది. “అందరికి న్యాయం అందాలన్నది రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు”. దానిని నెరవేర్చడానికి సుప్రీంకోర్టు ప్రాంతీయ ధర్మాసనాలు ఉండాలని కమిటి పేర్కొంది.

**ఆర్టికల్ 142(1) కింద వివాహ రద్దు విచక్షణాధికారం మాకుంది - సుప్రీంకోర్టు**

చక్కదిద్దలేనంతగా విఫలమైన వివాహాలను రద్దు చేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142(1) కింద తమకు విశేషాధికారం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తన ఎదుట పెండింగ్లో ఉన్న ఏ అంశంపైనైనా "సంపూర్ణ న్యాయం" చేసే విధంగా డిక్రీలు, ఆదేశాలు జారీచేసే అధికారాన్ని సుప్రీంకోర్టుకు ఆర్టికల్ 142 కల్పించింది. తిరిగి కలవలేని విధంగా దంపతుల మధ్య సంబంధాలు విచ్ఛిన్నమైనప్పుడు వారి పెళ్లిని రద్దుచేయడం సుప్రీంకోర్టుకు సాధ్యమేనని ఇది ప్రాథమిక సూత్రాలకు ఏమాత్రం వ్యతిరేకం కాదు అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆరునెలల తప్పనిసరి వెయిటింగ్ పీరియడ్ను షరతులకు లోబడి తొలగించే అధికారం తమకు ఉందని శిల్పా శైలేశ్, వరుణ్ శ్రీనివాసన్ కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 1 మే 2023న తీర్పును వెలువరించింది. అయితే దంపతుల్లో ఒకరు విడాకులు వ్యతిరేకించినపుడు మాత్రం విడాకుల మంజూరుకు ఆర్టికల్ 142 అధికారాలను ఉపయోగించు కోలేమని ధర్మాసనం పేర్కొంది. వివాహబంధం పునరుద్ధరించలేనంతగా విచ్ఛిన్నమైందనే కారణంతో విడాకుల కోసం ఎవరైనా నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించలేరని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 లేదా 226 కింద వివాహబంధం పునరుద్ధరించలేనంతగా విచ్ఛిన్నమైందనే కారణంతో విడాకుల కోసం నేరుగా హైకోర్టును ఆశ్రయించలేరని పూనం వర్సెస్ V. సుమిత్ కేసు (2010) లో ఇచ్చిన తీర్పును కోర్టు సమర్థించింది.

NOTE: విడాకుల కోసం మొదటిసారి కోర్టుకు వచ్చిన దంపతులు ఆరునెలల నుంచి 18 నెలల్లోగా దాని ఉపసంహరించుకోకుండా రెండోసారి కూడా వస్తే విడాకులు మంజూరు చేయవచ్చని హిందూ వివాహ చట్టంలోని 13(b) సెక్షన్ చెబుతోంది.

**కో-ఆపరేటివ్ సొసైటీలు పబ్లిక్ అథారిటీలు కావు .**
**సమాచార హక్కు చట్టానికి కట్టుబడి ఉండవు - మద్రాస్ హైకోర్టు**

తమిళనాడు కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ కింద రిజిస్టర్ చేయబడిన సహకార సంఘాలు సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 2(H) ప్రకారం "పబ్లిక్ అథారిటీ" నిర్వచనం పరిధిలోకి రావని మద్రాస్ హైకోర్టు 10 జూన్ 2024న తీర్పు చెప్పింది. RTI చట్టం కింద ఒక వ్యక్తి కోరిన మొత్తం సమాచారాన్ని అందించాలని "మధనం" ప్రాథమిక వ్యవసాయ సహకార క్రెడిట్ సొసైటిని ఆదేశిస్తూ జారీచేసిన ఉత్తర్వులను ధర్మాసనం కొట్టివేసింది.

## రాజీవ్ గౌ నేతృత్వంలో SC వర్గీకరణపై కమిటి

- SC కులాల వర్గీకరణ అంశంపై అధ్యయనం చేసేందుకు కేంద్రప్రభుత్వం ఐదుగురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీని 19 జనవరి 2024న ఏర్పాటు చేసింది. కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా నేతృత్వంలోని ఈ కమిటీలో 1. కేంద్ర హోంశాఖ, 2. న్యాయశాఖ, 3. గిరిజన శాఖ, 4. సామాజిక న్యాయశాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. 23 జనవరి 2024న ఈ కమిటి మొదటి సమావేశం జరిగింది. SC లలో మాదిగ తదితర సామాజిక వర్గాల ప్రయోజనాలను పరిరక్షించటానికి తీసుకోవాల్సిన చర్యలను అధ్యయనం చేసేందుకు కేంద్రప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. SC లలో సాపేక్షికంగా ముందంజలో ఉన్న వర్గాల కారణంగా నష్టపోతున్న అత్యంత వెనుకబడిన SC వర్గాలకు రిజర్వేషన్ ప్రయోజనాల్లో న్యాయపరమైన వాటా లభించేలా ఈ కమిటి చూస్తుంది.

- **ముస్లిం, క్రైస్తవంలోకి మారిన SC కులాలకు రిజర్వేషన్లు వర్తించవు మతం మారిన దళితులకు షెడ్యూల్డ్ కులాల హోదాను పరిశీలించడానికి జస్టిస్ బాలకృష్ణన్ కమిటి**

- ఇతర మతాలలోకి మారిన, చారిత్రకంగా షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులకు షెడ్యూల్డు కులాల హోదాను కేటాయించడాన్ని పరిశీలించడానికి కేంద్రం 6 అక్టోబర్ 2022న భారత మాజీ ప్రధానన్యాయమూర్తి K.G. బాలకృష్ణన్ నేతృత్వంలో కమిషన్ను నియమించింది. సభ్యులుగా డా. రవీంద్రకుమార్ జైన్ (రిటైర్డ్ IAS అధికారి) మరియు ప్రొఫెసర్ డా. సుష్మాయాదవ్ (UGC సభ్యురాలు) ఈ కమిషన్ రెండు సంవత్సరాలలోగా నివేదికను సమర్పించాలి.
- 19 ఏళ్లుగా అత్యున్నత న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న పిటిషన్లకు సంబంధించిన అంశంలో సిక్కు లేదా బౌద్ధమతం కాకుండా ఇతర మతాల్లోకి మారిన దళితులకు షెడ్యూల్డ్ కుల హోదా కల్పించాలా వద్దా అనే అంశాన్ని కమిషన్ పరిశీలిస్తుంది. అదేవిధంగా ఈ కమిషన్ మతం మారిన దళితుల అలవాట్లు, కట్టుబాట్లలో మార్పులు, సామాజిక వివక్ష, పేదరిక స్థితులు మొదలైనవాటిని ఈ కమిషన్ పరిశీలించాల్సి ఉంటుంది. అలాగే వీరికి SC హోదా ఇస్తే ప్రస్తుత షెడ్యూల్ కులాలపై ఎలాంటి ప్రభావం పడుతుందో అధ్యయనం చేయాల్సి ఉంటుంది.
- **రంగనాథ్ మిశ్ర కమిషన్** : ముస్లిం, క్రైస్తవమతాల్లోకి మారిన దళితులు షెడ్యూల్డ్ కులాల కోటాకు అర్హులేనంటూ జస్టిస్ రంగనాథ్ మిశ్ర కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం తిరస్కరించింది. దీనితో బాలకృష్ణన్ కమిటీని ఏర్పాటు చేశారు.

NOTE: రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తర్వు – 1950 హిందూ, బౌద్ధం, సిక్కు మతాల్లోకి తప్ప ఇతర మతాల్లోకి చేరినవారిపై వివక్ష చూపుతుందని, ఇది ఆర్టికల్స్ 14 మరియు 15ల ఉల్లంఘన కిందకే వస్తుందని పలు పిటిషన్లు 2004లో దాఖలయ్యాయి. ఈ రాజ్యాంగ ఉత్తర్వు ప్రకారం హిందూ, బౌద్ధం, సిక్కు తప్ప ఇతర మతాల్లోకి చేరిన దళితులను షెడ్యూల్డ్ కుల సభ్యుడిగా పరిగణించరు.

**అప్పుబాలు ఇంగలే Vs.స్టేట్ ఆఫ్ కర్నాటక (1992) – పౌరహక్కుల పరిరక్షణ చట్టం – సుప్రీంకోర్టు**

- ఆర్టికల్ 17 ఒక ప్రాథమిక హక్కు అని, అంటరానితనం రద్దు చేయబడిందని మరియు ఏ రూపంలోనైనా దాని ఆచారం నిషేధింపబడుతుందని, సుప్రీంకోర్టు ఈకేసులో తీర్పును ఇచ్చింది.

**కేసు పూర్వపరాలు**

- ఫిర్యాదుదారు తాను దళితులైన మరో ఐదుగురితో కలసి బావిలోనుంచి నీరు తెచ్చుకోవడానికి వెళ్ళారు. ఆ సమయంలో అప్పుబాలు ఇంగలే మరియు కొందరు ప్రతివాదులు దళితులు మహర్లు (అంటరానివారు) కాబట్టి బావినుండి నీరు తీసుకోవద్దని, తీసుకోవడానికి ప్రయత్నిస్తే ఫలితం తీవ్రంగా ఉంటుందని పేర్కొంటూ అతని మనుష్యులకు తుపాకి తీసుకురావాలని చెప్పాడు. దీనితో నీటిని తీసుకోకుండా ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. (బెల్గాం) ట్రయల్ కోర్టు 5 సెప్టెంబర్ 1980న తీర్పును వెలువరిస్తూ... పౌరహక్కుల పరిరక్షణ చట్టం, 1955 లోని సెక్షన్ 4 మరియు 7 కింద పేర్కొన్న నేరాల ప్రకారం విచారించి... సెక్షన్ 4 ప్రకారం వారందరిని నేరస్థులుగా నిర్ధారించింది & సెక్షన్ 7 ప్రకారం ఇంగలే దోషిగా నిర్ధారించబడ్డారు. దీనితో వారు హైకోర్టులో పిటీషన్ వేశారు. హైకోర్టు వారందరిని దోషులుగా విడుదల చేసింది. ఈ తీర్పుకు వ్యతిరేకంగా కర్నాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో SLP (136 ఆర్టికల్ ప్రకారం) దాఖలు చేసింది. ఇంగలే 4 నవంబర్ 1991న మరణించారు. సుప్రీంకోర్టు 1 డిసెంబర్ 1992న తీర్పును వెలువరిస్తూ... తుపాకితో బెదిరించడం, హరిజన సమాజం యొక్క సామాజిక వైకల్యంను అమలు చేయబడిందనే వాస్తవాన్ని హైకోర్టు దృష్టిలో ఉంచుకోలేదు అని, ఫిర్యాదుదారులను అంటరానివారనే కారణంతో బావిలోనుంచి నీళ్లు తీసుకోకుండా బెదిరించినట్లు రుజువైంది. కాబట్టి హైకోర్టు తీర్పును పక్కనబెట్టి బెల్గాంలోని సెషన్స్ జడ్జి ఇచ్చిన తీర్పును పునరుద్ధరించాము అని పేర్కొంది.

Raghuram Sir

What is the State of West Bengal vs. Bela Banerjee Case all about?

The State of West Bengal vs. Bela Banerjee case in 1954 is a landmark judgement that addressed the issue of compensation for property acquisition under Article 31 of the Indian Constitution. The case examined whether the state could acquire private property without providing adequate compensation, and the extent to which compensation for property acquisition must be fair and equitable.

# MLAల అనర్హత ఎన్నాళ్లో స్పీకర్ చెప్పలేదు - సుప్రీంకోర్టు

- కర్నాటకలో 17 మంది ఫిరాయింపు MLAలపై నాటి స్పీకర్ రమేశ్‌కుమార్ వేసిన అనర్హతవేటు కేసును విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం 13 నవంబర్ 2019న తీర్పును వెలువరించింది. పార్టీ ఫిరాయింపులు ఆరోపణలు ఎదుర్కొన్న 17 మంది కర్నాటక MLAలపై ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అనర్హత ఓటు వేయడాన్ని కోర్టు సమర్ధించింది. కాని సభ కాలపరిమితి పూర్తయ్యేంతవరకూ వారు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించడం చెల్లదంటూ ఆ 17 మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని ధర్మాసనం కల్పించింది. 17 మంది MLA లను అసెంబ్లీ కాలపరిమితి ముగిసే 2023 వరకు అనర్హులుగా ప్రకటిస్తూ అప్పటి స్పీకర్ రమేశ్‌కుమార్ 25 జులై 2019, 28 జులై 2019లలో ఉత్తర్వులు జారీచేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. ప్రస్తుతం ఉన్న రాజ్యాంగ నిబంధనల ప్రకారం అలా నిర్దిష్ట కాలపరిమితి వరకు అనర్హతవేటు వేసే అధికారం స్పీకర్‌కు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇలా అనర్హత వేటు పడిన వ్యక్తులు తిరిగి ఎన్నికయ్యేంతవరకూ మంత్రి పదవులను, ఇతర లాభదాయక పదవులను చేపట్టకూడదని మాత్రమే రాజ్యాంగం చెబుతోందని స్పష్టం చేసింది.
- రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రధాన ఉద్దేశ్యం ప్రమాదకరమైన ఫిరాయింపులను నిరోధించడమే. పదవు లిస్తామనో, ఇతరత్రా ప్రలోభాలు పెట్టో సభ్యులను పార్టీలు ఫిరాయించేలా చేయడం ప్రజాస్వామ్య పునాదులకు ప్రమాదకరం అన్న ఉద్దేశంతో నిర్దిష్ట నిబంధనలు తీసుకొచ్చారు. 91వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 71 (1బి), 164 (1బి), 361బి కింద పొందుపరిచిన నిబంధనల ప్రకారం... ఫిరాయింపుల కారణంగా స్పీకర్ చేత అనర్హత వేటుకు గురైన సభ్యుడు సదరు సభ కాలపరిమితి ముగిసేంతవరకు, లేదంటే సభకు తిరిగి ఎన్నికయ్యేంతవరకు... ఇందులో ఏది ముందయితే అంతవరకు మంత్రి పదవులు, లాభదాయక పదవులు చేపట్టడం చెల్లదని పదో షెడ్యూల్ కింద స్పీకర్ జారీచేసిన ఆదేశాలు. దురుద్దేశపూరితం (మాలఫైడ్), వక్రపూరితంగా (పర్వెర్సిటీ), రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధం. సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా ఉంటే న్యాయ సమీక్ష పరిధిలోకి వస్తాయని ఇదివరకు రాజ్యాంగ ధర్మాసనం 'కిహోటో, హొల్లోహన్, తీర్పులో చెప్పిందని గుర్తు చేసింది. పదో షెడ్యూల్ కింద స్పీకర్ తన అధికారాలను (2) ప్రయోగించేటప్పుడు అనర్హత వేటు ఎంత కాలం అమల్లో ఉంటుందో చెప్పడం గాని, ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించడం గానీ చేయకూడదు.

## మహిళా జాతీయ కమీషన్

**నిర్మాణం, కాలపరిమితి**

- ఈ కమీషన్లో ఒక అధ్యక్షురాలు, ఐదుగురు సభ్యులు & ఒక సభ్య కార్యదర్శి ఉంటారు. కమీషన్ అధ్యక్షురాలిని, సభ్యులను, సభ్య కార్యదర్శిని కేంద్రప్రభుత్వం నామినేట్ చేస్తుంది. సభ్యులలో ఒకరు SC కి, ఒకరు ST కి చెందిన ఎ వారై ఉండాలి. వీరి కాలపరిమితి 3 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు వచ్చేవరకు లేదా కొత్తగా ఏదైనా ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చేవరకు. ఇందులో ఏది ముందైతే దానిని పరిగణనలోకి తీసుకుంటారు.

**అర్హతలు, హోదా**

- సభ్యులందరూ న్యాయశాస్త్రంలోగాని, కార్మికసంఘ నిర్వహణలోగాని, మహిళా కార్మికుల సామర్థ్య నిర్వహణలో గాని, మహిళా స్వచ్ఛంద సంస్థల నిర్వహణలోగాని, సామాజిక సంక్షేమ రంగాలలోగాని అనుభవం గలవారై ఉండాలి. మహిళా కమీషన్ ఛైర్పర్సన్ భారత ప్రభుత్వ కార్యదర్శి హోదాతో సమానమైన హోదాను

# స్థానిక సంస్థల ఎన్నికలలో OBC రిజర్వేషన్లను కోర్టులు ఎందుకు కొట్టివేస్తున్నాయి

- డాక్టర్ K. కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (2010) లో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం రాజకీయ భాగస్వామ్యానికి, విద్య మరియు ఉపాధికి గల అడ్డంకులు ఒకటి కావు, ఒకటిగా ఉండవని స్పష్టం చేసి, ట్రిపుల్ టెస్ట్ ఫార్ములాను సూచించింది.
- ఈ సందర్భంలో సుప్రీంకోర్టు ఆర్టికల్ 243D(6) మరియు 'ఆర్టికల్ 243T(6)లలో పంచాయతీ మరియు మునిసిపల్ సంస్థలలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్స్ అమలుచేయుటకు సంబంధించి సుప్రీంకోర్టు వ్యాఖ్యానిస్తూ... ట్రిపుల్ టెస్ట్ పరీక్ష ద్వారా వెనుకబాటుతనానికి గల కారణాలను స్పష్టంగా గుర్తించవచ్చు అని పేర్కొంది. అదేవిధంగా OBC రిజర్వేషన్ల పరిమాణాన్ని నిర్ణయించేముందు, %బాదీజ% వర్గాల సామాజిక ఆర్థిక వెనుకబాటుతనంపై పరిశీలనాత్మక అధ్యయనం చేయాలని సుప్రీంకోర్టు రాష్ట్రాలను ఆదేశించింది. ఈ పరిశీలనాత్మక అధ్యయనాన్ని చేపట్టడంలో....
- రాష్ట్రప్రభుత్వాలు విఫలమవడంవల్ల స్థానిక ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించే హక్కును వినియోగించు కోకుండా OBC లపై ప్రభావం పడింది.
- స్థానిక సంస్థల్లో OBCల రిజర్వేషన్లు ప్రజాస్వామ్య పటిష్టతకు, పాలనా వికేంద్రీకరణకు మరియు ఎన్నికల రాజకీయాల ద్వారా రాజకీయ అధికారాన్ని అధోముఖంగా మార్చే దిశకు మరో అడుగుగా భావించబడు తున్నాయి.
- ఇది కుల రాజకీయీకరణ యొక్క కొత్త దశకు దారితీస్తుంది. ఇక్కడ సంఖ్యాపరంగా చిన్న OBC కులం కూడా తమ ప్రాతినిధ్య హక్కును పొందటానికి అవకాశము ఉంటుంది. ఇది OBC వర్గాలకు సముచితమైన ప్రాతినిధ్యాన్ని కల్పించడానికి దోహదం చేస్తుంది.
- OBC లందరిని రాజకీయ భాగస్వామ్యంలో ఒకే స్థాయిక తీసుకురావడానికి ట్రిపుల్ టెస్ట్ ఫార్ములాను సూచించింది.
- ఆర్టికల్ 15(4) మరియు ఆర్టికల్ 16(4)ల ప్రకారం విద్య మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్లకు ప్రాతిపదికగా రూపొందించబడిన వాటికి భిన్నంగా 243D(6) మరియు 2437(6)లు స్థానిక సంస్థలలో రిజర్వేషన్స్ కోసం ప్రత్యేక రాజ్యాంగ ప్రాతిపదికను అందిస్తాయి.
- వికాస్ కిషన్రావు గవాలి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసు (2021 మార్చి 4) లో స్థానిక సంస్థల ఎన్నికలలో OBCలకు రిజర్వేషన్ కల్పించేందుకు జస్టిస్ A.M. ఖాన్విల్కర్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ట్రిపుల్ టెస్ట్ ఫార్ములాను పునరుద్ఘాటించింది.
- రాహుల్ రమేష్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర & అదర్స్ కేసులో స్థానిక సంస్థల్లో OBCలకు రిజర్వేషన్లు కల్పించేందుకు సుప్రీంకోర్టు నిర్దేశించిన సూత్రాలను దేశమంతటా కచ్చితంగా పాటించాలని తప్పనిసరి చేసింది.
- సురేష్ మహాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసు (2022) లో సుప్రీంకోర్టు వికాస్ కిషన్రావు గవాలి వర్సెస్ మహారాష్ట్రలో పేర్కొన్న విధంగా మధ్యప్రదేశ్ మరియు మహారాష్ట్ర మాత్రమే కాకుండా, అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు మరియు వాటికి సంబంధించిన ఎన్నికల కమిషన్లు ట్రిపుల్ టెస్ట్ విధానాన్ని పూర్తిచేయాలని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశించి, ఈ ప్రక్రియ పూర్తిచేయకపోతే ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు అమలుచేయబడవని స్పష్టం చేసింది.

NOTE: కోర్టు ఆదేశాల ప్రకారం ట్రిపుల్ టెస్ట్ ఫార్ములా ప్రకారం మధ్యప్రదేశ్ OBCలకు రిజర్వేషన్స్ కేటాయించింది. దీనితో మధ్యప్రదేశ్లో OBCలకు కల్పించిన రిజర్వేషన్తో ఎన్నికలను నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు 2023 మేలో అనుమతినిచ్చింది. ఇలా ట్రిపుల్ టెస్ట్ ఫార్ములా ప్రకారం ఎన్నికలు నిర్వహించిన రాష్ట్రంగా మధ్యప్రదేశ్ రికార్డు సృష్టించింది.

Raghuram Sir

## బ్యాంకింగ్ చట్టం (సవరణ) బిల్లు- 2024కు లోక్‌సభ ఆమోదం

- బ్యాంకు ఖాతా లేదా ఫిక్స్ డిపాజిట్ ఇకపై నలుగురు వరకు నామినీలను ఎంపిక చేసుకోవచ్చు. ఇందుకు అనుమతినిచ్చేలా బ్యాంకింగ్ చట్టం (సవరణ) బిల్లు-2024కు డిసెంబర్ 3న లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఒక్కరిని మాత్రమే నామినీగా ఎంపిక చేసుకునే వీలు బ్యాంక్ ఖాతాదార్లకు ఉంది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టగా మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ఈ బిల్లు ప్రకారం.. అనెక్లెయిమ్డ్ డివిడెండ్లు, షేర్లు, బాండ్లపై వడ్డీ, ఉపసంహరణ నిధులను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండు్క బదిలీ చేయాలని నిర్ణయించారు. బ్యాంకు ఖాతాలకు నామినీల సంఖ్య పెంపుతో పాటు మరికొన్ని కీలక మార్పులు బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు 2024లో ఉన్నాయి. సహకార బ్యాంకుల డైరెక్టర్ల (ఛైర్మన్, పూర్తి కాల డైరెక్టరు మినహా) పదవీ కాలాన్ని 8 ఏళ్ల నుంచి పదేళ్లకు పెంచుతున్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే.. రాష్ట్ర సహకార బ్యాంకు బోర్డులో కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టరు, సభ్యుడిగా ఉండేందుకు అనుమతి లభిస్తుంది. చట్టబద్ధ ఆడిటర్ల పారితోషికం నిర్ణయంలో బ్యాంకులకు మరింత స్వేచ్ఛ ఇవ్వనున్నారు. నియంత్రణ నిబంధనల పాటింపుపై బ్యాంకులు నివేదిక సమర్పించే రోజులను రెండో, నాలుగో శుక్రవారం నుంచి ప్రతినెలా 15వ తేదీ,

## నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) సవరణ చట్టం, 2024

- 1974నాటి నీటి చట్టాన్ని సవరించి కొత్తగా నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) సవరణ చట్టం 2024 ను కేంద్రప్రభుత్వం రూపొందించింది.

**నీటి చట్టం 2024లోని ముఖ్యాంశాలు:**

1. **చిన్న నేరాలను నేరరహితం చేయడం:** నీటి కాలుష్యానికి సంబంధించిన అనేక చిన్న నేరాలను నేరరహితంగా పరిగణించడం, జైలు శిక్ష కాకుండా జరిమానాలు విధించడం.
2. **జరిమానాల అమలు:** ఉల్లంఘనలకు నేర తీవ్రతను బట్టి రూ.10 వేల నుంచి రూ.15 లక్షల వరకు జరిమానా విధింపు. ఈ జరిమానాలను చెల్లించడంలో విఫలమైతే మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా అసలు జరిమానా మొత్తానికి రెట్టింపు జరిమానా విధించవచ్చు.
3. **క్రమబద్ధమైన విచారణ ప్రక్రియ:** ఉల్లంఘనలపై విచారణకు క్రమబద్ధమైన ప్రక్రియను జాయింట్ సెక్రటరీ హోదా ఉన్న అధికారులు చేపట్టడానికి ఈ సవరణ అవకాశం కల్పిస్తుంది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీ చేసిన ఆరు నెలల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలి.
4. **పరిశ్రమలకు సమ్మతి మినహాయింపులు:** మురుగునీటిని జలవనరుల్లోకి వదలడానికి రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డుల (ఎస్ పిసిబి) నుండి ముందస్తు అనుమతి పొందడం నుండి కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు నిర్దిష్ట కేటగిరీల పారిశ్రామిక ప్లాంట్లకు మినహాయింపు ఇవ్వచ్చు. బ్యూరోక్రటిక్ అడ్డంకులను తగ్గించడం మరియు నియంత్రణ ప్రక్రియలలో సామర్థ్యాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం.
5. **మెరుగైన నియంత్రణ పర్యవేక్షణ:** రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డుల పై కేంద్ర ప్రభుత్వానికి చెలాయించే అధికారంతో పాటు వాటి కార్యకలాపాలకు మార్గదర్శకాలను సూచించేందుకు మరియు చైర్ పర్సన్ లను నియమించే అధికారాన్ని ఈ సవరణ ఇస్తుంది.
6. **ప్రభుత్వ శాఖలకు జవాబుదారీతనం:** ప్రభుత్వ సంస్థల్లోని విభాగాధిపతులు ఈ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘిస్తే ఒక నెల మూలవేతనంతో సమానమైన జరిమానా విధించవచ్చు.

Raghuram sir

**నీటి చట్టం 1974 మరియు నీటి సవరణ చట్టం 2024 మధ్య వ్యత్యాసాలు**

| | నీటి చట్టం 1974 | నీటి సవరణ చట్టం 2024 |
|---|---|---|
| సమ్మతి ఆవశ్యకత | మురుగునీటిని విడుదల చేసే అన్ని పరిశ్రమలకు SPCB నుంచి ముందస్తు అనుమతి అవసరం | కేంద్ర ప్రభుత్వం కొన్ని పరిశ్రమలకు ఎస్ పిసిబి సమ్మతి పొందడం నుండి మినహాయింపు ఇవ్వవచ్చు. |
| రెగ్యులేటరీ అథారిటీ | రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు (ఎస్ పిసిబిలు) | నియామకాలతో సహా ఎస్ పిసిబిలపై కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) కు నియంత్రణ పెరిగింది. |
| జరిమానాలు మరియు ఎన్ఫోర్స్మెంట్ | ఉల్లంఘనలకు ఆరేళ్ల వరకు జైలు శిక్ష | అనేక నేరాలకు పాల్పడితే జైలు శిక్షతో పాటు రూ.10 వేల నుంచి రూ.15 లక్షల వరకు జరిమానా. |
| | ఉల్లంఘనల కోసం తక్కువ వ్యవస్థాగత విచారణ ప్రక్రియ | కేంద్ర ప్రభుత్వం నియమించిన నిర్ణేతలతో విచారణ ప్రక్రియను నిర్దిష్ట కాలపరిమితితో క్రమబద్ధీకరించాలి. |
| వర్తింపు | మినహాయింపు లేకుండా అన్ని రాష్ట్రాల్లో వర్తిస్తుంది | తొలుత హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తిస్తుంది. తీర్మానాల ద్వారా ఇతర రాష్ట్రాలు దీనిని ఆమోదించవచ్చు. |
| పరిశ్రమపై దృష్టి | అన్ని పరిశ్రమలకు విస్తృత అనువర్తనం | నిర్దిష్ట కేటగిరీల పరిశ్రమలకు సమ్మతి ద్వారా మినహాయింపు ఉండవచ్చు. ఇది మరింత పరిశ్రమ-స్నేహపూర్వక విధానాన్ని సూచిస్తుంది. |
| ఎన్ ఫోర్స్ మెంట్ మెకానిజం | రాష్ట్ర స్వయంప్రతిపత్తితో పరిమిత అమలు | SPCBలపై CPCBకి ఎక్కువ పర్యవేక్షణ మరియు అధికారం ఉండటంతో మరింత కేంద్రీకృత అమలు |
| చైర్ పర్సన్ నియామకాలు | రాష్ట్ర నిబంధనలకు లోబడి నియామకాలు జరుగుతాయి | ఎస్పీసీబీ చైర్మన్ల నామినేషన్ ప్రక్రియ, పర్యవేక్షణ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతాయి |

Raghuram Sir

## CAG India : 15వ కాగ్ అధిపతిగా తెలుగు వ్యక్తి సంజయ్‌మూర్తి..2024 నవంబర్

- 2024 నవంబర్ ముగియనున్న ప్రస్తుత కాగ్ అధిపతి గిరీశ్‌చంద్ర ముర్ము పదవీకాలం
- కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)గా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొండ్రు సంజయ్‌మూర్తి 2024 నవంబర్ న నియమితులయ్యారు. కాగ్‌కు చీఫ్‌గా ఓ తెలుగు వ్యక్తి నియమితులవడం ఇదే తొలిసారి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను 15వ కాగ్‌గా నియమించినట్టు కేంద్రం వెల్లడించింది. సంజయ్‌మూర్తి అమలాపురం మాజీ ఎంపీ కేఎస్ఆర్ మూర్తి కుమారుడు. కేఎస్ఆర్ మూర్తి 1996లో కాంగ్రెస్ తరపున అమలాపురం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. అంతకుముందు ఆయన కూడా ఐఏఎస్ అధికారిగా కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయిలో సేవలు అందించారు. సంజయ్‌మూర్తి 24 డిసెంబర్ 1964లో జన్మించారు. మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. 1989లో ఐఏఎస్ అధికారిగా హిమాచల్‌ప్రదేశ్ క్యాడర్‌కు ఎంపికయ్యారు. ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో ఉన్న ఆయన సెప్టెంబర్ 2021 నుంచి జాతీయ ఉన్నత విద్యా కార్యదర్శిగా పనిచేస్తూ కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారు. నిజానికి ఆయన ఉద్యోగం నుంచి విరమణ పొందాల్సి ఉండగా ఆయన సేవలను మెచ్చిన ప్రభుత్వం కాగ్‌గా నియమించింది. గరిష్ఠంగా ఆరేళ్లు, లేదంటే 65 ఏళ్ల వయసు వరకు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు. కాగ్ గిరీశ్‌చంద్ర ముర్ము అనంతరం సంజయ్‌మూర్తి నియామకం జరిగినది.

### కేంద్ర జాబితాలోని 84వ ఎంట్రీ

ఈ క్రిందివి మినహాయించి భారతదేశంలో ఉత్పత్తి లేక తయారు కింద పేర్కొన్న వస్తువులపై ఎక్సైజ్ డ్యూటీ

a. మానవ అవసరాల నిమిత్తం ఉపయోగించే ఆల్కహాలిక్ లిక్కర్

b. ఓపియం, ఇండియన్ గంజాయి, ఇతర మత్తుపదార్థములు. అయితే అటువంటి మత్తు పదార్థములు గాని లేక ఆల్కహాల్ గాని వైద్యపరమైన, టాయిలెట్ సంబంధమైన వస్తువులకు ఈ మినహాయింపు వర్తించదు. 101వ రాజ్యాంగ సవరణ ద్వారా 84వ ఎంట్రీలో పైన పేర్కొన్న అంశమును తొలగించి క్రింది పేర్కొన్న దానిని చేర్చటం జరిగింది. భారతదేశంలో ఉత్పత్తి లేక తయారుకాబడే కింద పేర్కొన్న వస్తువులపై ఎక్సైజ్ డ్యూటీ

1. ముడి పెట్రోలియం
2. హైస్పీడ్ పెట్రోల్
3. మోటార్ స్పిరిట్ పెట్రోల్
4. కార్పోరేషన్ పన్ను
5. సహజవాయువు
6. వైమానిక టర్బైన్ ఇంధనం
7. పొగాకు మరియు పొగకు ఇతర ఉత్పత్తులు

# Supreme Court తీర్పు 2024 నవంబరు:
## సామ్యవాద, లౌకిక పదాలపై అభ్యంతరాలు అర్థరహితం

- పార్లమెంటుకు ఉన్న రాజ్యాంగ సవరణ అధికారం రాజ్యాంగ ప్రవేశికకూ వర్తిస్తుంది. అధికరణం 368 ద్వారా ప్రభుత్వానికి సంక్రమించిన ఈ సవరణ అధికారానికి రాజ్యాంగం ఆమోదంపొందిన నాటి తేదీ అవరోధం కాబోదు.
- 'సమానత్వ భావన రాజ్యాంగంలో అంతర్లీనం
- ప్రవేశిక సవరణ అధికారం పార్లమెంటుకు ఉంది సుప్రీంకోర్టు కీలక తీర్పు
- పార్లమెంటుకు ఉన్న రాజ్యాంగ సవరణ అధికారం రాజ్యాంగ ప్రవేశికకూ వర్తిస్తుంది. అధికరణం 368 ద్వారా ప్రభుత్వానికి సంక్రమించిన ఈ సవరణ అధికారానికి రాజ్యాంగం ఆమోదం పొందిన నాటి తేదీ అవరోధం కాబోదు.

  – సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా

- భారత రాజ్యాంగానికి 1976లో చేసిన సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను తోసిపుచ్చుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. పార్లమెంటుకు రాజ్యాంగాన్ని, రాజ్యాంగ ప్రవేశికను సవరించే అధికారం ఉందంటూ అధికరణం 368ను ప్రస్తావించింది. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం రాజ్యాంగ ప్రవేశికలో 'లౌకిక, సామ్యవాద, సమగ్రత పదాలను చేర్చింది. వీటిలో 'లౌకిక, సామ్యవాద పదాలపై అభ్యంతరం తెలుపుతూ రాజ్యసభ మాజీ సభ్యుడు సుబ్రమణ్య స్వామి, న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్, బలరామ్ సింగ్ విడివిడిగా పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం 2024 నవంబరు 22న రిజర్వులో ఉంచిన తీర్పును 2024 నవంబరు 25న వెలువరించింది. "ఈ రిట్ పిటిషన్లపై విద్యాపరమైన సమాలోచనలు కానీ, న్యాయ విచారణ కానీ అవసరం లేదు. పార్లమెంటుకు ఉన్న రాజ్యాంగ సవరణ అధికారం రాజ్యాంగ ప్రవేశికకూ వర్తిస్తుంది. సవరణలకు సంబంధించి రాజ్యాంగంలో అస్పష్టత ఏమీ లేదు" అని ధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగ నిర్మాతలు మన రాజ్యాంగం సజీవంగా, చలనశీలతను కలిగి ఉండాలని ఆకాంక్షించారని తెలిపింది. సవరణపై నాలుగున్నర దశాబ్దాల తర్వాత అభ్యంతరం తెలపడాన్ని తీర్పు రాసిన సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు.

### పౌరులందరూ సమానమే

- మన రాజ్యాంగంలోనే 'సమానత్వ' భావన అంతర్లీనంగా ఉందని విడిగా ఏడు పేజీల తీర్పు రాసిన జస్టిస్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి భంగం కలిగించే సవరణలను న్యాయస్థానంలో సవాల్ చేయవచ్చని తెలిపారు. "సోషలిజం అంటే.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలని. సమానత్వం అనే అంశాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. సంక్షేమ రాజ్య స్థాపనకు రాజ్యాంగం కట్టుబడి ఉంది. 'లౌకిక' అనే పదం కూడా అంతే. ప్రభుత్వానికి సొంత మతం అంటూ లేదు. అన్ని మతాల వారూ సమానమే. పౌరహక్కులు అందరికీ వర్తిస్తాయి.
- ప్రభుత్వానికున్న లౌకిక స్వభావం.. మత విశ్వాసాల ఆచరణను అడ్డుకోబోదు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే, విశాల ప్రజాప్రయోజనాలకు, సమానత్వ హక్కుకు భంగం కలుగుతుందని భావిస్తే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని స్పష్టం చేసింది. ప్రభుత్వాలు ఎటువంటి ఆర్థిక విధానాలను అనుసరించాలన్నది రాజ్యాంగం కానీ, రాజ్యాంగ ప్రవేశిక కానీ ప్రత్యేకంగా నిర్దేశించలేదని స్పష్టం చేసింది.
- రాజ్యాంగంలో 'లౌకిక, సామ్యవాద' పదాలను చేర్చే సవరణపై పార్లమెంటులో చర్చ జరగలేదని పిటిషనర్లు వాదించారు. ఎమర్జెన్సీ (1975–77) సమయంలో చేసిన ఈ సవరణల చట్టబద్ధతను వారు ప్రశ్నించారు. అయితే, ఎమర్జెన్సీలో తీసుకున్న అన్ని నిర్ణయాలను కొట్టిపారేయలేమని ధర్మాసనం పేర్కొంది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం 'లౌకిక, సామ్యవాద పదాల చేరికను సమర్థించిందని కేసు విచారణ సమయంలో వ్యాఖ్యానించింది.

Raghuram Sir

# 16th FINANCIAL COMMISSION RECOMMENDATIONS

## 16వ ఆర్థిక సంఘం

- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మధ్య ఆదాయ పంపిణీ కై ఆర్థిక సంఘం సూచనలను పాటిస్తుంది. కాగా ప్రస్తుతం 2020–21 మరియు 2021–26 మధ్య కాలానికి 15వ ఆర్థిక సంఘం సూచనలు అమలులో ఉన్నాయి. 2026–31 మధ్యకాలానికి సంబంధించిన 16వ ఆర్థిక సంఘం 2023 డిశంబర్ 31న అరవింద్ పనాగరియా అధ్యక్షతన ఏర్పడింది. అందులో గల సభ్యులు.

  అధ్యక్షులు–అరవింద్ పనాగరియా

  సభ్యులు– 1. అజయ్‌నారాయణ్ ఝా (పూర్తికాల సభ్యులు)

  2. అన్ని జార్జ్ మాథ్యూ (పూర్తికాల సభ్యులు)

  3. నీరంజన్ రాజాధ్యక్ష (పూర్తికాల సభ్యులు)

  4. సౌమ్యకాంతి ఘోష్ (పరిమిత కాల సభ్యులు)

  Ritvik Ranjanam Pandey, Secretary

- ఈ ఆర్థిక సంఘం సూచనలను 2025 అక్టోబర్ 31 వరకు తెలియజేయాల్సి ఉంది. ఈ సూచనలు 2026 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తాయి.

| Criteria | 14th Finance Commission Weightage (2015-20) | 15th Finance Commission Weightage (2021-26) |
|---|---|---|
| Income Distance | 50.0 | 45.0 |
| Population - 1971 | 17.5 | ----- |
| Population - 2011 | 10.0 | 15.0 |
| Area | 15.0 | 15.0 |
| Forest Cover | 7.5 | ----- |
| Forest & Ecology | ----- | 10.0 |
| Demographic Performance | ----- | 12.5 |
| Tax Effort | ----- | 2.5 |
| Total | 100.00 | 100.00 |

The criteria for horizontal devolution among States over the last five FCs

| Criteria | 11th FC 2000-05 | 12th FC 2005-10 | 13th FC 2010-15 | 14th FC 2015-20 | 15th FC 2021-26 |
|---|---|---|---|---|---|
| Income Distance | 62.5 | 50 | 47.5 | 50 | 45 |
| Population (1971 Census) | 10 | 25 | 25 | 17.5 | - |
| Population (2011 Census) | - | - | - | 10 | 15 |
| Area | 7.5 | 10 | 10 | 15 | 15 |
| Forest cover | - | - | - | 7.5 | - |
| Forest and ecology | - | - | - | - | 10 |
| Infrastructure index | 7.5 | - | - | - | - |
| Fiscal discipline | 7.5 | 7.5 | 17.5 | - | - |
| Demographic performance | - | - | - | - | 12.5 |
| Tax effort | 5 | 7.5 | - | - | 2.5 |
| Total | 100 | 100 | 100 | 100 | 100 |

# రిజర్వేషన్ కోసం హిందువునంటే కుదరదు.. సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- వేరే మతం అనుసరిస్తోన్న ఓ మహిళ.. ప్రభుత్వ ఉద్యోగంలో రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందడానికి తాను హిందువునంటూ.. ఎస్సీ క్యాస్కు చెందిన మహిళనని క్లెయిమ్ చేసింది. అందుకు తనకు ఎస్సీ సర్టిఫికెట్ కావాలని స్థానిక అధికారులను కోరగా.. దీనిని తిరస్కరించారు. దీంతో న్యాయపోరాటం ప్రారంభించారు. కానీ, కోర్టు సైతం ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. ఇక, చివరిగా ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా చుక్కెదురయ్యింది. రిజర్వేషన్ల కోసం హిందువునంటే కుదరదని, ఇది రాజ్యాంగ విరుద్ధమని తేల్చిచెప్పింది

**ప్రధానాంశాలు:**

- హిందూ తండ్రి, క్రైస్తవ తల్లికి జన్మించిన పుదుచ్చేరి మహిళ
- మూడు నెలల వయసులోనే బాప్టిజం ఇప్పించిన కుటుంబం
- ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎస్సీ సర్టిఫికెట్ కోరుతూ దరఖాస్తు
- ఇతర మత విశ్వాసాలను అనుసరిస్తూ.. రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందడానికి హిందువులమని చెప్పుకునేవారికి సుప్రీంకోర్టు చెంప చెల్లుమనించే తీర్పు వెలువరించింది. కేవలం రిజర్వేషన్ల ప్రయోజనాలను పొందడానికే తమను తాము హిందువులుగా పేర్కొనడాన్ని తప్పుబట్టింది. ఇది రాజ్యాంగాన్ని మోసం చేయడమేనని స్పష్టం చేసింది. పుదుచ్చేరికి చెందిన సెల్వరాణి అనే మహిళ కేసులో మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. క్రైస్తవ మతంలోకి మారిన మహిళకు షెడ్యూల్డ్ కుల (ఎస్సీ) ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయడానికి మద్రాసు హైకోర్టు నిరాకరించింది. కేవలం ప్రభుత్వ ఉద్యోగం కోసం రిజర్వేషన్ ప్రయోజనాల పొందడానికి ఆ మహిళ తాను హిందువునని పేర్కొనడాన్ని జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఆర్.మహాదేవన్ల ధర్మాసనం 21 పేజీల తీర్పులో తప్పుబట్టింది.
- అంతేకాదు, వేరే మతంలోకి మారాలనుకొనేవారు ఆ మతానికి చెందిన సిద్ధాంతాలు, నిబంధనలు, ఆధ్యాత్మిక ఆలోచనలను సంపూర్ణంగా విశ్వసించడం కీలకమని స్పష్టం చేసింది. 'ఎలాంటి విశ్వాసం లేకుండా మత మార్పిడి ఉద్దేశం కేవలం రిజర్వేషన్ల ప్రయోజనాల కోసమైతే మేము అనుమతించం. అలాంటి ఉద్దేశాలు ఉన్నవారికి రిజర్వేషన్ల ప్రయోజనాలు కల్పిస్తే అది రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల స్ఫూర్తికే విరుద్ధం' అని జస్టిస్ ఆర్. మహాదేవన్ వ్యాఖ్యానించారు. సెల్వరాణి సమర్పించిన ఆధారాల ప్రకారం.. ఆమె క్రైస్తవ మతాన్ని పిటిషనర్ అనుసరిస్తున్నారని, చర్చికి వెళుతున్నారని నిర్ధారణ అయిందని ధర్మాసనం తెలిపింది.
- క్రిస్టియానిటీని అనసరిస్తున్నా హిందూ దేవాలయాలకు వెళుతున్నట్లు పిటిషనర్ చెప్పారు గానీ.. తిరిగి హిందూమతంలోకి మారినట్టు ఎక్కడా ఆధారాలు సమర్పించలేదని న్యాయస్థానం పేర్కొంది.
- 'స్థానిక అధికారులు సమర్పించిన రికార్డుల ప్రకారం ఆమె క్రిస్టియన్ అని నిర్ధారణ అవుతుంది. అయినా తాను హిందువునని, ఉద్యోగం కోసం ఎస్సీ కులధ్రువీకరణ పత్రం మంజూరు చేయమంటున్నారు... ఈ ద్వంద్వ వైఖరి ఆమోదయోగ్యం కాదు.. ఉద్యోగం కోసమే తాను హిందువునని చెబుతూ రిజర్వేషన్లు కోరుతున్న క్రైస్తవ పిటిషనర్కు ఎస్సీ ధ్రువీకరణ పత్రం ఇవ్వడం రిజర్వేషన్ల లక్ష్యాలు, సామాజిక విలువలకు విరుద్ధం.. ఇది రాజ్యాంగాన్ని మోసం చేయడమే. తాను ఎక్కడా హిందూ మతంలోకి చేరినట్లు పిటిషనర్ ఆధారాలు సమర్పించలేదు. ఆమె కులమైన వల్లువన్ సమూహ అంగీకారాన్ని పొందినట్లు కూడా దాఖలాలు లేవు' అని ధర్మాసనం తన తీర్పులో స్పష్టంగా చెప్పింది.
- పుదుచ్చేరికి చెందిన పిటిషనర్ సెల్వరాణి తండ్రి హిందువు, తల్లి క్రిస్టియన్. ఆమెకు మూడు నెలల వయసులో బాప్టిజం పొందారు. అయితే, 2015లో అప్పర్ డివిజన్ క్లర్క్ ఉద్యోగానికి దరఖాస్తు చేశారు. ఈ ఉద్యోగం కోసం తాను హిందువునని, తన తండ్రి షెడ్యూల్డ్ కులానికి (వల్లువన్) చెందిన వ్యక్తి అని పేర్కొంటూ ఎస్సీ ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన స్థానిక అధికారులు ఆమె దరఖాస్తును తిరస్కరించారు. దీనిని ఆమె మద్రాసు హైకోర్టులో సవాల్ చేయగా. అధికారుల నిర్ణయం సరైందేనని తీర్పు చెప్పింది. దీంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సర్వోన్నత న్యాయస్థానం కూడా హైకోర్టు తీర్పు సరైందేనని సమర్థించింది.

Raghuram Sir

# Supreme Court: ముఖ్యమైన 100 తీర్పుల్లో తెలుగు రాష్ట్రాలవి 5

- సుప్రీంకోర్టు 2023-24లో వెలువరించిన ముఖ్యమైన 100 తీర్పు (జడ్జిమెంట్) లలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐదింటికి చోటుదక్కింది.

## వార్షిక' నివేదికలో పొందుపరిచిన సుప్రీంకోర్టు

- సుప్రీంకోర్టు 2023-24లో వెలువరించిన ముఖ్యమైన 100 తీర్పు (జడ్జిమెంట్)లలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐదింటికి చోటుదక్కింది. ఇటీవల (2024 డిసెంబర్) ప్రధానమంత్రి విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ తీర్పులను పొందుపరిచారు.

**ఆ 5 తీర్పులు ఇవే..**

### 1. తీర్పు: విభిన్న ప్రాణుల మనుగడకు అడవులు తప్పనిసరి

**కేసు:** స్టేట్ ఆఫ్ తెలంగాణ వర్సెస్ మహమ్మద్ అబ్దుల్ ఖాసిమ్ (2024 ఏప్రిల్ 18)

- ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు వరంగల్ జిల్లాలోని రూ.5 వేల కోట్ల విలువైన అటవీభూమి ప్రైవేటు వ్యక్తుల పరం కాకుండా అడ్డుకొంది. అక్కడి కొంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నం.171/3 నుంచి 171/7ల్లో ఉన్న 106.34 ఎకరాలు అటవీభూమేనని, ప్రైవేటు వ్యక్తులది కాదని స్పష్టంచేసింది.

### 2. తీర్పు: సీఆర్పీసీ సెక్షన్ 125 కింద భరణం కోరే హక్కు ముస్లిం మహిళలకూ ఉంటుంది.

**కేసు:** మహమ్మద్ అబ్దుల్ సమద్ వర్సెస్ స్టేట్ ఆఫ్ తెలంగాణ (2024 జులై 8)

- ముస్లిం మహిళలు వారి చట్టం కింద వివాహం చేసుకొని విడాకులు పొందినప్పటికీ సీఆర్పీసీ సెక్షన్ 125తోపాటు, 1986 చట్టం (ముస్లిం మహిళకు విడాకుల విషయంలో హక్కుల రక్షణ) వర్తిస్తుందని ధర్మాసనం స్పష్టంచేసింది. సీఆర్పీసీ 1973లోని సెక్షన్ 125 ప్రకారం కూడా ముస్లిం మహిళలు భరణం కోరవచ్చని పేర్కొంది. విడాకులు తీసుకున్న మహిళ ఈ రెండు చట్టాల్లో దేన్నయినా ఎంచుకోవచ్చని తెలిపింది.

### 3. తీర్పు: కోర్టు ధిక్కరణ చర్యలకు పాల్పడితే ఏడాదిలోపు మాత్రమే చర్యలు తీసుకోవాలి

**కేసు:** ఎస్. తిరుపతిరావు వర్సెస్ ఎం. లింగమయ్య (2024 జులై 22)

- కోర్టు కోర్టు ధిక్కరణ కింద ఏ చర్యలు తీసుకున్నా.. వాటిని ఆ ధిక్కరణ జరిగిన ఏడాదిలోపే మొదలు పెట్టాలని ధర్మాసనం చెప్పింది. కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్స్ యాక్ట్ 1974లోని సెక్షన్ 20 ఇదే చెబుతోందని పేర్కొంది.

### 4.తీర్పు: ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్రప్రభుత్వాలకు ఉంటుంది

**కేసు:** స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ దావిందర్సింగ్ (2024 ఆగస్టు 1)

- ఈ తీర్పుతో ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి అదేవర్గంలో అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక కోటా కల్పించడానికి ఏడుగురు సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఆమోదముద్ర వేసింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో మూడు దశాబ్దాలుగా నలుగుతూ వచ్చిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సమస్యకు తెరపడింది. ఈ కేసు స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ దావిందర్సింగ్ పేరుతో ఉన్నప్పటికీ ఇందులో తెలుగు రాష్ట్రాల ఎస్సీ సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వాలు పార్టీలుగా ఉన్నాయి.

### 5. తీర్పు:వివాహిత మహిళ జీవించి ఉండగా స్త్రీధనాన్ని తిరిగి చెల్లించమని కోరే హక్కు ఆమె తండ్రికి ఉండదు

**కేసు:** ములకాల మల్లేశ్వరరావు వర్సెస్ స్టేట్ ఆఫ్ తెలంగాణ (2024 ఆగస్టు 29)

- స్త్రీ ధనానికి మహిళ మాత్రమే ఏకైక యజమాని అని ఈ తీర్పులో పేర్కొన్నారు. ఇందులో భర్తకు ఏమాత్రం హక్కు ఉండదని స్పష్టంచేశారు. కూతురు బతికి ఉండగా తండ్రికి కూడా ఉండదని పేర్కొన్నారు.

Raghuram Sir

## ఎన్‌హెచ్ఆర్సీ ఛైర్మన్‌గా జస్టిస్ రామ సుబ్రమణియన్

- జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సి) నూతన ఛైర్మన్‌గా సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. రామ సుబ్రమణియన్ నియమితులయ్యారు. 2024, డిసెంబరు 23న ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు.ఎన్‌హెచ్ఆర్సి ఛైర్మన్ అరుణ్ కుమార్ మిశ్రా పదవీకాలం 2024, జూన్1న ముగిసింది. అప్పటి నుంచి ఛైర్‌పర్సన్ పదవి ఖాళీగా ఉంది. మిశ్రా పదవీ విరమణ తరువాత ఎన్‌హెచ్ఆర్సీ సభ్యురాలు విజయభారతీ తాత్కాలికంగా ఆ స్థానంలో కొనసాగారు.
- తాజాగా పూర్తి ఛైర్మన్‌గా జస్టిస్ వి. రామ సుబ్రమణియన్ బాధ్యతలు స్వీకరించారు. ఇదిలా ఉండగా మానవహక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటైన ఈ కమిషన్‌కు ఛైర్మన్‌గా సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తులు లేదా ఇతర రిటైర్ జడ్జిలను నియమిస్తారు. ఎంపిక కమిటీ సిఫార్సు మేరకు ఛైర్మన్‌కు రాష్ట్రపతి బాధ్యతలు అప్పగిస్తారు. గతంలో మాజీ సీజేఐలు హెచ్ఎల్ దత్తు , కేజీ బాలక్రిష్ణన్ కూడా హెచ్ఆర్సి పదవిలో ఉన్నారు. ఎన్‌హెచ్ఆర్సి ఎక్స్‌పోస్టులో సభ్యులుగా శ్రీప్రియాంక్ కనూంగో, డాక్టర్ జస్టిస్ బిద్యుత్ రంజన్ సారంగి(రిటైర్డ్) నియామకమైనట్టు తెలియజేసింది. కనూంగో ఇదివరకు నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్)చైర్‌పర్సన్‌గా పనిచేశారు. కమిషన్ సభ్యునిగా తనకు అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని ఆయన 2024, డిసెంబరు 23న వెల్లడించారు.
- ఇదివరకటి ఛైర్మన్ అరుణ్ కుమార్ మిశ్రా మాజీ సుప్రీం కోర్టు జడ్జి కాగా, సీజేఐ కాకుండా ఎన్‌హెచ్ఆర్సి చీఫ్‌గా పదవి పొందిన ఘనట ఆయనదే. 2019 మానవ హక్కుల చట్టం సవరణ అయిన దగ్గర నుంచి ఆయన ఆ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఎన్‌హెచ్ఆర్సీ చీఫ్‌గా నియామకమైన వి. రామసుబ్రమణియన్ 2019లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. తమిళనాడు రాష్ట్రం చెన్నైలో జన్మించిన రామసుబ్రమణియన్ 1983లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించి 23 సంవత్సరాల పాటు చెన్నైహైకోర్టు న్యాయవాదిగా పనిచేశారు. 2019 సెప్టెంబరు నుంచి 2023 జూన్ 30 వరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు.

## ఈసీ 2023 ఆక్ట్ - న్యాయస్థానం, చట్టసభల మధ్య అధికార సమతుల్యత....

ప్రధాన ఎన్నికల కమీషనర్, ఇతర ఎన్నికల కమీషనర్లు (నియామకం, సర్వీస్ నిబంధనలు, పదవీకాలం) చట్టం, 2023 ప్రకారం చేపట్టిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఇతర ఎలక్షన్ కమిషనర్ల (ఈసీ) నియామకాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు శాసన నిర్మాణంలో 'న్యాయస్థానం అభిప్రాయం', 'చట్టసభల అధికారం' మధ్య దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి, ఎవరు సుప్రీం వంటి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.ప్రస్తుత వ్యాజ్యాన్ని పరిష్కరించడానికి.. రాజ్యాంగ అధికరణం 141 ప్రకారం, సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయం, పార్లమెంటుకు ఉన్న శాసన నిర్మాణ అధికారాలలో ఏది సర్వోన్నతం అన్నది తేలాల్సి ఉంటుందని ధర్మాసనం అభిప్రాయపడుతూ తదుపరి విచారణకు 2025 ఫిబ్రవరి 4వ తేదీకి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ ఉజ్జల్ భుయాన్ల ధర్మాసనం వాయిదా వేసింది.

పార్లమెంటు చట్టం చేసే వరకూ సీఈసీ, ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే కమిటీలో ప్రధాన మంత్రి, లోక్ సభ విపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సభ్యులుగా ఉండాలని 2023 మార్చి 2న వెలువరించిన తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అయితే, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2023, చట్టంలో సీఈసీ, ఈసీల ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తిని చేర్చలేదని ప్రధాని, కేంద్ర క్యాబినెట్ మంత్రి, విపక్ష నేతను సభ్యులుగా పేర్కొందని పిటిషనర్ల తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వివరించారు.ఈ విధమైన కమిటీ కూర్పు వల్ల ఎన్నికల సంఘం ఏర్పాటులో ప్రభుత్వం మాటే చెల్లుబాటు అవుతుందని, ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతను, పారదర్శకతను దెబ్బతీసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీ కాలం 2025 ఫిబ్రవరి 18న ముగుస్తుండటంతో న్యాయస్థానం వెంటనే జోక్యం చేసుకోకపోతే కొత్త చట్టం (2023) ప్రకారమే కేంద్ర ప్రభుత్వం నూతన సీఈసీని ఎంపిక చేస్తుందని వివరించారు.

**Supreme Court- ఇండస్ట్రియల్ ఆల్కహాల్‌పై చట్టం చేసే అధికారం రాష్ట్రాలదే.. తీర్పును వెలువరించిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం**
**LALTA Prasad Vaish vs. State of Uttar Pradesh (ఇండస్ట్రియల్ ఆల్కహాల్ పై రాష్ట్ర జాబితాలోని ఎంట్రీ 8 ప్రకారం చట్టం చేసే అధికారం రాష్ట్రాలది మాత్రమే)**

ఇండస్ట్రియల్ ఆల్కహాల్‌పై చట్టం చేసే అధికారం రాష్ట్రాలకే ఉందంటూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెలురించింది. సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల బెంచ్ గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 2024 October తీర్పునిచ్చింది.

రాష్ట్రాలకు ఈ విషయంలో ఉన్న అధికారాన్ని తొలగించలేమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇండస్ట్రియల్ ఆల్కహాల్ ఉత్పత్తిపై నియంత్రణపై అధికారం కేంద్రానికి లేదని ధర్మాసనం పేర్కొంది. తొమ్మిది మంది సభ్యులులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం 8:1 మెజారిటీతో తీర్పును వెలువరించింది. అయితే, సింథటిక్స్, కెమికల్స్ కేసులో 1990లో ఏడుగురు సభ్యుల బెంచ్ ఇండస్ట్రియల్ ఆల్కహాల్ ఉత్పత్తిని నియంత్రించే హక్కు కేంద్రానికి ఉందని తీర్పు ఇచ్చింది.

2010లో ఈ అంశాన్ని తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనానికి సమీక్ష కోసం పంపారు. ధర్మాసనం 'ఇండస్ట్రియల్ ఆల్కహాల్ మానవ వినియోగం కోసం కాదు' అని తీర్పు సందర్భంగా పేర్కొంది. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌లోని రాష్ట్ర జాబితాలోని ఎంట్రీ 8 ఆల్కహాల్ తయారీ, రవాణా, కొనుగోలు, విక్రయాలపై చట్టాలను రూపొందించే హక్కు రాష్ట్రాలకు కల్పిస్తుందని బెంచ్ పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర శాసనసభలు రెండూ ఉమ్మడి జాబితాలోని విషయాలపై చట్టాలను రూపొందించే హక్కును ఉంటాయని.. అయితే రాష్ట్రచట్టం కంటే కేంద్ర చట్టానికి ప్రాధాన్యం ఇవ్వాలనే నిబంధన ఉన్నది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనంలో జస్టిస్ రిషికేష్ రాయ్, జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్ ఉన్నారు. బెంచ్‌లో జస్టిస్ బీవీ నాగరత్న మిగతా న్యాయమూర్తులతో వ్యతిరేకించారు.

Raghuram Sir

# Delimiatation

- సిద్ధాంతపరంగా, డీలిమిటేషన్ అనేది ఎన్నుకోబడిన ప్రాతినిధ్యం యొక్క ప్రాదేశిక భావన ద్వారా ప్రజల వ్యవహారాలను విస్తృతంగా పరిపాలించడానికి బాడీ పాలిటీని రూపొందించడానికి ఒక మెట్టు. మారుతున్న గ్రౌండ్ రియాలిటీలను ప్రతిబింబించేలా ఆవర్తన వ్యవధిలో ఇటువంటివి తప్పనిసరిగా చేయాలి. ఒక మనిషి, ఒక ఓటు అనే సూత్రం ఓటర్ల ఓట్ల విలువలో సమానత్వం ఉండాలని సూచిస్తుంది.నియోజకవర్గాల పునర్విభజన విషయంలో ఒక నియోజకవర్గం జనాభా, మరో నియోజకవర్గం జనాభా భిన్నంగా ఉండటం తరచుగా జరుగుతూ ఉంటుంది. ఫలితంగా, రెండు నియోజకవర్గాలు ఒక సభ్యుడిని ఎన్నుకున్నప్పటికీ, తక్కువ జనాభా ఉన్న నియోజకవర్గంలోని ఓటరు ఓటు విలువ ఎక్కువ జనాభా ఉన్న నియోజకవర్గంలోని ఓటరు ఓటు విలువ కంటే ఎక్కువగా ఉంటుంది. 'పౌడ్యాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో జరిగింది (1993).
- **ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన కమీషన్లు** (Commissions Established So Far)
- డీలిమిటేషన్ కమీషన్ ఆఫ్ ఇండియా అనేది చట్టబద్ధమైన (మరియు రాజ్యాంగబద్ధమైనది కాదు) సంస్థ. ఇది పార్లమెంటుచే రూపొందించబడిన చట్టంలోని నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వంచే స్థాపించబడింది. దేశంలోని పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను గుర్తించడం దీని పని.
- కమీషన్ శక్తివంతమైన సంస్థ. దీని ఆదేశాలకు చట్టబద్ధత ఉంది మరియు ఏ కోర్టులోనూ సవాలు చేయబడదు. భారత రాష్ట్రపతి పేర్కొన్న తేదీ నుండి ఉత్తర్వులు అమలులోకి వస్తాయి. వాటిని సంబంధిత లోక్ సభ మరియు రాష్ట్ర శాసనసభ ముందు ఉంచుతారు. కానీ, వాటిలో సవరణలు అనుమతించరు.
- లోక్ సభ వరకు నాలుగు కమీషన్లు ఏర్పాటయ్యాయి. ఈ కమీషన్ల పేర్లు, అవి ఏ సంవత్సరంలో ఏర్పాటయ్యాయి మరియు ఏ చట్టం కింద వాటిని స్థాపించారు అనేది టేబుల్ లో పేర్కొనబడింది.
- **రాజ్యాంగ నిబంధనలు** (Constitutional Provisions)
- భారత రాజ్యాంగంలోని 81, 82, 170, 330 మరియు 332 అధికరణలు పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల విభజనకు సంబంధించినవి. ఈ ఆర్టికల్స్ 84వ రాజ్యాంగ సవరణ చట్టం 2001 మరియు 87వ రాజ్యాంగ సవరణ చట్టం 2003 ద్వారా సవరించబడ్డాయి. రాజ్యాంగంలో ఈ రెండు సవరణల యొక్క ప్రభావం ఈ క్రింది విధంగా ఉంది:
- 1. 1971 జనాభా లెక్కల ఆధారంగా లోక్ సభ లో వివిధ రాష్ట్రాలకు కేటాయించిన మొత్తం సీట్ల సంఖ్య 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన వరకు మార్చకూడదు.
- 2. 1971 జనాభా లెక్కల ఆధారంగా నిర్ణయించబడిన అన్ని రాష్ట్రాల శాసనసభలలో ఉన్న మొత్తం సీట్ల సంఖ్య కూడా 2026 సంవత్సరం తర్వాత చేపట్టే మొదటి జనాభా గణన వరకు మార్చకూడదు.
- 3. లోక్ సభ మరియు రాష్ట్ర శాసనసభలలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేయవలసిన సీట్ల సంఖ్య 2001 జనాభా లెక్కల ఆధారంగా తిరిగి రూపొందించబడుతుంది.

Raghuram Sir

- 4. ప్రతి రాష్ట్రం 2001 జనాభా లెక్కల ఆధారంగా ప్రాదేశిక పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాలుగా పునర్విభజన చేయబడుతుంది (The territory will be re-divided into parliamentary and assembly constituencies.)మరియు ఇప్పుడు విభజించబడిన అటువంటి నియోజకవర్గాల పరిధి 2026 సంవత్సరం తర్వాత చేపట్టే మొదటి జనాభా గణన వరకు స్తంభింపజేయబడుతుంది.
- 5. రాష్ట్రంలోని ప్రతి పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల జనాభా (2001 జనాభా లెక్కల ఆధారంగా) ఆచరణ సాధ్యమైనంత వరకు, రాష్ట్రం అంతటా ఒకే విధంగా ఉండేలా నియోజకవర్గాలు రీడెలి చేయాలి.(5. The constituencies should be redistributed so that the population of each parliamentary and assembly constituency in the State (based on the 2001 census) is, as far as practicable, uniform throughout the State.)
- **నాల్గవ డీలిమిటేషన్ కమీషన్** (Fourth Delimitation Commission)
- రాజ్యాంగంలోని పైన పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా, పార్లమెంట్ డీలిమిటేషన్ చట్టం, 2002 న రూపొందించింది మరియు డీలిమిటేషన్ కమీషన్ ఏర్పాటుకు అవకాశం కల్పించింది. 2002 నాటి రాజ్యాంగం మరియు డీలిమిటేషన్ చట్టం ప్రకారం కమీషన్ విధి 2001 జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంటరీ మరియు భారతదేశాన్ని (పూర్వపు జమ్మూ మరియు కాశ్మీర్ మినహా) సరిదిద్దడం.
- 2002 నాటి నాల్గవ డీలిమిటేషన్ కమీషన్ ముగ్గురు సభ్యుల సంఘం. ఇది ఈ క్రింది వాటిని కలిగి ఉంది:
- 1. సర్వోన్నత న్యాయస్థానంలో పనిచేస్తున్న లేదా పదవీ విరమణ చేసిన న్యాయమూర్తిగా ఉండాల్సిన ఛైర్‌పర్సన్
- 2. ప్రధాన ఎన్నికల కమిషనర్ లేదా ప్రధాన ఎన్నికల కమిషనర్ నామినేట్ చేసిన ఎన్నికల కమిషనర్ ఎక్స్-అఫిషియో సభ్యుడు
- 3. సంబంధిత రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం యొక్క రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఇతర ఎక్స్-అఫిషియో సభ్యుడు

(1. The Chairperson shall be a sitting or retired judge of the Supreme Court.

2. The Chief Election Commissioner or an Election Commissioner nominated by the Chief Election Commissioner is an ex-officio member.

3. The State Election Commissioner of the concerned State or Union Territory and other ex-officio members)

- అదనంగా, ప్రతి రాష్ట్రానికి సంబంధించి కమీషన్లో పది మంది అసోసియేట్ సభ్యులు ఉన్నారు. వారిలో ఐదుగురు ఆ రాష్ట్రం నుంచి ఎన్నికైన లోక్ సభ  సభ్యులు కాగా మరో ఐదుగురు రాష్ట్ర శాసనసభ సభ్యులు. ఒక రాష్ట్రంలో లోక్ సభ సభ్యుల సంఖ్య ఐదు కంటే తక్కువగా ఉంటే, అటువంటి సభ్యులందరూ ఆ రాష్ట్రానికి అసోసియేట్ సభ్యులుగా ఉంటారు. ఈ అనుబంధ సభ్యులను సంబంధిత లోక్ సభ  మరియు రాష్ట్ర శాసనసభల స్పీకర్లు నామినేట్ చేశారు. అయితే, ఈ అనుబంధ సభ్యులకు ఓటు వేసే హక్కు లేదా కమీషన్ యొక్క ఏదైనా ఆర్డర్‌పై సంతకం చేసే హక్కు లేదు.

Raghuram Sir

- ఈ కమీషన్ ఛైర్‌పర్సన్ గా సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ కులదీప్ సింగ్ నియమితులయ్యారు.
- **సిఫార్సుల అమలు** (Implementation of the Recommendations)
- కమీషన్ తన సిఫార్సులను 2007లో ప్రభుత్వానికి సమర్పించింది. భారత రాష్ట్రపతి 2008లో కమీషన్ సిఫార్సులను అమలు చేసే నోటిఫికేషన్‌పై సంతకం చేశారు, తద్వారా పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాలను తిరిగి నిర్వచించారు.
- కమీషన్ సిఫార్సులు ఐదు రాష్ట్రాలకు, అంటే అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, నాగాలాండ్ మరియు జార్ఖండ్‌లకు వర్తించవు. భారత ప్రభుత్వం నాలుగు ఈశాన్య రాష్ట్రాలలో డీలిమిటేషన్ పనిని వాయిదా వేసింది మరియు జార్ఖండ్ రాష్ట్రానికి సంబంధించిన కమీషన్ యొక్క తుది ఉత్తర్వును రద్దు చేసింది.
- అన్ని రాష్ట్రాల్లోని 543 పార్లమెంటరీ నియోజకవర్గాలలో 499 లోక్ సభ కు 2009 సార్వత్రిక ఎన్నికలు, జాతీయ రాజధాని ఢిల్లీ మరియు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి (అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, నాగాలాండ్, జార్ఖండ్ మరియు గతంలో జమ్మూ మరియు కాశ్మీర్ మినహా) కొత్తగా విభజించబడిన నియోజకవర్గాల ఆధారంగా జరిగాయి.
- **కమీషన్ ఉత్తరువు** (Order of the Commission)
- మే 2022 లో, J&K UTలోని పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల డీలిమిటేషన్‌కు సంబంధించి కమీషన్ తుది ఉత్తర్వు చేసింది. ఈ ఆర్డర్ లోని వివిధ నిబంధనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:
- 1. డీలిమిటేషన్ ప్రయోజనం కోసం కమీషన్ J&Kని ఒకే సంస్థగా పరిగణించింది. తత్ఫలితంగా, మొత్తం 5 పార్లమెంటరీ నియోజకవర్గాలు ఇప్పుడు సమాన సంఖ్యలో 18 అసెంబ్లీ నియోజకవర్గాలను కలిగి ఉన్నాయి.
- 2. అనంతనాగ్ రాజౌరి పార్లమెంటరీ నియోజకవర్గం కాశ్మీర్ ప్రాంతంలోని అనంతనాగ్ ప్రాంతం మరియు జమ్మూ ప్రాంతంలోని రాజౌరి & పూంచ్ ప్రాంతాన్ని కలపడం ద్వారా రూపొందించబడింది.
- 3. J&K లోని మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలలో 43 జమ్మూ ప్రాంతానికి మరియు 47 కాశ్మీర్ ప్రాంతానికి చెందినవి.
- 4. జమ్మూ ప్రాంతం కోసం 6 కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు మరియు కాశ్మీర్ ప్రాంతానికి 1 కొత్త అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు.
- డీలిమిటేషన్ కమీషన్ జారీ చేసిన నోటిఫికేషన్ మే 5, 2022.
- 5. ఎస్టీలకు 9 అసెంబ్లీ నియోజకవర్గాల రిజర్వేషన్. వీటిలో 6 జమ్మూ ప్రాంతంలో మరియు 3 కాశ్మీర్ ప్రాంతంలో ఉన్నాయి.
- 6. ఎస్సీలకు 7 అసెంబ్లీ నియోజకవర్గాల రిజర్వేషన్.
- 7. కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పేర్లను కూడా కమీషన్ మార్చింది. ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి శ్రీ మాతా వైష్ణో దేవి అని పేరు పెట్టారు.

Raghuram Sir

- **కమీషన్ సిఫార్సులు** (Recommendations of the Commission)
- పబ్లిక్ హియరింగ్ సమయంలో, కమీషన్ కాశ్మీరీ వలసదారులు మరియు పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ మరియు కాశ్మీర్ (PoJ&K) నుండి వలస వచ్చిన వ్యక్తుల నుండి అనేక వినతులను స్వీకరించింది. కశ్మీరీ వలసదారుల ప్రతినిధులు గత మూడు దశాబ్దాలుగా తమ సొంత దేశంలో శరణార్థులుగా హింసించబడ్డారని మరియు నిర్వాసితులుగా జీవించవలసి వచ్చిందని కమీషన్ ముందు తెలియజేశారు. వారి రాజకీయ హక్కులను కాపాడుకోవడానికి, J&K అసెంబ్లీ మరియు పార్లమెంట్‌లో వారికి సీట్లు కేటాయించాలని కోరారు. PoJ&K నుండి **ఇతరప్రాంతాలకు** వెళ్లిన వ్యక్తులు J&K అసెంబ్లీలో తమకు కొన్ని సీట్లు కేటాయించాలని కమీషన్‌ను కోరారు. దీని ప్రకారం, కమీషన్ కేంద్ర ప్రభుత్వానికి ఈ క్రింది సిఫార్సులు చేసింది:
- 1. **కాశ్మీరీ వలసదారులు:** J&K అసెంబ్లీలో కాశ్మీరీ వలసదారుల సంఘం నుండి కనీసం ఇద్దరు సభ్యులను (వారిలో ఒకరు తప్పనిసరిగా స్త్రీ అయి ఉండాలి) సదుపాయం. అటువంటి సభ్యులకు పుదుచ్చేరి UT అసెంబ్లీకి నామినేటెడ్ సభ్యుల అధికారంతో సమానంగా అధికారం ఇవ్వబడుతుంది.
- 2. **PoJ&K నుండి ఇతరప్రాంతాలకు వెళ్లిన వ్యక్తులు:** కేంద్ర ప్రభుత్వం PoJ&K నుండి **ఇతరప్రాంతాలకు** వెళ్లిన వ్యక్తులకు J&K అసెంబ్లీలో కొంత ప్రాతినిధ్యం కల్పించడాన్ని పరిగణించవచ్చు. PoJ&K నుండి **ఇతరప్రాంతాలకు** వెళ్లిన వ్యక్తుల ప్రతినిధులను నామినేట్ చేయడం ద్వారా ఇది చేయవచ్చు.
- 1947-48, 1965 మరియు 1971 సమయంలో PoJ&K నుండి స్థానభ్రంశం చెందిన వ్యక్తులు.

Raghuram Sir

## జాతీయ కమీషన్లు/కేంద్ర సంస్థలు మరియు వాటి నోడల్ మంత్రిత్వ శాఖలు

| కమీషన్/బాడీ | కింద వస్తుంది |
|---|---|
| నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ | హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, (Ministry of Home affairs) |
| ఇంటర్–స్టేట్ కౌన్సిల్ | హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, |
| జోనల్ కౌన్సిల్స్ | హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, |
| జాతీయ దర్యాప్తు సంస్థ | హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, |
| జాతీయ మానవ హక్కుల కమీషన్ | హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, |
| జాతీయ మహిళా కమీషన్ | మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ (Ministry of women & child Development) |
| నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ | మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ |
| కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు | మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ |
| భారత అటార్నీ జనరల్ | చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ (Ministry Law and Justice) |
| సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా | చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ |
| లా కమీషన్ ఆఫ్ ఇండియా | చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ |
| భారత ఎన్నికల సంఘం | చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ |
| డీలిమిటేషన్ కమీషన్ ఆఫ్ ఇండియా | చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ |
| బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా | చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ |
| జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ | వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ (Ministry of Consumer Affairs) |
| కేంద్ర సమాచార కమీషన్ | సిబ్బంది మంత్రిత్వ శాఖ (Ministry of Personnel) |
| యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ | సిబ్బంది మంత్రిత్వ శాఖ |
| స్టాఫ్ సెలక్షన్ కమీషన్ | సిబ్బంది మంత్రిత్వ శాఖ |
| సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ | సిబ్బంది మంత్రిత్వ శాఖ |
| సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ | సిబ్బంది మంత్రిత్వ శాఖ |
| సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ | సిబ్బంది మంత్రిత్వ శాఖ |
| లోక్‌పాల్ | సిబ్బంది మంత్రిత్వ శాఖ |
| ఫైనాన్స్ కమీషన్ | ఆర్థిక మంత్రిత్వ శాఖ (Ministry of Finance) |
| వస్తువులు మరియు సేవల పన్ను కౌన్సిల్ | ఆర్థిక మంత్రిత్వ శాఖ |
| కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా | ఆర్థిక మంత్రిత్వ శాఖ |
| ఎస్సీల కోసం జాతీయ కమీషన్ | సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ (Ministry of Social Justice and Empowerment) |
| జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ | సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ |
| వికలాంగులకు ప్రధాన కమిషనర్ | సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ |
| ఎస్టీల కోసం జాతీయ కమీషన్ | గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (Ministry of Tribal affairs) |
| లింగ్విస్టిక్ కమిషనర్ | మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (Ministry of Minority affairs) |
| మైనారిటీల జాతీయ కమీషన్ | మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ |
| నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ | ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ మంత్రిత్వ శాఖ (Ministry of Development of the North Eastern Region) |
| నీతి ఆయోగ్ | ప్రణాళికా మంత్రిత్వ శాఖ (Ministry of Planning) |

Raghuram Sir

# ప్రకరణ 279A వస్తుసేవల పన్నుల మండలి. G.S.T. Council

279A(1) ప్రకారం ప్రకరణను చేర్చటంవల్ల భారత రాష్ట్రపతికి ఈ చట్టం అమలులోకి వచ్చిన 60 రోజులలోపల వస్తుసేవాపన్నుల మండలి (GST కౌన్సిల్)ను ఏర్పాటుచేసే అధికారం లభిస్తుంది.

279A(2) **G.S.T. Council**లో క్రిందివారు సభ్యులుగా ఉంటారు.

## మండలి నిర్మాణం (Composition)

ఈ క్రింది సభ్యులలో కౌన్సిల్ ఏర్పాటు చేయబడుతుంది.

a) ఛైర్మన్ : కేంద్ర ఆర్థికమంత్రి

b) సభ్యుడు : కేంద్ర రెవిన్యూ/ఆర్థిక సహాయమంత్రి

c) సభ్యులు : ప్రతి రాష్ట్రం యొక్క ఆర్థిక /పన్ను విధింపు బాధ్యత కలిగిన మంత్రి

279A (3) ప్రకారం ఈ కమిటీలోని సభ్యులు తమలో ఒకరిని ఒక నిర్ణీతకాలానికి ఉపాధ్యక్షుడుగా ఎన్నుకొనవలెను. అదే విధంగా ఉపాధ్యక్షుని కాలపరిమితిని కూడా సభ్యులే నిర్ణయించవలెను.

279A(4) **G.S.T. Council** క్రింద పేర్కొన్న అంశాలపై కేంద్రప్రభుత్వంకు, రాష్ట్రప్రభుత్వాలకు సిఫారసు చేయవలసి ఉంటుంది.

- 279A4(a) : కేంద్రము మరియు రాష్ట్రములు విధించు పన్నులు, సెస్ లు మరియు సర్‌ఛార్జీలు, వస్తువులు మరియు సేవల పన్ను కిందికి వచ్చే అంశాల గురించి.
- 279A4(b) : కేంద్రము మరియు రాష్ట్రములు విధించు పన్నులు) సెస్సు మరియు సర్‌ఛార్జీలు, వస్తువులు మరియు సేవలపై పన్నులు విధింపబడే వస్తువులు మరియు పన్ను విధింపబడకుండా మినహాయింపు పొందు వస్తువులు మరియు సేవల గురించి.
- 279A4(c) : వస్తువులు మరియు సేవల పన్నుకు సంబంధించిన పన్ను శాసనములు రూపకల్పన పన్ను విధించుటకు మార్గదర్శకాలు, అంతర్రాష్ట్ర వర్తక వాణిజ్యాలలో వస్తువులు సేవల సరఫరాపై విధించిన పన్నును వినియోగపరచుటకు సంబంధించిన నియమాలను రూపొందించుట గురించి.
- 279A4(d) : వస్తువులు మరియు సేవలపై పన్నుల నుండి మినహాయింపు కోరుతూ వస్తువులు మరియు సేవల టర్నోవర్ యొక్క పరిమితిని గూర్చి తెలియజేయాలి.
- 279A4(e) : వస్తువులు మరియు సేవలపై విధింపదగిన ఫ్లోర్ రేట్లు, బాండ్ల గురించి.
- 279A4(f) : ప్రకృతి విపత్తు లేదా విపత్తు సమయంలో అదనపు వనరులను సేకరించటం కోసం నిర్ణీత కాలంపాటు ప్రత్యేక పన్ను రేట్లు గురించి.
- 279A4(g) : అరుణాచలప్రదేశ్, జమ్మూ మరియు కాశ్మీర్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, హిమాచలప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ప్రత్యేక నిబంధనలపై కౌన్సిల్ నిర్ణయించే యితర విషయాలపై సిఫారసులు చేస్తుంది.
- 279A4(h) : **G.S.T. Council** నిర్ణయించే ఇతర అంశాలు.
- **279A(5)** : ముడిచమురు, హైస్పీడ్ పెట్రోలు, సహజవాయువు మరియు వైమానిక టర్‌బైన్ ఇంధనాలపై GST విధింపబడే తేదిని కౌన్సిల్ నిర్ణయిస్తుంది.
- **279A(6)** : ఈ ప్రకరణ ప్రకారం తన విధులను నిర్వర్తించేటప్పుడు హేతుబద్ధమైన పన్నుల వ్యవస్థ అదేవిధంగా జాతీయ స్థాయిలో వస్తువులు, సేవల మార్కెట్ సమతుల్యంగా ఉండే విధంగా వస్తువులు, సేవల పన్నుల మండలి చూసుకోవాల్సి ఉంటుంది.
- **279A(7)** సమావేశానికి అవసరమైన కోరమ్ 1/2 అనగా 50% సభ్యుల హాజరు.
- **279A(8)**: **G.S.T. Council** తనకవసరమైన విధివిధానాలను తనకుతానుగా రూపొందించుకోవాలి.
- **279A(9)** : కౌన్సిల్ యొక్క ప్రతి నిర్ణయము హాజరై ఓటు వేసే సభ్యులలో 3/4 వంతు అనగా 75 మెజారిటీతో తీసుకోబడుతుంది.

ఆ ఓటు విలువ కింది విధంగా ఉంటుంది.

a. మొత్తం వేయబడిన ఓట్లలో కేంద్రప్రభుత్వం ఓటు విలువ 1/3 వ వంతుగా ఉంటుంది.

b. మొత్తం వేయబడిన ఓట్లలో రాష్ట్రప్రభుత్వాల ఓటు విలువ 2/3 వ వంతుగా ఉంటుంది.

- **279A(10) : G.S.T. Council** తీసుకొనే చర్యలు కింది కారణాలపై చెల్లకుండా పోవు.

a. పన్ను మండలి సభ్యులలో ఖాళీ ఉన్నదన్న కారణముతో లేదా దాని నిర్మాణములో లోపమున్నదన్న కారణము లేదా

b. మండలి సభ్యునిగా ఒక వ్యక్తి నియామకం సరిగా లేనపుడు లేదా

c. మండలి విధాన ప్రక్రియ సరిగా లేనప్పటికి దాని ప్రభావము ఏదేని కేసుపై వ్యతిరేక ప్రభావం లేకపోవటం.

- **279A(11) : G.S.T. Council** క్రింద పేర్కొన్న వివాదాల పరిష్కారానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి.

a. కేంద్ర ప్రభుత్వమునకు మరియు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రములకు మధ్య వచ్చు వివాదమునకు సంబంధించి లేదా

b. కేంద్ర ప్రభుత్వము మరియు ఏదేని రాష్ట్రము లేదా ఏవేని రాష్ట్రములు ఒకవైపుగాను మరియు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రములు మరొకవైపుగాను ఉండి వివాదము తలెత్తినపుడు లేదా

c. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రములకు మధ్య వచ్చు వివాదములు.

**What is a GST Council?**

ఎ) 1, 2		బి) 1, 2, 3, 5		సి) 2, 3, 4, 5		డి) 1, 2, 3, 4, 5

17. **2023 అక్టోబర్‌లో సుప్రీంకోర్టు (Sex marrieges) స్వలింగ సంపర్క వివాహ చట్టబద్ధతకు సంభందించి వెలువరించిన తీర్పులోని అంశాలను గుర్తించండి.**

   1. స్వలింగ సంపర్కుల వివాహనికి చట్టబద్ధత కల్పించడానికి సుప్రీంకోర్టు నిరాకరించినది.
   2. ఇటువంటి వివాహాలకు చట్టబద్ధత కల్పించాలసినది పార్లమెంట్ వంటి శాసన వ్యవస్థలు మాత్రమేనని పేర్కొన్నది.
   3. స్పెషల్ మ్యారెజ్ Act, 1954లోని సెక్షన్-4 పరిదిలో స్వలింగ సంపర్క వివాహాలను చట్టబద్ధం చేయలేము.
   4. స్వలింగ సంపర్కుల ఆందోళలను పరిష్కరించడానికి కేంద్రం ఒక కమిటిని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు పెర్కొన్నది.

   ఎ) 1, 2 బి) 1, 2, 4 సి) 2, 3, 4 డి) 1, 2, 3, 4

**జవాబులు**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1) డి | 2) ఎ | 3) డి | 4) సి | 5) డి | 6) ఎ | 7) డి | 8) సి | 9) సి |
| 10) సి) | 11) డి | 12) బి | 13) ఎ | 14) బి | 15) డి | 16) డి | 17) డి | |

# Note: **18**వ లోక్‌సభ పూర్తి సమాచారం కొరకు

## ఈ కరంట్ పాలిటీ అంశాలపై Classes కోరకు Raghuram’s Academy APP ని డౌన్‌లోడ్ మరియు Raghuram Sir Youtube Channel ని Subscribe చేసుకోగలరు.

# THE PROTECTION OF CHILDREN FROM SEXUAL OFFENCES ACT, 2012
# లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ చట్టం, 2012

- **POCSO Act - 2012 (ఈ చట్టాన్ని 2019లో సవరించారు)**
  **(2020లో POCSO New Rules అమలులోనికి వచ్చెను)**
- U.N. Convention on the rights of the child in 1992 కి అనుగుణంగా రూపొందించబడినది.
- చట్టం అమలు – 2012 నవంబర్, 14. చట్టం ప్రకారం "చైల్డ్" అనగా 18 సంవత్సరాలలోపు బాల బాలికలు.
- చట్ట స్వభావం – GENDER - NEUTRAL NATURE. GENDER NEUTRAL అనగా – లింగ తటస్థత పాటిస్తుంది.
- లింగ తటస్థత అనగా–18 సంవత్సరాలలోపు బాల బాలికలపై స్త్రీలు దాడి చేసిన, పురుషులు దాడి చేసిన శిక్షింపబడతారు.
- సవరణలు – ఈ చట్టంను 2019లో సవరించి కఠిన శిక్షలు – వంటివి నూతనంగా పేర్కొన్నారు.

---

- చొప్పించటం ద్వారా జరిగే లైంగిక దాడి – శిక్ష మరియు జరిమానా
  **(Penetrative Sexual Assault and Punishment therefore) (Section - 3 & 4)**
  కనిష్టం : 10 సం॥లు    గరిష్టం : యావజ్జీవ

  ఒకవేళ 16 సంవత్సరాలలోపు గల బిడ్డపై దాడి చేస్తే
  కనిష్టం : 20 సం॥లు    గరిష్టం : యావజ్జీవ

---

- తీవ్రంగా బలవంతాన చొప్పించటం జరిపే లైంగిక దాడి – శిక్ష మరియు జరిమానా
  **(Aggravated Penitrative Sexual Assault and Punishment therefore) (Section - 5 & 6)**
  కనిష్టం : 20 సం॥లు    గరిష్టం : యావజ్జీవ

---

- లైంగిక దాడి – శిక్ష మరియు జరిమానా **(Sexual Assault and Punishment therefor) (Section - 7 & 8)**
  కనిష్టం : 3 సం॥లు    గరిష్టం : 5 సం॥లు

---

- తీవ్రమైన లైంగిక దాడి – శిక్ష మరియు జరిమానా
  **(Aggravated Sexual Assault and Punishment therefor) (Section - 9 & 10)**
  కనిష్టం : 5 సం॥లు    గరిష్టం : 7 సం॥లు

---

- లైంగిక వేధింపు–శిక్ష మరియు జరిమానా **(Sexual Harassment and Punishment therefor) (Section-11 & 12)**
  కనిష్టం : –    గరిష్టం : 3 సం॥లు

---

- బిడ్డను కామ దృష్టితో నీలి చిత్రాలకు ఉపయోగించడం
  **(Uses a child or children for pornographic purpose) (Section - 14)**
  1వసారి నేరం చేస్తే : కనీసం 5 సం॥లు    2వసారి అదే నేరం చేస్తే : కనీసం 7 సం॥లు

---

- బిడ్డ యొక్క అశ్లీల బూతు సంబంధ సాహిత్యం దాచి ఉంచినా
  **(Stores or possesses pornographic material in any form involving child) [Section - 15(1)]**
  మొదటిసారి జరిమానా – రూ. 5,000    రెండవసారి జరిమానా – రూ. 10,000

  బిడ్డ యొక్క అశ్లీల బూతు సంబంధ సాహిత్యం పంపిణీ చేసినా – 3 సం॥ జైలు శిక్ష
  **(Transfer pornographic material in any form involving child) [Section - 15(2)]**

---

- బిడ్డ నగ్న చిత్రాలు వ్యాపారపరంగా వాడుకుంటే
  **(Stores or possesses pornographic material in any form involving child for commercial purpose) (Section - 15 (3)**
  మొదటిసారి : 3 సం॥ – 5 సం॥    రెండవసారి : 5 సం॥ – 7 సం॥

**సెక్షన్-17 (Abetment) :**

- లైంగిక వేదింపులకు పాల్పడే వారితో సమానంగా వాటిని ప్రోత్సహించే వారికి కూడా శిక్ష వేయడం జరుగుతుంది.

**సెక్షన్-18 :**

- ఈ చట్టం ప్రకారం నేరం చేసే ప్రయత్నం కూడా నేరంగానే పరిగణలోకి తీసుకోబడుతుంది. తదనుగునంగా శిక్షించడం జరుగుతుంది. సగం శిక్ష వేయుటకు ఆస్కారం వుంది.

**సెక్షన్-19 :**

- కేసును గురించి ఈ క్రింది వారికి ఫిర్యాదు చేయవచ్చు. ప్రత్యేక బాలల పోలీస్ విభాగం, స్థానిక పోలీస్.
- బాధితురాలికి తక్షణ పునరావాసం కల్పించి ప్రత్యేక పునరావాస కేంద్రానికి తరలించాలి. తక్షణ వైద్య సదుపాయాన్ని అందించాలి. మరియు వసతి కల్పించాలి. ఈ విషయాల్ని పోలీసులు 24 గం.లలోగా పూర్తి చేసి శాశ్విత ఆవాసం కల్పించాలి.
- ప్రత్యేక బాలల పోలీసు విభాగం లేక స్థానిక పోలీసులు అనవసరమయిన జాప్యం చేయకుండా 24 గంటలలోగా ఈ విషయాన్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి, పిల్లల ప్రత్యేక న్యాయస్థానానికి కూడా తెలియజేయాలి. ప్రత్యేక న్యాయస్థానం ఏర్పడి లేని చోట సెషన్స్ కోర్టులో తెలియజేయాలి. అలా తెలియజేసే నివేదికలో బిడ్డ ఆలన, రక్షణ అవసరాన్ని, ఆ దిశగా తీసుకున్న చర్యలను గురించి కూడా పొందు పరచాలి.

**సెక్షన్-21 :**

- ఫిర్యాదు నమోదు చేయకుండా ఉంటే గరిష్టంగా 6 నెలలు జైలు శిక్ష మరియు జరిమానా.
  **నోట్ :** సంఘటన జరిగిన తర్వాత ఎప్పుడైనా ఫిర్యాదును బిడ్డ చేయవచ్చు.

**సెక్షన్-22 :**

- తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తికి విధించే శిక్ష – (సెక్షన్ – 3, 5, 7, 9లో పేర్కొన్న నేరాలపై ఫిర్యాదు)
  **గరిష్టంగా :** 6 సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమానా.
- తప్పుడు ఫిర్యాదు లేదా సమాచారం చైల్డ్ ఇస్తే – ఎటువంటి శిక్ష ఉండదు.
- ఎవరైనా ఒక వ్యక్తి తప్పుడు సమాచారం బిడ్డకు వ్యతిరేకంగా ఇచ్చి బాధితులగా చేస్తే – ఒక సం॥ జైలు శిక్ష మరియు జరిమానా.

**సెక్షన్-23 :**

- ఇటువంటి నేరాలకు సంబంధించి కక్షదారు మరియు నిందుతుల వివరాలను మీడియా ప్రదర్శించకూడదు. కేవలం కోర్టు యొక్క అనుమతితో మాత్రమే వెల్లడించాలి.

**సెక్షన్-24 :**

- బాధిత బాలిక వాంగ్మూలాన్ని తన ఇంటి వద్ద గాని, తాను కోరిన ప్రదేశంలో గాని మహిళా పోలీస్ యస్.ఐ ర్యాంకుకి తగ్గకుండా ఉన్న వ్యక్తి ద్వారా తీసుకోవాలి.
- రాత్రి వేళల్లో ఏ బాలికను పోలీస్ స్టేషన్‌లో నిర్భందించకూడదు.వాంగ్మూలం స్వీకరించేటప్పుడు పోలీస్ ఆఫీసర్స్ యూనిఫార్మ్ వేసు కోరాదు.

**సెక్షన్-25 :**

- మేజిస్ట్రేట్ ద్వారా బిడ్డ వాంగ్మూలం నమోదు చేయుట.

For Online Classes Download
Raghuram's Academy app
Whatsapp: 9989493872, 9640948986

**సెక్షన్-26 :**

- వాంగ్మూలం బిడ్డ తల్లిదండ్రుల సమక్షంలో లేదా బిడ్డకు నమ్మకమున్న వ్యక్తి సమక్షంలో రికార్డు చేయాలి.
- వాంగ్మూలాన్ని బాలిక మాటల్లోనే రికార్డ్ చేయాలి. అవసరమైతే ట్రాన్స్‌లేటర్‌ని వెంట తీసుకోవాలి.
- బాధితురాలు వికలాంగురాలైతే ఆ విభాగాన్ని అర్థం చేసుకునే వ్యక్తి యొక్క సహాయం తీసుకోవాలి.

**సెక్షన్-27 :**

- వైద్య పరీక్షలు బాధితురాలు తల్లి తండ్రుల సమక్షంలోగాని లేదా ఆమె యొక్క సంరక్షకుల సమక్షంలో నిర్వహించాలి.
- బాలికలపై లైంగిక దాడి విషయాలలో వైద్య పరీక్షలను మహిళా డాక్టర్ మాత్రమే నిర్వహించాలి.

**సెక్షన్-28 (ప్రత్యేక కోర్టుల ఏర్పాటు) (Special Court) :**

- ఈ కేసుల్లో విచారణను వేగవంతంగా జరిపేందుకు?గాను, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి, గెజిట్‌లో ప్రకటించడం ద్వారా, ప్రతి జిల్లాలోనూ, ఈ కేసుల విచారణకు ఈ చట్టం కింద ప్రత్యేక న్యాయ స్థానాలను ఏర్పాటు చేయాలి.
- అయితే, ఏదేని న్యాయస్థానాన్ని 'కమిషన్స్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ యాక్ట్, 2005 (4 ఆఫ్ 2006) కింద పిల్లల న్యాయస్థానంగా ప్రకటించి ఉన్న సందర్భంలో, లేదా వేరే చట్టం కింద అదే ఉద్దేశ్యాల కోసం ఏర్పాటై ఉన్న ప్రత్యేక న్యాయస్థానంగానీ, ఈ చట్టం కింద ఏర్పడిన ప్రత్యేక న్యాయస్థానంగా భావించవచ్చు.

**సెక్షన్-29, 30 :**

- వివిధ రకాల నేరాల విషయంలో నిర్ధోశిత్వాన్ని  నిందారోపితుడు తన నిర్ధోషిత్వాన్ని నిరూపించుకోవలసి వుంటుంది.

**సెక్షన్-31 :**

For Online Classes Download
Raghuram's Academy app
Whatsapp: 9989493872, 9640948986

- ప్రత్యేక న్యాయస్థానాలను సెషన్స్ కోర్టుగా భావించాలి.

**సెక్షన్-32 :**

- ఈ చట్ట కేసుల నిర్వహణ కోసం 7 సంవత్సరాల అనుభవం గల స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ నియామకం.

**సెక్షన్-33 :**

- ప్రత్యేక న్యాయస్థానం పద్ధతులు – అధికారాలు. అందులో క్రాస్ ఎగ్జామినేషన్, రీ ఎగ్జామినేషన్ సందర్భంగా బిడ్డను అడగదలచుకున్న ప్రశ్నల జాబితాను ముందుగా ప్రత్యేక న్యాయస్థానానికి అందించాలి.
- వాంగ్మూల సేకరణ సమయంలో తగిన నిడివిని ఇవ్వాలి. మళ్ళీ మళ్ళీ గుచ్చి గుచ్చి ప్రశ్నలు అడగరాదు.
- బాలికల శీలాన్ని శంకించే విధమైన తీవ్రమయిన, కఠినమైన ప్రశ్నలు వేయరాదు.

**సెక్షన్-34 :**

- బిడ్డయే నేరానికి పాల్పపడిన సందర్భంలో ది జువైలింగ్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్, 2015) పరిధిలో వ్యవహరించాలి.

**సెక్షన్-35 :**

- సత్వర న్యాయం కోసం నేరం జరిగిన 30 రోజుల్లోగా వాంగ్మూలం భాదితురాలి నుండి తీసుకోవాలి. మరియు ప్రత్యేక కోర్టుల ద్వారా విచారణ సం.లోపు పూర్తి చేయాలి.

**సెక్షన్-36 :**

- న్యాయ స్థాన పరీక్ష సమయంలో బిడ్డ నిందితుడ్ని చూసే వీలు లేదు. కెమెరా ముందు వాంగ్మూల సేకరణ జరగాలి.

**సెక్షన్-40 :** ఆర్థిక స్థోమత లేనప్పుడు బిడ్డకు లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా న్యాయ సహాయం అందించాలి.

**సెక్షన్-43 :**

- ఇటువంటి నేరాలు పునరావృతం కాకుండా వుండటానికి మీడియా ద్వారా వివిధ రకాల ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి.

**సెక్షన్-44 :**

- ఈ విషయాలపై జాతీయ మరియు రాష్ట్రీయ కమీషన్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి ముఖ్యంగా బాలల హక్కులను కాపాడేవిధంగా కృషి చేయాలి.
- పై బాధ్యతలను స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (యన్.సి.పి.సి.ఆర్) అండ్ స్టేట్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (యస్.సి.పి.సి.ఆర్) ముఖ్య భూమిక పోసిస్తుంది.

# THE SEXUAL HARRASSMENT OF WOMEN AT WORK PLACE DREVENTION, PROHIBITION AND REDRESSAL ACT, 2013

**POSH-2013 : చట్టానికి మూలమైన కేసు - విశాఖ వర్సెస్ రాజస్థాన్ (1997)**

**3 నిర్ధిష్ట ప్రయోజనాల కొరకు POSH ACT-2013 రూపొందించారు.**

- నివారణ (Prevention)
- నిషేధం (Prohibition)
- పరిహారం (Redressal)

**సెక్షన్-1 :** ఈ చట్టం భారత్ అంతటా వర్తిస్తుంది.

**సెక్షన్-2 :** భాదిత మహిళ అనగా నిర్వచనం పేర్కొంటుంది.

**సెక్షన్-3 :**

- **లైంగిక వేదింపులు అనగా :** ప్రత్యక్షంగా (లేదా) పరోక్షంగా ఇష్టపడని ఈ క్రింది చర్యలు :
  - భౌతికంగా (లేదా) శారీరకంగా తాకడం.
  - లైంగిక ప్రయోజనాల కోసం బలవంతం చేయడం లైంగిక వాఖ్యలు, సైగలు చేయడం.
  - అశ్లీల చిత్రాలు చూపడం.
  - లైంగిక సంభందిత ద్వంద్వ మాటలు మాట్లాడడం.

**సెక్షన్-3 :**

- లైంగిక వేదింపుల నివారణ. ఈ క్రింది చర్యలు కూడా లైంగిక వేదింపులో సమానం.
  - ఉద్యోగ ఆశ చూపిస్తూ లోబర్చుకోవడం.
  - ఉద్యోగం పోతుందని బెదిరించడం.
  - ఆమె పనిలో కావాలని జోక్యం చేసుకోవడం.
  - ఆమెకు ప్రతికూల వాతావరణం సృష్టించడం.
  - మహిళా ఆరోగ్యం, భద్రతకు విఘాతం కలిగించడం.

**సెక్షన్-4 : (ICC ఏర్పాటు - ఇంటర్నల్ కంప్లెయింట్ కమిటీ) :**

- పది మంది లేదా అంతకన్నా ఎక్కువ ఉద్యోగులు పని చేస్తున్న కార్యాలయాలలో ఏర్పాటు చేయాలి.
- ఈ కమిటి ఛైర్మన్, సభ్యుల పదవికాలం – 3 సం॥ మించకూడదు.
- ఈ కమిటీకి నామినేట్ చేయబడిన వారిలో సగం మంది మహిళలు అయి ఉండాలి.
- **కమిటి ఛైర్మన్ :** సంస్థ కార్యాలయంలో పనిచేసే సీనియర్ మహిళ.
- **కమిటిలో బాహ్య సభ్యుడు :** నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్‌కి చెందిన లేదా స్త్రీల వేదింపుల సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి ఒక సభ్యుడు. (వీరికి మాత్రం సంస్థ యజమాని అలవెన్స్ (లేదా) ఫీజ్ చెల్లిస్తాడు).
- **కమిటీలో సంస్థ సభ్యులు :** ఇద్దరికి తగ్గకుండా స్త్రీల సమస్యలపై అవగాహన ఉన్నవారు లేదా న్యాయ పరిజ్ఞానం గలవారు (వీరు తప్పనిసరిగా సంఘ ఉద్యోగులు అయి ఉండాలి)

  **నోట్ :** ఛైర్మన్‌గా సీనియర్ మహిళ అందుబాటులో లేకపోతే ఇతర పరిపాలక కార్యాలయంలో మహిళను, ఆమె కూడా లేకపోతే ఇతర విభాగ కార్యాలయంలో సీనియర్ మహిళను చైర్మన్‌గా (ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా) నియమించవచ్చు.

**సెక్షన్-6 : లోకల్ కంప్లైంట్ కమిటీ (LCC) ఏర్పాటు - పరిధి.**

- ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ లేని చోట ఏర్పాటు అవుతుంది.
- అసంఘటిత రంగంలో పని చేసే మహిళలకు ఇది ప్రయోజనకరం.
- LCCని ఏర్పాటు చేసే వ్యక్తి – డిస్ట్రిక్ ఆఫీసర్ (జిల్లా అధికారి).
- జిల్లా అధికారి ఈ క్రింది ఏరియాలలో నోడల్ అధికారిని నియమిస్తాడు.

For Online Classes Download
Raghuram's Academy app
Whatsapp: 9989493872, 9640948986

RAGHURAM SIR

For Online Classes Download
Raghuram's Academy app
Whatsapp: 9989493872, 9640948986

- ప్రతి బ్లాక్‌కు
- తాలూకాకు
- ప్రతి గ్రామానికి
- ప్రతి తహశీల్‌కు
- ప్రతి వార్డ్‌కు
- ప్రతి మున్సిపాలిటికి

♦ నోడల్ అధికారి బాధితుల నుంచి ఫిర్యాదుని స్వీకరించి LCCకి 7 రోజుల్లోగా చేరవేస్తారు.

**సెక్షన్-7 : నిర్మాణం : LCC కాలపరిమితి (3 సంవత్సరాలు)**

♦ ఛైర్మన్ + 3 సభ్యులు + 1 ఎగ్జిక్యూటివ్ ఆఫీస్ మెంబర్.

♦ **అర్హతలు : ఛైర్మన్ :** మహిళల సమస్యలకై పని చేసిన రంగంలో నిపుణులైనవారు.

♦ **1 సభ్యుడు :** మున్సిపాలిటీ లేదా వార్డు లేదా తహశీల్ లేదా తాలూకా లేదా బ్లాక్‌లో ఉద్యోగం చేసే మహిళల నుంచి ఒక మహిళను నిర్ణయిస్తారు.

♦ **ఇద్దరు సభ్యులు :** వీరిలో ఒకరు తప్పనిసరిగా ఒకరు మహిళ అయి ఉండాలి. వీరిలో ఒకరు తప్పనిసరిగా ఎస్సీ/ఎస్టీ/బిసి/ మైనారిటీ వర్గానికి చెందిన మహిళ అయి ఉండాలి.

♦ వీరు ప్రభుత్వేతర సంస్థలు, సంఘాల తరుపున మహిళల సమస్యలపై పాటుపడి అనుభవం కలిగి ఉండాలి.

♦ వీరిలో ఎవరో ఒక న్యాయ పరిజ్ఞానం (Leagal Knowledge) కలిగి ఉండాలి.

♦ **Ex. Officia Member :** జిల్లా సంబంధిత సంఘ సంక్షేమ లేదా మహిళ శిశు అభివృద్ధి అధికారి పదవిరీత్య సభ్యులు.

**సెక్షన్-9 :**

♦ భాదిత మహిళ సంఘటన జరిగిన 3 నెలలలోపు ఫిర్యాదు చేయాలి. వరుస సంఘటనల నేపథ్యంలో చివరి సంఘటన జరిగిన రోజు నుంచి 3 నెలలోలపు ఫిర్యాదు.

**సెక్షన్-10 :**

♦ బాధితురాలు అభ్యర్థిస్తే ప్రతివాదితో రాజీ కుదుర్చుకొనవచ్చు.

♦ రాజీ సందర్భంగా ఎలాంటి ద్రవ్య లావాదేవీలు ఉండకూడదు.

**సెక్షన్-11 :** ICC మరియు LCCలు విచారణ సంధర్భంగా సివిల్ కోర్టు అధికారాలు కలిగి ఉన్నాయి.

**సెక్షన్-12 :**

♦ విచారణ కాలంలో ICC మరియు LCCలు ఈ క్రింది చర్యలు తీసుకోమని యజమాన్యాన్ని కోరవచ్చు.
(1) బాధితురాలిని లేదా ప్రతివాదిని బదిలీ చేయమని. (2) బాధితురాలికి 3 నెలల వేతనంలో కూడిన సెలవు.

**సెక్షన్-14 :** తప్పుడు ఫిర్యాదు, తప్పుడు సాక్ష్యాలకు శిక్ష.

**సెక్షన్-15 :** ICC (లేదా) LCC బాధితురాలికి పరిహారం నిర్ణయించేందుకు తీసుకొనే ప్రాతిపదికలు.

**సెక్షన్-16 :** బాధితురాలి గుర్తింపు, విచారణ ప్రొసీడింగ్స్ ప్రచురించకూడదు.

**సెక్షన్-17 :** ప్రచురిస్తే శిక్షలుంటాయి.

**సెక్షన్-18 :** బాధితురాలు సిఫార్సులు వెలువడిన 90 రోజులలోపు న్యాయస్థానానికి అప్పీల్ చేసుకోవచ్చు.

**సెక్షన్-19 :**

♦ యాజమాన్యం యొక్క విధులు వివరించారు. ఉదాహరణకు : పని ప్రదేశాలు భద్రత కల్పన.
- ICC ఏర్పాటు ప్రకటన.
- చట్ట అవగాహన కల్పనా శిబిరాల ఏర్పాటు.

♦ ICC (లేదా) LCC కి తగిన వసతుల కల్పన.

♦ ICC (లేదా) LCC ముందు సాక్ష్యులు హాజరయ్యేలా చూడడం.

♦ బాధితురాలికి ఫిర్యాదు చేసే విషయంలో సహాయం.

♦ లైంగిక వేదింపులకి పాల్పడితే విధించే శిక్షల బోర్డు ప్రదర్శన.

♦ ICC కాల పరిమితి లోగా నివేదికను సమర్పించేలా పర్యవేక్షణ.

♦ నిందితుడు ఉద్యోగి కాకపోతే ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం అతనిపై బాధితురాలి కోరిక మేరకు చర్యలు చేపట్టడం.

For Online Classes Download
Raghuram's Academy app
Whatsapp: 9989493872, 9640948986

**సెక్షన్-20 :**

- **డిస్ట్రిక్ ఆఫీసర్ విధులు :**
  1) LCC కాలపరిమితిలోగా నివేదికలు అందించే విధంగా పర్యవేక్షణ.
  2) NGOలు మహిళల హక్కులపట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టే విధంగా చూడడం.

**సెక్షన్-21 :**

- ICC తన నివేదిక యజమాన్యంకి ఇవ్వాలి.
- LCC తన నివేదికను డిస్ట్రిక్ ఆఫీసర్‌కి ఇవ్వాలి.
- డిస్ట్రిక్ ఆఫీసర్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తాడు.

**సెక్షన్-26 :**

- చట్టంలో పేర్కొన్న విధంగా యాజమాన్యం ప్రవర్తించకపోతే, సదుపాయాలు కల్పించకపోతే 50,000 జరిమానా + శిక్ష.
- శిక్ష పొందిన యాజమాన్యం తిరిగి అదే తప్పు చేస్తే రెట్టింపు శిక్ష + రెట్టింపు జరిమానా.

**సెక్షన్-27 :**

- ఈ చట్టం ప్రకారం జరిగిన నేరాలను కోర్టు విచారించాలంటే బాధితురాలైన ఫిర్యాదు చేయాలి (లేదా) ICC ధృవీకరించాలి (లేదా) LCC ధృవీకరించాలి.
- మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌లో ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌కు తక్కువ కాని, న్యాయస్థానాల ఈ చట్టం సంబంధిత నేరాలు విచారించాలి.
- ఈ చట్ట ప్రకారం జరిగిన ప్రతి నేరం "NON-COGNIZABLE".

## పి.ఎమ్. జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (2023, నవంబర్ 15)
## నవంబర్ 15-జనజాతీయ గౌరవ దివాస్ (బిర్సాముండా జన్మదిన సందర్భంగా)

1) PM PVTG మిషన్ నవంబర్ 15న నరేంద్ర మోడీ ప్రకటించారు.
2) ఈ మిషన్ పేరు పి.ఎమ్. జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్.
3) ప్రకటించిన ప్రాంతం జార్ఖండ్‌లోని కుంతీ జిల్లాలో ఉల్లిహుతా గ్రామం (బిర్సాముండా పుట్టిన గ్రామం).
4) లబ్దిదారులు – దేశం మొత్తం మీద 75 (PVTG)లు. (Paritcularly Vulnarable Tribal Groups)
5) PVTGలు దేశం మొత్తం మీద 22,500 గ్రామాలలో కలరు.
6) సుమారు 17 లేదా 18 రాష్ట్రాలు, 1 కేంద్ర పాలిత ప్రాంతంలో (అండమాన్) కలరు. 7) 200 జిల్లాలలో కలరు.
8) PVTGలు ఎక్కువగా గల రాష్ట్రం జనాభా పరంగా మరియు సంఖ్యాపరంగా ఒరిస్సా.
9) ఒరిస్సాలో 13 PVTGలు కలరు. (PVTGల అనగా – అత్యంత దుర్బలమైన గిరిజన తెగలు)
10) 1973లో దేబర్ కమీషన్ ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్ PTG (Primitive Tribal Group)లుగా పేరును సూచించింది.
11) 1975లో 52 PTGలను గుర్తించారు. 12) 1993లో మరొక 23ను గుర్తించారు.
13) 2006లో PTGలను PVTGలుగా పేరు మార్చారు.

**DID YOU KNOW?**

**The criteria for identifying Particularly Vulnerable Tribal Groups are (పి.వి.టి.జిల లక్షణాలు) :**

1. Pre-agricultural level of technology, తక్కువ సాంకేతిక పరిజ్ఞానం.
2. Low level of literacy, తక్కువ నిరక్షరాస్యత, లిపి లేకపోవడం.
3. Economic backwardness, వెనుకబాటుతనం.
4. A declining or stagnant population, స్వల్ప జనాభా.
5. Geographical Isolation, భౌగోళికంగా, సుదూరంగా, ఏకాంతంగా ఉండడం.
6. మార్పుకి ఇష్టపడకపోవడం. 7. వేటను ఇప్పటికి వృత్తిగా కొనసాగించడం.

**పి.వి.టి.జిల జనాభా :**
ఎక్కువగా ఉన్న మొదటి రాష్ట్రం : **ఒరిస్సా**
రెండవ రాష్ట్రం : **మధ్యప్రదేశ్**
పి.వి.టి.జిల జనాభా ఎక్కువగా ఉన్న తెగ
**– సౌరా తెగ – ఒరిస్సా**

## 106వ రాజ్యంగ సవరణ : చట్ట సభలలో మహిళ రిజర్వేషన్లు
## 106 CONSTITUTIONAL AMENDMENT - WOMEN RESERVATIONS

**(1) 106వ రాజ్యాగ సవరణ చట్టం–2023 ద్వారా చేర్చిన 334–ఎ ఆర్టికల్‌కి సంభందించిన సరి అయిన అంశాలు :**

1. చట్ట సభలలో మహిళ రిజర్వేషన్లు 106వ రాజ్యాగ సవరణ అమలు అనంతరం మొదలు పెట్టె తోలి జనగణన అనంతరం నియోజక వర్గాల పునర్విభజన (డి–లిమిటేషన్) తర్వాత అమలులోనికి వస్తాయి.
2. 106వ రాజ్యాగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత 15 సంవత్సరాల వరకు రిజర్వేషన్లు అమలులో ఉంటాయి.
3. 15 సంవత్సరాల తర్వాత పార్లమెంట్ ఆమోదంతో రిజర్వేషన్లు కొనసాగించవచ్చు.
4. నియోజక వర్గాల పునర్విభజన (డి–లిమిటేషన్) జరిగిన ప్రతిసారి రోటెషన్ ప్రకారం వివిధ నియోజక వర్గాలలో మహిళలకు సీట్ల కేటాయింపు జరుగుతుంది.
5. 15 సంవత్సరాలలో ఒకసారి ఒక నియోజక వర్గంలో రిజర్వ్ చేసిన సీట్లును మళ్లీ అదే నియోజకవర్గంలో రిజర్వ్ చేయకూడదు.

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4 సి) 1, 4, 5, 6 డి) పైవన్నీ

**(2)** 106వ రాజ్యాంగ సవరణ చట్టం–2023 ద్వారా చేర్చిన 330–ఎ ఆర్టికల్‌లోని ప్రదాన అంశాలు గుర్తించండి.

1. 330 ఎ(1) క్లాజ్ ప్రకారం – లోక్‌సభలో మహిళలకు సీట్లు కేటాయించాలి.
2. 330 ఎ(2) క్లాజ్ ప్రకారం లోక్‌సభలో ఎస్సీ/ఎస్టీలకు మొత్తం కేటాయించిన సీట్లలో 33 శాతంకు తక్కువ కాకుండా (1/3 వ వంతుకి తక్కువ కాకుండా) మహిళలకు కేటాయించాలి.
3. 330 ఎ(3) క్లాజ్ ప్రకారం–లోక్‌సభలో మొత్తం సీట్లలో 1/3 వంతుకి తక్కువ కాకుండా (33 శాతానికి తక్కువ కాకుండా) మహిళలకి సీట్లు కేటాయించాలి.

ఎ) 1 బి) 1, 2 సి) 2, 3 **డి) 1, 2, 3**

**(3) 106వ రాజ్యాగ సవరణ చట్టం–2023 ప్రకారం చేర్చిన 332–ఎ ఆర్టికల్‌కి సంభందించిన అంశాలు :**

1. రాష్ట్ర శాసనసభలోని దిగువ సభలో (విదానసభలో) MLA సభలో మహిళ రిజర్వేషన్ల గూర్చి పేర్కొంటుంది.
2. MLA సభలో SC, ST లకు మొత్తం కేటాయించిన సీట్లలో 33%నికి తక్కువ కాకుండ మహిళలకు కేటాయించాలి.
3. విదానసభ మొత్తం సీట్లలో 1/3 వ వంతుకి తక్కువ కాకుండా మహిళలకి సీట్లు కేటాయించాలి.

ఎ) 1 బి) 1, 2 సి) 1, 2, 3 డి) 2, 3

**(4) సరి అయిన అంశాలు :**

1. 'నారిశక్తి వందన్ అధినియమ్' బిల్లును 128వ రాజ్యంగ సవరణ బిల్లుగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.
2. చట్ట సభలలోని దిగువ సభలలో మహిళలకు 33%నికి తక్కువ కాకుండా (1/3 వంతుకి) రిజర్వేషన్స్ కల్పించే బిల్లు
3. 128వ రాజ్యాగ సవరణ బిల్లు – '106వ రాజ్యాంగ సవరణ చట్టంగా 2023 సెప్టెంబర్‌లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆమోదముద్ర వేసారు.

ఎ) 2, 3 బి) 2, 3 సి) 1, 2, 3 డి) 1, 3

RAGHURAM SIR

**(5) సరి అయిన అంశాలు :**

1. 81వ రాజ్యాంగ సవరణ బిల్లు –1996 యునైటెడ్ ఫ్రంట్ కూటమి ప్రధాని దేవగౌడ్ ప్రభుత్వం మొదటిసారి చట్టసభల మహిళ రిజర్వేషన్‌బిల్ లోక్‌సభలో ప్రవేశపెట్టినప్పటికి ఆమోదం లబించలేదు.
2. 108వ రాజ్యాంగ సవరణ బిల్లు–2008 మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం చట్టసభలలో మహిళా రిజర్వేషన్లకై ప్రవేశపెట్టిన బిల్లు రాజ్యసభ 2010 మార్చ్ – 9న ఆమోదించినప్పటికి లోక్‌సభలో చర్చకు రాలేకే వీగిపోయినది.

ఎ) 1    బి) 2    సి) 1, 2    డి) ఏదికాదు

**(6)** 106 రాజ్యగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలో చేర్చిన నూతన ఆర్టికల్స్ :

1. 239 ఎఎ    2. 330– ఎ    3. 332 – ఎ    4. 334 – ఎ

ఎ) 1, 2    <u>బి) 2, 3, 4</u>    సి) 3, 4    డి) 1, 2, 3

**(7)** ఢిల్లీ లెజిస్లేటివ్ అసెంబ్లీలో మొత్తం స్థానాలలో 1/3 వ వంతు స్థానాలకు తగ్గకుండా మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఈ క్రింది ఏ ఆర్టికల్‌ను సవరించారు.

1.239 ఎఎ(2)    2. 339– ఎబి    3. 339 – ఎసి    4. 339 – బి

**జవాబులు :** 1) డి  2) డి  3) సి  4) సి  5) సి  6) బి  7) 1

## 106వ రాజ్యాంగ సవరణ - 2023 - మహిళా రిజర్వేషన్‌లు

❖ ఆర్టికల్ 239 ఏఏ క్లాజ్ (2) కింద సబ్‌క్లాజ్ (బి) వంటి కొత్తగా క్లాజులను చేర్చారు. ఈ క్లాజులు 'ఢిల్లీ జాతీయ రాజధాని భూభాగం'లోని శాసనసభలో మహిళలకు (ఎస్సీ, ఎస్టీ సీట్లు సహా) మూడింట ఒక వంతు సీట్లు కేటాయించాలని పేర్కొంటున్నాయి.

❖ **ఆర్టికల్ 330 కింద కొత్తగా 330ఎ(1)(2)(3)ని చేర్చారు.**
  - ❖ 330(ఎ)(1) లోక్‌సభలో మహిళలకు సీట్లు కేటాయించాలి.
  - ❖ 330ఎ(2) : ఆర్టికల్ 330లోని క్లాజ్ (2) ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు కేటాయించాలి.
  - ❖ 330ఎ(3) : లోక్‌సభ మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు మహిళలకు కేటాయించాలి.

❖ **ఆర్టికల్ 332 కింద 332ఎ(1)(2)(3) క్లాజ్‌లు చేర్చారు.**
  - ❖ 332ఎ(1) : రాష్ట్రాల శాసనసభలో మహిళలకు సీట్లు కేటాయించాలి.
  - ❖ 332ఎ(2) : ఆర్టికల్ 332లోని క్లాజ్ (3) ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు కేటాయించాలి.
  - ❖ 332ఎ(3) : రాష్ట్ర శాసనసభ మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు మహిళలకు కేటాయించాలి.

❖ **ఆర్టికల్ 334లో కొత్తగా 334 ఎ(1)** చేర్చి ఇప్పుడు ప్రకటించిన రిజర్వేషన్లన్నీ ఈ చట్టం అమల్లోకి వచ్చాక చేపట్టే జనగణన అనంతరం నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ తర్వాతే అమల్లోకి వచ్చేలా చూశారు. అప్పటివరకు ఇప్పుడున్న సీట్లన్నీ యథాతథంగా కొనసాగుతాయని స్పష్టత ఇచ్చారు.

❖ ఆర్టికల్ 334 ఏ ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన పూర్తయ్యాకనే చట్టం అమల్లోకి వస్తుంది. ఇలా పునర్విభజన జరిగిన ప్రతిసారి రొటేషన్ ప్రకార వివిధ నియోజకవర్గాలకు మహిళలకు రిజర్వ్‌చేసిన సీట్ల కేటాయింపు జరుగుతుంది.

❖ పుదుచ్చేరి శాసనసభకు ఈ చట్టం వర్తించదు. ఈ మహిళ రిజర్వేషన్లు రాజ్యసభ, రాష్ట్రాల్లోని శాసన మండళ్లకు వర్తించదు. ఓబీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఈ చట్టంలో పొందుపరచలేదు.

❖ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత రొటేషన్ ప్రకారం మూడు దఫాలుగా అన్ని స్థానాలకు వర్తించే విధంగా 15 సంవత్సరాల కాల పరిమితితో ఈ రిజర్వేషన్ సీట్ల కేటాయింపు జరుగుతుంది. ఆ తరువాత పార్లమెంటు ఆమోదం ద్వారా కొనసాగించుకునే అవకాశం ఉన్నది. 15 ఏండ్ల కాలపరిమితిలో ఒకసారి ఒక నియోజకవర్గంలో రిజర్వు చేసిన సీటును మళ్లీ అదే నియోజకవర్గంలో రిజర్వు చేయకూడదు.

- 2023 సెప్టెంబర్ 19 నుంచి కొత్త భవనంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు సెప్టెంబర్ 18న వినాయక చవితి పర్వదినాన పాత పార్లమెంటు భవనంలో ప్రారంభంకాగా, మరుసటి రోజు నుంచి కొత్త భవనంలోకి మారాయి.
- కొత్త భవనంలో తొలి బిల్లుగా చట్టసభల్లో మహిలలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన నారీశక్తి వందన్ అభియాన్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

**చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ బిల్లుకు నూతన పార్లమెంట్ భవనంలో ఆమోదం :**

- చట్టసభలో (లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభలలో) మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన నారీ శక్తి వందన్ అధినియం బిల్లు-2023కు లోక్‌సభ 2023 సెప్టెంబర్ 20న ఆమోదం తెలిపింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన ఓటింగ్ తీర్మానానికి లోక్‌సభకు హాజరైన మొత్తం 456 మంది ఎంపీల్లో 454 మంది అనుకూలంగా ఓటు వేయగా, బిల్లుకు వ్యతిరేకంగా ఎంఐఎం పార్టీకి చెందిన ఇద్దరు ఎంపీలు ఓటేశారు. కొత్త పార్లమెంట్లో ఆమోదం పొందిన తొలి చారిత్రాత్మక బిల్లుగా మహిళ రిజర్వేషన్ బిల్లు నిలిచింది.

**రాజ్యసభలో ఏకగ్రీవం :**

- లోక్‌సభ, రాష్ట్రల అసెంబ్లీల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 128వ రాజ్యాంగ సవరణ బిల్లును రాజ్యసభ సెప్టెంబర్ 21న ఏకగ్రీవం ఆమోదించింది. సభకు హాజరైన మొత్తం 214 మంది సభ్యులూ పార్టీలకు అతీతంగా బిల్లుకు మద్దతిచ్చారు.

**రాష్ట్రపతి ఆమోదం :**

- ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సెప్టెంబర్ 29న ఆమోదం తెలిపారు. తద్వారా బిల్లు చట్ట రూపం దాల్చింది. ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణగా నిలిచింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అధికారిక గెజిట్‌లో కేంద్రం నిర్ణయించిన తేదీ నుంచి ఈ చట్టం అమల్లోకి వస్తుంది. అని కేంద్రం ఈ తాజా నోటిఫికేషన్‌లో పేర్కొంది.

**అసెంబ్లీల ఆమోదం అవసరం లేకుండా చట్ట రూపం :**

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదం తెలపాలన్న ప్రచారం జరిగినప్పటికీ అదేమీ అవసరం లేకుండానే రాష్ట్రపతి ఆమోద ముద్రతో అది చట్టరూపం సంతరించుకొంది. ఆర్టికల్ 368 రాజ్యాంగ సవరణ విధానాన్ని నిర్దేశిస్తుంది. దాని ప్రకారం కొన్ని రాజ్యాంగ సవరణలకే రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదముద్ర అవసరమవుతుంది.
- **ఎగువ సభలలో ఎలాంటి రిజర్వేషన్లు వర్తించవు.**

RAGHURAM SIR

For Online Classes Download : Raghuram's Academy app
Whatsapp: 9989493872, 9640948986

# లైంగిక 'సమ్మతి' వయసు 18 ఏళ్ళుగా కొనసాగించాలని లా కమిషన్ సూచన (AGE OF CONSENT)

- ఇద్దరు వ్యక్తుల మధ్య లైంగిక సంబంధం విషయంలో లైంగిక సమ్మతి కనీస వయసు 18 ఏళ్లను కొనసాగించాలని లా కమిషన్ సిఫారసు చేసింది. దానిని 16 ఏళ్ళకు తగ్గించాలన్న వాదనలను బలంగా వ్యతిరేకించింది. పోక్సో చట్టం ప్రకారం నమోదవుతున్న కొన్ని క్లిష్టమైన కేసులను దృష్టిలో ఉంచుకుని చట్ట బద్ధమైన సమ్మతి వయసును తగ్గిస్తే బాల్యవివాహాలు, చిన్న పిల్లల అక్రమ రవాణాను నిరోధించే ప్రయత్నాలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది.
- 16-18 ఏళ్ల వయసు వారిలోని కౌమారప్రాయ అనియంత్రిత ప్రేమ వ్యవహారాలకు సంబంధించిన కేసుల పరిష్కారంలో ఎదురవుతున్న ఇబ్బందుల నివారణకు లా కమిషన్ కొన్ని సూచనలు చేసింది. మోసం, దుర్బుద్ధి లేని స్వచ్ఛమైన ప్రేమ ఉన్న వ్యక్తుల విషయంలో న్యాయస్థానాలు విచక్షణ మేరకు తీర్పులు వెలువరించేందుకు, పోక్సో చట్టంలోని శిక్షలను తగ్గించేందుకు కొన్ని సవరణలు ప్రతిపాదించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి తన నివేదికను 2023 సెప్టెంబర్ 29న సమర్పించింది.
- లైంగిక దాడులు, నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే పోక్సో చట్టం ప్రకారం... 18 ఏళ్ళు నిండని బాల బాలికలతో లైంగిక చర్యలు తీవ్ర నేరం వారి అంగీకారంతో అయితే, కొన్ని సందర్భాల్లో ఈ చట్టాన్ని అనుసరించి యుక్తవయసులో ఉన్న వారి మధ్య సంబంధాన్ని నిర్వచించే విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోని బాలబాలికల లైంగిక సమ్మతి కనీస వయసును 18 నుంచి 16 ఏళ్ళకు తగ్గించాలని పలు న్యాయస్థానాలు సూచించాయి.
- ఈ అంశంపై వివిధ వర్గాల అభిప్రాయాలను, పర్య వసానాలను అధ్యయనం చేసిన లా కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పోక్సో చట్టం ప్రకారం ప్రస్తుతమున్న లైంగిక సమ్మతి వయసు (18 ఏళ్ళ)ను తగ్గించడం మంచిది కాదు. సమ్మతి వయసును తగ్గిస్తే.. బాల్య వివాహాలు, చిన్నారుల అక్రమ రవాణా నిరోధక చర్యలపై ప్రత్యక్ష ప్రతికూల ప్రభావం చూపిస్తుందని లా కమిషన్ హెచ్చరించింది.

**చట్టంలో సవరణలు అవసరము – లా కమిషన్ :**

- కౌమారప్రాయమైన 16-18 ఏళ్ళు పిల్లలు తమ ఇష్టపూర్వకంగానే లైంగిక కార్యకలాపాల్లో పాల్గొంటే.. అలాంటి కేసుల పరిష్కారానికి చట్టంలో కొన్ని సవరణలు అవసరమని లా కమిషన్ అభిప్రాయపడింది. ఆ కేసుల్లో న్యాయస్థానాలు విచక్షణ మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది.
- 16-18 ఏళ్ళ వయస్సు వారి విషయంలో కౌమారదశలోని అనియంత్రిత ప్రేమేనా? నేరపూరిత ఉద్దేశాలు ఉన్నాయా అని గుర్తించడంలో న్యాయస్థానాలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. ప్రతి కేసునూ సమగ్రంగా విశ్లేషించి విచక్షణతో తీర్పు వెలువరించాలి అని లా కమిషన్ నివేదికలో పేర్కొంది.
- 18 ఏళ్లలోపు వారితో శారీరక కలయిక మౌనసమ్మతితో జరిగిన పోక్సో చట్టప్రకారం నేరమే అయినప్పటికీ ... అందులో మోసం, దురుద్దేశం, వేదింపులు, ఆశ్లీలచిత్రాల చిత్రీకరణ వంటి నేరాలు లేకపోతే శిక్ష తీవ్రత తగ్గించాలి. ఈ మేరకు ఆ చట్టానికి సవరణలు చేయాలి. నిందితుడి నేర చరిత్ర, నడవడికతో పాటు చిన్నారి, ఆమె తల్లిదండ్రులు, బంధువులను బెదిరించడం వంటివి జరిగాయా అనే అంశాలనూ న్యాయస్థానాలు పరిశీలించి ఇటు వంటి కేసుల్లో తీర్పులు ఇవ్వాలని లా కమిషన్ తెలిపింది.

**దశల వారిగా ఇ-ఎఫ్ఐఆర్ నమోదుకు సిఫారసు :**

- నేరాల నమోదులో జాప్యాన్ని తగ్గించడానికి ఉద్దేశించిన ఇ-ఎఫ్ఐఆర్ విధానాన్ని దశల వారీగా అమలులోకి తీసుకురావాలని లా కమిషన్ సిఫార్సు చేసింది. తొలుత.. మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించేందుకు అవకాశం ఉన్న నేరాలను ఈ విధనంలో నమోదు చేయాలని పేర్కొంది. ఇ-ఎఫ్ఐఆర్ నమోదును సులభతరం చేయడానికి కేంద్రీకృత జాతీయ పోర్టల్‌ను ఏర్పాటు చేయాలని కమిషన్ ప్రతిపాదించింది. పౌరులకు కూడా నేరాలపై త్వరగా ఫిర్యాదు చేయడానికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొంది. ఇ-ఫిర్యాదులు, ఇ-ఎఫ్ఎస్ఐఆర్‌లు దుర్వినియోగం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపింది.

**10 ఏండ్ల నుంచి 18 ఏండ్లకు పెరిగిన సమ్మతి తీర్పు :**

- చట్టప్రకారం ప్రస్తుతం 18 ఏండ్లుగా ఉన్న శృంగార సమ్మతి వయస్సు 1860లో 10 ఏండ్లుగా ఉండేదని, తర్వాతి క్రమంలో పెరుగుతూ వచ్చింది. అప్పట్లో 11 ఏండ్లకే వివాహిత అయిన ఒక బాలిక మరణం తీవ్ర నిరసనలకు దారితీసింది. ఆమె భర్త బలవంతంగా లైంగిక చర్యలకు పాల్పడటంతో తీవ్ర రక్తస్రావమై ప్రాణాలు కోల్పోయింది. ఈ వ్యవహారంపై ప్రజాగ్రహం పెల్లుబికిన నేపథ్యంలో 1891లో సెక్షన్ 375 కింద శృంగార సమ్మతి వయసును 12 ఏండ్లకు పెంచారు. అనంతరం 1925లో 14 ఏండ్లకు, 1940లో 16 ఏండ్లకు మారింది. 2012లో పోక్సో చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత సమ్మతి వయస్సును 18 ఏండ్లకు పెంచినట్లు న్యాయ కమిషన్ నివేదికలో తెలిపింది.

RAGHURAM SIR

## 2024 ఏప్రిల్ సుప్రీంకోర్టు తీర్పు : ప్రతి చరాస్తి వివరం వెల్లడి చేయక్కర్లేదు

***అది తెలుసుకోవడం ఓటరు కచ్చితమైన హక్కేమీ కాదు. అరుణాచల్‌ప్రదేశ్ స్వతంత్ర ఎమ్మెల్యే ఎన్నికను సమర్థిస్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్య.***

***(Election candidates no need to disclose every moveable property owned by them, voters right to know not absolute)***

- అరుణాచల్‌ప్రదేశ్ శాసనసభకు స్వతంత్ర ఎమ్మెల్యే **కరిఖో** ఎన్నిక సక్రమమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రతి చరాస్తి వివరాన్ని అఫిడవిట్‌లో వెల్లడించాల్సిన అవసరం లేదంటే జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ సంజయ్ కుమార్ సభ్యులుగా ఉన్న ధర్మాసనం కీలకమైన వ్యాఖ్యలు చేసింది. అటువంటి సమాచారం తెలుసుకోవడం ఓటర్లకు ఉన్న 'కచ్చితమైన' హక్కేమీ కాదని పేర్కొంది. "అత్యంత విలువైన ఆస్తులు ఉండి, విలాసవంతమైన జీవన శైలిని ప్రతిబింబిస్తే మినహా అభ్యర్థి తన, కుటుంబ సభ్యుల చరాస్తి వివరాలు వెల్లడించాల్సిన అవసరం లేదు" అని స్పష్టం చేసింది.
- **అభ్యర్థిత్వానికి సంబంధం లేని విషయాల్లో గోప్యతను పాటించే హక్కు వారికి ఉందని తెలిపింది.**
- కరిఖో తన నామినేషన్ పత్రంలో భార్య, కుమారుడికి చెందిన మూడు వాహనాల వివరాలు వెల్లడించకుండా ప్రభావం చూపారన్న ప్రత్యర్థి ఆరోపణలను ధర్మాసనం తోసి పుచ్చింది. నామినేషన్ దాఖలుకు ముందే ఆ వాహనాలను బహుమతిగా ఇవ్వడమో, విక్రయించడమో చేశారని కోర్టు గుర్తించింది. వాటిని ఆ కుటుంబానికి చెందినవిగా పరిగణించలేమని పేర్కొంది. కరిఖో ఎన్నిక చెల్లదంటూ గువాహటి హైకోర్టు–ఇటానగర్ ధర్మాసనం 2023 జులై 17న వెలువరించిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం కొట్టి వేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ కరిఖో దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతించింది. తేజు అసెంబ్లీ స్థానం నుంచి 2019లో స్వతంత్ర అభ్యర్థిగా కరిఖో గెలుపొందగా ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ ప్రత్యర్థి హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నిక చెల్లదంటూ ఇటానగర్ ధర్మాసనం తీర్పు నిచ్చింది.

## 2024 ఏప్రిల్ సుప్రీంకోర్టు తీర్పు : సామాజిక మాధ్యమాల దుర్వినియోగం

***భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో కోర్టు పరిధిలోని అంశాలనూ వక్రీకరిస్తున్నారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశం : సుప్రీంకోర్టు.***

***(That the misuse of social media platforms undermines the authority of the courts and interferes with justice)***

- కోర్టు పరిధిలోని కేసులపై సామాజిక మాధ్యమ వేదికల్లో తప్పుడు వ్యాఖ్యానాలు చేయడంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇలా చేయడం న్యాయస్థానాల అధికారాన్ని తగ్గించడమేనని పేర్కొంది.
- రిజర్వులో ఉంచిన తీర్పుపై ఫేస్‌బుక్‌లో వ్యాఖ్యలు చేసిన అస్సాం మ్మెల్యే కరీముద్దీన్ బర్భుయాపై కోర్టు ధిక్కార చర్యలుచేపడుతూ జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం భావ ప్రకటన స్వేచ్ఛ ముసుగులో సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది.
- "కోర్టులో పెండింగులో ఉన్న విషయాలకు సంబంధించి సామాజిక మాధ్యమ వేదికల్లో వ్యాఖ్యలు, కథనాలను పోస్టు చేయడం ఆందోళన కలిగించే అంశం. విమర్శలు, నిందలను ఎదుర్కొనే విశాల హృదయం ఈ న్యాయస్థానానికి ఉన్నప్పటికీ, భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఏకంగా న్యాయ ప్రక్రియలోనే జోక్యం చేసుకోవడం తీవ్రమైన విషయం.
- వాదనల సందర్భంగా ఓ పక్షానికి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా న్యాయమూర్తులు స్పందించడం సర్వ సాధారణం. అంత మాత్రాన కోర్టు ప్రొసీడింగ్స్‌పై సామాజిక మాధ్యమాల్లో వాస్తవాలను వక్రీకరిస్తూ వ్యాఖ్యలు లేదా సందేశాలు, పెట్టే హక్కు ఎవరికీ లేదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది.
- కోర్టు ధిక్కరణ చర్యలకు పాల్పడిన ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) ఎమ్మెల్యే కరీముద్దీన్‌ను నోటీసులు జారీ చేసింది. న్యాయస్థానంలో హాజరు కావాల్సిందిగా ఆదేశిస్తూ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. తనకు వ్యతిరేకంగా దాఖలైన ఎన్నికల పిటిషన్ కేసులో అనుకూలంగా తీర్పు వచ్చిందని 2024, మార్చి 10న ఫేస్ బుక్‌లో కరీముద్దీన్ పోస్టు పెట్టారు. అప్పటికి తీర్పు వెలువడలేదు. రిజర్వులో ఉంచుతున్నట్లు మాత్రమే న్యాయస్థానం ప్రకటించింది. 2024 ఏప్రిల్ నెల 8న తీర్పు వెలువరించింది. అందులో కరీముద్దీన్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. అయినా తీర్పు తనకు అనుకూలంగా వచ్చిందని ముందే కరీముద్దీన్ ప్రకటించుకోవడంపై సర్వోన్నత న్యాయస్థానం ఈ కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టింది.

# వాతావరణ మార్పుల యొక్క ప్రతికూల ప్రభావాల నుండి విముక్తి పొందే హక్కు

## 2024 సుప్రీమ్ తేల్చిన ప్రత్యేక హక్కు : రంజిత్ సిన్హా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

***The Supreme Court recently held that people have a fundamental RIGHT TO BE FREE FROM THE ADVERSE EFFECTS OF CLIMATE CHANGE***

- ఇది చరిత్రాత్మక తీర్పు. ప్రభుత్వ విధానాలపై ప్రభావం చూపగల తీర్పు.
- "పర్యావరణ మార్పుల దుష్ప్రభావం నుంచి విముక్తి"ని సైతం ప్రత్యేకమైన ప్రాథమిక హక్కుగా భారత సర్వోన్నత న్యాయస్థానం తొలిసారిగా గుర్తించింది. రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కు (ఆర్టికల్, 14), వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కు (ఆర్టికల్, 21)ల విస్తృత పరిధిలోకే అదీ వస్తుందంటూ సుప్రీమ్ పేర్కొనడం విశేషం.
- గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ (బట్టమేక పిట్ట), లెస్సర్ ఫ్లోరికాన్ (గడ్డి నెమలి) లాంటి అంతరిస్తున్న పక్షుల పరిరక్షణకు సంబంధించిన ఓ కేసు విచారణలో కోర్ట్ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. పక్షులను కాపాడడం, పర్యావరణ పరిరక్షణ .... రెండూ కీలకమైన లక్ష్యాలంటూనే, ఒకదాని కోసం మరొకదాన్ని బలి చేయకుండా సమగ్ర వైఖరిని అవలంబించడం అవసరమని స్పష్టం చేసింది.
- పర్యావరణ మార్పులపై ఉదాసీనంగా ఉన్న పాలకులకు బాధ్యతను గుర్తు చేసింది.
- గతంలోకి వెళితే, పక్షుల రక్షణ కోసం 2021లో గుజరాత్, రాజస్థాన్‌లలోని 99 వేల చదరపు కి.మీ.ల పైగా ప్రాంతంలో ఎత్తయిన విద్యుత్ లైన్లపై సుప్రీమ్ ధర్మాసనం పూర్తి నిషేధం విధించింది.
- సౌరఫలకాల ప్రాజెక్టుల వద్ద వేసిన ఎత్తయిన వైర్లకు తగిలి పక్షులు మరణిస్తుండడంతో ఈ వివాదం రేగి, నిషేధం దాకా వచ్చింది.
- సౌర, పవన విద్యుచ్ఛక్తికి అవకాశం ఉన్న ప్రాంతంలో భూగర్భ విద్యుత్ కేబుళ్ళనే అనుమతిస్తే, స్వచ్ఛ ఇంధన లక్ష్యాలలో భారత్ వెనుకబడుతుందని కోర్ట్ తాజాగా భావించింది.
- పర్యావరణంపై ప్రపంచ ప్రయత్నాలకు అది అవరోధమనీ, పైపెచ్చు జీవించే హక్కు, సమానత్వపు హక్కు, ఇంధనం అందుబాటు లాంటి ప్రాథమిక హక్కులకు ముప్పు అనీ అభిప్రాయపడింది. పక్షులను రక్షిస్తూనే, పర్యావరణాన్ని పరిరక్షించేలా సమతూకం పాటించడంపై దృష్టి పెట్టాలంటూ, విద్యుత్ లైన్లపైఏకపక్ష నిషేధాన్ని తొలగించింది.
- 2024, మార్చి 21న ఈ ఉత్తర్విచ్చినా మార్చి 23న మొత్తం తీర్పును అప్‌లోడ్ చేయడంతో పర్యావరణంపై జడ్జీల విస్తృత చర్చ బయటకొచ్చింది. ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం తన తీర్పులో భాగంగా చేసిన వ్యాఖ్యలు దీర్ఘకాలిక ప్రభావం చూపనున్నాయి.
- **"పర్యావరణ మార్పులపై భారత్‌లో చట్టం లేనంత మాత్రాన వాటి దుష్ప్ర భావాల నుంచి భద్రతకు భారతీయులకు హక్కు లేదని కాదు"** అని కోర్ట్ కుండబద్దలు కొట్టింది. పర్యావరణ మార్పుతో సమానత్వపు హక్కుపై ఎంత ప్రభావం ఉంటుందో సోదాహరణంగా చర్చించింది.
- పర్యావరణ మార్పు వల్ల ఒకచోట తిండికీ, నీటికీ కొరత ఏర్పడితే ధనికుల కన్నా బీదలపై ఎక్కువ ప్రభావం చూపుతుందనీ, సమానత్వపు హక్కనే భావనే దెబ్బతింటుందనీ విశదీకరించడం విశేషం. క్లైమేట్ ఛేంజ్‌కూ, మానవ హక్కులకూ ఉన్న సంబంధాన్ని ప్యారిస్ ఒప్పందం గతంలోనే గుర్తించింది. అంతర్జాతీయ చట్టాల కింద గ్రీన్‌హౌస్ వాయువుల్ని తగ్గిస్తూనే, ఆరోగ్య వాతావరణంలో జీవించడానికి ప్రజలకున్న ప్రాథమిక హక్కును కాపాడాలని సుప్రీమ్ పేర్కొనడం కీలకాంశం.
- ఇది స్వాగతించాల్సిన విషయం. ఆ మాటకొస్తే పర్యావరణ పరిరక్షణను హక్కుల కోణంలో నుంచి వ్యాఖ్యానించడం సుప్రీమ్ చాలా కాలంగా చేస్తున్నదే. కాలుష్య రహిత వాతావరణంలో బతకడమ నేది జీవించే హక్కులో భాగమని దశాబ్దాల క్రితమే పేర్కొంది.
- స్వచ్ఛమైన నీరు, గాలి అనేవి ప్రజల హక్కు అని గత నెలలోనూ వ్యాఖ్యానించింది. తాజా తీర్పు వాటికి కొనసాగింపు.

# NEW PARLIAMENT BUILDING OPENING : MAY 28, 2023

**కొత్త పార్లమెంట్ భవనం నేపథ్యం :**

- రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు కొత్త పార్లమెంట్ భవనం లేదా సెంట్రల్ విస్టా ప్రాజెక్టు ఉంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇతర సచివాలయ భవనాలను అనుకుని రాజ్ పథ్ ప్లాట్లు ఉన్నాయి. కింగ్ జార్జ్ 5 డిసెంబర్ 1911లో ఢిల్లీ దర్బార్ (ఒక పెద్ద సభ)లో కలకత్తా స్థానంలో ఢిల్లీ భారతదేశ రాజధానిగా ఉంటుందని ప్రకటించాడు. కింగ్ జార్జ్ ఐదో పట్టాభిషకాన్ని పురస్కరించుకుని ఢిల్లీ దర్బార్ నిర్వహించారు.
- యూరోపియన్ క్లాసిసిజం పట్ల అచంచలమైన భక్తికి ప్రసిద్ధి చెందిన ఎడ్విన్ ల్యూటెన్స్ మరియు దక్షిణాఫ్రికాలో ప్రసిద్ధ వాస్తు శిల్పి హెర్బర్ట్ బేకర్ కొత్త మహానగరాన్ని నిర్మించే బాధ్యతను అప్పగించారు. అదనంగా, హెర్బర్ట్ బేకర్ దక్షిణాఫ్రికాలోని ప్రిటోరియాలో యూనియన్ భవనాలను రూపొందించాడు. బేకర్ మరియు లుటియన్స్ ఇద్దరూ పాత పార్లమెంట్ హౌస్ రూపకల్పనకు దోహదపడ్డారు.
- మధ్యప్రదేశ్‌లోని చౌసత్ యోగినీ మందిరం పూర్వ భారత పార్లమెంటు వాస్తు శిల్పానికి నమూనాగా నిలిచింది. ఎడ్విన్ ల్యూటెన్స్ రాష్ట్రపతి భవన్ రూపకర్త హెర్బర్ట్ బేకర్ సెక్రటేరియట్‌ను సృష్టించాడు. ఇది ఉత్తర మరియు దక్షిణ బ్లాక్‌లను కలిగి ఉంది.

**కొత్త పార్లమెంట్ భవనం లక్షణాలు :**

- ఇది త్రిభుజాకారంలో ఏర్పాటు చేసిన నిర్మాణం ఈ పార్లమెంట్ మొత్తం విస్తీర్ణం 64 వేల 500 చదరపు మీటర్ల పరిధిలో ఉంది. ఈ నిర్మాణాన్ని రూ. 971 కోట్లతో చేపట్టారు. ఇది ప్రస్తుత భవనం కంటే 17 వేల చ. మీటర్లు పెద్దది. కొత్త పార్లమెంటుకు జాతీయ గీతంతో పట్టాభిషేకం చేయనున్నారు మరియు దాని పైకప్పులో రాష్ట్రపతి భవన్‌లో ఉన్నటువంటి సంప్రదాయ-శైలి కార్పెటింగ్ మరియు ఫ్రెస్కో పెయింటింగ్‌లు ఉంటాయి.
- లోక్‌సభ పైకప్పు నిర్మాణం పురివిప్పి ఆడుతున్న నెమలి ఆకృతిలో ఉంటుంది. అంతేకాకుండా రాజ్యసభ పైకప్పు విరబూసిన కమళం రూపంలో ఉంటుంది. ప్రస్తుత పార్లమెంటులోని కొన్ని లక్షణాలను కాపాడేందుకు లోపలి గోడలపై శ్లోకాలు రాయనున్నారు. ప్రస్తుత నిర్మాణం వలె, ధోల్పూర్ రాయి ప్రధాన నిర్మాణ సామగ్రిగా ఉపయోగపడుతుంది.
- ఎరుపు గ్రానైట్ వివిధ అంతర్గత ప్రదేశాలలో ఎర్ర ఇసుకరాయి స్థానంలో ఉండవచ్చు. అంతరాయాన్ని తగ్గించడానికి మరియు పర్యావరణాన్ని పరిరక్షించడానికి అదనపు శ్రద్ధతో నిర్మాణం జరుగుతుంది. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభలో 888 మంది సభ్యులు కూర్చునే ఏర్పాటు ఉంటుంది.
- భారతదేశంలో ప్రస్తుతం లోక్‌సభలో 543 సీట్లు ఉన్నాయి. అదే విధంగా, కొత్త పార్లమెంట్ హౌస్‌లో ప్రస్తుతం 245 స్థానాలు ఉన్న రాజ్యసభలో 384 మంది సభ్యులకు స్థానం కల్పించవచ్చు. కొత్త పార్లమెంట్ హౌస్‌లో ఉభయ సభల ఉమ్మడి అసెంబ్లీని పిలిచినప్పుడు దాని కోసం నియమించబడిన గదిలో 1,272 మందికి సీట్లు ఉంటాయి. ప్రస్తుతం, ఉభయ సభలు సంయుక్తంగా సమావేశమయ్యే సెంటర్ హాల్‌లో కేవలం 430 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.
- పెద్ద పార్లమెంట్‌కు సన్నాహకంగా, కొత్త లోక్‌సభ మరియు రాజ్యసభ ఛాంబర్‌లలో ఎక్కువ సీట్లు ఉంటాయి (వరుసగా 888 మరియు 384 సీట్లు), రాష్ట్రాల వారీగా సీట్ల పంపిణీని పెంచడంపై విధించిన 25 ఏళ్ల తాత్కాలిక నిషేధం 2026లో ముగుస్తుంది.

**కొత్త పార్లమెంట్ భవనం ప్రధాన ఆకర్షణ :**

- కొత్త నిర్మాణంలో ఆరు ప్రవేశ ద్వారాలు ఉంటాయి, అక్కడ **"శుభ జంతువులను వర్ణించే సంరక్షక విగ్రహాలు"** ప్రదర్శనకు ఉంచబడతాయి.
- భారతీయ సంస్కృతిలో వాటి ప్రాముఖ్యత, వాస్తు శాస్త్రం మరియు తెలివితేటలు, విజయం, శక్తి మరియు శ్రేయస్సు వంటి లక్షణాల ఆధారంగా, ఈ **"పవిత్ర జంతువులు"** ఎంపిక చేయబడ్డాయి.
- నిర్మాణంలో ఉంచడానికి ఎంచుకున్న ప్రతి జంతువు సామరస్యాన్ని మరియు శ్రేయస్సును ప్రోత్సహించే ధృవీకరణల సమూహాన్ని కలిగి ఉంటుంది. జ్ఞానం, ఐశ్వర్యం, బుద్ధి, స్మృతికి ప్రతీక అయిన **గజ (ఏనుగు)** ఉత్తరాదికి సంప్రదాయ ప్రవేశాన్ని కాపాడుతుంది.
- వాస్తు శాస్త్రం ప్రకారం ఉత్తరదిశ అధిక బుద్ధికి మూలమైన **బుధుడితో** ముడిపడి ఉంటుంది. ఓర్పు, బలం, శక్తి మరియు వేగానికి చిహ్నమైన **అశ్వ (గుర్రం)** పాలనా సామర్థ్యాన్ని వివరిస్తుంది, ఇది దక్షిణ ద్వారం నుండి రక్షిస్తుంది.
- ప్రజల ఆకాంక్షలకు చిహ్నమైన **గరుడ (డేగ)** తూర్పు ద్వారం వద్ద ఎగురుతుంది. వాస్తు శాస్త్రం ప్రకారం, విజయానికి ప్రతీక అయిన

**ఉదయించే సూర్యుడు** తూర్పుతో అనుసంధానించబడి ఉంటాడు. తీర్పు మరియు వివేకం కోసం నిలబడే **హంసల**ను ఈశాన్య ప్రవేశ ద్వారం వద్ద చూపించబడ్డాయి. మిగిలిన ప్రవేశద్వారాలలో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా భావించే వివిధ జంతువుల భాగాలతో తయారైన పౌరాణిక జలచరమైన మకర, దేశ ప్రజల బలానికి ప్రాతినిధ్యం వహించే అత్యంత శక్తివంతమైన జీవిగా భావించే శార్దులా అనే పౌరాణిక జీవి ఉన్నాయి. నూతన నిర్మాణంలో మూడు ఉత్సవ గ్యాలరీలు, రెండు సభలకు నాలుగు గ్యాలరీలు, విమోచనోద్యమానికి, రాజ్యాంగ సృష్టికి దోహదపడిన వ్యక్తులను గౌరవించే 6 గ్రానైట్ విగ్రహాలు, అనేక భారత గ్యాలరీలు, ఒక రాజ్యాంగ గ్యాలరీ ఉంటాయి.

## కొత్త పార్లమెంట్ భవన రూపశిల్పి

- **ఆర్కిటెక్ట్ బిమల్ పటేల్** నిర్వహిస్తున్న అహ్మదాబాద్‌కు చెందిన HCP డిజైన్, ప్లానింగ్ అండ్ మేనేజ్మెంట్ ఈ కొత్త పార్లమెంటు భవనాన్ని రూపొందించింది. పాత పార్లమెంటు భవనం, వలసరాజ్య కాలం నాటి నిర్మాణం, బ్రిటిష్ వాస్తుశిల్పులు సర్ ఎడ్విన్ లుటియన్స్ మరియు హెర్బర్ట్ బేకర్ చేత సృష్టించబడింది.

### పాత మరియు కొత్త పార్లమెంటు భవనాల మధ్య తేడా

- **పెరిగిన సీటింగ్ కెపాసిటీ :** కొత్త పార్లమెంట్ భవనం లోక్‌సభలో 888 మంది పార్లమెంటు సభ్యులు (ఎంపీలు) ఉండేలా చేయగలదు, ప్రస్తుత లోక్‌సభ సామర్థ్యం కంటే మూడు రెట్లు. అదేవిధంగా, కొత్త రాజ్యసభలో 384 స్థానాలకు కేటాయింపు ఉంటుంది, భవిష్యత్తులో ఎంపీలకు అదనపు స్థలం అవసరమవుతుంది.
- **సెంట్రల్ హాల్ లేకపోవడం :** పాత పార్లమెంటు భవనంలా కాకుండా, కొత్త భవనంలో సెంట్రల్ హాల్ ఉండదు. బదులుగా, కొత్త పార్లమెంట్ హౌస్‌లోని లోక్‌సభ హాలు ఉమ్మడి సమావేశాలకు అనుగుణంగా రూపొందించబడింది, అలాంటి సమావేశాల సమయంలో అదనపు కుర్చీల అవసరాన్ని తొలగిస్తుంది.
- **భూకంప తట్టుకునే నిర్మాణం :** ఢిల్లీలో పెరిగిన భూకంప కార్యకలాపాలను పరిగణనలోకి తీసుకుంటే, భూకంపాలను తట్టుకునేలా కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మిస్తున్నారు. **ఇది జోన్ 5**లో బలమైన షాక్‌లను తట్టుకునేలా పటిష్టపరచబడి, నివాసితుల భద్రతకు భరోసా ఇస్తుంది.
- **నెమలి మరియు తామర పువ్వు థీమ్ :** కొత్త పార్లమెంటు భవనంలో లోక్ సభ మరియు రాజ్యసభ విభిన్న థీమ్ లను ప్రదర్శిస్తాయి. లోక్ సభలో జాతీయ పక్షి అయిన నెమలిని, రాజ్యసభలో జాతీయ పుష్పమైన కమలాన్ని ఆయా నిర్మాణాల్లో పొందుపరుస్తారు.
- **ఆధునిక సాంకేతిక సౌకర్యాలు :** సభ యొక్క సాంకేతిక సామర్థ్యాలను మెరుగుపరచడానికి, కొత్త పార్లమెంట్ హౌస్‌లోని ప్రతి ఎంపీ సీటు ముందు మల్టీమీడియా ప్రదర్శన ఉంటుంది. 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా దేశానికి అందించిన ఈ ఫీచర్, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిర్మించిన మొదటి పార్లమెంట్ భవనం.
- **పర్యావరణ అనుకూల కార్యక్రమాలు :** కొత్త పార్లమెంటు భవనం సుస్థిరత, పర్యావరణ అనుకూలతకు ప్రాధాన్యత ఇస్తుంది. 30 శాతం విద్యుత్ వినియోగాన్ని ఆదా చేసేందుకు ఆకుపచ్చ నిర్మాణ సామగ్రి, డిజైన్లను ఉపయోగించనుంది. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించేందుకు వర్షపునీటి సంరక్షణ, సౌర విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థలను అమలు చేయనున్నారు.
- **మెరుగైన కమిటీ గది సౌకర్యాలు :** కొత్త పార్లమెంట్ హౌస్‌లో అధునాతన ఆడియో-విజువల్ సిస్టమ్‌లతో కూడిన అధిక సంఖ్యలో కమిటీ గదులు ఉంటాయి. ఈ అప్‌గ్రేడ్ పార్లమెంటరీ కమిటీల సజావుగా పనిచేయడానికి దోహదపడుతుంది.
- **మీడియా సౌకర్యాలు :** కొత్త పార్లమెంట్ హౌస్‌లో మీడియా కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించనున్నారు. మీడియా సిబ్బందికి మొత్తం 530 సీట్లను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి సీటు నుండి స్పష్టమైన వీక్షణను నిర్ధారిస్తూ, పార్లమెంటరీ కార్యక్రమాలను చూసేందుకు సాధారణ ప్రజలకు గ్యాలరీలు ఉభయ సభలు ఉంటాయి.
- **పబ్లిక్ ఫ్రెండ్లీ డిజైన్ :** కొత్త పార్లమెంట్ భవనం ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. చిన్నారులు, వృద్ధులు, వికలాంగులకు సులువుగా ప్రవేశం కల్పించేలా పబ్లిక్ పార్లమెంట్ భవనంగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.
- ప్రత్యేక ప్రవేశ కేంద్రాలు పబ్లిక్ గ్యాలరీ మరియు సెంట్రల్ కాన్స్టిట్యూషనల్ గ్యాలరీకి చేరుకోవడానికి సాధారణ ప్రజలను అనుమతిస్తాయి. అదనంగా, కొత్త భవనం మెరుగైన అగ్ని భద్రతా లక్షణాలను కలిగి ఉంటుంది.
- **ఆర్కిటెక్చరల్ డిజైన్ మరియు నిర్మాణం :** కొత్త పార్లమెంట్ భవనం నిర్మాణాన్ని టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ చేపట్టింది, దీని రూపకల్పన HCP డిజైన్ ప్లానింగ్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్. నిర్మాణం కోసం మొత్తం వైశాల్యం 64,500 చదరపు మీటర్లు.